ద్రావిడ భాషా సామ్యములు

వజ్ఝల చినసీతారామస్వామిశాస్త్రి

విరచితము

ప్రకాశకులు :

కాకరపర్తి వేంకటసీతమ్మగారు

విజయనగరము

1972

సర్వ స్వామ్యములు ప్రకాశకులవి.

వెల :- 3-50

6.6622

$$\frac{494.8}{2.5-8}$$

37645

కృతికర్తృ ఛాయాపటము

కళాప్రపూర్ణ

వఝ్ఝుల చినసీతారామస్వామిశాస్త్రిగారు

అవతారిక

మా తండ్రిగారు రచించిన గ్రంథములలో నీద్రావిడ భాషా సామ్యములు తామే ముద్రింపించి ప్రచురించిరి వారి యనంతరమున నీ గ్రంథము పునర్ముద్రణము రాఁగా నేనా కార్యమునకు సమకట్టితిని—మా నాయనగారియందలి గౌరవముచేత విజయనగర సంస్కృత కళాశాలా ప్రధానాంధ్రోపన్యాసకులుగనున్న విద్యాప్రవీణ, భాషాప్రవీణ శ్రీమాన్ శ్రీభాష్యం వేంకటనరసింహభాష్యకారాచార్యులుగారు ప్రూఫులు సొంతముగ దిద్దిరి వారొనర్చిన ఈ మహోపకారమునకు నేను వారియెడల నెంతయు కృతజ్ఞురాలను

కోదుగంటివారివీధి,
విజయనగరం-2
తేది

కాకరపర్తి వేంకటసీతమ్మ.

విజ్ఞప్తి

పూజ్యపాదులు బ్రహ్మశ్రీ సీతారామస్వామి శాస్త్రులవారు తెలుఁగు భాషకుఁ జేసిన సేవ యమూల్యము. 'సంస్కృత భాషా వ్యాకరణాద్యనేక శాస్త్రములందు వీరు మహా పండితులగుటచే నన్యసాధ్యమయిన దార్ఢ్యమును దెలుఁగు వ్యాకరణమునకు వీరు సంపాదించి పెట్టిరి వీరు రచించిన వ్యాకరణ సంహితాసర్వస్వము వ్యాకరణ సర్వస్వమనుట యథార్థము వీరి వైయాకరణ పారిజాతము పారిజాతమే. వీరు రచించిన చింతామణి విషయ పరిశోధనమును, బాలవ్యాకరణోద్యోతమును దెలుఁగు వ్యాకరణమున కిచ్చిన వెలుఁగు సాటిలేనిది. వీరి వ్యాకరణ గ్రంథములు ఉదయించి 'తెలుఁగునకు వ్యాకరణ దీపము చిన్నది' అను నపకీర్తిని బాఱఁదోలినవి. వీరు అహోబలపండితీయమునకు ఒక గొప్ప వ్యాఖ్యానమును బ్రసాదించిరి. కాని వారి యవసాన కాలమునకు సమీపమున నది రచింపఁబడుటచేఁ బ్రకటితమగుటకుఁ గాని చిత్తుప్రతి సరిచేయుటకుఁ గాని యవకాశము లేక పోయినది. ఆ గ్రంథము కూడ నే విశ్వవిద్యాలయమో ముద్రించినచోఁ దెలుఁగు వ్యాకరణమునకు మహోపకారము జరుగును

వీరు తెలుఁగు వ్యాకరణమునకేకాక తెలుఁగు భాషా శబ్దతత్త్వ శాస్త్రమునకు వన్నెబెట్టు ద్రావిడ భాషా పరిశీలనము, ద్రావిడ భాషా సామ్యములు, అను రెండు గ్రంథములను రచించిరి. కేవలాంధ్ర భాషా పండితుల కసాధ్యమగు నీ గ్రంథ రచనఁ గావించి పండిత లోకమునకు వీరు యశస్సును గల్గించిరనుట తథ్యము.

-

తెలుఁగు భాషా చరిత్రమును బ్రప్రథమముగా శ్రీ కాల్డ్వెలు దొరగారు వ్రాసిరి. కాని యది యింగ్లీషు భాషలో వ్రాయఁబడి యుండుటచే నేవలాంధ్ర పండితుల కుపయోగింపదు. అట్టి తఱి శ్రీశాస్త్రుల వారు శబ్దతత్త్వ శాస్త్రమున విశేష పరిజ్ఞానమును సంపాదించి 'ద్రావిడ భాషా పరిశీలనము' అను గ్రంథమును రచించి తెలుఁగున కితర ద్రావిడ భాషలతో నెట్టి సంబంధము గలదో విశదీకరించిరి. ముఖ్య ద్రావిడ భాషలయిన అఱవము, కన్నడము, మలయాళము అను భాషలలోఁగూడ నత్యధిక పరిశ్రమచేసి తెలుఁగునకును ఆ భాషలకును గల సామ్యములను నిరూపించిరి. ఈ గ్రంథ నిర్మాణమున వీరు కాల్డ్వెల్లుదొరగారి సిద్ధాంతములను పెక్కింటిని సయుక్తికముగా ఖండించిరి. శ్రీ శాస్త్రులవారేవిషయమును విమర్శించినను గతానుగతికముగాఁ బోయెడివారు కారు. వారు స్వశక్తితోఁ బరిశీలించి తత్త్వమును బ్రకటించు స్వభావము గలవారు. వీరి సర్వంకషపాండిత్య మాంధ్ర భాషా వేత్తలందఱకును సువిదితమే.

వీరి ద్రావిడ భాషా పరిశీలనము విపుల గ్రంథమగుటచే "ద్రావిడ భాషా సామ్యములు" అను సంగ్రహ గ్రంథమును గూడ రచించి భాషా వేత్తలకు వినందించిరి. ఆ గ్రంథము ప్రథమ ముద్రణమునందలి ప్రతులన్నియుఁ జెల్లిపోయినవి. అనేకు లీ గ్రంథము నపేక్షించుచుండుటచే వారి పుత్త్రిక శ్రీమతి కా. వేం. సీతమ్మగారీ గ్రంథ పునర్ముద్రణమునకుఁ బూనిక వహించుచు నన్ను ప్రూఫులు సరిచేసి గ్రంథ ముద్రణమునకుఁ గొంత సాహాయ్యమును జేయుమని కోరిరి— పూజ్యపాదులు శ్రీ శాస్త్రులవారు నాయందెక్కువ వాత్సల్యమును జూపుచుండెడివారు. తఱచుగా నాకేవేవో విషయములను విశదపఱచుచుండెడివారు. అట్టి పూజ్యుల గ్రంథ ముద్రణమున నీయల్పమగు తోడ్పాటు నాకు లభించెనని నేను సంతసించుచున్నాను.

కాని యీ గ్రంథ ముద్రణము ఆరంభించి 15 మాసములు దాటినది. ఏవేవో అంతరాయముల వలన విలంబము జరిగినది. ఎట్లో నేటికి గ్రంథమును పండిత విజ్ఞలోకమున కందిచ్చిన శ్రీ సీతమ్మగారికి నా ధన్యవాదములు.

శ్రీ సాయిబాబా ముద్రాలయమువారు శ్రీ శాస్త్రులవారియందుం గల గౌరవముచేతను వారును భాషాభిమాను లగుటచేతను దమ కెంత పనితొందర యున్నను దీనిని జక్కఁగా ముద్రించినందుకు వారికిని నా యభినందనములు

శ్రీ శాస్త్రులవారి సోదరులు శ్రీ వజ్ఝల గోపాలము M. A, (రిటైర్డు ప్రిన్సిపాల్-నిమ్మబోలు కాలేజీ) వారు ఈ గ్రంథ ముద్రణమున కెంతయో శ్రద్ధ వహించిరి అందుకు వారి భ్రాతృభక్తియే కాక వారి భాషాభిమానమును కారణము— వారికి నమోవాకములు

ఈ గ్రంథమును విద్వాంసుల కందిచ్చి మహోపకారము గావించిన శ్రీ శాస్త్రులవారికి నా నమస్సుమములు.

వైదుష్య మహారాజ
సంస్కృత కళాశాల,
విజయనగరము,
23—1—1972.

ఇట్లు,
శ్రీ శాస్త్రం
వేంకట నరసింహ శాస్త్రకారాచార్యులు.

(ప్రథమముద్రణ విజ్ఞప్తి)

గ్రంథకర్త విజ్ఞప్తి

ఆంధ్ర భాషా చరిత్రమును దెలిసికొనఁగోరు విద్యార్థులకు సంస్కృత వ్యాకరణమువలె నీ ద్రావిడ వ్యాకరణమును మిక్కిలి యావశ్యకము. అఱవ మలయాళ కర్ణాటములతోడ నాంధ్రభాషకుఁ గల యత్యధిక సంబంధము నాంధ్ర విద్యార్థులు తప్పక తెలిసికొనవలయును. ద్రావిడ భాషలలో విశాల వ్యాకరణ వాఙ్మయములు గలవి యఱవ మలయాళ కర్ణాటాంధ్రములె. తక్కినవి వీనిలో సాధారణముగ నంతర్భవించును. "ద్రావిడభాషాసామ్యము" లనెడి యీవ్యాకరణము తమిఱ మలయాళ కర్ణాటాంధ్రములకుఁ గల పరస్పర సంబంధములను జక్కఁగా బోధించును. కాన నాంధ్ర విద్యార్థులకెల్ల నియ్యది యవశ్య పఠనీయమై యున్నది.

తెలుఁగు మున్నగునవి మూల ద్రావిడభాషనుండి చాలకాలము క్రిందట విడినవి గాన దొరకినంతవఱకుఁ గేవల ప్రాచీన ద్రావిడభాషల నభ్యసించుట విద్యార్థులకత్యావశ్యకము. అట్టిభాషల వికృతులకు వికృతులగు నేటి యఱవ హొసగన్నడాది భాషల నభ్యసించుట విద్యార్థులకుఁ బ్రయోజనకారి గాదని నాయాశయము. కేవల ప్రాచీనభాష లఱవ పఱగన్నడ మలయాళ భాషలతోడి తెలుఁగునకుఁగల సంబంధమును గొంతవఱకైన దెలుపఁగలుగును గాని తజ్జన్య జన్యములగు నద్యతన భాషలు తెలుఁగునకు వానితోఁగల సంబంధము నెట్లు తెలుపఁగలుగును?

ఈ గ్రంథ మాంధ్రభాషతో రచింపఁబడినది గానఁ దెలుఁగు విద్యార్థుల కియ్యది యత్యంతోపకారకముగా నుండును.

నా రచించిన ద్రావిడభాషా పరిశీలనము, డా. కాల్డువెల్లుగారి ద్రావిడ వ్యాకరణమును విమర్శించుట ప్రధానవిషయముగఁ గలదగుట చేతను నతి విస్తృతమైనదగుటచేతను నాంధ్ర విద్యార్థులు సులభముగా వలసిన ద్రావిడ విషయములను సంగ్రహించుకొనఁ జాలరు. నా రచించిన బాలవ్యాకరణోద్ద్యోత మాంధ్రభాషా విషయసారమును సులభముగఁ దెలుపునట్లె యిది ద్రావిడభాషల లక్షణములను సులభముగాఁ దెల్పును. ఈ రెండు గ్రంథములు సకలాంధ్ర విద్యార్థి జనోపయోగము నకై సారభూతములుగ నాచే రచింపఁబడినవి.

సకల ద్రావిడభాషా పారంగతులును, నఱవ మలయాళములను నాకుపదేశించినవారును, నేతద్గ్రంథమును నిర్దుష్టముగ దిద్దినవారును సహృదయులును నగు వేంకటాచలరెడ్డిగారి పుత్రులగు విద్వాన్ శ్రీ వేంకటరాజులురెడ్డిగారు దయతో దీని కృతిపతిత్వము నంగీకరించినందులకు వారియెడల మిక్కిలి కృతజ్ఞుఁడ నగుచున్నాను.

దీని ప్రకాశకత్వమును వహించి ప్రూఫులు దిద్దుట మున్నగు పనిలో సాయపడిన నాకుమార్తె చిరంజీవిని 'కాకరపర్తి వేంకటసీతమ్మ' నాయురారోగ్యాద్యభివృద్ధిగ నాశీర్వదించుచున్నాను.

వివిధ ద్రావిడభాషా మయమగుటచే ననన్యసాధ్యమగు దీనిని ముద్రించిన శ్రీ సాయిబాబా పవర్ ప్రెస్ వారిని బ్రశంసించుచున్నాను.

కోడుగంటివారి వీధి,
విజయనగరము.
తే 10-8-59 దీ.

ఇట్లు విన్నవించు సుజనవిధేయుఁడు,
వఝల చినసీతారామస్వామిశాస్త్రి.

ద్రావిడ భాషా సామ్య కృతి సమర్పణము

స్రగ్ధరా వృత్తమ్

ఆజన్మ బ్రహ్మచారీ తమిళ సుమలయాళాంధ్ర కర్ణాట భాషా
పాండిత్యోద్భాసి విద్వాన్ జయతు కృతిపతి ర్వేంకటో రాజరెడ్డిః
ప్రాచ్యోపన్యాసక శ్రీ తమిళక మదరాస్ విశ్వవిద్యాలయోఽయ
మాస్మాకీనో గురుః శ్రీ తమిళసుమలయాళాఖ్య భాషాద్వయేఽస్మిన్ ॥ ౧

మ. అరవమునందుఁ గేరళమునందు మదీయ గురుండ వీవు నా
విరచితమైన ద్రావిడపు విద్యల మేల్పరిశీలనంబునం।
గరము సహాయ మిచ్చితివి కారుణికోత్తమ నా మనోర్థిపై
గరిమ వహించి యీకృతికిఁ గాదన కీవు పతిత్వ మందుమా॥ ౨

క. ద్రావిడభాషాసామ్యము। లావీనిని దెల్పు గ్రంథమాహా యిది నీ।
వే వరుండ వర్హుఁడవు నా। రావారునుగారు గానఁగృతినొం దవఁగా॥ 3

చ. కృతిపతి భావ మందుటనఁ గేవల సంస్తుతి నందుటే కదా
మతిఁ దలఁపంగ నీవలన మన్ననఁ గాంచుట నాకు నర్హమే।
యతివలె బూజ్యతం గనఁగ నర్హుఁడ వంచును నెట్టకేలకుం।
గతిపయ వాసరంబులకుఁ గాఁ గనె నాకృతి నాదు బల్మిచే॥ ౪

ఉ. ద్రావిడభాష లన్నిటను ధన్యము విస్తృతమైన వాఙ్మయం
బావహమౌట నాల్గిటని యమ్మహనీయపు భాషలందె వి।
ద్యావిభవంబు గాంచిన మహాత్ములె పట్టపరీక్ష యోగ్యులం
చావహి నిల్పినారుగద యట్టి పరీక్షల నట్టి నాల్గిటన్॥ ౫

మ. తమిళంబందును గేరళంబునను నాంధ్రంబును విద్వత్పదం
బమితజ్ఞానము గన్నవ ద్వికమునం దార్జించి తద్ద్రావిడా
దిమ భాషావిభవంబునుం గనిన సద్విద్వ త్ప్రకాండుండు ను
త్తముఁడీ వేంకటరాజురెడ్డికిల సాధర్మ్యంబు చూపట్టునే। ౬

తే. శ్రీపురాణ విమర్శంబు చేసి దాని
నచ్చుగావింప జైనమరాధిపతులు
తనియుచు "జినాగమ విశారద" యనెడుబిరుదు
నీకొసంగిరి కాదె పండితవిభూష ౭

శీర్షకము. మీతాతకుం దాత మేల్మి ప్రసిద్ధుండు
గుడ్లూరు ప్రోలయ రెడ్డిమేటి
మీతాతకుం దండ్రి యాతమిళంబందుఁ
గృష్ణనాటక మను కృతినొనర్చె
పేరు రామస్వామి పేరెన్నికంగాంచి
ద్రావిడ పాండితి దారిఁజూపె
మీతాత ప్రోలయ మీతండ్రి వెంకటా
చలరెడ్డిగారల జ్యోతిషంబు
నందు వైద్యమునందు నధికమౌ పాండితిఁ
గని మాంత్రికపడఁబు నెనసినారు
మీతల్లి లక్ష్మమ్మ మేలిగుణంబులు
నేడును జనులు వర్ణించుచుండు
రామె మీ బాల్యంబునందె స్వర్గతి నొందె
నెల్లికృష్ణస్వామి తల్లజుండు
మీమేనమామయ్య యామహాత్ముఁడు
జ్యోతిషంబున వైద్యాన సాహితి నిలఁ

తే. గవితయందును మేటియై గారవమున
విద్య నేర్పించె మీకెల్లఁ బెద్ద యౌచు
నమరు లక్ష్మణరెడ్డి స్వర్గమును గాఁ చెఁ
గృష్ణసామి మీతమ్ముఁడు కీర్తినలరు ౮

కం. కన్నడ సంస్కృత భాషలఁ
జెన్నగు శ్రీహొన్నపల్లి శేషాచార్యా

ఖ్యు న్నాగురు గురుఁగాఁ గొని।
కన్నడ పాండితిని గన్న గంభీరునకున్॥ ౯

కం. ద్రావిడభాషల నిట్టి మ।
హావిద్వాంసుండు వేంకటం చనఁదగు వి।
ద్యావైభవంబు గలశ్రీ।
గోవింద పదారవింద గుంఫిత మతికిన్॥ ౧౦

కం. తమిళ వ్యాకృతి విషయ।
విమర్శల నొనర్చు వ్యాస ఘేష శతంబున్
విమల మనీషను జేసిన।
యమల యశోనిధికి వెంకటాచల సుతునకున్. ౧౧

కం తమిళచ్ఛందో విషయము।
నమలమతిన్ వ్రాసినట్టి యామ్యునకును నా।
మములకు మూలములౌ నట।
వము ధాతుల వెల్లడించు వాఙ్నిపుణునకున్ ౧౨

కం. ఆదిమమగు తొల్కాప్పియ।
మాదిమభాగంబు నక్షరాఖ్యంబు నెఱు
త్తాదుల విమర్శనంబున।
భేదించినయట్టి బుద్ధివిఖ్యాతునకున్॥ ౧౩

కం. నామీఁది గౌరవంబున।
నామాటకు నెదురు చెప్పనా యని కృతికిన్
సామియను నర్హానుతి నా।
నోమున నంగీకరించు నుతి విముఖునకున్॥ ౧౪

వ. అభ్యుదయ పరంపరాభివృద్ధిగ నా రచించిన ద్రావిడ భాషా సామ్య
ములనునీ గ్రంథంబు సమర్పితంబయ్యె. ౧౫

ద్రావిడ భాషా సామ్య విషయసూచి

సంజ్ఞా ప్రకరణము

సూత్రవివరణాదికము — **ఆర్య ద్రావిడ భాషల సంబంధ తదభావములు.**

౧ వివ. మధ్యాసియా వాసులగు నార్యులును ద్రావిడులును నిండియాకు వచ్చిరి. ద్రావిడులు దక్షిణ హిందూస్థానమున నార్యు లుత్తర హిందూస్థానమున నెలకొనిరి. ఆర్యుల భాషలకు గౌడభాషలని పేరు. ద్రావిడులలోని యాంధ్రులలో నర్మదవఱకు నున్న యాంధ్రదేశమును శాతవాహనులు పాలించిరి. కలియుగములోని శకము లాఱు. శాతవాహనులలోని శాలివాహనుఁడు శకపురుషుఁ డయ్యె.

,, శాతవాహను లుత్తమ క్షత్రియులు. వారు దక్షిణాపథపతులని వ్యవహరింపఁబడిరి. కాలక్రమమున నాంధ్రదేశపు వైశాల్యము తగ్గినది. ఇప్పటి యాంధ్రదేశము. ఆంధ్రదేశమును పాలించిన రాజుల వరుస. దీనికి సరిహద్దులు మూఁడు లింగములు. కాన నిది 'త్రిలింగము = తెలుంగు = తెలుఁగు' నయ్యెను.

,, ఆర్య ద్రావిడభాషల వంశవృక్షము.

,, సంస్కృత ద్రావిడ భాషల సంబంధ తదభావములు.

,, సంస్కృతి పరిణామము ప్రాకృతమని తెల్పు పులుమావి యమరావతి శాసనము. ఇది కేవల ప్రాచీనము.

౨ వివ. ద్రావిడభాషలు ౧౨. వీని వివరణము. ఇందుఁ దమిళ మలయాళ కర్ణాటాంధ్రములు విశాలవాఙ్మయము గలవి. మలయాళము తమిళ పుత్త్రియె. కర్ణాటాంధ్రేతరము లాటవిక భాషలు.

సూ. వి.	సంజ్ఞా. ద్రావిడ భాషా సామ్య విషయసూచి
౩ వి.వ.	ద్రావిడభాషలకు ముఖ్యవిషయములలో నార్య సంబంధము లేదు.
,,	సంస్కృత హిందీల సంబంధమును ద్రావిడభాషల సహస్వసంబంధమును ద్రావిడభాషల కార్యభాషలతోడి భిన్నతను దెల్పు ముఖ్యశబ్దములపట్టిక. సంఖ్యావాచకములు
,,	సర్వనామశబ్దముల సంబంధ తదభావములు.
,,	నిత్యవ్యవహారస్థ శబ్దముల సంబంధ తదభావములు.
౪ వివ.	సంస్కృత వర్ణ సమామ్నాయము వైదిక లౌకిక సంస్కృత భేదములు. ప్రాకృత తద్భవ్య హిందీ ప్రకృతులందు లోపించిన వర్ణములు - తొల్కాప్పియము దీని కాలము.
,,	భారతీయ భాషలకు వాఙ్మయావస్థ గల్గిన కాలములు.
౫ వివ.	మలయాళము. ఇది మాతృభాషగానున్న దేశము. దీని యందలి మణిప్రవాళరీతి - ఉదాహృతశ్లోకము - దీనిటీక. క్రమక్రమముగ నీభాషయందలి దీని త్రైణ్యము,
౬ వివ.	అఱవము ఇది వాడుకలోనున్న దేశములు. తొల్కాప్పియము. దీనికర్త తొల్కాప్పియుడు. ఇతఁడగస్త్య శిష్యుఁడు. అఱవమందలి వాఙ్మయము.
౭ వివ.	కర్ణాటకము - దీనిలోని వాఙ్మయము - హళెగన్నడము - దీనిలోని వాఙ్మయము. ఇది వాడుకలోనున్న దేశము.
౮ వివ.	తెలుఁగు - ఇది వాడుకలోనున్న దేశము.
,,	దీనిలోని శాసనములు - దీనిలోని వాఙ్మయము.
౯ వివ.	ఆంధ్ర వాఙ్మయము.

సూ వివ. | ద్రా-సా సంజ్ఞా. విషయసూచి.

౧సూ. ౧వి. ‘ల-ఱ-ఴ-న-ళ’ వర్ణములు. ‘ల-ళ-ల’ కార భేదములు - "ల - ల" లను ‘ళ’ కారముగాఁ బల్కుట దాని లిపితో వ్రాయుట తప్పు. ఩ కారము.

౨ వివ. ఱకారము. ఇది ‘త్ర’ అని కన్నడమున మాఱినది ఱకారపు తమిళోచ్చారణము. ఇది ప్రాచీన కాలమున ‘ట-తి’ మధ్యస్థోచ్చారణము గలది. దీని ద్విత్వమం దిప్పుడును తమిళమున ‘ట్ట’ కారోచ్చారణము గలదు హళగన్నడవ్యావహారికాంధ్రములనిది ‘ర’ కారముగ మాఱినది.

3 వివ. ఴకారోచ్చారణము.

౪ వివ. తమిళ సరళోచ్చారణ నియమములు. తమిళమునఁ బరుషములె వ్రాయబడి సరళములుగాఁ బల్కఁబడును.

౨సూ. ౧వి తమిళ వర్ణ సమామ్నాయము

౨ వివ. పొట్టి యక్షరములు. ఩ కారము వివరణము.

౩ వివ. మహాప్రాణములు. వానియభావము. అనుస్వార విసర్గము లఱవమున లేవు. అనుస్వారము కర్ణాటాంధ్రములలో గలదు.

౪ వివ. కర్ణాటక వర్ణ సమామ్నాయము.

౫ వివ. ఆంధ్ర వర్ణ సమామ్నాయము. అచ్చ తెల్గు.

౬ వివ. ద్రావిడ లిపి - నన్నయాపూర్వజ కల్పితాంధ్ర లిపి నేటి ద్రావిడ లిపులు.

౭ వివ. శ్వాసనాదాది సంజ్ఞలు.

3సూ. ౧వి. ద్రావిడ శబ్దములలోని యక్షరముల మార్పులు.

౨ వివ. తమిళమున సున్నయే లేదు. తక్కిన ద్రావిడ భాషలలో సున్న గలదు. పదాంత ‘నమ’ లు కన్నడమున సున్నయే యగును

సూ. విభ. ద్రా-సా సంధి విషయసూచి

3 విభ. అరవ కన్నడములలో హలంత ప్రకృతులై తఱుచు తెల్గున నజంత ప్రకృతులు

౪ విభ తమిళ పదములు ఉ' కారాంతములై యగును

౫ విభ ఉకారేతర స్వరాంతములును నఱవునఁ గలవు

౧సూ ౧వి అఱవము మలయాళ మగుటలోని మార్పులు I మొదలు X వఱకు

౨ విభ ప్రాచీన కర్ణాటకము నుండి నవీన కర్ణాటకము బయల్వెడలెను అందలి మార్పులు

౧వి సంస్కృత శబ్దములు ద్రావిడ భాషలలోఁ జేరుట. తద్భవములు - అరవ తత్సమములు - తద్భవములు ఇవే తఱుచు తమిళ తద్భవములు I మొ X వ

౨ విభ ఆంధ్ర-కర్ణాటక తద్భవములు

౨సూ ౧వి ద్రావిడ భాషలా దవాంతరముగఁ గల్గు మార్పులు. తెల్గు పదములందుఁ గలు మార్పులు I మొ VI వ. గల్గును

౨ విభ కర్ణాటక శబ్దములందుఁగల్గు మార్పులు I II గలవు

౩ విభ తమిళ శబ్దములందుఁ గల్గుమార్పులు I మొ VIIవ. గల్గును

—♦ సంధి ప్రకరణము ♦—

౧ విభ సంహిత వివరణము తెల్గున విసంహితగ వాక్య ముండరాదు

౨సూ ౧వి పరరూపసంధి స్వాభావికత పొట్టి ఉ' కారపు లక్షణములు మొ VI వ గలవు పొట్టి ఉ' కారము లోపించును అనఁగా దమిళమునఁ బరరూపసంధి యగును.

సూ. వివ.	ద్రా-సా. సంధి విషయసూచి.
౨ వివ.	కర్ణాటక పరరూపసంధి.
3 వివ.	తెల్గు పరరూపసంధి.
౮సూ.౧వి.	తుదిహల్లు స్వరపరకత్వమున ద్విరుక్తమగును. తమిళ ద్విరుక్తులు, తదభావములు.
౨ వివ.	కర్ణాట ద్విరుక్తులు, తదభావములు
3 వివ.	తెల్గు ద్విరుక్తి తదభావములు.
౯సూ.౧వి	సంహితా వ్యవధాయక 'య-వ' లు. అఱవ మలయాళములందలి సంహితా వ్యవధాయక 'య-వ' లు. తదభావము.
౨ వివ.	కర్ణాట సంహితా వ్యవధాయక 'య-వ లు', ప్రకృతి భావము.
3 వివ.	తెల్గున సంహితా వ్యవధాయక 'య-వ' లు. యకారకమే తెలుచు.
౧౦ సూ.	అఱవమందలి సరళాదేశాపరానతార పరుష ద్విత్వములు. అనునాసికాగమములు.
౧ వివ.	అఱవ పదాంత 'న-మ' లలో 'న' కారమె ప్రాచీనము
౨ వివ.	తమిళ పదాంత పదాది నియమములు అఱవమున సున్నయే లేదు. తెలుఁగున వర్గపంచమాదేశము లేదు.
3 వివ.	అఱవ సరళోచ్చారణ మర్వాచీనము. అనునాసిక పరుష సంయోగమె ప్రాచీన కాలమున నుండెడిది.
౪ వివ.	అఱవమందలి యనునాసికస్థితి - ద్రావిడ భాషలలో నుచ్చారణ సౌలభ్యాపేక్షచే గల్గిన సరళాదేశాదులు- పరుష ద్విత్వములు - వీనిని దెల్పెడు శబ్దముల పట్టిక.

సూ వి ద్రా - పా సంధి - విషయసూచి

౫ వివ సరళాదేశాపరానతానమగు సజాతసంధలి పరుష ద్విత్వము అనునాసికాగమములు

మకారాంత శబ్దములమీఁది పరుష ద్విత్వములు

అజంత శబ్దముల మీఁది పరుష ద్విత్వములు

పొట్టి ఉ కారము మీఁది పరుష ద్విత్వములు

య్-ర్ ట్ అనువానిమీఁది పరుష ద్విత్వములు

౬ వివ మలయాళమునందలి పరుష ద్విత్వములు I మొ VI వ కలవు

౭ వివ కర్ణాటాంధ్రములలో నిట్టి పరుషద్విత్వానునాసికాగమాదులు లేవు కర్ణాటమునందలి సరళాదేశములు I మొ II వ కలవు I-II-II విషయముల యుదాహృతులు

౮ వివ తెలుఁగునందలి కళాద్రుత ప్రకృతికముల గజడదబ దేశము గసడదవాదేశము

౯ వివ సమాన పదములందలి ద్రావిడ సరళాదేశము లేవటను వివృతములు

౧౧ సూ ద్రావిడ భాషలలోని త్రిక సంధులు తెలుఁగునందలి త్రికసంధి - కర్ణాటమున లేదు

౧ వివ

౨ వివ అఱవమునందలి త్రిక శబ్ద వాచ్యములందు చుట్టు శబ్దముల ద్విత్వప్రాప్తులు అఱవమునందు యుష్మచ్ఛబ్దార్థమునను తోల్కాప్పియ ప్రయోగములు I ప్రయోగములు

3 వివ మలయాళమునందలి (అ-ఇ-ఎ శబ్దముల పరిహల్లు ద్విత్వ మగుట త్రిక సంధులు

౪ వివ కర్ణాటమున నీసంధి లేదు అ ఇ-ఉ-ఎ అనునవి దీర్ఘాంతములై

సూ. వివ. | ద్రా - సా సంధి - విషయసూచి

౧౨ సూ. త్రిత్వవాచి ద్రావిడ సంధి
౧ వివ. తెల్గులోని మూఁడు శబ్దము సంధి.
౨ వివ అఱవమందలి త్రిత్వవాచి సంధి
౩ వివ. కర్ణాట త్రిత్వవాచి సంధి.
౧౩ సూ. ద్రావిడ కర్త్రా'ది (కొఱు-చిఱు మొ) శబ్ద సంధి.
౧ వివ టు' అనుదాని ప్రాతిత్వము ద్రావిడ భాషలలో నగును.
౧౪ సూ. తెల్గు టు- గాగమసంధి.
౧౫ సూ. తెల్గు - రాగమసంధి
౧౬ సూ. తెల్గు - సామాసిక ను' గాగమ సంధులు
౧ వివ. ఈ న' కారము సంహితా య-వ'ల వంటిదను డా॥ కాల్డువెల్లుగారిది పొరపాటు
౨ వివ. తటకుం జెక్కులు' అనునది నీలంచ తదుత్పలంచ అనుదాని వంటిది
౩ వివ ప్రాకృతాదులలోని యవయవ న కార మొ మ ర ల విధింపఁబడుచున్నది.
౪ వివ. 'రాజునాన' షష్ఠ్యర్థక ద్వితీయా నకారసంధి.
౫ వివ ఈ నకారము లావయవికములు. డా॥ కాల్డువెల్లు గారు అణ్ణ" మున్నగు వానిలోని ణకార ముచ్చారణార్థకమనుటపొరపాటు. అది' అవణము' అనుదాని రూపమె
౧౭ సూ తెలుఁగు మ్ము-ఁబు-బు-ము' అనువాని వంటిదె'ంపు' అనునది- పు-ంపు'ల సంధి
౧౮ సూ. తెల్గు ఆమ్రేడిత సంధి
౧౯సూ.౧వి 'మొట్టమొదలు' మున్నగువాని యనాదివర్ణలోపము,
౨ వివ కర్ణాటామ్రేడిత సంధి-కడె + కడె=కట్టకడె. మొ

సూ. వివ.	ద్రా - సా సంధి - నామప్రకరణ విషయసూచి.
౦ సూ.	తమిళ సంధులు -
వివ.	ఆగమ 'న' కార సంధి -
వివ.	'న ణ' ల సంధి - తకార పరకము పొన్ + తీదు = పొన్ట్రీదు - (బంగారుచెడ్డది). మొ.
వివ.	తకార పరక 'ల' కార సంధి. కల్ + తీదు — కట్రీ (ట్రీ దు · (రాయి చెడ్డది) -
౪ వివ.	పరుష పరక 'ల-న' సంధి -
౫ వివ.	నకార పరక 'ల-న' సంధి.
౬ వివ.	దీర్ఘపూర్వక వ్యంజన లోప సంధి -
౭ వివ.	విశేషించి చెప్పనపుడు మలయాళమునకు తమిళ కార్యములె.
	—॥ నామ ప్రకరణము ॥—
౧ వివ.	ద్రావిడ వ్యాకరణములకు సంస్కృత వ్యాకరణమె మూలము.
౨ వివ	'ధాతు' శబ్దార్థమునందలి ప్రాచ్య పాశ్చాత్య పండితాభిప్రాయ భేదము - ప్రాచ్య పండితాభిప్రాయము చొప్పునధాతువు ప్రాతిపదికము మొదలగు విభాగములు.
౩ వివ.	ప్రత్యయ స్వరూపము.
౨౧ సూ.	లౌకిక పారిభాషిక లింగములు. తమిళ లింగము. ఉయ
౧ వివ	ర్తిణై అ:ఱిణై చొల్. నకారము పుంస్త్వబోధకము. ళకారము స్త్రీత్వబోధకము - రకారము బహుత్వబోధకము
౨ వివ.	తెలుఁగు లింగము. మహత్తు-మహతి-అమహత్తు మొ.
౩ వివ.	కర్ణాటక లింగము. ఇందలి పున్న పుంసకతాదులు మహదాది స్వరూపములు.
౪ వివ.	తెలుఁగునందలి స్త్రీ సమాసములు.
౫ వివ.	తెల్గు స్త్రీ ప్రత్యయములు.

వివ. ద్రా-ప్రా సంధి నామవ్యాకరణ విషయసూచి సూ

౬ వివ కర్ణాటక స్త్రీ ప్రత్యయములు

౭ వివ అరవమందలి స్త్రీ ప్రత్యయములు

౮ వివ సంస్కృతమునందలి దీర్ఘాంతములు హ్రస్వములై ద్రావిడ భాషలందు వాడఁబడును

౯ వివ ద్రావిడ వచనములు

౨౨ సూ. సంస్కృత విభక్తులె ద్రావిడ భాషలందును విభక్తులు

౧ వివ అరవమునఁ దమిళమునఁ సంస్కృత విభక్త్యర్థమె చేర్పఁబడెను సంస్కృత విభక్తులు

౨ వివ ద్రావిడ ప్రథమైకవచనము ప్రాతిపదిక రూపముననె యుండును కర్ణాటాంధ్ర పండితులు ప్రథమైకవచన ప్రత్యయము నిల్పి దానికి లోపమును విధింతురు

౨౩ సూ. ద్రావిడ ప్రథమా బహువచన ప్రత్యయములు— రు-లు-కళ్ మొ I తమిళము II కర్ణాటకము III తెలుఁగు

౨౪ సూ ద్రావిడ భాషలందు ద్వితీయాదులు ప్రథమపై నిల్చును విభక్తి పూర్వాగమములు నగును

౧ వివ అరవమున ఇన్-అన్-అన్-అత్తు-అమ్-ఒన్-అక్కు-ఇక్కు-వత్తు మొదలగు విభక్తి పూర్వాగమములు ద్వితీయాదులందు నిల్చును

౨ వివ కర్ణాటము-విభక్తి పూర్వాగమములు తృతీయాదులు పరమగునపుడగును

3 వివ తెలుఁగు విభక్తి పూర్వాగమములు

౪ వివ ద్రావిడ విభక్తులు మలయాళ విభక్తులు - తమిళ విభక్తులు - కర్ణాట విభక్తులు హళసగన్నడ విభక్తులు తెల్గు విభక్తులు

సూ. వివ.	ద్రా-భా-నామప్రకరణ విషయసూచి
౫ వివ	ద్రావిడ విభక్తుల పరస్పర సామ్యములు I తమిళ మలయాళ విభక్తుల సామ్యము I కర్ణాట ప్రత్యయముల సామ్యములు II తెల్గు విభక్తిప్రత్యయముల సామ్యము
౬ వివ	అఱవవిభక్త్యంత సిద్ధరూపములు-అస్మదాది సర్వనామములు సంఖ్యావాచకములు నామములు దిగ్వాచులు సంబోధనము
౭ వి.వ	కర్ణాట విభక్త్యంత సిద్ధరూపములు -సర్వనామములు నామములు - సంఖ్యావాచకములు - దిగ్వాచకములు - సంబోధనము
౮ వివ.	ద్రావిడ దిగ్వాచకముల యర్థవివరణము అఱవము కర్ణాటకము - తెలుఁగు,
౯ వివ.	హొసగన్నడ విభక్త్యంత సిద్ధరూపములు - సర్వనామములు - నామములు - సంఖ్యావాచకములు
౧౦ వివ	తెల్గు విభక్త్యంత సిద్ధరూపములు - నామములు సంబోధనము సర్వనామముల వివృతి-ఎవ్వతె-ఒక్కతె-మొదలగు వానిరూపములు వాఁడు మొదలగువాని 'డుజ్' ప్రత్యయ సాధనము వాఁడు-వీఁడు దాని వేని- మున్నగు వాని సాధనము అస్మదాది సర్వనామ శబ్ద రూపములు
౧౧ వివ	తెల్గు హలంత రూప సాధనము
౧౨ వివ.	కూఁతురిన్ - మఱఁదలిన్ - మొదలగు రూపములు ఔపవిభక్తిక సిద్ధ రూపములు
౧౩ వివ	ద్రావిడ సంఖ్యావాచకములు
౨౫ సూ.	విశేషణమును ద్రావిడ భాషలలోఁ దఱుచుగా దచ్ఛబ్దాంతములై యుండును
౧ వివ	అఱవ విశేషణములు
౨ వివ.	కర్ణాటక విశేషణములు
౩ వివ.	తెలుఁగు విశేషణములు

సూ. వివ.	ద్రా-సా. నామక్రియా ప్రకరణముల విషయసూచి
౪ వివ.	సంఖ్యావాచక విశేషణములు. కన్నడము.
౫ వివ.	విశేష్యము విశేషణ మగునపుడు తమిళమున 'తు' అను ప్రత్యయము సంధించి ద్విరుక్తి నందును.
౬ వివ.	'పేరు' శబ్ద రూపములు.
౨౩ సూ.	సమాస విభక్త్యాదులు లోపించును. క్రియాకారక సమాసము కర్ణాటాఱవములలోఁ గలదు- తెల్గున లేదు,
౧ వివ.	తమిళ సమాసములు-క్రియాకారక సమాసము.
౨ వివ.	ఉపమా సమాసములు. క్రియాజన్య విశేషణ సమాసములు. బహువ్రీహి మొదలగు సమాసములు.
3 వివ.	కర్ణాటక సమాసములు. I క్రియాకారక సమాసము II తద్భిన్న సమాసములు. కర్ణాటక బహువ్రీహ్యాది సమాసములు.
౪ వివ.	తెలుఁగు సమాసములు.
౫ వివ.	'కుఱు - చిఱు' మున్నగువాని సమాసములు - కర్ణాటము :- తెల్గు :-
	— క్రియా ప్రకరణము —
౧ వివ.	ద్రావిడ ధాతు లక్షణము. ద్రావిడ ధాతువుల తుదిని "గు — బు — దు — న్దు — మ్బు — చు — ఇంచు — ఇసు" అనువానిలో నేదేని కొన్నియెడలఁ జేరును ఇవి చేరని ధాతువులును గలవు.
౨ వివ.	ప్రాచీనకాలమునఁ దమిళ ధాతువులతుదను 'కు' ప్రత్యయము కాలత్రయమునను బురుషత్రయమునను జేయుచుండెడిది. కాలక్రమమున దానిపైని గాల పురుష బోధక ప్రత్యయములు చేరసాగెను. అపుడు 'కు-తు' అనునవి యాగమములుగా వాడఁబడుచున్నవి.(క్రియా-

సూ వివ (ద్రా - పా క్రియా ౨-౩-౪ వివ)

క్రమముగానవి ధాత్వవయవములని తలంపఁబడుచున్నవి సంస్కృత ధాతువులపైని దమిళమున ఇ తెనుఁగున ఇంచు కన్నడమున ఇసు అనునవి స్వార్థమునఁ జేరును ప్రేరణమునను నవి చేరును

తమిళ ప్రేరణ ప్రత్యయములు - వి పి-ప్పి- అను
3 వివ నవియు తు చు కు టు-ఉ-పు అనునవియు నయి యున్నవి ఇందు (వ్ + ఇ) = వి (ప్ + ఇ) పి (ప్ప్ + ఇ) = ప్పి అనునవే ప్రేరణ ప్రత్యయములనియు తు ప్రభృత్యంతములు కావనియు నవి సకర్మక మాత్రములై యనియు డా కాల్డ్వెల్లుగారి మతము తు అనుదాని రూపాంతరములై చు ప్రభృతులు ఇవి చేరుటచేత ధాతువు తుదిభాగము ద్విరుక్త మగును తెల్గునఁ ప్రేరణేంచుక్క మీఁదఁ ప్రేరణేంచుక్క నిలువదు ప్రేరణార్థకములగు " చుక్ - పుక్కల మీఁదను స్వార్థేంచుక్క మీఁదను ఇంచుక్క నిల్చును తంజాదులకు స్వార్థమున ఇలు-ఇలు అనునవియు దాని ప్రేరణమున ఇంచు " అనునదియు నగును అపుడు ఇల్లు ఇలు లోపించును స్వార్థమందును గొన్ని ధాతువులకు ఇల్లు-ఇలు వచ్చును అంతర్గత ప్రేరణమును తెల్గునఁ గలదు కర్ణాటమున స్వార్థమందును ప్రేరణమునను ఇసు అనునదే యగును స్వార్థ మే యనఁదగు తెక్కలో తీర్యర్థమునఁ గర్ణాటమున ఇసు వచ్చును ప్రేరణేంచుస్వరకత్వమునఁ తెక్కలో తీర్యర్థక మగు ఇసు ప్రత్యయము లోపించును

౪ వివ సంస్కృతమందలి "సన్నంత (ఇచ్ఛార్థక) యఙంత-యఙ్లుగం (ముహుర్ముహురర్థక) కావ్యాది ద్రావిడ భాషలందు లేవు తెలుఁగున నామధాతువు లనేకముగఁ గలవు

సూ వివ (ద్రా-సా క్రియా ౫-౮ వివ. ౨౪ సూ ౧౨/౨౪ వివ.

౫ వివ. కర్మార్థకములు-కర్త్రర్థక కర్మార్థక వాక్యములు అలివ కర్మార్థము - కర్ణాట కర్మార్థకము - తెలుఁగు కర్మార్థకము.

౬ వివ. ద్రావిడ భాషలలోఁ గర్మార్థక ప్రయోగము లేదను డా. కాల్డువెల్లు మొదలగువారి వ్రాఁతలు సరికావు.

౭ వివ సంస్కృతమునఁ గర్మార్థమున 'యక్' ప్రత్యయము చేరును ద్రావిడ భాషలలో 'పడు పట్టు' ధాతువు లిట్టి యర్థము కలవి

౮ వివ. ఆత్మనేపద వివరణము - అలివ కన్నడములలో కొళ్ తెల్గున కొను' అనునవి యాత్మనేపదార్థమునఁ జేరును సంస్కృతాత్మనే పదక్రియలు — పాణిని మతము క్త్వాంతముపై నాత్మనేపదపు కొను' నిల్చు ననుట సరికాదు. కేవల ఉ కారము క్త్వార్థమున నిల్చుననుట యవివేక కృతము

౨౭ సూ. ధాతువు తుదిని గాలబోధకము నిల్చును తర్వాతఁ బురుషబోధకములు నిలుచును వ్యతిరేకమున 'అ - ఆ' అనువానిలో నేదేని ద్రావిడ భాషలలో ధాతువుతుదిని నిలుచును సంస్కృతమున న - నా నో శబ్దము లీ యర్థమును నిర్వహించును.

౧ వివ వ్యతిరేకార్థ విషయమున సంస్కృత ద్రావిడ భాషలకుఁగల భేదము కర్ణాట పండితులువ్యతిరేక ప్రత్యయము లేదనిరి అది సరికాదు సర్వనామముల తుదివర్ణములె ద్రావిడ భాషలలోఁ బురుష బోధకములు

౨ వివ. ప్రాచీన కర్ణాటక పురుషబోధక ప్రత్యయములు వ్యతిరేకోదాహృతులు

సూ. వివ. | ద్రా-భా. ప్రయో-౨౩_౨౮సూ. ౩ ౫/౨౩/౧-౭/౨౮ వివ.

భూతార్థకము,

౩ వివ | హళెగన్నడ పురుషబోధక ప్రత్యయములు. వ్యతిరేకోదాహృతులు,

౪ వివ | అఱవ పురుషబోధక ప్రత్యయములు. వ్యతిరేకోదాహృతులు

౫ వివ | తెలుఁగు పురుషబోధక ప్రత్యయములు వ్యతిరేకోదాహృతులు

౨౮ సూ. | ద్రావిడ భాషల భూతార్థక ప్రత్యయములు రెండేసి భూతార్థక ప్రత్యయములు చేరుటయుఁ గలదు

౧ వివ | సంస్కృతమునందలి భూతచిహ్నము త-న'లలోఁది సంబంధము

౨ వివ | అఱవమునందలి భూతకాలిక చిహ్నములు ఉదాహరణములు తుదివర్ణము ద్విరుక్తమగుట యొక భూతచిహ్నమె యని భ్రమింపరాదు

౩ వివ. | అఱవమందలి భూతచిహ్నమగు త' కారము సంధివశమున 'ఱ-ట' అను నక్షరములుగా మాఱును సరళాదేశవశమున నవి మాఱును ఉదాహృతులు

౪ వివ. | తమిళమందలి అన ప్రత్యయాంతర రూపములు

౫ వివ | అన' ప్రత్యయముపై నిబుపురుషబోధక ప్రత్యయములు నిల్పుట యారంభించెను అన ప్రత్యయమునకు ముందుఁ గాలబోధక చిహ్నములు నిలుచును

౬ వివ. | తు' ప్రత్యయ మఱవమున భూత భావులలోఁ జేరును ప్రాచీన కాలమున క ప్రత్యయము మీఁదవలెనే దీని పైని నైతము పురుషబోధక ప్రత్యయములు లేవు కాలక్రమమున నవి చేరనారభించెను

౭ వివ. | మలయాళ భూతకాలము ఇందిపుడు పురుషబోధక చిహ్నములు చేరవు కాలిక చిహ్నములు చేరును ఇ' అనునది భూతకాలిక చిహ్నము

సూ: వివ. ద్రా-పా, వ్యా-౨౮-౨౯ సూ ౮-౧౨/౨౮-౧-౪/౨౯ వివ.

భూత భావి కాలములు.

౮ వివ. మలయాళమున 'తు' వికారమగు 'చు' అనునది భూత చిహ్నము. ఉదా - అడిచ్చు (కొట్టితివి) పాచీన కాలమునఁ బురుషబోధక స్థితియు నుండెడిది.

౯ వివ ప్రాచీనకర్ణాటక భూత చిహ్నములు. ఉదాహృతులు

౧౦ వివ. 'కుమ్-గుమ్' అనునవి కన్నడమునఁ బ్రథమపురుషమునఁ గాలక్రియమును బోధించును.

౧౧ వివ. నవీన కర్ణాటకము భూతకాలము. ఉదాహృతులు

౧౨ వివ. తెలుఁగు భూతకాలము-ఉదాహృతులు.

౨౯ సూ. దాృవిడ భావిచిహ్నములు 'వ ప-బ' అనునవి తెలుఁగున నజ్యంత ధాతువుపై 'కల శబ్దము నిల్పుట భావిచిహ్నము.

౧ వివ. అఱవమునందలి భవిష్యత్కాలము. ఉదాహృతులు

౨ వివ అఱమున భవిష్యత్కాలమున 'కు ప్రత్యయాంతములు వాడఁబడును.

౩ వివ. కుప్రత్యయాంతముల పైఁ గాలక్రియమునఁ బురుష బోధక ప్రత్యయములు చేరసాగెను ఉదాహృతులు.

౪ వివ. మలయాళమున "ఉమ్" ప్రత్యయమె భావిబోధకము ప్రాచీన కాలమునఁబురుషబోధక ప్రత్యయములు డెడివి.

౫ వివ పాచీన కర్ణాటక భవిష్యద్రూపములు, ఉదాహృతులు "కుమ్ గుమ్" అనునవి భవిష్యత్కాలమునఁ బ్రథమ పురుషమును దెల్పెడివి.

౬. వివ. నవీన కర్ణాటకము భవిష్యద్రూపములు-ఉదాహృతులు.

౭ వివ తెలుఁగు భవిష్యద్రూపములు నజ్యంత కల'శబ్ద ఘటిత ధాతూదాహృతులు.

సూ వివ. (ద్రా-పా. క్రియా ౩౦-౩౪ సూ. ౧-౬/౩౦ ౧ ౬/౩౨ ౧-౪/౩౩

౮ వివ. తెలుఁగు తద్ధర్మార్థకములు-వాని యుదాహృతులు తెలుఁగు వ్యావహారిక తద్ధర్మ రూపములు.

౩౦ సూ. ద్రావిడ వర్తమానకాల ప్రత్యయములు.

౧ వివ. వర్తమానకాలస్వరూపము.

౨ వివ. ప్రాచీన కర్ణాటక వర్తమానకాల ప్రత్యయములు. ఉదాహృతులు.

౩ వివ. తమిళ వర్తమాన కాలము - ఉదాహృతులు.

౪ వివ. మలయాళ వర్తమాన కాలము. ఉదాహృతులు.

౫ వివ. తెలుఁగు వర్తమానకాలము. ఉదాహృతులు.

౬ వివ. హొసగన్నడ వర్తమానకాల రూపములు - ఉదాహృతులు.

౩౧ సూ. ద్రావిడ విధ్యర్థక ప్రత్యయములు. వానివ్యుత్పత్తి.

౩౨ సూ.

౧ వివ ప్రాచీన కర్ణాటక విధ్యర్థకములు-ఉదాహృతులు

౨ వివ. నవీన కర్ణాటక విధ్యర్థకములు-ఉదాహృతులు.

౩ వివ. తమిళ విధ్యర్థకములు ఉదాహృతులు.

౪ వివ. మలయాళ విధ్యర్థకములు. ఉదాహృతులు.

౫ వివ. తెలుఁగు విధ్యర్థకములు. ఉదాహృతులు.

౬ వివ, తెలుఁగున వ్యతిరేకక్రియలమీఁద 'ఆయ్యా' దులు చేర్చుటచే నేర్పడు విధ్యర్థకములు

౩౩ సూ. ద్రావిడాశీ రాద్యర్థకములు.

౧ వివ. అఱవమందలి యాశీరాద్యర్థకములు.ఉదాహృతులు.

౨ వివ. మలయాళాశీ రాద్యర్థకములు - ఉదాహృతులు.

౩ వివ. ప్రాచీన కర్ణాట కాశీరాద్యర్థకములు-ఉదాహృతులు.

౪ వివ తెల్గునందలి యాశీరాద్యర్థకములు-ఉదాహృతులు.

౩౪ సూ. ద్రావిడభాషలందలి యసమాపక క్రియలు-వాని వైవిధ్యము. విధేయ విశేషణములు.

సూ. విశ. — ద్రా-పా. క్రియా. ౩౫ మొ. ౩౮ సూ.
౧-౪/౩౫, ౧-౪/౩౬. ౧ ౫/౩౭ ౧ ౪ ౩౮)

౩౫ సూ. — ద్రావిడ క్రియాజన్య విశేషణ ప్రత్యయములు. 'అ-ఉమ్-ఎడి-ఎను-అవి'' అనునవి.

౧ వివ. — అఱవ క్రియాజన్య విశేషణములు ఉదాహృతులు

౨ వివ. — ప్రాచీన కర్ణాటక ధాతుజ విశేషణములు. ఉదాహృతులు.

౩ వివ. — నవీన కర్ణాట ధాతుజ విశేషణములు-ఉదాహృతులు

౪ వివ. — తెలుఁగు ధాతుజ విశేషణములు - వాని యుదాహృతులు

౩౬ సూ — ద్రావిడ భాషలయందలి లాక్షణిక అవ్యయములు

౧ వివ. — అఱవమందలి లాక్షణిక అవ్యయములు.

౨ వివ. — ప్రాచీన కర్ణాటక లాక్షణిక అవ్యయములు. ఉదాహృతులు

౩ వివ. — నవీన కర్ణాటక లాక్షణిక అవ్యయములు ఉదాహృతులు

౪ వివ. — తెలుఁగునందలి లాక్షణిక అవ్యయములు ఉదాహృతులు

౩౭ సూ — ద్రావిడ భావార్థక ప్రత్యయములు.

౧ వివ. — డా. కాల్డువెల్లుగారు వ్రాసిన భావార్థక రూపము లేదనవచ్చును.

౨ వివ. — అఱవమందలి భావార్థకములు-ఉదాహృతులు.

౩ వివ. — ప్రాచీన కర్ణాటక భావార్థకములు-ఉదాహృతులు.

౪ వివ. — నవీన కర్ణాటక భావార్థకములు-ఉదాహృతులు.

౫ వివ. — తెలుఁగునందలి భావార్థకములు ఉదాహృతులు

౩౮ సూ. — ద్రావిడ భాషలందలి ధర్మవాచకములు.

౧ వివ — తమిళ ధర్మవాచకములు. ఉదాహృతులు

౨ వివ — మలయాళ ధర్మవాచకములు-ఉదాహృతులు.

౩ వివ. — కర్ణాటక ధర్మవాచకములు-ఉదాహృతులు.

౪ వివ. — తెలుఁగు ధర్మవాచకములు-ఉదాహృతులు.

తద్ధితాది ప్రకరణము

౩౯ సూ ద్రావిడ భాషలందలి తద్ధితములు-కృత్తులు అను వాని స్వరూపము

౧ వివ సామ్యములేని కృత్తద్ధితాదు లాయాభాషల వ్యాకరణములనుండి తెలియఁదగును.

౨ వివ. కృత్ప్రత్యయముల ద్వైవిధ్యము I ధాత్వర్థస్ఫూర్తి గలవి II ధాత్వర్థమును గోల్పోయినవి ఉదాహృతులు

౪౦ సూ ద్రావిడ భాషలం దపత్యార్థకాదులు లేవు తద్ధిత ప్రత్యయాంత నామములును కృత్ప్రత్యయాంతనామములును గొన్ని గలవు

౧ వివ ద్రావిడ భాషలం దపత్యార్థక తద్ధితాదులు లేవు సంస్కృతమునఁగలవు అట్టితత్సమముల యుదాహృతులు

౨ వివ కర్ణాటమున సంస్కృత వాఙ్నాధిక్యముచేఁ బ్రవేశించిన సంస్కృత తద్ధితాకారములు కర్ణాటభాషాశబ్దములమీఁది తద్ధిత నామములు ఉదాహృతులు

3 వివ. కర్ణాటకమందలి ఇగ' ప్రత్యయము దాని యర్థములు ఉదాహృతులు

౪౧ సూ. స్త్రీప్రత్యయములు తద్ధితములు కావు కర్ణాట భాషా భూషణ కర్త వానిని తద్ధిత ప్రకరణమునఁ జెప్పెను. స్త్రీప్రత్యయములెల్ల నామప్రకరణమునఁ గలవు

౧ వివ 'తెల్గు = ప్రాచీనకర్ణాట'ము – నవీనకర్ణాటకము – అఱవము' అను భాషలలోని భావార్థక 'తన' ప్రత్యయోదాహృతులు పైభాషలలోని భావార్థకమగు ఇక' ప్రత్యయము పైభాషలలోని భావార్థకమగు పు' ప్రత్యయము భావార్థములగు షమి – మె-మై మ- ప్రత్యయములు.

సూ. వివ. ద్రా-పా. ౪౧.౪౨.సూ.౪౨/౪౧-౨/౪౨ వివ

మత్వర్థీయములు కృత్తులు

౨ వివ. 'తెల్గు-కన్నడము తమిళము' అను భాషలలో సామ్యముగల మత్వర్థీయమగు 'ఇ' ప్రత్యయము మదాహృతులు.

౪౨ సూ. ద్రావిడ కృత్తుల స్వరూపము - ఉదాహృతులు:

౧ వివ. ఉదాహృతులు

౨ వివ వివిధ కృదంతముల పై భాషల శబ్దముల యుదాహృతులు-ధాతురూపమువలె నుండు నామములు. 'అ' ప్రత్యయాంతములు 'ఇమి మై మె' అను కృత్తులు. 'ఇక-కె-క' అనెడి కృత్తులు 'త' ప్రత్యయాంతములగు కృదంతములు. 'ఇ' ప్రత్యయాంతములగు కృదంతములు

తద్ధితాది ప్రకరణము ముగిసెను.

ద్రావిడభాషా సామ్యములు

(ద్రా. సా. ౧౭) సంక్షాప్రకరణము.

౧౭వ :— మధ్యాసియావాసులగు "ఆర్యులును, ద్రావిడులును' హిందూదేశపు వాయవ్యమూలనున్న 'అఫగనిస్థానమునుండి (ద్రావి. పరి. ౨౫ పుట) వచ్చిరి. ద్రావిడులు దక్షిణహిందూస్థానమునందును, "ఆర్యులు" ఉత్తర హిందూస్థానమునందును, స్థిరపడుట వలనఁగా ద్రావిడులు హిందూదేశమునకు ముందువచ్చిరనియుఁ దర్వాతవచ్చిన యార్యులచేత దక్షిణమునకుఁ దఱుమఁబడిరనియుఁ దోఁచుచున్నది.

ఉత్తరహిందూస్థానమునను్న ప్రాకృతములు—హింది-బెంగాలీ మరాటీ మొదలగు గౌడభాషలను బట్టియు, దక్షిణహిందూస్థానమునఁ గల, తమిళము, (చోళపాండ్యదేశములు, మలయాళము (కేరళదేశము) కర్ణాటము (మైసూరు-బెంగుళూరు). తెలుఁగు (ఆంధ్రదేశము) మున్నగు ద్రావిడ భాషలను బట్టియుఁ బైవిషయము లూహింపఁబడుచున్నవి. (చూ. ద్రా-పరి. ౯ పుట).

క్రీస్తునకుఁ బూర్వము ౨౩౮ సం॥ మొదలుగ నాంధ్రదేశమును బాలించినవారు శాతవాహను లనెడి యాంధ్రరాజు లగుటచేత నాంధ్రదేశము ప్రాచీన కాలమున నర్మదానదివఱకు వ్యాపించి యుండెనని తలఁపనగును. ఈ శాతవాహనులలోని వాఁడగు శాలివాహనుఁడు క్రీ. శ. డెబ్బదెనిమిదవ (౭౮) సంవత్సరమున విక్రమార్కునిజంపి తన శకమును స్థాపించెను. ఇపుడు నడచుచున్నదా శాలివాహనశకము, "యుధిష్ఠిరశకము-౩౦౪౪ సం॥, విక్రమశకము-౧౩౫ సం॥, శాలివాహనశకము-౧౮౦౦ సం॥, విజయాభినందన శకము ౧౦౦౦౩ సం॥.

నాగార్జునశకము ౪౯౦౦౦౨౭ సం॥, "కలికశకము-౫౦౫౯ సం" అని కలియుగశకములను జ్యౌతిషికులు చెప్పుచున్నారు

ఈ శాతవాహనులు ఉత్తమక్షత్రియులు మనుధర్మశాస్త్రము నందును, ఐతరేయబ్రాహ్మణమునందును గ్రామబహిర్వాసులుగ నిరసింపఁబడినవారు "ఆంధ్రులు" గు నార్యులు. ద్రావిడులన్ననో "ఆంధ్రులు" మనుధర్మశాస్త్రాదులు తక్కిన తమిళాది-ద్రావిడజాతులను స్మరింపకుండుటయే వానియందుఁ జెప్పఁబడినవ్రాత్యార్యులగు "ఆంధ్రులు" అని స్పష్టపఱచుచున్నది.

శాతకర్ణి మొదలగువారు పాలించిన యాంధ్రదేశము మిక్కిలి విశాలమైన దగుటచే వారు తాము దక్షిణాపథ ప్రభువులమని శాసనములలో వ్రాసికొనిరి "దక్షిణాపథపతేః శాతకర్ణేః" అని క్రీ శ. ౧౫౧ సంవత్సరపు రుద్రదాముని శాసనము పేర్కొనుచున్నది వీరు క్రీ శ. ౨౦౭ వఱకు నాంధ్రదేశమును పాలించిరి (చూ. "వ్యా.సం." ౧౭౧ పుట, ద్రా-పరి ౬౪ పుట).

కాలక్రమమున నాంధ్రదేశపు వైశాల్యము తగ్గినది. ఇపుడు "తెలింగాణము - అనంతపురము - కడప - కర్నూలు - చిత్తూరు - గుంటూరు - కృష్ణ - నెల్లూరు - గోదావరి. విశాఖపట్టణము - శ్రీకాకుళము (గంజాముజిల్లా)" అనుప్రదేశములుమాత్రము 'ఆంధ్ర' దేశము

శాతవాహనుల వెనుక ఇక్ష్వాకులు (క్రీ శ. ౨౭౫ సం॥ వఱకు) బృహత్పలాయనులు (క్రీ శ మూఁడవ శతాబ్ది), శాలంకాయనులు-పల్లవులు (క్రీ శ ౪౭౦ వఱకు), విష్ణుకుండినులు (క్రీ॥ శ॥ ౫౦౦ మొ॥ ౬౭౫ సం॥ వఱకు), రేనాటిచోడులు (క్రీ॥ శ॥ ౬-౭ శతాబ్దములు), తూర్పుచాళుక్యులు (క్రీ॥ శ॥ ౬౧౫ సం॥ మొదలు ౧౩ శతాబ్ది వఱకు), కాకతీయులు (క్రీ॥ శ॥ ౧౩-౧౪ శతాబ్దములు), రెడ్డిరాజులు (క్రీ॥ శ॥ ౧౪ ౧౫ శతాబ్దములు), సాళువరాజులు (క్రీ॥ శ॥ పదునేనవశతాబ్దము), తుళువరాజులు (క్రీ॥ శ॥ ౧౬ శతాబ్ది), ఆర్వీటిరాజులు (క్రీ॥ శ॥ ౧౭ శతా-

బ్దము, తురుష్కులు (క్రీ॥శ ౧౮ శతాబ్దము) ఆంగ్లేయులును (౧౮-౧౯ శతాబ్దములు నిరువదవ శతాబ్దము సగము) పాలించిరి ఇపుడు స్వరాజ్యము వచ్చినది. (౨౦ శతాబ్ది యుత్తరార్థము).

ఈ యాంధ్రదేశము "ద్రాక్షారామము - శ్రీశైలము మహాకాళేశ్వరము (కాళిదాసు వర్ణించిన మహాకాళనాథక్షేత్రము)" అను మూఁడు లింగములు సరిహద్దులుగాఁగల కావున దీనికి "త్రిలింగదేశము" (దీని తద్భవము - తెలుంగు = తెనుంగు) అను పేరు గల్గినది. ఈవిషయము బ్రహ్మాండపురాణమునఁ గలదు (చూ. వ్యా-సం' ౧౭౦ పుట). కొందఱు తెనుఁగుశబ్దము మొదటిదని వేఱువిధముగ వ్రాయుదురు "ల" కారము నకారముగఁ బరిణమించునుగాని (లాంగలము = నాఁగలి) "న" కారము 'ల' కారముగఁ బరిణమింపదు.

ఆర్య ద్రావిడ భాషల వంశవృక్షము ఇది ద్రావిడభాషాపరిశీలనము ౧౧ పుట మొదలుగఁ గలదు.

ఆదిమ భాష

- ఇండో యూరపియను భాషలు
  - ప్రాచ్యభాషలు = ఆర్య భాషలు — చూ. I పటము
  - పాశ్చాత్య భాషలు — చూ. II పటము
- సిథియను భాషలు ఆసియాలోనివి
  - మూలద్రావిడ భాష చూ III పటము
  - ఇతర సిథియను భాషలు చూ. IV పటము
- సెమెటిక్ భాషలు ఈజిప్టు అరేబియా, సిరియా
- కాకస్ భాషలు మొదలగునవి

I పటము

ప్రాచ్య భాషలు



II పటము

పాశ్చాత్య భాషలు



III పటము

మూలద్రావిడభాష

- మలయాళము
- అరవము
- కర్ణాట
- తెలుగు
- తుళు
- కూర్గ
- తొద
- కోత
- గోండు
- కు
- మాలెరు
- ఒరావన్

వీనిలో విశాల వాఙ్మయము గలవి మొదటి నాల్గుభాషలును అందు మలయాళము కొడుందమిళము నుండి యేర్పడినది; తుది రెండును బెంగాలులోని రాజమహల్ కొండలలోనివి.

IV పటము

ఇతర సిథియను భాషలు

- సామోయిడాన్ భాష
- ఉగ్రియన్ భాషలు
- ఫిన్నిష భాషలు
- తుర్కిష భాషలు
- టాన్గాక్ భాషలు
- మంగోలియా
- మంచూరియా
- హంగేరియా
- తురేనియాక్ భాషలు

సంస్కృతద్రావిడభాషల సంబంధతత్ప్రభావములు.

పయినీతి నిండో'యూరోపియను భాషలును ద్రావిడభాషలును గొంత సంబంధము గల్గియున్నవి. అందును నార్యభాషలలోని సంస్కృతము ద్రావిడభాషలకు మిక్కిలి సన్నిహితము. కాన నీ రెండు జాతులకును నాంతరంగిక సంబంధము గలదు. (చూ. ద్రా-పరి ౭౫ V విష. ౩౭౫ పుట). ప్రాచీన కాలమున నొక్కచోటనుండుట, తర్వాత నొక్క హిందూదేశమునకు వచ్చి యిచటం గలసియుండుట, (చూ. ద్రా-పరి. ౧౭-౨౨ పుటలు), మున్నగునవె యీ రెండుజాతులయొక్క యట్టి యాంతరంగిక సంబంధమునకుం గారణములు. చాలవఱకు సంస్కృతములోని యక్షరములె ద్రావిడభాషలందును గలవు. ఉచ్చారణ శ్రమాపాదకములగు సంస్కృతములోని మహాప్రాణములు ద్రావిడ భాషలందు లేవు ద్రావిడభాషలలోని 'ట' వర్గము సంస్కృతమునం బ్రవేశించెను కాని సంస్కృతమున సహజముగ లేదను వాదము కల్ల. (చూ. ద్రా-పరి ౨౦ విష. ౧౫౭ పుట మొ). మిక్కిలి ప్రాచీనమగు ఋగ్వేదమునందె 'ట'వర్గము విస్తరించియున్నది సంస్కృత సంధుల లోని పరరూపసంధి ద్రావిడభాషలలో మిక్కిలి సహజమగుటచేత విస్తరించినది. సంస్కృతమునందలి పారిభాషిక లింగము ద్రావిడభాషలలో లేదు. గాని దాని పోలికలు చాలం గలవు. సంస్కృత ద్వివచనము ప్రాకృతములందె లేదు. ద్రావిడభాషలలో లేదని వేఱుగం జెప్పనేల? విభక్తుల పేరులు సంస్కృతములోనివె కాని విభక్తిప్రత్యయములు ద్రావిడ భాషలలోనివి వేఱు. సంస్కృత స్త్రీప్రత్యయములు కొన్ని హ్రస్వములగుచు ద్రావిడభాషలదుం గలవు. కారకములు కొన్ని సంస్కృత ద్రావిడ భాషలకు తుల్యములైనను వ్యత్యాసమును మిక్కిలిగ నున్నది. సమాసములందును తద్ధితములందును గొంత పోలిక యున్నను నపత్యార్థక తద్ధితములును దరతమ ప్రత్యయార్థకములును తద్ధిత ప్రత్యయయోగమునం బహ్వాదిస్వరవృద్ధియు నుపధాస్వరగుణము సంబంధార్థక తద్ధిత ప్రత్యయములును మొదలగునవి ద్రావిడ భాషలందు లేవు. ప్రేరణార్థకరూపములు రెండు కుటుంబములందును గలవు. కాని రూపములందుం బోలిక తక్కువ. "సన్నంతములు యఙంతములు యఙ్లుగంతములు నామధాతురూపములు" అనువాని యర్థ

ములుగల ప్రత్యయములైనను ద్రావిడభాషలలో లేవు. వానినుండి కృదంతములుపుట్టుటలేదని వేఱ చెప్పనేల? కర్మార్థకరూపములు ద్రావిడ భాషలందును గలవుగాని వానిరూపములకుఁ బోలిక లేదు. పరస్మైపదాత్మనేపద ప్రత్యయభేదము ద్రావిడభాషలలో లేదు కాని యొకవిధమగు నాత్మనేపదప్రాప్తి ద్రావిడభాషలలోఁ గలదు. వర్తమాన భవిష్యదర్థకరూపములు శబ్దాంతర మేళనమున ద్రావిడభాషలలోఁ గల్గును. సంస్కృతభాషలలోఁ బ్రత్యేక 'ల'కారములును బ్రత్యయములును గలవు. ద్రావిడభాషలలో లేవు సంస్కృతమున 'న' శబ్దయోగమున సిద్ధించు వ్యతిరేకార్థము ద్రావిడభాషలలో 'అ' ప్రత్యయము యోగమున సిద్ధించుటయు దానికొక 'ల' కారమున్నటిదియుఁగలవు. సంస్కృతమందును గొన్ని మొదల 'న' శబ్దమునకు మాఱుగ 'అ' శబ్దము నిల్చుట గలదు. ఊహార్థక 'తి' కార విషయమున రెండు కుటుంబములకును గొప్ప పోలిక గలదు. సంస్కృతప్రసిద్ధ వికరణములవంటివి ద్రావిడ భాషలలో లేవు. దానివలనఁ గ్రియారూపభేదములు గల్గుటయు ద్రావిడ భాషలలో లేదు. పురుషబోధక ప్రత్యయములు సర్వనామశబ్దముల తుదివర్ణములై ద్రావిడభాషలలో వెలయుచున్నవి సంస్కృతమున సర్వనామశబ్ద సంబంధము పురుషబోధక ప్రత్యయములలోఁగానరాదు. కృదంతములు రెండుకుటుంబములందును గలవుగాని వానికిఁ బోలిక యించుకేని యగపడదు. వాక్యరచనమున రెండు కుటుంబములకును గొంతపోలిక యగపడుచున్నది.

ఇట్లు సన్నిహిత నివాస సంబంధమున రెండుకుటుంబములకును గొంత సంబంధమగపడుచున్నను నీక్రింద వివరింపబడు కారణములచే నవి యేకకుటుంబకము లనుటకు వలనుపడదు. ప్రాకృతములవలె ద్రావిడభాషలన్యభాషాపరిణామసిద్ధములని యొకమాత్రమును జెప్పరాదు.

సంస్కృత పరిణామము ప్రాకృతము

ప్రాకృతములు సంస్కృతపరిణామములే యని చెప్పనగును. "సిధం రఞో. సిరి పుతస సామి సిరి పులుమావిస సవచ్ఛర పిణ్డాసు తరియూనం కవానాతెర గహపతిస పుత గహపతిస చ పుతస...ఇతిలస్య సభాతుకస... ధమ్మచక... దే మ్మాం కాపిత ......(ఆంధ్ర)" రా

జగు పుళుమావి 'అమరావతి' శాసనము) (ఆం-భా. వి. ౬౬ పుట)
దీని సంస్కృతచ్ఛాయ:- "సిద్ధం రాజ్ఞో వాసిష్ఠీ పుత్రస్య స్వామి శ్రీ పులుమావేః సంవత్సరే పిణ్డ సుతరియాణాం కహూ తర గృహపతేః పురి గృహపతేశ్చ పుత్రస్య బుషీలస్య సభ్రాతృకస్య .... ధర్మ చక్రం దేయ ధర్మం స్థాపితమ్........"

ఇట్టి సంస్కృత సంబంధముగల ప్రాకృతము లార్యభాషాకుటుంబములోని వనుటకు విప్రతిపత్తి యేమున్నది? ఇట్టి సంస్కృత పరిణామ సంబంధము ద్రావిడభాషల కెంతమాత్రమును లేదుగదా.

౨ వివ:— ౧ తమిళము (అరవము), ౨ మలయాళము, 3 కర్ణాటకము, ౪ తెలుఁగు (ఆంధ్రము), ౫ తులు (కనరాజిల్లాలోఁ గలదు, కన్నడ సంబంధి), ౬ కూర్గు=కుడగు (ఇది పడమటి కనుమలలో నున్నది), ౭ తుద=తోద ౮ కోత (౭-౮ భాషలు నీలగిరికొండలలో నున్నవి), ౯ గోండు, ౧౦. కు = ఖోండు, (౯-౧౦ ఒరిస్సా తెలుఁగు దేశముల సంధి యడవులలో నున్నవి), ౧౧ మాలెకు, ౧౨ ఒరావన్ (౧౧-౧౨ బెంగాలులోని రాజమహల్ కొండలలోని వారి భాషలు), ౧3 బ్రహూయి (ఇది "బెలూచిస్థానము కేలత్" రాష్ట్రములలోనిది, ఇది యార్యభాషాకుటుంబములోనిదని డా. కాల్డువెల్లుగారు చెప్పుదురు ఇందు ద్రావిడపదములును నార్యభాషలపదములును నున్నవి) ఇంకను మఱికొన్ని ద్రావిడభాషలు గలవని నేటి చరిత్రజ్ఞు లూహించుచున్నారు. (చూ. ద్రా. పరి. ౬౫ ౬౮ పుటలు)

3 వివ:—కూర్గు మున్నగు భాష లాటవికములు. వీనికిని గోండులకు దొరలు కోశవ్యాకరణాదులను వ్రాసియున్నారు.

ద్రావిడభాషలును నార్యభాషాకుటుంబములోనివె యనియు, వీనికిని సంస్కృతజన్యమగు నొకప్రాకృతము మూలమనియు, నాంధ్రభాషా చరిత్రకర్తగారు వ్రాసిరి. కాని యది గ్రాహ్యముకాదు. నిత్యవ్యవహారములోని 'తల్లి-తండ్రి-కూర-కాయ-మేడ-మిద్దె'' లోనగు శబ్దములందును, 'ఒకటి-రెండు-మూఁడు' మున్నగు సంఖ్యావాచకములందును, 'వాఁడు-వీఁడు-నీవు-నేను' మొదలగు సర్వనామములందును,

ప్రాకృతాదిశబ్దములకువలె ద్రావిడశబ్దములకు సంస్కృతపు పోలికలు లేమింజేసియు, విభక్తిప్రత్యయాదులందును ప్రాకృతములకువలె ద్రావిడభాషలకు సంస్కృతపు పోలికలు లేమింజేసియు, ద్రావిడభాషలార్యభాషాకుటుంబములోనివి కానేరవు (చూ. ద్రా-పరి. ౮ III. ౧౨ I మొ. ౧౨ IV వఱకు. విప. ౩౭. ౪౦ పుటలు).

(ద్రా-సా. ౩ విప) సంజ్ఞా. ఏకకుటుంబ మనఁదగిన సంబంధములు.

సంఖ్యావాచకములు.

సంస్కృతము	హిందీ	తమిళము	కరాటము	తెలుఁగు	వివరణము.
ఏక	ఏక్	ఒన్రు	ఒంపు (కరా) ఒక (ఉ। తెల్గు)	ఒరుఁడు	
ద్వి	దో	ఇరణ్డు	ఎరడు	రెండు. ఇరు.	
ద్వితీయ	...	ఇరువర్	ఇరువర్	ఇరువురు	ఇరు + వారు
త్రి	తీన్	మూన్రు	మూఱు	మూఁడు	
చతుర్	చార్	నాన్కు	నాల్కు	నాలుగు	
పఞ్చ	పాంచ్	ఐను	అయ్దు	ఏను = ఐదు	
షట్	ఛట్	ఆఱు	ఆఱు	ఆఱు	
సప్తన్	సాత్	ఏఱు	ఏఱు	ఏడు	
అష్టన్	ఆఠ్	ఎట్టు	ఎణ్టు	ఎనిమిది	తెలుగున "పదికి" "ఇఁడు' తక్కువ.
నవన్	నౌ	ఒన్పదు	ఒంబత్తు	తొమ్మిది	అఱవ, కన్నడములలో 'పదికి' 'ఒన్' తక్కువగ
దశన్	దస్	పఃతు = పత్తు	పది = పత్తు	పది	తెల్గున 'పది'కి, కొలిః.

(ద్రా-సా. 3 వివ) సజ్ఞా. సర్వనామముల సంబంధము.

సర్వనామములు.

సంస్కృతము	హిందీ	తమిళము	కర్ణాటము	తెలుఁగు
అహమ్	మైం	యాన్ ('నాన్' నవ్యము)	ఆన్=ఆం. నాన్ =నాం	ఏను=నేను
వయమ్	హమ్	యామ్	ఆమ్= ఆం =	మేము
—	—	నామ్	నామ్=నాం	మనము
త్వమ్	తూ	నీ	నీన్=నీం	నీవు
యూయమ్	తుమ్	నీయిర్ = నీవిర్	నీమ్=పీం	మీరు
త్వామ్	—	నిన్నై	నిన్నమ్ =నిన్నం	నిన్నున్
యుష్మాన్	—	నుమ్మై	నిమ్మమ్=నిమ్మం	మిమ్మున్
ఆత్మా	ఆప్	తాన్	తాన్=తాం	తాను
ఆత్మానః	—	తామ్	తామ్=తాం	తాము=తాగు
యః (యద్)	—	ఎవన్- యావన్	ఆతం=ఆవాన్	ఎవఁడు=ఎవ్వాఁడు=ఏఁడు-మొ.
యే	—	యావర్	ఆవర్=ఆర్	ఎవరు=ఎవ్వారు ఏరు - మొ.
యా	—	యావళ్	ఆవళ్ =ఆళ్	ఎవతె = ఎవ్వతె=ఎవతి - మొ.
యద్ =యత్	—	యాదు	ఆవుదు	ఎది=ఎద్ది = ఏది=ఏయది- మొ.
యాని	—	యావై	ఆవువు	ఎవి=ఎవ్వి=ఏవి-ఏయవి- మొ.
సః (తద్)	వహ వే	అవన్	ఆవం, ఆతం	వాఁడు=అతఁడు - మొ
తే	—	అవర్	అవర్	వారు=వారలు=వాండు)

సంస్కృతము	హిందీ	తమిళము	కర్ణాటము	తెలుఁగు.
సా	—	అవళ్	అవళ్	అవి=ఆమె=ఆపె=ఆకె
తద్=తత్	—	అదు	అదు	అది=అద్ది=ఆయది-మొ.
అయమ్	యహ్	ఇవన్	ఇవం. ఈతం	వీఁడు=ఈతఁడు=ఇతఁడు
ఇమే	—	ఇవర్	ఇవర్	వీరు=వీరలు=వీండ్రు)
ఇయమ్	—	ఇవళ్	ఇవళ్	ఇది=ఈమె=ఈపె=ఈకె
ఇదమ్	—	ఇదు	ఇదు	ఇది=ఇద్ది=ఈయది-మొ.
ఇమాని	—	ఇవు	ఇవు	ఇవి=ఇవ్వి=ఈయవి-మొ.
కిమ్	క్యా	ఎన్న=ఎవన్=	ఏను=ఏన్	ఏమి
కః (కిమ్)	కౌన్	ఎవన్ [ఎన్	ఆవం	ఎవఁడు
కా (కిమ్)	—	ఎవళ్	ఎవళ్	ఎవతె=ఎవ్వతె=ఎవతి-మొ.
కదా	కబ్	ఎప్పోళుదు	ఏగళ్	ఎప్పుడు=ఎపుడు=ఎప్డు
కుతః	కహా	ఎజ్గు	ఎల్లి	ఎక్కడ
కియత్-కియన్త	కితనా	ఎత్తనై=ఎన్నైవ	ఎనిత్తు=ఎనిబర్	ఎన్ని
కతి	కఇ	ఎత్తనై [ర	,,	ఎన్ని
కుతః=కథమ్	కౌనే	ఎజ్గు(ట్టు) ఎప్పడి	ఎంత	ఎట్లు
కిఞ్చిత్	కుచ్	కొఞ్చమ్	కొంచ=ఇనిసు	కొంచెము.

(ద్రా-సా: 8 వ) సంజ్ఞా. నిత్యవ్యవహారస్థ శబ్ద సంబంధము.

— నిత్యవ్యవహారస్థములగు శబ్దములు —

సంస్కృతము	హిందీ	తమిళము	కర్ణాటకము	తెలుంగు
భూః	—	నిలన్ = నిలమ్	నిలం	నేల
ఫలమ్	—	పలన్ = పలమ్	పలం	పలము
సరస్	—	కుళన్ = కుళమ్	కుళం	కొలను
నాసిక	నాక్	మూక్కు	మూగు	ముక్కు
కర్ణ	కాన్	సెవి = సెవు	కివి	చెవి
హస్త	హాథ్	„	కయ్	కై = చేయి
అక్షి	ఆంఖ్	కణ్	కణ్	కన్ను
అశ్రు	ఆసూ	కణ్ణీర్	కణ్ణీర్	కన్నీరు
నఖ	నాఖూ = నఖ్	ఉగిర్	ఉగురు	గోరు
శిరస్	సిర్ = సర్	తలై	తలె	తల
పుచ్ఛ	పూఛ్	తోకై	పోగ	తోక
జిహ్వా	జీంభ్	నాల్ = నాక్కు	నాలగె	నాలుక
ముఖ	ముహ్	వాయ్	బాయ్	వాయి
దన్త	దాంత్	పల్ = పన్	పలు	పల్లు
ఓష్ఠ	హోంఠ్	ఉదడు = ఉదట్	తొండు	తొడు

(దా)-సా. 3 వివ) సంజ్ఞా. నిత్యవ్యవహారస్థ శబ్ద సంబంధము

సంస్కృతము	హింది	తమిళము	కర్ణాటకము	తెలుఁగు
పృష్ఠ	పీఠ్	వెం ముదుకు	బెన్	వెన్ను వీఁపు
అఙ్గుళి	అంగలీ ఉంగలీ	విరల్	బెరల్	వే్రలు
భాషా	బోలో	మాట్టుమ్ (ట్టమ్)	మాతాడు	మాట
ఘృత	ఘీ	నెయ్	నెయ్	నే = నేయి
తైల	తేల్	ఎణ్ణెయ్	ఎణ్ణెయ్	నూనె
దుగ్ధ	దూధ్	పాల్	పాల్	పాలు
పితృ (పితా)	పితా	తన్దై	తందె	తండ్రి
మాతృ (మాతా	మా మాతా	తాయ్ తల్లై	తాయ్	తల్లి
భగినీ	దహిన్	తఙ్గమార్	తంగెవిర్	చెలియలు
జామాతృ = (జామాతా)	దామాద్	మరుమగన్	అళియం (న్)	అల్లుఁడు
పా – (పిబ)	పీ	కుడి	కుడి	కుడుచు
ఉత్తిష్ఠ	ఉఠ్	ఎఴు	ఏళ్	లేచు
పఠ్	పఢ్	ఓదు	ఓదు	చదువు

(ద్రా)-సా. 3 పీఠ) సంజ్ఞా. నిత్యవ్యవహారస్థ శబ్ద సంబంధము.

సంస్కృతము	హిందీ	తమిళము	కర్ణాటకము	తెలుగు
దృశ్	దేఖ్	కాణ్	కాణ్ = నోడు	కను
గచ్ఛ (గచ్)	జా	ఏ	హోగు	పొమ్ము (పోవు)
ఆగత	ఆ	వా	బర్	వచ్చు
కృ (కురు)	కర	చెయ్	గెయ్	చేయు
దా (దదాతి)	దే	ఈ	ఈ	ఈ = ఇచ్చు
రా = లా	లా	తా-తమ్(బ)	తర్	తెచ్చు
ఖాద	ఖా	తిన్	తిన్	తిను
మా	మత్	వేణ్డా	బేడ	వేడము = వద్దు
శ్రు = (శృణోతి)	సున్	కేళ్	కేళ్	విను
జ్ఞా = (జానాతి)	జాన్	అఱి	అఱి	ఎఱుగు
ఘర్మ	గరమ్	వెప్పమ్	బేగె = బెంకి	వేడి
యాన	—	యానై	ఆనె	ఏనుగు
నది	—	యాఱు = ఆఱు	—	ఏఱు

(ద్రా-సా.౪ వివ) సంజ్ఞా. సంస్కృత వర్ణ సమామ్నాయము.

౪ వివ :— వైదిక సంస్కృతమునకు వర్ణము లఱువదియైదు. 'అ-ఇ-ఉ-ఋ-ఌ' అనువాని హ్రస్వ దీర్ఘప్లుతములు. (౧౪) ('ౡ' అను దీర్ఘము లేదని పాణినీయులు) 'ఏ-ఐ-ఓ-ఔ' అనువాని దీర్ఘప్లుతములు (౮) స్పర్శములు (౨౫) (ఐదువర్గములని యర్థము) అంతస్థములు (౪) (య ర ల వ), ఊష్మములు. (౪) (శ ష స హ), యమములు, (౪) (యమములు వేదమందే ప్రసిద్ధములు) అనుస్వారము (౦) విసర్గము (ః) జిహ్వామూలీయోపధ్మానీయములు (ᳵ) (ᳶ) (కఖపఫలకు మున్నటి విసర్గము). ళకారము ౧ (దీనికి దుఃస్పృష్టమని నామాంతరము)(అజ్మధ్యస్థ 'డ' కారమీషత్ స్పృష్టముగాఁ బల్కఁబడినది) వీని మొత్తము ౬౫ జిహ్వామూలీయోపధ్మానీయములు రెండే లెక్క).

కావ్యసంస్కృతమున నేఁబది వర్ణములు. వైదిక వర్ణసమామ్నాయములోని ప్లుతములు (౯), యమములు (౪) జిహ్వామూలీయోపధ్మానీయములు (౨) మొత్తము పదునైదు వర్ణములు కావ్యసంస్కృతమున లేవు. విసర్గముయొక్క యపరావతారములే యగుటచేత జిహ్వామూలీయోపధ్మానీయములకుఁ గావ్య సంస్కృతమునఁ బృథగ్గణనము లేదు.

ప్రాకృతములందును దజ్జన్య హిందీ ప్రభృతులందును, 'ఋ-ౠ-ఌ-ౡ శ-ష-ఐ-ఔ' అనునవి లేవు.

ఇండియా దేశపు భాషలలో సంస్కృతము పెద్ద వాఙ్మయము గలది. అందు ఋగ్వేదాదికము మొదటి వాఙ్మయము. ద్రావిడభాషలలోఁ దమిళమునకు మిక్కిలి ప్రాచీనకాలమున వాఙ్మయావస్థ గల్గినది. ఇప్పటి కుపలభ్యమానములగు గ్రంథములలోఁ దొల్కాప్పియము ప్రాచీనము. ఇది క్రీస్తుశకమునకు మున్నటిదని తమిళపండితులు చెప్పుదురు. క్రీస్తునకుఁ దర్వాత ౫ లేక ౬ శతాబ్దములనాఁడు తొల్కాప్పియ మవతరించెనని డా. బర్నెలుదొరగారు చెప్పిరి. (మా.ద్రా) పటి. ౫౮ పుట, (క్రీ.శ)౯ శతాబ్దమునాఁడు 'కవిరాజమార్గము' అను గ్రంథము కర్ణాటమున నృపతుంగుఁడను రాష్ట్రకూటరాజుచే రచింపఁబడెను. తెలుగునకు

(ద్రా. పా. ౧౬౪) సంజ్ఞా. భారత వర్షీయ భాషల వాఙ్మయావస్థ మణిప్రవాళరీతి.

రేనాఁటిచోడులనాఁటి శాసనములలోఁబద్యచ్ఛాయలుగలవను చున్నారు తక్కిన భారతవర్షీయ భాషలు ౧౧ శతాబ్దమున (క్రీశ) కీవలనే వాఙ్మయావస్థ నందినవి. పశ్చిమ హిందీభాషకు ౧౨ శతాబ్దమునందును, మలయాళమునకు ౧౩ శతాబ్దమునందును, బెంగాళీభాషకు ౧౪ శతాబ్దమునందును, పంజాబీ–గుజరాతీ భాషలకు ౧౫ శతాబ్దమునందును, నురియాకు ౧౬ శతాబ్దమునందును. సింధీభాషకు ౧౭ శతాబ్దమునందును వాఙ్మయావస్థ గల్గెననుచున్నారు. ౧౧ శతాబ్దమునకు ముందు వీనిస్వరూప మెట్లుండెడిదో తెలియదందురు.

మూలద్రావిడభాషనుండి తమిళాదులు చీలుట ద్రావిడులిండియాకు రాకముందే జరిగియుండును. ద్రావిడభాషల విభక్త్యాదుల శబ్దములకు భేదము కల్గియున్నది. (ద్రా పరి. ౩౫ పుట) కాన నవి చీలుట ద్రావిడు లిండియాకు రాక ముందే జరిగెననఁదగును.

ద్రావిడభాష లార్యభాషా కుటుంబములోనివి కాకున్నను నార్యులతోడ ద్రావిడులకుఁగల ప్రాచీనార్వాచీన సంబంధము ప్రబలమై యుండుటచేత ద్రావిడభాషలం దార్యభాషల (సంస్కృతము. మొ.) శబ్దాదు లనంతముగాఁ జేరియున్నవి మఱియు ద్రావిడదేశములను పాలించిన రాజులయొక్క (తురుష్కాంగ్లేయాది) భాషల శబ్దాదులును ద్రావిడభాషలలోఁ జేరియున్నవి.

౫ వివ:— మలయాళము :- మలయాళమునకు నవ్యముగా వాఙ్మయ మేర్పడినది. ౧౨ శతాబ్దమువఱకు దీనికిఁ బ్రత్యేకముగా వాఙ్మయము లేదు. తమిళవాఙ్మయమే దీనికిని వాఙ్మయమై యుండెను. తొలుదొల్త నీభాష వాఙ్మయమున మణిప్రవాళరీతి యత్యధికమై యుండెడిది. సంస్కృత విభక్త్యంతములును భాషావిభక్త్యంతములును మిశ్రితములయి వాక్యమునఁ బ్రయోగింపఁబడుట మణిప్రవాళరీతి యనఁబడును. ఉదా :-

శ్లో॥ అమ్భోరుహామ్ పగల్ మనోహర మన్త్రిపట్టా
లత్యన్త రమ్య మిద మమ్బుజవైరి బిమ్బమ్

(రా పా ౬౨) మలయాళము. మణిప్రవాళరీతి. అఱవము

ఆభ్యా మిరాప్పగ (ల్) మనోహర మెజ్జనే ఞా
నొప్పిప్పుతోమ (ల్) ముఖ ముత్పలలోచనాయాః

టీక - అమ్భోరుహమ్ = పద్మము పగల్ = పగటియందు, మనోహరమ్=రమ్యమైయుండను అన్తిప్పట్టాల్ =సంధ్యాకాలమందు, ఇద మమ్బుజ వైరిబిమ్బమ్ = ఈచంద్రబింబము అత్యన్తరమ్యమ్ = మిక్కిలి రమ్యము ఇరాప్పగల్ = రేయింబవళ్ళు ఓమల్ మనోహరమే = మిక్కిలి మనోహరమైన ఉత్పలలోచనాయాః=కలువలవంటి నేత్రములుగల యీ స్త్రీయొక్క, ముఖమ్=ముఖము ఆభ్యామ్= ఈ పద్మచంద్రులతో ఎజ్జనే=ఎట్లు ఞాన్ =నేను ఒప్పిప్పతు - పోల్చఁగలను

క్రమక్రమముగా మలయాళ వాఙ్మయమున నీ మణిప్రవాళ రీతి క్షీణించినది ఈమణిప్రవాళరీతి యఱవాంధ్ర కర్ణాటములలో లేనేలేదు మలయాళమున 'లీలాతిలకము' అను సంస్కృతభాషామయ వ్యాకరణము గలదు 'కేరళకౌముది' 'కేరళపాణినీయము' (రాజరాజవర్మకృతము) ను మలయాళ భాషామయ వ్యాకరణములును గలవు ఈభాషయందు నవ్యమగు కావ్యవాఙ్మయమును గలదు ఈ మలయాళభాష మలయాళదేశమున (మలబారు) వాడబడుచున్నది (చూ దా పర ౧౬- మొ-౧౮ వ పుటలు)

౬ వివ — అఱవము - ఇది చోళ పాండ్య దేశములందు వాడఁబడుచున్నది (చూ దా పర ౧౮-౧౯ పుటలు) ద్రావిడ భాష లన్నిటిలోను దీనికే మొట్టమొదట వాఙ్మయావస్థ గలిగినది 'తొల్కాప్పియరు' అను నగస్త్యశిష్యుఁడు 'తొల్కాప్పియము' అను తమిళవ్యాకరణమును రచించె నందురు ఇది (క్రీ శ) ౬ శతాబ్దము నాఁటిదని డా బర్నెలుదొరగారు వ్రాసిరి 'తిరుక్కురళ్ - చిలప్పదికారము-మణిమేకలై' మున్నగునవి యిందలి ప్రాచీనకావ్యములు పదవ శతాబ్దమునాఁడు 'కమ్బరామాయణము' మున్నగునవి బయలుదేరినవి 'నన్నూల' అను నఱవవ్యాకరణ మఱవ భాషామయము

పదుమూఁడవ శతాబ్దమునాఁటివి. ఇవెల్ల సెన్దమిటభాషామయములె. (చెన్ = అందమైన. చూ. ద్రా-పరి. ౫౮ పుట).

౭ వివ:— కర్ణాటకము:- అఱవము తర్వాతఁ గర్ణాటకము నకు వాఙ్మయావస్థ గల్గినది. దీనిలో మొదటిగ్రంథము నృపతుంగుని కవిరాజమార్గము. ఇందలి ప్రాచీనప్రబంధములు:— పంపకవి భారతము, ఆదిపురాణము. పొన్నకవి శాంతినాధపురాణము. రన్నకవి గదాయుద్ధము. మొ. ౧౨ శతాబ్దమున (క్రీ.శ) నాగవర్మయను పండితుఁడు 'కర్ణాటభాషాభూషణము' అను సంస్కృతభాషామయ వ్యాకరణమును రచించెను. ౧౩ శతాబ్దమున 'కేశిరాజు' అను పండితుఁడు "శబ్దమణిదర్పణము" అను కర్ణాటకభాషామయ వ్యాకరణమును రచించెను. పదునేడవ శతాబ్దమున 'అకలంకభట్టు' అను పండితుఁడు సంస్కృతభాషామయ సూత్రములు కర్ణాటశబ్దోదాహరణయుత సంస్కృతభాషామయ వృత్తియు సంస్కృతభాషామయ "మంజరీమకరంద" వ్యాఖ్యయు రచించెను. ఈ వ్యాకరణముపేరు 'కర్ణాటశబ్దానుశాసనము. ఇందు కేశవపండిత (కేశిరాజు) రచిత శబ్దమణిదర్పణ విషయములేకాక యింక ననేకవిషయములు వివరింపఁబడెను. ఇంకను మఱి కొన్ని ప్రబంధములు వ్యాకరణములును గలవు. ఇవెల్ల 'పటగన్నడ (పళగన్నడ = ప్రాచీనకర్ణాటక) భాషామయ గ్రంథములె.

పదుమూఁడవ శతాబ్దమునకుఁ బిమ్మట హొసగన్నడ (హొసగన్నడ = నవీనకర్ణాటక) కావ్యములు బయల్వెడలినవి. 'షట్పదలు - చౌపదలు ద్విపదలు" మున్నగునవి యిందలి పద్యములు. (క్రీ:-శ:) ౧౫౧౦ సంవత్సరమున "మల్లప" అను నాతఁడు "శబ్దాదర్శ" అను నవీనకర్ణాటక లక్షణమును (చూ. ద్రా. పరి. ౫౯-౬౦ పుటలు) రచించెను. కన్నడము మైసూరు బెంగుళూరు మున్నగు స్థలములలో వ్యాపించియున్నది.

౮ వివ:— తెలుఁగు:- ఇది శ్రీకాకుళము (గంజాంజిల్లా లోనిది) జిల్లా మొ. నెల్లూరు దాఁటువఱకును దత్తమండలము లనఁ

బడుచున్న "అనంతపురము - చిత్తూరు - కడప - కర్నూలు' జిల్లాల యందును 'తెలింగాణము' అనెడి హైదరాబాదులోని భాగమునందును మాతృభాషగ నున్నది. ఈభాషలోని మొదటి ప్రబంధ మాంధ్రీకృత మగు సంస్కృతభారతము. దీనిలోని మొదటి మూఁడు పర్వములు (మూఁడవ యరణ్యపర్వములోని కొంతభాగము) పదునొకండవ శతాబ్దపు 'నన్నయభట్టారకుఁడు' ఆంధ్రీకరించెను. 'నన్నయభట్టారకునికిఁ బూర్వము తెల్గునఁబద్యములయ శాసనములు గలవు. ౭ శతాబ్దపు రేనాఁటి చోడశాసనములందె పద్యచ్ఛాయలు గలవని చెప్పుచున్నారు. (క్రీ.శ.) ౮౪౦ ప్రాంతపు పండరంగుని యద్దంకి శాసనములో నొక 'తరువోజ' పద్యము గలదు. (క్రీ.శ.) ౮౯౮ సంవత్సరపు ప్రాంతము నందలి యుద్ధమల్లుని బెజవాడశాసనమున మధ్యాక్కరపద్యములు పెక్కు గలవు. మహాభారతము నాంధ్రీకరింప నారంభించిన నన్నయభట్టారకుఁడు సంస్కృతభాషామయములగు నార్యాశ్లోకభేదములతో 'ఆంధ్రశబ్దచింతామణి' యను తెల్గువ్యాకరణమును రచించెను. ఇందు సంస్కృత శబ్దములను తెలుఁగునకుఁ దెచ్చుపద్ధతుల నుపదేశించుట ప్రధానముగ నున్నది. పదుమూఁడవ శతాబ్దమున నాదిని 'అథర్వణుఁడు' అను పండితుఁడు పయి యాంధ్రశబ్దచింతామణికి వివరణముగ సంస్కృత భాషామయానుష్టుప్ శ్లోకములతోఁ దత్సమాచ్ఛికాంధ్రభాషా స్వరూపమును వివరించెను దీనికి "వికృతివివేకము = అథర్వణకారికావళి'అనిపేరు. నన్నయాథర్వణులను ప్రథమ ద్వితీయాచార్యులందురు నన్నయభట్టు తెలిఁగించిన భారతభాగమును బూర్తిచేయుట కథర్వణుఁడు తలఁచినట్లుగ నాతని విరాటపర్వాది పద్యములవలన నూహింపనగును గాని యాతని భారతము లభింపలేదు అతనికి సమీప కాలమువాఁడగు తిక్కనసోమయాజి విరాటపర్వము మొదలుగఁ దుది వఱకు నాంధ్రీకరించిన భాగమె ముద్రితమై యిప్పుడు వాడుకలోనున్నది. ఇతఁడు (క్రీ.శ.) ౧౨౬౦ ప్రాంతపు మనుమసిద్ధికి నిర్వచనోత్తర రామాయణమును గృతిచేసెను. పదునాల్గవ శతాబ్దపు 'ఎఱ్ఱాప్రెగడ' అను

(ద్రా-సా ర వివ) ఆంధ్రవాఙ్మయము

కవి నన్నయాంధ్రీకృతారణ్య పర్వశేషమును రచించెను నాల్గవ యాశ్వాసము ౧౪౩ పద్యము మొదలు నేడాశ్వాసము లీతని కవిత్వము వీరిని కవిత్రయమువారని తెల్గున వాడెదరు "పాల్కురికి సోమనారాధ్యుఁడు నాచనసోముఁడు- భాస్కరుఁడు - శ్రీనాథుఁడు - కవి పితామహుఁడు - (అల్లసాని పెద్దన్నకవి) మున్నగు పెక్కురు మహాకవులు బసవపురాణము మున్నగు పెక్కు ప్రబంధములను రచించిరి ౧౩ శతాబ్ది వాఁడగు మూలఘటిక కేతన "ఆంధ్రభాషాభూషణము అను తెల్గు వ్యాకరణమును తెలుఁగుపద్యములతో రచించెను ౧౪ శతాబ్దమువాఁడగు విన్నకోట పెద్దనామాత్యుఁడు "కావ్యాలంకార చూడామణి" అను ఛందోలంకార వ్యాకరణ విషయక గ్రంథమును రచించెను పిమ్మట నందలి ఛందోవిషయమును ముఖ్యముగఁ జేసికొని యలంకార వ్యాకరణ భాగముల ప్రధానముగాఁ జేసికొని కవిజనాశ్రయము" అను గ్రంథమును రేచనకుఁ గృతిగా వేములవాడ భీమకవి రచించెను పిదప ముద్దరాజు రామనగారి "కవిలోక సంజీవని బాలసరస్వతులుగారి బాల సరస్వతీయ టీక (ఆంధ్రశబ్ద చింతామణికి) యప్పకవీయమనెడి ఛందస్సు ప్రధానము- వ్యాకరణాలంకారములను వివృతములయ్యెను) యాంధ్రశబ్ద చింతామణివివరణగ్రంథము కూచిమంచి తిమ్మకవిగారి సర్వలక్షణసార సంగ్రహము మున్నగు ననేక లక్షణ గ్రంథములు తెనుగున రచింపఁబడెను పిమ్మట "కవి శిరోభూషణమను నామాంతరముగల యహోబల పండితీయమను నాంధ్రశబ్ద చింతామణి వ్యాఖ్య సంస్కృత భాషామయముగ రచితమయ్యెను ఇవి దవర్ణణకారిక లెల్ల నుదాహరింపఁబడినవి పిదప ౧౮౫౮ (క్రీ శ) సంవత్సరమున కీర్తిశేషులగు శ్రీపరవస్తు చిన్నయసూరిగారు "బాలవ్యాకరణము" ను తెల్గు వ్యాకరణమును దెలుఁగున రచించిరి దీనికి వివరణగ్రంథమనఁ దగు త్రిలింగ లక్షణశేషమను నామాంతరముగల ప్రౌఢవ్యాకరణము శబ్దరత్నాకర కోశకర్తగారగు బహుజనపల్లి సీతారామాచార్యులు గారిచే రచితమయ్యెను త్రిలింగలక్షణ శేషమను పేరున్నను నిది

(ద్రా-సా ౧ సూ. ౧ వివ) ళకారము,

యాంధ్రశబ్ద చింతామణి బాల వ్యాకరణముల శేష మనవచ్చును తెలుగుకోశములు శబ్దరత్నాకరము - శ్రీ సూర్యరాయాంధ్ర నిఘంటువు మున్నగు పెక్కు గ్రంథములు గలవు

౯ వివ :— శివప వైయాకరణ పారిజాతము, చింతామణి విషయపరిశోధనము, మున్నగు పెక్కు గ్రంథములు నాచే రచితము లయ్యెను మఱియు (క్రీ.శ) ౧౯౫౦ సంవత్సరము ప్రాంతమున 'ఆంధ్రవ్యాకరణ సంహితాసర్వస్వము' 'ద్రావిడభాషా పరిశీలనము' అను విశాలములగు వ్యాకరణములు నాచే రచింపబడెను ఇవి మిక్కిలి విపులములగుటచే సకలాంధ్ర విద్యార్థి జనోపయోగముగ 'బాల వ్యాకరణోద్ద్యోతము' 'ద్రావిడభాషాసామ్యములు' 'నన్నయా దర్శనీయ సుబోధవ్యాఖ్య' మున్నగునవి యిపుడు వెలయింపబడు చున్నవి.

అలఘు ళ కారము 'ళ' కారముగాఁ బల్కుటయు
దాని లిపిలో వ్రాయుటయుఁ దప్పు 'ఱ' కారము
సంస్కృతమందును ద్రావిడభాష లందును గలదు
ళ = ఱ = ఴ లు ద్రావిడాక్షరములు ప్రాచీన ద్రావిడ
దామలలో మహాప్రాణములె కాక సరళ (ళ) ములును
లేవు ౧ (ద్రా-పరి ౧౭౧ మొ ౧౯౦ పుటలు)

౧ వివ — 'ల' కారము — అంతస్థములకు లఘ్వలఘూచ్చారణము గలదుగాన 'ల' అనునది యలఘు 'ల' కారము అది యు దంత్యమె ఉచ్చారణ సాన్నిధ్యము తటస్థించి దానిని ద్రావిడ ళ కారముగ నుచ్చరించుట దాని లిపిలో వ్రాయుట పొరపాటు, ద్రావిడ ళ' కారము మూర్ధన్యము 'కూళ-తెళ్ళు-తుళ్ళు' మున్నగు వానిలోనిది ద్రావిడ ళ' కారము ఊళ్లు = (ళ్ళు) గోళ్లు = (ళ్ళు), కాళ్లు = (ళ్ళు), వ్యాల (ళ) ము గోల (ళ) ము, గాల (ళ) ము, సరల (ళ) ము, మున్నగు శబ్దములలోనిది యలఘు ళ' కారము. కర్ణాటపండితులు దీనిని 'కుళ' మనిరి 'కూళ' మున్నగు ద్రావిడ శబ్దములలోనిది (ద్రా-వ్యా సూ ౧ వివ) ఱ కారము. ఱ కారము,

AC 37645

ళకారము. 'కళ' మందును 'ఏకసీఴము-దేవహేళనము' మున్నగు వానిలోనిది 'ఴ' మందురు.

'ఴ' కారము :— ఇది యాంగ్లభాషలోని 'Pleasure' అను శబ్దమందలి 'sure' అను దానివంటి యుచ్చారణముగలది. ఇది సంస్కృతమందును గలదు. అందు దీనిని దుఃస్పృష్ట 'డ' కారమందురు. రెండచ్చుల నడిమి 'డ' కారము నట్లు పల్కుదురు. 'అజ్మధ్యస్థ 'డ' కారం హి 'ళ' కారం (ఴ) బహ్వృచా జగుః' (సాయనభాష్యం. చూ-ద్రా పరి. ౮౬ పుట) 'అగ్నిమీడే (ఴే) పురోహితమ్' (శ్రుతి).

అఱవదేశ మలయాళములలో నిది ధారాళముగ నేఁడును నుచ్చరింపఁబడుచున్నది. ప్రాచీనకర్ణాటమునం దీయక్షరము గలదు. ఉదా:— ఏఴు (సప్తసంఖ్య. ప్రాచీనకన్నడము) ఇది నవీనకర్ణాటమున 'ళ' కారముగఁ బరిణమించినది. ఉదా:— ఏళు' (సప్తసంఖ్య-నవీన కర్ణాటము) ప్రాచీనాంధ్రమునందును నీయక్షరముగలదు. యుద్ధమల్లుని బెజవాడ శాసనమున నీయక్షరము వ్రాయఁబడినది. ఉదా:- '-ఴసిన పాపంబు నొందు', కులోత్తుంగ చోడదేవుని పొందువ గ్రామశాసనమునఁ బలుసార్లు - డఁబడెను. ఉదా:— 'యద్ధస్తఖడ్గ ....'. 'ఴ' అను లిపి యాంధ్రకర్ణాట సాధారణ లిపిలోనిది. నన్నయభట్టు నాఁటి తెలుఁగున నిది డ' కార 'ళ' కారాన్యతరముగఁ బరిణమించుటచేత నాతఁడు దీని నచ్ఛాంధ్రలిపులతోఁ జేర్కొనఁడయ్యె. ఉదా:— ఏడు (ఏఴు — 'సప్తసంఖ్య' నన్నయనాఁడు) ఆఴువారు (అఱవమున 'అఴ్వార్' (ద్రా. పరి. ౧౫౯ మొ-౯౦ పుటలు).

౨ వివ:— ఩కారము :— ఇది యఱవమందు మాత్రము గలదు. దీనిని తెల్గున బొట్టు ఩ కారమని నేను వ్యవహరించుచున్నాను. ఇది తెల్గున కర్ణాటమునందును లేదు. ఱవమున నిదియు 'మూర్ధన్యమె. నకార ణకార మధ్యస్థోచ్చారణము గల్గియున్నది. ఇది యఱవమందును బదాది నుండదు. ఇది 'ట' వర్గముయొక్క యను నాసికము.

(ద్రా-సా ౧ సూ ౨ వివ) ఱ కారము ఴకారము

ప్రాచీనకాలములో ఴకారము ట-త మధ్యస్థోచ్చారణము గల్గియుండె డిది కాన క వర్గాదులపలెనె ఱ వర్గమును నఴవమునఁ గలదు

ఱ కారము — ఇది ప్రాచీనకాలమున ట-త మధ్యస్థోచ్చారణము గల్గియుండెడిది తొల్కాప్పియరు నాఁటికి నిది ట-త మధ్యస్థోచ్చారణమె కల్గియుండెను ప్రాచీనతిమాంధ్రశాసనములలో నిది ట కారముగఁ బల్కఁబడెడిది కావుననె యది కాలక్రమమున డ కారముగఁ బరిణమించెను ఉదా — సత్యాదిత్యుణ్ఱు=సత్యాదిత్యుణ్డు = సత్యాదిత్యుండు (ద్రా-పరి ౧౩౯ పుట ఆంధ్రభాషా వికాసము ౧౦౧ పుట) నన్నయభట్టు నాఁటికిది యలఘు రేఫోచ్చారణము గలదయ్యెను తమిళమందును నేఁడీ ఱకారము ప్రత్యేక స్థితిలోను హలంతర సంయోగమునందును నలఘు రేఫముగానే పల్కఁబడును ఉదా తెలుఁగు మూన్ఱు = (మూఁడు) ద్విత్వావస్థలో మాత్రమిది (ఱ్ఱ = ట్ట) ట్ర కారోచ్చారణము గల్గియున్నది ఉదా - కఱ్ఱ(ట్ట)= (స్థాణ) ఈ ద్విత్వ ఱకారము ట్ర అని పల్కుదురనెడి కాల్డువెల్గుగారు మున్నగువారి వ్రాఁతలు సత్యవిదూరములు నేఁటి వ్యావహారికపు తమిళములో నిట్టి ద్విరుక్త ఱ కారము ద్విరుక్త త కారముగ బల్కబడుచున్నది ప్రాచీన కర్ణాటమున కెఱ్ఱను (గిట్టుమని తిరుగు) కెఱ్ఱు =(క్రొగ్గు) అను రెండు శబ్దములు తప్పఁ దక్కిన ద్విరుక్త ఱ కార ఘటిత శబ్దములెల్ల ద్విరుక్త త కారఘటిత శబ్దములుగఁ బరిణమించినవి ఆరెండు శబ్దములందును (గిఱ్ఱను-కెఱ్ఱను) ఱ్ఱకార మలఘు రేఫముగఁ బల్కఁబడుచున్నది గ్రాంధికాంధ్రమున ఱ కారము హలంతర సంయోగమున రేఫమేయగును ఉదా — వేఱు+వేఱు = వేర్వేఱు ప్రాచీన కన్నడమందును నిట్లేయగును ఉదా — నూఱు+మడి = నూర్మడి = (మూఁడుమార్లు) నవీనకర్ణాటమున ఱ కారము లేదు అది రేఫముగనె పరిణమించినది తెల్గున నొక్క నన్నయాథర్వణులు మాత్రమే రేఫఱకారములకు మైత్రి చేయలేదు

(భా)-సా. ౧ సూ. 3 వివ) ఱకారము సరళాదేశము
నన్నయ భారత భాగముమాత్రము రేఫఱకారములకు నెచ్చటను మైత్రి లేదు. నన్నయేతరకవులెల్ల రేఫఱకారమైత్రిని యతిప్రాసములలో బ్రయోగించిరి. అట్టియెడలఁ బ్రయుక్తములగు శబ్దము లుభయరేఫ ఘటితములని చెప్పుదురు. తెల్గుపండితుల యుచ్చారణమునందును దీని యలఘుత్వ మంగీకరించినది. కాని ఱకారముచోట నలఘు రేఫలిపి యనఁగా ఱ రలిపియె నేఁటికిని నున్న. తెల్గుకృదంతశబ్దములలో ఱకారఘటిత ధాతువులనుండి టకారఘటిత కృదంతములు వెలసియున్నవి. ఉదా - ఊఱు-ఊట తేఱు-తేట మొ. కుఱు + ఉసుఱు = కట్టుసురు = (చిన్న ప్రాణము) చిఱు + ఎలుక = చిట్టెలుక, మొదలగు తెల్గు సంధికార్యములందును టకారము ఱకారముచోట వెలయుచున్నది (ద్రా-వరి, ౯౧ మొ ౧౦౮ పుటలు చూచునది)

3 వివ — సరళాదేశము — ప్రాచీన ద్రావిడభాషలలో సరళాక్షరములు లేవు. కాలక్రమమున నుచ్చారణ సౌఖ్యాపేక్షచేతఁ బరుషములచోట సరళము లర్వాచీనముగ బయల్వెడలినవి. తమిళేతర ద్రావిడభాషలలో సరళలిపియు బయల్వెడలెను. ఆంధ్ర కన్నడములలో ననేకశబ్దములు సరళఘటితములు గలవు. అట్లు శబ్దావయవములందుఁ బరుషములలో సరళములు ప్రవేశించుటేకాక సంధులందును బరుషములకు సరళాదేశము వెలసిన. తమిళమున సరళములే లేవు వానికి లిపియును లేదు. అర్వాచీనముగ వెలసిన సరళోచ్చారణము చోటను సైతము పరుషములె వ్రాయఁబడును. తొల్కాప్పియము నాఁటికి సరళోచ్చారణము లేదు. న్యనునాసిక సంయోగమునందును బరుషములె యుండునని తొల్కాప్పియుడు కంఠోక్తముగ వచించిరి (తొల్కాప్పియము ఎళు-3౧3 సూ మొ) తమిళ వర్ణసమామ్నాయమున నాతఁడు సరళములను, శ-ష-స-హ-లను ననుస్వార విసర్గములను వచింపనేలేదు. కావున నవమందలి సరళాదుల యుచ్చారణ మర్వాచీనమనుటకు సందియము లేదు. (చూ. ద్రా-వరి ౧౨౧ మొ ౧౨౩ పుటలు).

(ద్రా-సా. ౪ వివ.) అరవమందలి యర్వాచీనమగు సంగాద్యుచ్చారణము.

౮ వివ :— అరవమందలి 'గ-జ-డ-ద-బ-స-హ' అను వాని యుచ్చారణ పద్ధతులు.

I 'క' కారము :- పదాదిని ద్విత్వమునందును మాత్రమె యరవమున 'క' కార పరుషోచ్చారణ ముండును తక్కిన మెడల 'క' కారమును వ్రాయుటయు, దానిని హకారముగ నుచ్చరించుటయు (కొన్ని మెడల గ కారముగ నుచ్చరించుటయు) నర్వాచీ నారవ సంప్రదాయము. ఉదా : — సంస్కృ-నఖః. అరవ నకమ్. నహమని దీని నుచ్చరించుట సంప్రదాయము. సంస్కృ భాగ్యమ్. తమి పాక్కి-యమ్. కొన్ని మెడల సంస్కృత 'జ' కారము 'య' కారమగును. ఉదా :— సంస్కృ=గజ. - తమి - కయమ్. సంస్కృత ‹హ› కారమ రవమున ‹క› కారమగును. సంస్కృ మహాన్. తమి-మకన్. దీనిని ‹మగన్› అని పలుకుదురు. (ఈ సంప్రదాయము చేతనే తెలుగన ‹మగడు› అనునది వాడబడుచున్నది.)

II ‹చ› కారము :— ద్విత్వమున మాత్రమె యరవమున ‹చ› కార ధ్వని యున్నది. తక్కిన చోటులందెల్ల నది ‹స› కారముగ నేడు పల్కబడును. అంతటను ‹చ› కారమె వ్రాయబడును. ద్రావిడత్వమున సంస్కృత ‹జ› కారము యకార మగును. ఉదా :— చెయ్ దేన్ =('సెయ్ దేన్' అని పల్కుదురు) (చేసితినని యర్థము) ద్విత్వావస్థలో ‹అచ్చాన్ట్టన్›=(అచాత్తనువాడు) అను చకారధ్వని యుండును పుస్తకత్తై చ్చిన్నప్పైయనుక్కు కొట్టు=(పుస్తకమును చిన్నబ్బాయి కిమ్ము) దీనిని 'పుస్తగత్తై చ్చిన్నప్పైయనుక్కు కొడు' అని నేడు పల్కుదురు. (పైయన్ = బాలక). సంస్కృ-గజః తమి-కయమ్.

III ‹ట› కారము :— ‹ట› కారధ్వని యరవపదాది నుండదు. ద్విత్వమున మాత్రము ‹ట› కారధ్వని యరవమున నుండును. తక్కిన మెల్లమెడలను నది ‹డ› కారముగ నేడు పల్కబడును. ఉదా :— కోటు=(కొమ్ము) ‹కోడు› అని నేడు పలుకబడును.

(ద్రా-పా. ౪ వ. ౧ సూ.) ద్రావిడవర్ణ సమామ్నాయములు.

IV ‹త, కారము :— అజవమునఁ బదాదిని ద్విత్వావస్థ యందును మాత్రమె ‹త, కార ధ్వని యుండును. తక్కిన యెల్లయెడ లను ‹ద, కారముగఁ బల్కుదురు. తకారమునె వ్రాయుదురు. కొండఱు యుచ్చారణమున నది ‹త ద, మధ్యస్థోచ్చారణము గల్గియుం డును. ఉదా: తొల్కాప్పియము కత్తినాన్ = (గుచ్చెను). ‹కతిర్, = (ఎన్ను. ఆకు మొదలగునది) అను దీని నిపుడు ‹కదిర్, అని పల్కుదురు.

V ‹ప, కారము :— పదాదిని ద్విత్వమునందును మాత్రము ‹ప, కారధ్వని యుండును. తక్కినయెడల నది ‹వ, కార ముగనైనఁ గాని ‹ఫ, కారముగఁ గాని (ఆంగ్లమునందలి 'f' అనుదాని ధ్వని) పల్కఁబడును. ‹ప, కారమె యంతటను వ్రాయఁబడును. ఉదా:— సంస్కృతభాష తమిళపాఠైచిన్నప్పియన్ = (చిన్నబ్బాయి) వి? మరపు-వీనిని ‹విళిమరవు, అని పలుకుదురు = (సంబోధన ప్రకరణము). (ద్రా-పరి. ౧౨౧ మొ. ౧౨౪ పుటలు).

VI 'క-చ-ట-త-ప'లయినను వాని యనునాసికములతో సంయోగించునపు డవి నియతముగ నర్వాచీ నాజవమున ‹గ-జ-డ-ద-బ, లుగాఁ బల్కఁబడును. అట్టియెడల సైత మవి ‹క-చ-ట-త-ప,లు గానె వ్రాయఁబడును. తొల్కాప్పియరు కాలమున వానిలోఁ ‹క-చ-ట-త-ప, లే యుండెడివి. ఉదా:- ‹ఙ్కు=(ఆచోటు) ‹ఙ్గు. అఞ్చు= (భయపడు) అఞ్జు. వణ్టు = (తుమ్మెద) వణ్డు. పన్తు = బంతి-చంబచెక్క) యాట) అమ్పు = అంబు = అస్త్రము) అమ్బు (ఇది యంబక శబ్దసం బంధి) (తొల్కా-౨౧౮-౧౫౮. మొదలయినవి) ద్రా-పరి. ౧౨౮ పుట)

ఆచ్ఛిక తమిళమున కక్షరసమామ్నాయము ముప్పది మూఁడు వర్ణములు. అచ్ఛకర్ణాటకమునకు వర్ణమాల ముప్పదేడు వర్ణములు. అచ్ఛాంధ్రమునకును నక్షర సమామ్నాయము ముప్పదేను వర్ణములె. ౧.

(ద్రా-పరి. ౨౮ మొ. ౨౯ పుటలు)

ద్రా-సా. ౧ సూ ౧-౨ వి) అఱువాక్షరములు. పొట్టి యక్షరములు ఆయ్తము.

౧ వివ:— అఱవమున నచ్చులు-౧౨. అ-ఆ-ఇ-ఈ-ఉ-ఊ-ఎ-ఏ-ఐ-ఒ-ఓ-ఔ. (ఇందలి ‘ఐ’ అను నచ్చును ‘ఎయ్’ అని పల్కు-లయు ననెడి డా. కాల్డువెల్లుగారు మున్నగువారి యాశయము కాదు) అఱవ హల్లులు ౧౮:— క-ఙ- (‘క’ వర్గము) చ ఞ- (‘చ’ వర్గము) ట-ణ (‘ట’ వర్గము) ఱ ఁ (‘ఱ’ వర్గము). త-న- (‘త’ వర్గము) ప మ- (‘ప’ వర్గము) య ర-ఴ-ల-ళ-వ, అను నాఱును అంతస్థములు. ‘ఇ-ఉ-ః’ (ఆయ్తము) అవి మూఁడును అర్ధమాత్రాకములగు నక్షరములు (౧౨ + ౧౨ + ౬ + 3 = 33). అఱవమున అర్ధ మాత్రాకములగు నక్షరములు ‘ఎఴుత్తు’ లన నక్షరములు. ‘ఉయిర్’ అనునది ‘అచ్చులకు’ సంజ్ఞ. (తెల్గున వీనిని ప్రాణములందురు. ఉసురు=ప్రాణము. ‘అసు’ అనుసంస్కృత శబ్దమునుండి పుట్టినది.) చూ. తొల్కా- ౮ సూ)

౨ వివ:— ‘పొట్టి’ యచ్చులు రెండును ‘ఆయ్తము’ ఒకటియు, బొట్టు ‘న’ కారమును (‘ఱ’ వర్గములోని యను నాసికము) నఱవమున మాత్ర ముందును అఱవమునఁ బొట్టి యచ్చులమీఁదను బొల్లు హల్లులమీఁదను నొకబొట్టు నిల్పుట సంప్రదాయము. మకారము మీఁద బొట్టు నిల్పుటయే కాక దాని కడుపులో మఱొక బొట్టు నిల్పినచో నది పాదమాత్రికత్వమును దెల్పును పాదమాత్రాక మకార మఱవములోను పద్యాంతమున మాత్ర ముండును. (తొల్కా- ౫౧ సూ) (తొల్కా- ౧౩ సూ) యకారపరకత్వమున నట్టి పొట్టి ‘ఉ’ కారము పొట్టి "ఇ" కారమగును. ఉదా:— మాటు(డు) = పశువు + యాదు = (ఏది) = మాటి యాదు. పదాది దీర్ఘము గల ద్వ్యక్షరక శబ్దముల తుదిని. త్ర్యక్షరక శబ్దముల తుదిని, గల వనమముల మీఁది ‘ఉ’ కారము పొట్టి ‘ఉ’ కారము. (అఱవ వనమములు- క-చ-ట-ఱ-త-ప, అనునవి.) పదాది హ్రస్వమునకుఁ బరముగాను వనమములకుఁ (క-చ-ట-ఱ-త-ప) బూర్వముగాను ‘ఆయ్తము’ నిల్చును. ఉదా:— అఃతు (అది). ఇఃతు=(ఇది) ప ఃతు=(షది) ఇట్టి స్థితి వైకల్పికము కాన "అతు-ఇతు-పతు" అనియు నుండవచ్చును.

(వ్యా-సా. ౧ సూ ౩ ౪ విధ) ఆయ్‌తాను వానికోచ్చారణము. అచ్చకర్ణాటాక్షరములు

ఆయ్‌తమునకుఁ బరమందుండు పరుషముయొక్క స్థానమె 'ఆయ్‌తము' యొక్క స్థానము. కానఁ బరపరుషము నింటుక శిథిలముగఁ బల్కెడి ద్విత్వము వలె నా పరుషమును బల్కవలెను. (తొల్కా 3౦ 3౯-౧౦౧ సూ) కొన్ని యెడల సంధులయందును 'ఆయ్‌తము' వచ్చును. ఉదా:— కల్ + తీదు = క ∴ తీదు = (టాయి చెడ్డది) దీనిని "కట్రీ (ట్రీ) దు" అను దానిని వలెఁ బల్కవలయును.

3 విధ:— "శ-ష-స-హ-లును, ఖ-ఘ-ఛ ఝ-ఠ-ఢ థ ధ-ఫ భ (ఒత్త్త్త్ష్షరములు) లును, ఋ ౠ ఌ-ౡ లును నను స్వార విసర్గములును, నఱవమున లేవు. అఱవమున సున్న లేమిగాన నందు వర్గాక్షర పరకత్వమునఁ దత్తద్వర్గ పంచమమునె యను స్వారముచోట నిల్పవలెను. ఉదా:— అఙ్కు = (అచోటు) అఞ్జు = (భయపడు) మూఙ్ణు = (మూఁడు). మొ. కర్ణాటాంధ్రములందువలె కాక యఱవము సందత్సమములు సాధారణముగా నుండవు తెల్గున "భాష = బాస" అను తత్సమ తద్భవరూపములు రెండును నుండును. అఱవమున నట్లుండవు. ఉదా:— సంస్కృ-"భాషా" తమి-పాడై. "అమలమ్. కమలమ్" అను రీతిని నఱవ వర్ణములు గల తత్సమములు మాత్రమఱవమున నుండును.

౪ విధ:— అచ్చకర్ణాటకమునందచ్చులు ౧3. "అ-ఆ-ఇ-ఈ-ఉ-ఊ-ఎ-ఏ ఐ ఒ-ఓ ఔ" (నిండుసున్న) "ం" అనునవి యచ్చులు. హల్లులు ౨౪ "క-గ-ఙ, ('క' వర్గము) చ-జ-ఞ ("చ" వర్గము) ట-డ-ణ ('ట' వర్గము) త ద-న ('త' వర్గము) ప-బ-మ ('ప' వర్గము) య ర-ఱ-ల ళ వ-స హ" అనునవి హల్లులు, కర్ణాటమున నిండు సున్న గలదు గాన వర్గాక్షరములకుముందు వైకల్పికముగ నను నాసికాదేశమును, నిండు సున్నయు నుండును ఉదా:— శఙ్కరం = శంకరం. అచ్చకర్ణాటకమున సంఖ్యావాచకానుకరణాదులలో నరుదుగ నొత్తక్షరములుండును. ఉదా:— ఎణ్భాసిరం = (ఎనిమిది వేలు) సూర్భాసిరమ్ = (నూఱు వేలు) ఘుణఘుణ నె. మొ.

(ద్రా.పా. ౨ సూ. ౫-౬ వివ) ఆంధ్రవర్ణ సమామ్నాయము ద్రావిడ లిపులు.

౫ వివ:— అచ్చు తెల్గున నచ్చులు-౧౪. 'అ-ఆ ఇ ఈ-ఉ ఊ-ఎ ఏ ఐ-ఒ ఓ-ఔ. ఁ-(అరసున్న) ం' (నిండుసున్న) అనునవి యచ్చులు.

హల్లులు ౨౩. 'క-గ' ('క' వర్గము) ౘ-చ-ౙ-జ ('చ' వర్గము) ట-డ-ణ ('ట' వర్గము) త-ద-న ('త' వర్గము) ప-బ-మ ('ప' వర్గము) య-ర-ల ళ వ (అంతస్థములు) స హ ఱ' అనునవి హల్లులు అలఘుత్వమును లఘుత్వమును పలమీఁది బొట్టువలన విశదమగును ఉదా:— ర (అలఘు రేఫము. దీనినె శకటరేఫమందురు. ఇది యాంధ్రకర్ణాట సాధారణ లిపిలో 'ఱ'అను దానిచే గుర్తింపఁబడును.) 'ఌ'ఇది యలఘు లకారము. ఉదా:— కాఌ (కాళ్ళు) సర్పము. మొ. దీనిని ద్రావిడ 'ళ' కారముగఁ బల్కుటయు దాని లిపిలో గుర్తించుటయు సరికాదు. ఉచ్చారణ సాన్నిధ్యముచే నట్టి యలవాటు వాడుక కెక్కినది. అప్పక వ్యహోబల సూరి ప్రభృతు లట్లు వాడిరి. 'తుళ్ళు-తెళ్ళు-కూళ' మున్నగు ద్రావిడశబ్దము లనఁగా నాచ్ఛిక శబ్దములలోనిది 'ళ' కారము ఇది మూర్ధన్యము. దీనికి వర్ణసమామ్నాయమునఁ బృథగ్గణనము గలదు. లఘ్వ లఘువులకుఁ బృథగ్గణనము లేదు. సంస్కృత వైయాకరణులును లఘు 'య వ'లను వేఱుగ లెక్కించలేదు. ('వ్యోర్లఘు ప్రయత్నతరః శాకటాయనస్య') (౮-౩ ౧౮) (సి కౌ-౧౬౮సూ).

అరసున్న ౘ ౙ' అను మూఁడు క్షరములు నచ్చతెలుంగున మాత్రము గలవు. స్థానభేదమున వీనికిఁ బృథగ్గణనము గలదు. 'ఱ' కారము తన నాఁటికి 'డ-ఌ' (ళ) లుగాఁ బరిణమించుటచేత నన్నయభట్టారకుఁడు చింతామణిలో నచ్ఛాంధ్ర వర్ణసమామ్నాయమునఁ జేర్పకున్నను ప్రాచీనతమాంధ్రమున నుండుటచేత నది యచ్ఛాంధ్ర వర్ణసమామ్నాయమునఁ జేర్పఁబడును. కర్ణాటకమందు వలెనే తెల్గున సమీతము "భాష = బాస" అను రీతి తత్సమ తద్భవరూపములు రెంటను ధారాళముగ వాడఁబడును.

(ద్రా-పా. ౨ సూ. ౬ వివ) ద్రావిడ లిపులు. శ్వాసనాదాది సంజ్ఞలు.

౬ వివ:— అశోక శాసన లిపియే హిందూదేశ లిపుల కెల్ల మూల మందురు. గౌడ భాషలకును (హిందీ, మొ.) నశోక శాసన లిపి మూలక నాగర లిపి మూల మందురు. ద్రావిడ భాషల లిపులును నశోక శాసన లిపి మూలకములై యుండును. ద్రావిడ భాషలలోని యఱవమునకుఁ బ్రత్యేక లిపి గలదు. మలయాళమున నశోక శాసన లిపి మూలక గ్రంథాక్షరములె మూలము. ఆంధ్రకర్ణాటములకు నన్నయభట్టారకుని వఱకు నొక్కటే లిపి యుండెడిది. అట్టి యాంధ్రకర్ణాటక సాధారణ లిపిని బ్రాతిశాఖ్య ప్రసిద్ధమగు వర్ణోత్పత్తి పద్ధతిని బట్టి నన్నయాథర్వణులు సంస్కరించి తెలుగునకుఁ బ్రత్యేక లిపిని గల్పించిరి. వర్గీయాదిమాక్షరములందు వాయుసంసర్గాతిశయము మున్నగువాని యోగమునఁ దక్కిన వర్గాక్షరములు జనించునుగాన వర్గాదిమాక్షర లిపికే యథోచితదండాది రేఖావిశేషయోగముచే నర్గ్యక్షరము లేర్పడునట్లు వారు కల్పించిరి. అట్లే గుణితమందొక లిపియు వాని ప్రత్యేకస్థితి యందొక లిపియు నక్షరముల కుండుటల యని యుభయవిధ స్థలములందును గుణిత లిపియే యుండునట్లు కల్పించి సంక్షేపించిరి. ఇట్టి నన్నయాథర్వణ కల్పిత లిపి శాస్త్రీయమును సంక్షిప్తమును నగుటచేత ననశ్యగ్రాహ్యమే యయ్యు నలవాటు బలిమిచేత వాడుక కెక్కదయ్యెను. ప్రాచీనమగు నాంధ్రకర్ణాట సాధారణ లిపియే దేశభేద సిద్ధమగు కొంతమార్పుతో నాంధ్రమున కొకటిగను, కన్నడమున కొకటిగను నేర్పడెను. ఏవో కొన్ని - 'తలకట్టు - ఒత్తు గుణింతము - పొల్లు గుణింతము' మున్నగునవి మాత్ర మందలివి యీ లిపులలోఁ జేరినవి. (చూ. వైయాకరణ పారిజాతము ౨౮౫ మొ. ౩౦౭ వ. పుటలు) నారచించిన వైయాకరణ పారిజాతమున నీ లిపుల విషయము మిక్కిలి విశదముగా వివరింపఁబడెను. అందుఁ బ్రాచీ నాధునాతన లిపుల యాకారములు చూపఁబడెను. (చూ. ద్రా పరి. ౧౬ III వివ) (చూ- వై- పా- ౨౭౧ వివ.)

ద్రావిడ లిపులు

తెలుఁగు	కన్నడము	తమిళము	మలయాళము
అ	ಅ	அ	അ
ఆ	ಆ	ஆ	ആ
ఇ	ಇ	இ	ഇ
ఈ	ಈ	ஈ	ഈ
ఉ	ಉ	உ	ഉ
ఊ	ಊ	ஊ	ഊ
ఋ	ಋ	...	ഋ
ౠ	ೠ	...	ൠ
ఌ	ಌ	...	ഌ
ౡ	...	...	ൡ
	ಎ	எ	എ
ఏ	ಏ	ஏ	ഏ
ఐ	ಐ	ஐ	ഐ
ఒ	ಒ	ஒ	ഒ
ఓ	ಓ	ஓ	ഓ
ఔ	ಔ	ஔ	ഔ
అం	ಅಂ	...	അം
అః	ಅಃ	ஃ	അഃ
క	ಕ	க	ക
ఖ	ಖ	...	ഖ
గ	ಗ	...	ഗ
ఘ	ಘ	...	ഘ
ఙ	ಙ	ங	ങ
చ	ಚ	ச	ച
చ̇ = చ̄	....	....	....
ఛ	ಛ	....	ഛ
జ	ಜ	...	ജ
జ̇ = జ̄	...	...	...

ಝ	ಝ	…	ഝ
ಞ	ಞ	ஞ	ഞ
ಟ	ಟ	ட	ട
ಠ	ಠ	…	ഠ
ಡ	ಡ	…	ഡ
ಢ	ಢ	…	ഢ
ಣ	ಣ	ண	ണ
ತ	ತ	த	ത
ಥ	ಥ	…	ഥ
ದ	ದ	…	ദ
ಧ	ಧ	…	ധ
ನ	ನ	ந	ന
ಪ	ಪ	ப	പ
ಫ	ಫ	…	ഫ
ಬ	ಬ	…	ബ
ಭ	ಭ	…	ഭ
ಮ	ಮ	ம	മ
ಯ	ಯ	ய	യ
ರ	ರ	ர	ര
ರ̇=ಱ	ಱ	ற	റ
ಲ	ಲ	ல	ല
ಲ̇=ೞ	ಳ	ள	ള
ವ	ವ	வ	വ
ಶ	ಶ	…	ശ
ಷ	ಷ	…	ഷ
ಸ	ಸ	…	സ
ಹ	ಹ	…	ഹ
ಕ್ಷ	ಕ್ಷ	க்ஷ	ക്ഷ
ೞ .	….	ழ	ഴ
ನ̇	…	ன	…

తెలుఁగు	కన్నడము	తమిళము	మలయాళము



తెలుగు	కన్నడము	తమిళము	మలయాళము
౬	೬	௬	൬
౭	೭	௭	൭
౮	೮	௮	൮
౯	೯	௯	൯
౧౦	೧೦	௰	൧൦
౧౦౦	೧೦೦	௱	൧൦൦
౧౦౦౦	೧೦೦೦	௲	൧൦൦൦

హల్లుల గుణితము

తెలుగు	కన్నడము	మలయాళము



౭ వివ. :— శ్వాసనాదాది సంజ్ఞలు :– 'క-ఖ-గ-ఘ-ఙ'లు 'క' వర్గము. ఇట్లె తక్కిన 'చ' వర్గాదుల నెన్నవలయును. ఈ విషయము మీఁద నొకచోఁ జూపఁ బడియున్నది. వర్గ ప్రథమ ద్వితీయ వర్ణములు విసర్గము శ-ష-స లును శ్వాసములు. తక్కినయక్షరములెల్ల నాదములు. అచ్చులును నాదములె. వర్గ ద్వితీయ చతుర్థములును 'శ-ష-స హ' లును విసర్గమును మహాప్రాణములు. తక్కిన యక్షరము లల్పప్రాణములు. 'ఙ-ఞ-ణ-న-మ'లును వను స్వారమును సాను నాసికములు. అనఁగా వీని యుచ్చారణమున నిశ్వాసము ముఖ మార్గముననే కాక నాసా మార్గమునుండియు వెల్వడును. అచ్చులును 'య ర ల వ' లును వైకల్పికముగ సానునాసికములు. వర్గాక్షములెల్ల స్పర్శములు. వీని యుచ్చారణమున నాలుక తాలువును దాఁకును. 'య ర ఱ ల వ' లంతస్థములు. 'శ ష స హ' లూష్మములు 'వ' కారము దంత్యోష్ఠ్యము 'ట' కారోచ్చారణము గల వగుటచేత 'ఱ' కారము ప్రాచీనకాలమున మూర్ధన్యము. నేఁడు దాని నంతస్థముగఁ బల్కుదురు. ('లఘువో లఘునశ్చేతి ద్వేధాన్తస్థాన్ విదన్తి శాస్త్రినః' (ఆంధ్రశబ్ద చింతామణి) ఏ ఐ ఓ ఔ లు సంధ్యక్షరములు. వీనిలో 'ఏ ఐ లు 'అ+ఇ' అను నక్షరముల మేళనమునను 'ఓ ఔ' లు 'అ+ఉ' అను నక్షరముల మేళనము నను గల్గును. అందు ఏ ఓ' లు ప్రశ్లిష్టావయవములుగను, 'ఐ ఔ' లు విశ్లిష్టావయవములుగను నుండును. 'అ ఆ ఏ ఐ ఓ ఔ' లును "క" వర్గమును "ఁ క, ఁ ఖ" లును జిహ్వామూలీయములు. వీనిని శాఖీయులు కంఠ్యములందురు. "హ" కారము మాత్రము కంఠ్యమనుట సర్వ సమ్మతము. "ఇ ఈ ఏ ఐ' లును 'చ' వర్గమును య శ లును తాల వ్యములు. నాలుక మీఁది భాగమెల్లఁ దాలువె యనఁదగినను 'చ' వర్గాదికమును బల్కునపుడు నాలుకతాఁకెడు భాగము మూర్ధమె తాలు వందురు. "ఉ ఊ ఓ ఔ" లును 'ప' వర్గమును, ఁప ఁఫ' లును నోష్ఠ్యములు. "ఁప, ఁఫ"లను నుపధ్మానీయములందురు. ఋ ౠ లును 'ట' వర్గమును "ఱ ర ష". లును మూర్ధన్యములు 'ఌ ౡ' లును

(ద్రా-పా. ౨-౩ సూ. ౭ వివ.) గురులఘువులు ద్రావిడ భాషల మార్పులు.

'త' వర్గమును 'ల స' లును దంత్యములు. 'వ' కారము దంతోష్ఠ్యము అను స్వార విసర్గము లుభయములు. అనఁగా నచ్చులును హల్లులున నని యర్థము.

అచ్చులలో హ్రస్వము లేకమాత్రికములు. (అ-ఇ-ఉ ఋ-ఌ-ఎ-ఒ) దీర్ఘములు ద్విమాత్రికములు. '(ఆ-ఈ ఊ-ౠ-ౡ-ఏ-ఐ-ఓ-ఔ) ప్లుతములు త్ర్యాదిమాత్రికములు కాని ప్లుతము కావ్య సంస్కృతమున లేదు. వ్యంజన మర్ధమాత్రికాలికము. మాత్రికాల మనఁగా సెకెండులో నయిదవవంతు ($\frac{1}{5}$) కాలము. అచ్చే యక్షరము. వ్యంజన (హల్లు) మక్షరాంగము. 'క్త్రి' అనునది సంయోగమె యైనను దానిక్రింది 'అ' కారమును బట్టి మాత్రా నిర్ణయము చేయఁబడును గాన నది యేకమాత్రికమె యగును. 'క్త్రా' అనునది ద్విమాత్రికము. ఏక మాత్రికము లఘువు - ద్విమాత్రికము గురువు. 'వక్త్రము' అనునపుడు-'క్త్ర' అనునదియు 'ము' అనునదియు లఘువులె. సంయోగమును నను స్వార విసర్గములును బరముగా నున్నది హ్రస్వాచ్చైనా నున్నను గురువె. కాన "వక్త్రము" శబ్దములోని 'వ' అనునది గురువు.

పయి నుదాహరించిన వర్ణముల సంబంధములను బట్టియు దేశ భాషా స్వభావములను బట్టియుఁ బదములలోని యక్షరములకుఁ బరస్పరమును మార్పులు గల్గుచుండును. ద్రావిడ ప్రకృతులు హలంతములె యయ్యుఁ గాల క్రమమున నుచ్చారణ సౌలభ్యాపేక్ష మున్నగు కారణముల చేతఁ గొన్నిటి తుదిని స్వరములు ముఖ్యముగా 'ఉ' కారమును నవుడుగ నితర స్వరములును జేరి యజంతములుగఁ గొన్ని యేర్పడినవి. 3.

(ద్రా-పరి. ౧౮ III విష. ౧౩౦-౧౩౨ పుటలు).

౧ వివ :— ద్రావిడాక్షరముల మార్పులు :—

తమిళము	కన్నడము	తెలుఁగు	తమిళము	కన్నడము	తెలుఁగు
చిన్న	కిన్న	చిన్న	వయిఱు	బసిర్	కడుపు
చెవి	కివి	చెవి	కణ్	కణ్	కన్ను
చెయ్	గెయ్	చేయు	ఎట్టు	ఎణ్టు	ఎనిమిది
కెడు	కెడు	చెడు	ఏళు	ఏళు	ఏడు
ఆయిరమ్	సాసిరమ్	వేయి	తెళి (నిర్మల)	తిళి	తేటు
పెయర్ = పేర్	పెసర్	పేరు	తెరి-తెళి	తిళి	తెలియు
ఎండ	బిసిల్	వేఁడి			

'కుహోశ్చుః' (౭-౪-౬) (సి-కౌ. ౨౨౪౫) 'చోః కుః' (౮-౨-౩౦) (సి కౌ. ౩౭౮౨ సూ.) అనురీతిని 'క-చ' లకు మార్పు సంస్కృతమందును గలదు. 'ఇ-ఈ-ఎ-ఏ' లతోఁ గూడునపుడు 'శ-స' కారములకును 'చ' కారమునకును ద్రావిడ భాషలలో మార్పుగల్గును. ఇతర ద్రావిడ భాషలలో 'వ' కారమున్నపుడు పదాదిని గన్నడమున 'బ' కారము నిల్చును.

౨ వివ :— సంస్కృతమున నవసానమున సున్న లేనట్లే యఱవమున సున్నయే లేమింజేసి యఱవ పదాంతమునందును సున్న లేదు. మలయాళమునందును గన్నడమునందును ననునాసికములచోటఁ బదాంతమున సున్నయే నిల్చును. కన్నడమునఁ బదాంత మకార నకారములకు నియమితముగ సున్నవచ్చును. ఉదా :— సంస్కృ-వృక్షః. తమిళ-మరమ్. కర్ణా. మరం. = (చెట్టు) మలయా-మరం. తమి-అవన్ = (వాఁడు) ఇవన్ =(వీఁడు). కర్ణా-అవం=(వాఁడు). ఇవం=(వీఁడు) మొ.

౩ వివ :— అఱవ కన్నడములలో హలంత ప్రకృతులె తెలుచు. ఉదా :— తమి-కన్న-ఉణ్ =(భుజించు). తమి కన్న-నిల్ =(నిల్చు). 'అన్యేభ్యశ్చ' (లీలాతిలకము ౩ శిల్పము ౧౬౩ సూ) ఎకారాంత వ్యంజన

(ద్రా-పా 3-౪ సూ. 3-౪-౫ వివ) హలంత ప్రకృతుల మార్పులు.

ములమీదఁ బొట్టి 'ఉ'కారము నిల్చును. తమి-తోల్=మల-తోలు. (తోలు). 'హ్రస్వాల-ళ-న-ణా నాం ద్విత్వంచ' (లీలా-3 శిల్ప ౨౮ సూ) హ్రస్వాచ్చకంటెఁ బరమైన 'ల ళ న ణ' అను వానికి ద్విత్వమును వచ్చును ఉదా :— తమి-కల్ నాలు=మల కల్లు నాలు = (రాలు నాలుగు) తమి పొన్ కణ్ణు=మల పొన్ను కణ్ణు=(బంగారు, చూచి) తమి ముళ్ నస్తు=మల-ముళ్ళు నన్ను=(ముళ్ళు మంచివి)

ప్రాచీనకాలమునను యిట్లు ద్విత్వము కలుగుటచేతఁ దెలుఁగు ప్రకృతు లేర్పడెను. ఉదా :— ఇల్లు (ఇల్ + ఉ), కల్లు=(కల్ + ఉ) (రాయి), పల్లు = (పల్ + ఉ), విల్లు = (విల్ + ఉ), ముల్లు = (ముల్ + ఉ), మిన్ను = (మిన్ + ఉ) (ఆకాశము), విన్ను = విన్ + ఉ)= (ఆకాశము), మన్ను = (మన్ + ఉ); దీర్ఘస్వర పూర్వకత్వమున నిట్టి ద్విత్వము రాదు. ఉకారాదులు మాత్రము చేరును. ఉదా :— నీరు =(నీర్ + ఉ), పాలు =(పాల్ + ఉ) కాలు = (కాల్ + ఉ), తేనె = (తేన్ + ఎ), కేల్ =(కేలు + ఉ) ఇట్టి ద్విత్వోత్వములు సంస్కృతము తత్సమములుగఁ దెల్గునకు వచ్చునప్పుడును నగును దిక్కు = (సంస్కృ-దిక్ + ఉ). (సంస్కృ-సదస్ + ఉ) సదస్సు వాక్కు=వాకు =(సంస్కృ-వాక్ + ఉ)

౪ విన :— తమిళమునఁ బదముల తుదనున్న పరుషములు 'ఉ' కారాంతములయియే యుండును. కొన్నియెడల నవి సంయుక్తములు ద్విరుక్తములు నగును ఉదా :— కొక్కు = (కొంగ) నఞ్చు= (విషము) విటు(డు) = (విడుచు) మటు (డు) = (మడుగు) వణ్టు(ణ్డు) = (తుమ్మెద) నాటు(డు) = (దేశము) వీటు(డు) = (ఇల్లు) చూటు(డు) =(వేడి) పుట్టు(ట్టు)=(పుట్ట) ఆఱు = (షట్సంఖ్య). యాఱు=(నది) కాతు(దు)=(చెవి) అమ్పు (మ్బు)=అంబు = (బాణము).

౫ వివ :— ఉకారేతర స్వరాంత శబ్దములును గలవు తమి-కల =(చేరు) తెఱ=(తెఱచు) కఱ = (నలుపు పిడుకు).

కొన్ని తమిళాక్షరములు మలయాళమునకు వచ్చునప్పుడీక్రింది మార్పుల నందును ౪. (ద్రా-వ్యా. ౫3 మొ)

(ద్రా-షా. ౪ సూ. ౧ వివ I-V.) తమిళము మలయాళముగనఫుడు గల్గుమార్పులు

౧ వివ :— I తమిళమునందలి 'జ్క—ఇ్చ-స్ట-న్త' అనునవి వరుసగా 'జ్ఞ-ఞ్ఞ-న్న-న్న' అనునవిగ మారును. ఉదా :— తమి-అఙ్కు = మల అఞ్ఞు = (ఆచోటు). తమి-కఞ్చి = మల-కఞ్ఞి = (గంజి) తమి-మూన్రు = మల-మూన్ను = (మూఁడు). తమి-వన్తు-మల-మః-వన్ను = (చంబ చెక్క-యూట). తమిఁట న'కారము మలయాళమున 'ఞ'కారమగుటయుఁ గలదు. ఉదా :— తమి-నణ్ణు(ణ్ణు) మల-ఞణ్ణు. ఆఱవమందలి 'యాన్' అనునది మలయాళమున 'ఞాన్' అనునదిగా మాఱెనో లేక యఱవమున నర్వాచీనమైయున్న 'నాన్' అనునదే మలయాళమున 'ఞాన్' అనునదిగా మాఱెనో చెప్పఁజాలము. ఈ ఞకారపు మార్పు పెక్కు చోటులందు రాలేదు. తమి-నీఱు = మల-నీఱు = (భస్మము) తమి-నాళ్ = మల-నాళ్ = (దినము), తమి-నిన్నై = మల నిన్నై = (నిన్ను), తమి-నెయ్ + మల నెయ్ = (ఘృతము), తమి-రామన్ + కు + రామన్ఱు మల-రామన్ను. ఇచట 'రామన్కు' అను నఱవ షష్ఠియె మలయాళమున 'రామన్ను' అనియయ్యెనేమో! తమి-చెయ్య వేణ్డుమ్ = మల-చెయ్యవేణుం = చెయ్యేణం = చెయ్యణం (చేయవలయును).

II ఆఱవ 'త' వర్గము మలయాళమున 'చ' వర్గ మగును. ఉదా :— తమి-కఱిత్తు = మల-కఱిచ్చు (గుఱిచి = గుఱించి) తమి-నాన్ = మల-ఞాన్ = (నేను).

III ఆఱవ పదాంతమందలి 'ఐ' కారము మలయాళమున 'అ' కారమగును. ఉదా :— ఆఱవ-తలై = మల-తల = (శిరస్సు) తెలుఁగునందును నీకార్య మగును. తెల్గు తల- = (శిరస్సు).

IV ఆఱవ భూతకాల చిహ్నమగు (త్) తకారముపయి మలయాళమున 'ఉ'కారము చేరును. ఉదా :— చెయ్ తేన్ (దేన్) = (చేసితిని). మల-చెయ్తు = (చేసితిని) మలయాళమున నిట్లు పురుషవచన బోధక ప్రత్యయములు తఱచుగా నిలువవు.

V కొన్ని యెడలఁ దమిఁట స్వరములు మలయాళమున మారును. ఉదా : తమి-పెరిమాట్ట(ట్ట)మ్ = మల-పెరుమాట్ట(ట్ట)

(ద్రా-సా. ౪-సూ. వివ. I-IV.) అఱవము మలయాళమగునపుడు గల్గుమార్పుఁ

మ్ = (వడ్డించుట). తమి-పిరాన్ = మల-పురాన్ = (నాయకుఁడు), తమి-చెయ్మన్ = మల-చెయ్యున్, చెయ్విస్, చెయ్యువిన్ = (చేయుఁడు)

VI అఱవపదాంత 'మ'కారము మలయాళమున సున్న యగును. ఉదా:— తమి-పరిమాఱ్ఱ(ట్ట) మ్ = మల-పెరుమాఱ్ఱం(ట్ట) = (వడ్డించుట) తమి-మరమ్ = మల-మరం = (చెట్టు).

VII తుమర్థమున నఱమున 'అ' ప్రత్యయ మగును. మలయాళమున 'ఆన్' ప్రత్యయ మగును. ఉదా:— తమి కుళిక్క = మల-కుళిక్కాన్ = (మునుఁగన్ = మునుఁగుట నిమిత్తము) (ప్రాచీనాఱవమునందీ 'ఆన్' ప్రత్యయము గలదు 'కుళిప్పాన్').

VIII అఱవమున శేషషష్ఠి 'ఉడై-(డై) య' అని యుండును, మలయాళమున 'న' కారాంతములకు 'టె అనియుఁ దక్కినవానికి 'ఉడె' అనియు నిల్చును. ఉదా:— తమి-రామనుడై(డై) య = మల-రామన్టె = (రామునియొక్క) తమి-అవళుడై (డై) య = మల-అవళుడె = (ఆమెయొక్క)

IX అఱవమందలి 'ఆగుమ్' అనుదానికి మలయాళమున 'ఆం' అని యగును. ఉదా:— చె (సె) య్ తల్ ఆగుమ్ = మల-చెయ్యాం 'చెయ్యలాం' అనుటయుఁ గలదు = (చేయనగును)

X సంస్కృత పదాదియందలి 'గ-బ'ల మీఁదను, 'ర-ల'ల మీఁదను నుండు 'అ' కారము మలయాళమున 'ఎ' కారముగఁ బల్కఁబడును. ఉదా:— సంస్కృ-గంధ మల గెంధ మొ.

XI మఱికొన్ని మార్పులును గల్గును. తమి తిరుక్కాల్ = (శ్రీపాదము) = మల-తృక్కాల్. సంస్కృ-అతృప్తి = మల-అడిత్త్రిక్. సంస్కృత పరుషముమీఁది రేఫము మలయాళమున ఱకారమగును. సంస్కృ-ప్రకారః = మల-ప్ఱకారం. కొన్నియెడల సంస్కృత 'త'కారము మలయాళమున 'ల' కార మగును. ఉదా:— సంస్కృ-ఆత్మా తమి అత్తుమా = మల-ఆల్మా సంస్కృ-కేరళోత్పత్తి = మల-కేరళోల్పత్తి.

(ద్రా-సా. ४-౫ సూ.) నవీన కర్ణాటమునందలి మార్పులు

౨ వివ :— కొడుం (వక్ర) దమిటమునుండి మలయాళ మేర్పడి నట్లె ప్రాచీన కర్ణాటమునుండి నవీన కర్ణాట మేర్పడినది. అట్లేర్పడుట లోని ముఖ్యములగు మార్పులు : ప్రాచీన కర్ణాటములోని హలంతము లెల్ల నవీన కర్ణాటమున నజంతము లయ్యెను. అందు సాధారణముగా శబ్దము తుదిని 'ఉ'కారము చేరుట తెలుచు. ఉదా :- ప్రాచీ-రామన్ = నవీ-రామను. ప్రాచీ-అవన్ = (అనం) నవీన-అవను. మొ. తుదిని నిల్చు 'మ్' అను ప్రత్యయము "వు" ప్రత్యయముగా మాఱును. ఉదా :— ప్రాచీ-వనమ్ (వనం) నవీ = వనవు. ప్రాచీ-నామ్ = నవీ-నావు ప్రాచీ-నీన్ (నవీ) నీవు. ప్రా-తామ్ = నవీ-తావు. ప్రాచీన కర్ణాటకము లోని 'ఱ'కారము 'ళ' కారమగును. ప్రాచీ.ఏఱ్ = నవీ-ఏళు = (సప్త సంఖ్య ప్రాచీన కర్ణాటములోని 'ఱ' కారము నవీన కర్ణాటమున రేఫ మగును. ఉదా :— ప్రా. ఆఱు = నవీ-ఆరు (షట్సంఖ్య). ప్రాచీన కర్ణాటమునందలి పదాది 'ప' కారము నియమితముగా 'హ' కార మగును. ఉదా :— పొన్ = హొన్ను. ఇట్లగుట ప్రాచీన కర్ణాటము నందె వైకల్పికముగ నుండెను. 'ప' కారము 'బ' కారమగుట ప్రాచీన కర్ణాటమందెయున్నది. ప్రాచీన కర్ణాట వర్తమానకాలమున 'దప' నిల్చును. నవీన కర్ణాట వర్తమానమున 'ఉత' నిల్చును ప్రా-మాడుదపెన్ = నవీ మాడుత్తేనె = (చేయుచున్నాను). ప్రాచీన కర్ణాట సముచ్చయార్థకము 'ఉమ్' అనునది. నవీన కర్ణాట సముచ్చయార్థకము 'ఊ' అనునది.

ఆర్యజాతుల సంబంధముచే ద్రావిడ భాషలలో సంస్కృత శబ్దములు పెక్కు చేరినవి. అట్లు చేరుటలోఁ గొన్నిట వర్ణాగమ వర్ణలోప వర్ణాదేశాదులగు మార్పులు గల్గును. విభక్తి సంబంధులగు మార్పులు తప్పఁ దక్కినమార్పులు శబ్దావయవమునఁ గల్గినవి తద్భవము లనఁబడును. ౫-(చూ. ద్రా-పరి. ౧౫౮ మొదలుగాఁ గల పుటలు)

(ద్రా-సా. ౫ సూ ౧ వివ I-V.) అఱవతద్భవము లందలి మార్పులు.

౧ వివ :— 'అమలమ్-కమలమ్' మున్నగు తత్సమ శబ్దము లఱవమున మిక్కిలి యరుదుగ నుండును. ఆంధ్ర కర్ణాటములందు వలెఁ గాక యఱవమున సంస్కృత శబ్దములు శబ్దావయవపు మార్పులు గలవే యధికముగా నుండును. సంస్కృ-భాషా-తమి పాడై ఆంధ్ర కర్ణాటములందట్లు గాక సంస్కృత శబ్దములు తత్సమములుగాను, తద్భవములుగాను రెండు విధములుగా నుండును. ఉదా :— సంస్కృ-లక్ష్మీః-తెల్గు తత్సమ-లక్ష్మి. తద్భవ-లచ్చి. మొ. ద్రావిడ భాషలలో మహా ప్రాణములు 'శ ష'లు మున్నగునవి యుండవుగాన నట్టివెల్ల యథార్థముగ మాఱుచుండును. అందఱవ తద్భవముల స్వరూపము ముందుగా వివరింపఁబడుచున్నది :—

I 'ఋ' అను సంస్కృత వర్ణ మఱవమున 'ఇరు' అని కాని 'ఇ' అనికాని మ్మాఱును. ఉదా :— సంస్కృ-ఋషిః-తమి-ఇరుడి. సంస్కృ-ఋషభ=తమి ఇడపమ్. మొ.

(చూ. ద్రా-పరి. ౧౫౫ మొదలు గల పుటలు)

II సంస్కృత మహాప్రాణము లల్పప్రాణములగును. (ఇది ద్రావిడభాష లన్నిటను గల్గును). సరళములు పరుషము లగును. ఉదా:- సంస్కృ-ఋషభ=తమి ఇడపమ్. సంస్కృ-గజ=తమి-కయమ్

III సంస్కృత 'జ' కారము 'చ' కారముగాఁ గాని 'య' కారముగాఁగాని మాఱును. ఉదా :- సంస్కృ-గజ = తమి-కయమ్.

IV సంస్కృత 'శ' వర్ణము 'చ' కారముగఁ గాని 'య' కారముగఁ గాని పరిణమించును. ఉదా : సంస్కృ-దేశ=తమి తేయమ్. సంస్కృ-శబ్ద=తమి-చత్తమ్.

V సంస్కృత 'ష' కారము 'చ' కారముగాఁగాని 'ట' కారముగాఁగాని మార్పునందును. ఉదా:— సంస్కృ-షణ్ముఖ తమి చణ్ముకన్ సంస్కృ-విషయ=తమి విట(డ) యమ్. సంస్కృ-భాషా=తమి-పాటై (డై). మొ.

(ద్రా-సా. ౫ సూ. ౧ వివ VI-X) అఱవ తద్భవములందలి మార్పులు

VI సంస్కృత సకారము 'చ' కారముగఁ గాని 'త' కారముగఁ గాని మాఱును. ఉదా:— సంస్కృ-సమయ = తమి-చమయమ్. సంస్కృ-మాస=తమి మాత (ద) మ్. సంస్కృ-ఆసన=తమి అత(ద) నమ్. మొ.

VII సంస్కృత 'హ' కారము 'య' కారముగాఁ గాని 'క' కారముగఁ గాని మాఱును ఉదా:- సంస్కృ-మహిష=తమి-మయిట(డ) మ్. సంస్కృ-మోహ = తమి-మోకమ్. సంస్కృ ఆహార = తమి-ఆకా(గా) రమ్. సంస్కృ శకట = తమి -(శహట) చకట(డ) మ్ = శాటు(డు)-

VIII సంస్కృత 'అ' కార (పదాంతమున) మఱవమున 'ఐ' కార మగును. ఉదా:— సంస్కృ-సీతా=తమి-సీతై. (కన్న-ఎకార-సీతె. తెల్గు మల-అకార సీత) ఇందును దీర్ఘములు 'ఈ' కారాదులు హ్రస్వములగును సంస్కృ నదీ=తమి నది. మొ.

IX 'య-ర-ల-ట' అనునవి సంస్కృత పదాది నున్నపుడు "అ-ఇ-ఉ" అనువానిలో నేదేని ప్రయోగానుసారముగ నాపదము మొదట నాగమముగా నిల్చును. ఉదా :— సంస్కృ-యమ = తమి-ఇయమన్. సంస్కృ-రామ = తమి-ఇరామన్. సంస్కృ-రజ్జ=తమి-అరజ్జ(జ్జ)మ్. సంస్కృ--రోమ=తమి ఉరోమమ్. సంస్కృ-లక్ష్మీః= తమి ఇలక్కుమి. సంస్కృ లోభ = తమి-ఉలోపమ్. సంస్కృ-టజ్జ = తమి-ఇట(డ) జ్జ (జ్జ) మ్.

X సంస్కృత సంయుక్త హల్లుల నడుమ నకారమునకు ముందు 'అ' కారమును, ‹య-ర-ల, లకు ముందు ‹ఇ, కారమును ‹మ-వ, లకు ముందు ‹ఉ, కారమును నిల్చును. ఉదా :— సంస్కృ-రత్న=తమి-అరతనమ్. సంస్కృ-వాక్య=తమి-వాక్కియమ్. సంస్కృ-వక్ర = తమి-వక్కిరమ్. సంస్కృ-శుక్ల=తమి చుక్కిలమ్. సంస్కృ పద్మ= తమి-పదుమమ్: సంస్కృ-పక్వ=తమి పక్కువమ్ కొన్నియెడలఁ బయి పద్ధతులకు విలక్షణముగను నగును. సంస్కృ-అర్థ=తమి-అరుత్తమ్. ఇట్టి యనుస్వరము నిల్చుట కర్ణాటాంధ్రము లందును గలదు.

(ద్రా-పా. ౫-౬ సూ. $\frac{౨}{౫}$ వివ $\frac{౧}{౬}$ I-II) ఆంధ్రకర్ణాటముల మార్పులు

ఉదా :— సంస్కృ-అర్హా = తమి అరుహం. సంస్కృ-స్పర్శ వేధి = తెల్గు-పరుసవేది. మీఁదఁ జెప్పినరీతి నగుటయుఁ గలదు. సంస్కృ-హర్ష = కన్న-హరిసం. సంస్కృ-(శ్రీ) = కన్న తెల్గు సిరి. సంస్కృ-వర్ష = కన్న-బరిసం. సంస్కృ-చన్ద్ర = తెల్గు-చందురుఁడు. మొ.

౨ వివ :— ఆంధ్ర కర్ణాటకములందును సంస్కృత భవములు పెక్కు లున్నవి. ఆంధ్ర తద్భవములు వైయాకరణ పారిజాతమున ౨౮ విషయము మొదలుగ ౧౨౮ విషయము వఱకును గర్ణాటక తద్భవములు కర్ణాట శబ్దానుశాసనమున ౧౩౮ సూత్రము మొదలుగ ౧౬౦ సూత్రము వఱకును శబ్దమణి దర్పణమున ౭ అధ్యాయము ౨౪౨ పద్యము మొదలుగ ౨౯౬ పద్యము వఱకును విశాలముగ వివరింపఁబడెను. విస్తరభీతి నిందుదాహరింప లేదు.

ఆంధ్ర కర్ణాటములందును, సంస్కృత వర్గీయ మహాప్రాణముల చోట వర్గీయాల్పప్రాణములు నిల్చును. సంస్కృత శ-ష-లకు 'స' కారమువచ్చును. సంస్కృత శబ్దగతములగు 'ఋ ౠ' లకు 'ఇ' మున్నగునవి యాదేశము లగును. 'ఌ' కారముతోడి శబ్దము లరుదు. 'య' కారము సంస్కృత శబ్దములలోనిది 'జ' కారముగఁ బరిణమించును. లకారము ళ కారమగును. సంస్కృత 'డ' కారము 'ట' కారమగును. ఇట్టి మార్పులు పెక్కు గల్గును.

ద్రావిడభాషలం దవాంతరములగు వివిధ పరిణామములు గల్గును. (చూ. ద్రా-పరి. ౧౬౨ మొ. ౧౮౩)

౧ వివ :— తెల్గుపదములందుఁ గల్గు మార్పులు :--

I అయి=ఐ; అవు = ఔ. ఉదా :- అయిదు=ఐదు. కైక = కయిక. అవును=ఔను.

II 'గ = వ' లకుఁ బరస్పరము మార్పు ప్రయోగాను సారముగఁ గల్గును. ఉదా :- అగు=అవు=ఔ. చిగురు=చివురు. పవడము (ప్రవాళశబ్ద భవము)=పగడము, బందువులు (బాంధవ శబ్ద భవము) =బందుగులు. మూఁడు + వారు=మూవురు=మూగురు. ముగ్వురు =

(ద్రా-పా. ఒ సూ. $\frac{౧-౨-3}{౬}$) కర్ణాటాంధ్రములందలి మార్పులు.

ముగ్గురు. (ఇట్టి 'గ' కారము పైవాని సామ్యమునఁ గలిగిన దనుట లెస్స).

III 'ద=డ', దక్కు=డక్కు, దగ్గఱు=డగ్గఱు. దిగు=డిగు-మొ.

IV 'డ=ణ', అడఁగు=అణఁగు, వడఁకు=వణఁకు, నాడెము= నాణెము, మొదలగునవి

V ద=జ, జూదము=జూజము, జాది=జాజి, జవాది=జవాజి. మొదలగునవి.

VI ఇయ-య=ఎ. కన్నియ=కన్య=కన్నె. ముత్తియము= ముత్యము=ముత్తెము. మొదలగునవి.

౨ వివ :— కర్ణాటక శబ్దములందలి మార్పులు :—

I 'ప=హ'. పకారము హకారముగ వికల్పమునఁ బరిణమించును. ఉదా :—పళగన్నడము=హళగన్నడము. (ప్రాచీన కర్ణాటము) పొసగన్నడము=హొసగన్నడము (నవీన కర్ణాటకము) పాలు=హాలు., పులి=హులి. మొ.

II పదాది 'వ' కారము 'బ' కారముగ నియతముగఁ గన్నడమున నగును. ఉదా :— తెలుఁగు-వెన్ను=కన్నడ-బెన్. సంస్కృ-వశ=కన్న.బసం. తెల్గు-వాకిలి=కర్ణా-బాగిల్. తెల్గు-వేఁట=కన్న-బేంట. తమి-వాయ్=కన్న-బాయ్. (తెల్గు-వాయి) తమి-వాళ్ = కన్న-బాళ్ =(వృద్ధినందు).

3 వివ :- తమిళ శబ్దములందలి మార్పులు :—

I తలై (తమి) = తలె (కన్న) తల (మలయా - తెలుఁగు) (చూ-ద్రాపరి-౧౮ II విష. ౧౨౮ మొ ౧30 పుటలు) ఐ కారము 'ఎయ్' అని పలుకవలె నన్న డా. కాల్డువెల్లుగారు మున్నగువారి యాశయము సరికాదు.

II 'ఇడమ్ = ఎడమ్=(చోటు) ఇఱై=ఎఱై = (పక్ష్యాదుల యాహారము) ఇలై=ఎలై = (ఆకు)' ఇట్టి మార్పులు వ్యావహారికములు,

(ద్రా-సా. ౬ సూ. III-VII/౬ వివ) అఱవమునందలి మార్పులు.

కవిప్రయుక్తములు కావు. (చూ-ద్రా-పరి ౧౮. V. VI. VIII. విషయములు.)

III ప్రాచీన తమిఱమున 'ర-ఱ' లకుఁ బరస్పరము మార్పుగల్గు ననరాదు. ఱకారము 'ప్రాచీనకాలమున 'ట-త' మధ్యస్థోచ్చరణము గల్గియుండెడిది. 'ఱ-న' లాఱవ వర్గము. (చూ-ద్రా-పరి ౧౮ IX విష)

IV ప్రాచీన తమిఱమందలి 'య' కారము 'ఞ' కారమై యది 'న' కారమగుటచేతఁ తమిఱమున 'నాన్' (యాన్ = ఞాన్ = నాన్) శబ్దమేర్పడెనని చెప్పరాదు. 'నాన్'=(నేను) అనునది కర్ణాటకమునఁ గలదు. దానినుండి యర్వాచీనముగాఁ నఱవమునఁ బ్రవేశించినది. కానని తొల్కాప్పియమున 'నాన్.' (నేను) శబ్దము లేదు.

V పదాంతమందున్న 'న' కారము వెనుక 'ద' కారముకాని 'డ' కారముకాని నిల్చు (glide) ననుచు 'రామన్' శబ్దమునుండి 'రామన్దు = రామణ్డు' అని యేర్పడె ననరాదు. 'రామన్ + తు = రామన్తు = రామణ్డు - రాముండు' అని వ్యుత్పత్తి నరయునది. ప్రాచీనకాలమున 'తు' అనునది ప్రథమైకవచన ప్రత్యయము. (చూ-ద్రా-పరి ౧౮ IX విష. ౨౫ II ౬౦ X విష)

VI అఱవ 'గ' కారము తెల్గున 'వ' కారమయ్యె నననేల? (కోరాడవారు) తమి-నోగ = నోవ = (నొచ్చు). (త్వక్) = తొగల్ = తొవల్ (చర్మము). ఇట్టి వర్వాచీనములు. ప్రాచీనాఱవమున సరళోచ్చారణమె లేమగదా. తెలుఁగుననే 'గవ'లు పరస్పరము మాఱు ననుట యుక్తము. (చూ-౬ సూ. ౧ వివ.)

VII అఱవమున 'త్త' అనునది 'చ్చ' అగును. ఉదా:- వైత్త = వైచ్చ (పెట్టిన) 'క' కారము 'త' కారమగును. ఉదా:- కొప్పూట్ = తొప్పూట్ (నాభి). 'ళ' కారము 'ఱ' కారమగును. ఉదా:- నాళి = నాఱి (ఒకపడి) 'త' కారము 'ద' కారమై 'జ' కారమగును.

(ద్రా-సా. సంధి ౧౭ విధ) సంహిత-పరరూప సంధి.

ఉదా :— ఐన్తు=అఞ్జు. తేంగ్న్తు = తేయ్న్దు = తేఞ్జు (కృశించు) 'న'కారము 'మ'కారమగును. ఉదా :- నిలన్=నిలమ్—(నేల) రేఫము 'ల'కారమగును ఉదా :— పన్దర్ =పన్దల్ (పందిరి)-కుడర్ =కుడల్. (పేగు)

—♦ ఇది సంజ్ఞా ప్రకరణము ♦—

సంధి ప్రకరణము—II

సంహిత - పరరూప సంధి

౧ విధ :— శ్లో. 'సంహితైకపదే నిత్యా। నిత్యా ధాతూప సర్గయోః। నిత్యా సమాసే వాక్యేతు। సా వివక్షా మపేక్షతే' అను చెప్పిన వాక్యమధ్యమున సంహిత వైవక్షిక మనుట సంస్కృత భాషా నియమము. సంహిత యనఁగా వాక్యగతపదముల నర్ధమాత్ర వ్యవధానముగాఁ బల్కుట. తెల్గున వాక్యమధ్యగత సంహిత నిత్యము. కావున దెల్గున వాక్యమధ్యమున సంధికార్యములు నియమితముగాఁ జేయవలయును. (చూ. వ్యా సం ౯౪ I విధ ౧౦౭ I విధ.)

కర్ణాటమున వాక్యమధ్యమున సంహిత సంస్కృతమందు వలెనె యైచ్ఛికమని మకరంద వ్యాఖ్యాత స్పష్టముగా వ్రాసెను కర్ణాటభాషా భూషణ కర్తయు (నాగవర్మ) నిట్టి యభిప్రాయమునె సూచించెను. కావునఁ గర్ణాటమున వాక్యమధ్యమున సంహితా వ్యవధాయక 'య-వ' లు నిల్వకుండఁగ సంధ్యభావ స్థలములందు నుండవచ్చునని తేలుచున్నది. సంహితా వివక్షయందును సంస్కృతమందువలెఁ బ్రకృతిభావ ముండఁ దగిన స్థలములు సూచింపఁబడెను. (చూ ద్రా పరి ౪౭ II విధ.) విసంహితగ వాక్యమధ్యమున స్వరములు నిల్వవచ్చును.

అట్టివమందును నట్టి కవిప్రయోగములు లేకున్నను సంహితా వ్యవధాయక 'య-వ' లు నిలువకపోవచ్చునని తొల్కాప్పియమువలన విశదమగుచున్నది (ద్రా-పరి ౪౭ II విధ) విసంహితగ వాక్యమధ్యమున స్వరములు నిల్చిన కవిప్రయోగములు లేవు

(ద్రా-పా. సంధి-౭ సూ ౧/౭ వివ) పరరూపసంధి. పొట్టి 'ఉ' కారము.

సంస్కృతమున గుణ వృద్ధి సవర్ణదీర్ఘయణాదేశ పూర్వ రూప పరరూపాదుదులగు పెక్కువిధములైన స్వరసంధులు గలవు. ద్రావిడభాషలందు సహజమగు పరరూప స్వరసంధి మాత్రమె వర్తిల్లును. ౭. (చూ. ద్రా పరి. ౪౭ II. III. IV. విష.)

౧ వివ :— తమిఴమున నుచ్చారణ సౌకర్యార్థముగఁ బదముఁ తుది హల్లుపైని గొన్నియెడలఁ బొట్టి ‹ఉ, కారము నిల్చును. దానికిఁ బరరూప సంధి నిత్యముగ నగును. (పొట్టి ‹ఉ, కారము. ౨ సూ ౩ వివ. ప్రకృతవివరణము) పరరూపసంధి యనఁగాఁ బూర్వస్వరము లోపించి దానిచోటఁ బరస్వరము నిల్చుట. ఉదా :— నాడు+అతు =నాడదు (అది దేశము). అఃతు+అడై =అఃదడై (అది యాకు) యాతు + అన్ +కోడు = యాదన్ కోడు = (దేనికొమ్ము.) మూన్రు + ఎఴుత్తు = మూన్రెఴుత్తు = (మూఁడక్షరములు) (చూ. ద్రా పరి ౪౭ II వి.) మలయాళమునందును నిట్టే యగును. ‹లోపోస్య, (లీలా-3 శిల్ప 30 సూ) ఓరిత్యానువర్తతే. పొట్టి = (కుట్రియల్) ‹ఉ, కారమున కచ్చుపరమగునపుడు లోపము గల్గును. ఉదా :— అతు(దు) + ఇల్ల = అతి(ది) ల్ల (అది లేదు). వరికు(గు) + ఇల్ల = వరికి(గి) ల్ల = (వచ్చుట లేదు). పొట్టి ‹ఉ, కారము లక్షణము :—

I ఏకదీర్ఘ పూర్వక పరుషస్థము. ఉదా :— నాటు(డు) = (దేశము) యాఴు = (ఏఴు)

II అనేకాక్షర పూర్వకములలో స్వరపూర్వక పరుషస్థము. ఉదా :— వరకు = (ఆరుక)

III ఆయ్త(ద) పూర్వక పురుషస్థము. ఉదా :— అఃతు(దు) — (అది)

IV పరుష పూర్వక పరుషస్థము. ఉదా :— పనాట్టు — (పండ్లుచుట్టునట్లుకాచిన తాటిపండు బెల్లము)

(ద్రా-సా-సంధి ౭ సూ. ౧-౨-౩ వివ) పోట్టి 'ఉ'కారము. కర్ణాటాంధ్ర పరరూపసంధి

V అనునాసిక పూర్వక పరుషస్థము. ఉదా:— కురజ్ఞు(జ్ఞు) = (క్రౌంతి).

VI అంతస్థ పూర్వక పరుషస్థము. ఉదా:— పొట్రు=(ప్రొద్దు) యకార పరకత్వమునఁ బై పొట్టి ‹ఉ› కారము పొట్టి ‹ఇ› కారముగ మాఱును. ఉదా:— మాడ్డు + యాదు = మాడ్డి యాదు (పశు వేది)

౨ వివ:— కర్ణాటమందు 'ఉ-అ-ఎ' అను నచ్చులకు స్వరపరకత్వమునఁ బరరూపసంధి యగును. ఉదా:— మాతు + ఎల్లం = మాతెల్లం =(మాట సర్వము) లేసు + ఎల్లం = లేసెల్లం = (మంచి దెల్ల) ఎన్న + అరసం = ఎన్నరసం = (నాయొక్క రాజు). నాలగె + ఉళ్ళనె = నాలగుళ్ళనె = (జిహ్వగలవాఁడు). సేసె + ఇక్కిదం = సేసిక్కిదం = (అక్షతలు వేసెను) నామభాగమునకు నాశము గల్గినపుడు 'ఉ-ఎ' అనువానికి సంధి కాదు. ఉదా:— పటు + ఈతం = పటు వీతం = (ఇతఁడు సమర్థుఁడు) ఆనె + ఒడ్డు = ఆనెయొడ్డు = (గజసైన్యము). సంధి కాంపు నటన కర్ణాటములలో 'య-వ'లు సహితలో నిల్చును. (చూ. సంధి ౯ సూ.)

౩ వివ:— తెలుఁగున 'ఉ' కారమునకు స్వరపరకత్వమునఁ బరరూప సంధి నిత్యము. ఆ 'ఉ'కారమె క్రియలందు ‹ఇ›కారమగుట సంభవించును. దానికిని బరరూప సంధి యగును. ‹అ-ఇ› అనువానికి మహాకవి ప్రయోగానుసారముగ సంధి యగును ప్రకృతి ప్రత్యయముల సంధి, యామ్రేడిత పరక సంధి నిత్యము. దీర్ఘాక్షరముల కామ్రేడిత పరకత్వమున మాత్రమె సంధి కల్గును. ద్విరుక్తమునఁ బరపద మామ్రేడిత మనఁబడును. ఉదా:— రాముడు + అతఁడు = రాముఁడతఁడు. చేయుదురు + అపుడు = చేయుదురపుడు, చేసితిమి + అపుడు =

(ద్రా-సా. ౮ సూ. ౧-౩/౮) ద్రావిడ సంధి. ఏకహ్రస్వపూర్వః హల్లు ద్విత్వము.

చేసితివపుడు. చేసితిమి + ఇపుడు = చేసితిమిపుడు = చేసితిమి యిపుడు. వీసె + ఎడు = వీసెడు. ఓహో + ఓహో = ఓహోహో. ఔరా + ఔరా = ఔరౌరా. ఉన్న + అట్టి = ఉన్నట్టి = ఉన్నయట్టి. మేన + అత్త = మేనత్త = మేనయత్త. అది + ఏమి = అదేమి = అదియేమి. మొ. సంధి కాని యచ్చుల నడుమఁ దెలుఁగున 'య' కారము నిలుచును. (చూ-సంధి ౯ సూ.)

> ద్రావిడ సం.లో హల్లున కచ్చు పరమగునపుడా హల్లు పై నాయచ్చు నిల్చును. కొన్ని యెడల నట్టిహల్లు ద్విరుక్త మగును. ఏకహ్రస్వపూర్వకమగు హల్లు నిత్యముగా ద్విరుక్త మగును. ౮ (ద్రా) పరి. ౪౮ I విష)

౧ వివ :— తమి అవన్ + ఇవన్ = అవనివన్ = (వాఁడు వీఁడు). అట్టివ పదాంతమున 'ఞ ణ. న-న-మ-య. ర. ల వ. ళ ఱ' అనువాని హల్లు లుండును. అందేదియైన నేకహ్రస్వపూర్వక మయ్యేనేని ('ర. ఱ'లు హ్రస్వపూర్వకములయి యుండవు.) సంధిలో ద్విత్వము నందును. ఉదా :- మణ్ + అగల్ = మణ్ణగల్ = (మట్టి ప్రమిద.) దీనికలంటి యపవాదములును గలవు. ఉదా :- తన్ + అ + కు = తనక్కు. (తనకు) నుమ్ + అ + కు = నుమక్కు = (మీకు) నుమ్ + అదు = నుమదు = (మీయొక్క) (మీఁది)

౨ వివ :— కర్ణా :- కన్నడమున 'న. ణ య ల-ళ' అనువాని హల్లులకు మాత్ర మేకహ్రస్వ పూర్వకములకు స్వరపరకత్వమున ద్విత్వము కల్గును. ఉదా :- పొన్ + ఉళ్ళ + అవనె = పొన్నుళ్ళవనె = (బంగారు గలవాఁడె) మణ్ + ఎల్లం = మణ్ణెల్లం = (మన్నంతయు) పుల్ + ఇల్ల = పుల్లిల్ల = (తృణము లేమ.) కెయ్ + ఆదుదు = కెయ్యాదుదు = (చేయి యైనది). ముళ్ + ఉళ్ళవె + కేదగె = ముళ్ళుళ్ళవె కేదగె = (ముళ్ళు గలవె మొగలిపువ్వులు). అనే కాతురక పదముల సంధులందు

ద్విత్వము లేదు. పవణ్ + ఉంటు = పవణుంటు = (ప్రమాణము గలదు). కవల + ఇల్ల = కవలిల్ల = (ఉపశాఖ లేదు). తొదల్ + ఇల్లద + నుడి = తొదటిల్లద నుడి = (అసత్యము లేనివార్త) అవ్యయములందు ద్విత్వవిధి యెల్లదు. ఇదు + దల్ + అపూర్వం = ఇదుద లపూర్వం = (ఇది నిజముగా వింతైనది) స్మరన + వాల్ + ఈతం = స్మరన వా లీతం = (ఇతఁడు మదన సదృశుఁడు).

3 వివ :— తెల్గు :- ఆంధ్రమున నిట్టి ద్విత్వోత్వములు ప్రాచీన కాలమందే కల్గుటచేత సాధారణముగాఁ దెలుఁగజంత భాషయె యనఁ బడును తెల్గున ద్రుతాంతములు మాత్రమె సాధారణముగా హలంతము లుండును, 'ఇల్లు-కన్ను' మున్నగువాని ద్విత్వములో నొకహల్లు లోపించుటయుఁ గలదు. అజాది పదము పరమగునపు డట్టిలోపము గల్గనేరదు. ఉదా :- ఇల్లు + అది = ఇల్లది. ఇల్లు + చేరెను + ఇల్లు చేరెను = ఇలు చేరెను. విల్లందెను విల్లుపూనెను = విలు పూనెను. 'పెన్' + ఉద్ది = పెన్నుద్ది. కన్ + ఆకు = కన్నాకు = (కనునట్టి యాకు = శ్రేష్ఠుఁడు. తమ్ములపాకుల కట్టలో మీఁద మంచియాకు నుంచెదరు) కన్ + అదరె = కన్నదరె. నన్ + అడిగె = నన్నడిగె. ('ననడిగె' అని యుండరాదు) ఇట్లే-'నిన్నెలె. తన్నదరించె. మమ్మేలె. మిమ్మడిగె- తమ్మాదరించె' మున్నగుచోట్ల స్వరపరకత్వమున ద్విత్వలోపము లేదు. 'ననువిడిచె-మమువిడిచె' మున్నగుచోట్ల హల్పరకత్వమున ద్విత్వ లోపము పాక్షికముగఁ గల్గును. ద్రుతాంతముల కచ్చు పరమగునపుడు ద్రుతద్విత్వమగును. ఇట్టి ద్విత్వమును నన్నయాదికవులు ప్రయోగించిరి. తిక్కన తన విశాలభారత భాగమున నొకచోట నయినఁ బ్రయోగింపలేదు. ఉదా :- అను = అన్ + ఇష్టసఖ = అన్నిష్టసఖ. (భార. ఆది 3 ఆ ౧౪౦) అను = అన్ + అసుర = అన్నసుర. (భార. అర. 3 ఆ 3౨) శక్తికిన్ + అరుదుగ = శక్తికి న్నరుదుగ. (భార- అర ౧ ఆ. 3౨౧) ఎన్నఁడున్ + ఏని = ఎన్నఁడున్నేని - (భార. ఆది 2 ఆ. ౧౪౨) 'అను నిష్టసఖ-అను నసుర-శక్తికి నరుదుగ-ఎన్నఁడు

(ద్రా-సా: ౯ సూ. ౧ వివ) అఱవమునందలి సంహితా వ్యవధాయకములు.

'నేని' అనియె తిక్కన ప్రయోగించును. (చూ-వ్యాసం. ౮౪ I దీః విస్తరము IV విష.)

> అచ్చున కచ్చు పరమగునపుడు పరరూపాదులగు సం:-లు కానిచో ద్రావిడభాషలలో నట్టి స్వరముల నడుమ సంహితావ్యవధాయకములై 'య-వ' లు నిల్చును. కొన్నిట నట్టి 'య-వ' లును నిల్వక ప్రకృతిభావ మగును. ౯. (ద్రా పరి. ౨౯ విష.) (ద్రా పరి. ౨౨౭ మొ ౨౮౧ వ. పుటలు). (ద్రా-పరి. ౮౭ III విష)

౧ వివ:— తమిళ:- తొల్కాప్పియరు వాచ్యముగాఁ జెప్ప కున్నను నాతని సూత్రములవలనఁ బ్రకృతిభావ మాయనకు సమ్మతమై యుని (చూ-తొల్కా-౧౪౧ సూ. ఎల్లా మొళిక్కు-మ్........) విశదమగుచున్నది. (చూ-ద్రా-పరి. ౮౭ III విష ౨౭౧ పుట. కాని యఱవమునఁ బ్రకృతిభావము కవి ప్రయోగములలో లేదు. తొల్కాప్పియరు 'సంధికాని యచ్చులనడుమ నొక హల్లు నిలువ వచ్చును' అని సూత్రించెను. (తొల్కా. ౧౪౧ సూ). కాని నన్నూలుకర్త 'ఇ-ఈ-ఐ' అనువానికిఁ బరముగ 'య' కారమును, వక్కిన యచ్చులకుఁ దర్వాత 'వ' కారమును, సంహితా వ్యవధాయకములై నిల్చునని సూత్రించెను. ఏకారమునకుఁ దర్వాత 'య-వ లలో నేది నిల్చినను నిలువవచ్చును. కొన్నిటఁ బవణ సూత్రములకు వ్యభిచారమును గలదు. ఉదా:— అ+అన్ = అవన్ = (వాఁడు). ఇ + అన్ = ఇవన్ = (వీఁడు) ఇచ్చట 'ఇ'కారముమీఁద 'య'కారము నిల్వక 'వ'కారము నిలిచెను. ఈ + ఇడై = ఈయిడై = (ఈచోటు) ('అ-ఇ' శబ్దముల యిట్టి దీర్ఘ రూపము పద్యములందు మాత్రమె యగపడును) ఎల్లా + ఎఴుత్తు = ఎల్లా వెఴుత్తు = (అక్షరములెల్ల) పలా + ఇన్ = పలావిన్ = (పనస చెట్టునుండి) విళ + ఇన + అదు = విళ వినదు - (వెలగచెట్టుయొక్క). కరి + అన్ = కరియన్ = (నల్లనివాఁడు) మలయాళమున లీలాతిలకమున నీ క్రింది రీతిఁ జెప్పఁబడెను:- 'ఇడతో: కేవలయో ర్వః' (లీలా. 3 శిల్ప. ౨ సూ).

(ద్రా-పా. ౯ సూ. ౨ వివ) మఱియూ కన్నడములలోని సంహితా 'య-వ'లు

ఉదా :— అ+అటుసు=అవటుసు=(ఆయందము). ఇ+అటుసు=ఇవటుసు =(ఈ యందము). 'తస్యద్విత్వం వా' (లీలా 3 శిల్ప 3). దానికి ద్విత్వము వైకల్పికముగ నగును. ఉదా :- అవ్వటుసు-ఇవ్వటుసు. 'సంధానచోర్మధ్యే యః' (లీలా 3 శిల్ప I సూ)=సంధికాని యచ్చుల నడుమ 'య'కారము నిల్చును. ఉదా :— ఆన+అతు(డు)=ఆనయతు(డు) =(ఆది యేనుంగు). ఓగ్నిత్యం వః (లీలా-२ శిల్ప-౪ సూ) ='ఉ' వర్ణముకంటెం బరముగ సంధికాని యచ్చుల నడుమ 'వ'కారము నిత్యముగ నిల్చును. ఉదా :- మఱు + ఉణ్ణు=(ఉణ్డు) = మఱుఉణ్ణు(ణ్డు) =(కళంకము గలదు)

౨ వివ:- కర్ణాట — కన్నడమందుఁ బ్రికృతిభావము ధారాళముగ నున్నది. సంహితా వివక్షయందును గన్నడమునఁ బ్రికృతి భావము విపులముగ నున్నది. (చూ-ద్రా-పరి. ౪౭ III వివ. ౨౭౨-౨౭3 పుటలు) ఉదా :—ఎలె+ఇదావుదొ= ఎలె ఇదావుదొ= (ఓయీ యిది యేమి?) ఎలె+అణ్ణా=ఎలె అణ్ణా= (ఓయీయన్నా) అనెమొ+అద్రియొ=అనెమొ అద్రియొ=(ఏనుఁగో కొండో) ఇక్షు-రజ్జవో అహియో= (త్రాడో పామో). ఆ అరసం = (ఆ రాజు), ఆ ఔదార్యం= (ఆ యౌదార్యము). పొస అడకె = (క్రొత్త మాంసము) పొస ఆనె = (క్రొత్త యేనుఁగు), ఎళ అంచె = (లేత హంస), తాంగడ అంగజం = (తానుజూమీ యంగజుఁడు). యత్నో యాన్పృశస్తాన్పృశో బలి ఎంబుక్తిగె = (యత్నుఁడెట్టివాఁడో బలియు నట్టిదె యను సూక్తికి)

పయిరీతిని గన్నడమునఁ బ్రికృతిభావము విపులముగా నున్నది. అట్టి ప్రికృతి భావములేని సంధ్యభావస్థలములలో సంహితా వ్యవధాయకముగ 'య-వ'లు నిల్చును. 'అ-ఇ-ఈ-ఎ' అను నచ్చులకుఁ దర్వాతె 'య'కారమును, వక్కిన యచ్చులకు వెనుక 'వ' కారమును నిల్చును. ఉదా :- ఆ+ఎడె=ఆయెడె=(ఆ చోటు). శ్రీ+ఒడయం = శ్రీయొడ

యం= (శ్రీపతి), నలె+ఇర్వర్ = నలె యిర్వర్ =(బాగుగనున్నారు) అతన+ఎ=అతనయె=(అతని యొక్కయే), 'అ'కారాంత శబ్దమున కవధారణార్థకమగు 'ఎ'శబ్దము పరమగునపుడు పరరూపసంధి కానేరదు గాన నిట సంహితా వ్యవధాయకముగా 'య'కారము నిల్చినది. 'ఉ-ఊ ఋ ఔ' అను వర్ణములకుఁ దర్వాత 'వ కారము నిల్చును. ఉదా:— విధు+ఇల్లద+ఇరుళ్ = విధు విల్లదిరుళ్ = (చంద్రుఁడు లేని రాత్రి), పూ+ఇల్లద = పూవిల్లద = (పూవులేని) పితృ+ఇవం=పితృవివం = (ఇతఁడు తండ్రి) నౌ+ఇదు=నౌవిదు (ఇది యోడ) గ్లౌ+ఇదు = గ్లౌవిదు=(ఇది చంద్రబింబము). ఓష్ఠ్య స్వర పరకత్వమున 'అ' కారమునకుఁ దర్వాత 'వ' కారము నిల్చుటయుఁ గలదు. ఉదా:- అ+ఉదకం =అవుదకం—(అ నీరు), అ+ఊర్ =అవూర్ =(అ యూరు).

కొన్నియెడల 'ఋ'కార పరకత్వమున నా 'ఋ'కారముచోట 'రు'కారము నిల్చును. ఉదా:- అ+ఋషి =అరుషి. ఎల్లా+ఋషియర్ =ఎల్లారుషియర్ =(ఎల్లఋషులు)

3 వివ :- తెల్గు:- తెలుఁగున సంధికాని యచ్చుల నడుమ 'య' కారము సంహితా వ్యవధాయకముగా నాగమ మగును. ఉదా:— అ+ఊరు=అ యూరు. (పూరు మున్నగు శబ్దములు వ్యావహారికములు). గ్లౌ+ఉదయించె=గ్లౌ యుదయించె=(చంద్రుఁ డుదయించెను) స్త్రీ+ ఉండెను=స్త్రీయుండెను. హరి+ఇతఁడు = హరియితఁడు. తెల్గునఁ బదాదిగత 'ఋ ౠ' వర్ణములు 'ర-ల' తుల్యములగును. ఉదా:— అ+ ఋషి=అ ఋషి. ఇచటి ఋ కారము హల్తుల్యము గాన 'య'కారము సంహితా వ్యవధాయకమై నిల్వలేదు.

తెల్గునఁ బదమధ్యమున-గొన్నియెడల - 'గు-చు' మున్నగునవి లోపించి వానిచో 'వ'కారము సంహితావ్యవధాయకముగ నిల్చుట గలదు. ఉదా:- చిగురు=చి+ఉరు=చివురు. గెలుచు+అన్ = గెలు+ ఉ+అన్ = గెలువన్. చతురి = చవురి. రాహుత్తుఁడు=రవుతు.

(ద్రా-సా. ౧౦. సూ. ౧-౨ వివ.) ద్రావిడ ధ్వన్యుత్వ సరళాదేశములు.

'మూఁడు + వారు = మూవురు' అని యగును. ఇటఁ బై వాని సామ్యమున 'మూగురు' అను రూపము గల్గెననుట లెస్స. 'గ-వ'లకుఁ బరస్పరము మార్పుగల్గు ననుట సరికాదు. వానికి స్థానాది సంబంధ మేమియు లేదు.

తమిళమున నుచ్చారణ సౌలభ్యాపేక్ష చేతఁ బరుష పరకత్వమున 'మ న'లు తత్తద్వర్గీ యానునాసికములుగఁ మాఱును. ఇంకను సౌలభ్యాపేక్ష చేత నట్టి సంయోగ మందలి యానునాసిక్యము లోపించి పరపరుష ద్విత్వముగ నేర్పడును. సౌలభ్యాపేక్ష చేతనే పరుషములకుఁ సరళోచ్చారణమును గాలక్రమమునఁ గల్గెను. ఈ సరళోచ్చారణము ద్రావిడభాష లన్నిటియందును యథార్థముగఁ గల్గెను. తొల్కాప్పియము నాఁటికి సరళోచ్చారణము లేదు. తమిళ వర్ణ సమామ్నాయమందే సరళములు లేవు. ఇతర ద్రావిడభాషలందుఁ దమిళమునఁగల సరళోచ్చారణ నియమములు లేవు. తెలుఁగున ద్రుతమునీఁది పరుషము నియతముగ సరళమగును. ప్రథమమీఁది పరుషము నియతముగ భారతకాలమున సరళమగును. కన్నడమున సమాసమందు స్వరముమీఁది పరుషము నియతముగా సరళ మగును. ౨౧. (ద్రా-పరి. ౪౯ I విభ. మొదలు). (ద్రా-పరి XIII విభ) (తొల్కా-౬౫ మొదలు సూ.)

౧ వివ:— 'నిలన్ = నిలమ్' అను రీతిగల తమిళ పదములలో నకారాంతములె ప్రాచీనములు. (చూ. తొల్కా. ౮౨ సూ. 'మకర త్తొడర్......') (చూ-ద్రా-పరి. ౨౧౦-౨౧౧ పుట). మకారాంత ములు మూలపదము లనెడి నమ్మకాలు ప్రామాదికము.

౨ వివ:- తమిళమునఁ బదాదిని హల్ సంయోగ ముండదు. అజివ పదాదని హల్లులలోఁ బరుషము (ట-ఱ'లు తప్ప) తఱుచుగా

Ac. No. 37645

(ద్రా-పా. ౧౦ సూ. ౨-౩-౪ వివ.) ద్రావిడభాషలలోని సున్న. అకారము

నిలుచును. 'ఇ-య-వ' అనునవియును దఱుచుగా నిల్చును. అఱవ పదాంతమునఁ బొల్లు లున్నచో ననునాసికములయు, 'య-ర-ఱ-ల-ళ-వ' అను వానియొక్కయు, బొల్లులు నిల్చును. అఱవ పదాంత నకార మకారములు తెలుఁగు ద్రుతమువంటివి. తమిఁబమున సున్నయే యుండదు. సున్నచోట ననునాసికములె నిల్చును. తెల్గున వర్గ పంచమాదేశము లేదు. కన్నడమున వర్గపంచమాదేశము పాక్షికము. సున్నను దేల్చి పలుకుటచేత నేర్పడెడి యరసున్న తెల్గున మాత్రము గలదు.

౩ వివ:— ప్రాచీనకాలమున ఱకారము ద్రావిడ భాషలలో 'ట-ర' మధ్యస్థోచ్చారణము గల్గియుండెడిది. (చూ-౧ సూ. ౨ వివ). కాలక్రమమున నద్విరుక్త 'ఱ' కారమునకు నలఘు రేఫోచ్చారణ మనెడి సరళోచ్చారణము వచ్చినది. ద్రావిడ భాషలలో సరళోచ్చారణ మర్వాచీనముగ వచ్చెను. (చూ. ౧ సూ. ౩ వివ). ఇది వచ్చిన పిదప నప్పటికి ద్విత్వము నందక మిగిలిన యనునాసిక పరుష సంయోగములెల్ల నియతముగ ననునాసిక సరళ సంయోగములుగ నేర్పడెను.

౪ వివ:-ద్రావిడ భాషలలో నుచ్చారణ సౌలభ్యాపేక్షచేతఁ గల్గిన పరుష ద్విత్వములు సరళాదేశములు మున్నగువానిని దెల్పు పట్టిక: (చూ. ద్రా-పరి. ౧౧౬ పుట మొదలుగ). అఱవ సరళాదేశాది నియమములు ౧ సూ. ౩-౪ వివరణములలో విపులముగఁ జూపఁబడెను.

(ద్రా-సా ౧౦ సూ. ౪ వివ.) పొలత్యాపేక్షకృత పరుష ద్విత్వములు.

అరవము	తెలుఁగు	కర్ణాటకము	అర్థాది వివరణములు
కోట్టై	(కోంట)=కోఁట	కోంటె=కోట్టె	ప్రాకారము
ఈట్టి	(ఈంటె) = ఈఁటె	ఈంటి=ఈట్టి	ఒకయాయుధము
తాక్కు	(తాంకు) = తాఁకు	తాగు	స్పృశించు
తేక్కు	(త్రేంచు) = త్రేఁచు	తేగు	ఉద్గారించు
తోట్టమ్	(తోంట) = తోఁట	తోంట = తోట్ట	ఉపవనము
తేక్కు	(తేంకు=టేంకు) = తేఁకు=టేఁకు	తేంగు=తేగ్గు	టేఁకు చెట్టు
తోప్పు	(తోంపు) = తోఁపు	తోపు	ఉపవనము
తోట్టి	(దోంటి) = దోఁటి	దోంటి=దోట్టి	దొని.అందని వాని కేర్పడిన సాధనము
సీక్కు=(త్రోయు) సీజ్గు=(తొలఁగు	(సీంగు)=సీఁగు	సీగు	విడుచు. నివర్తించు
నూక్కు	(నూంకు) = నూఁకు	నూంకు=నూక్కు	తొలఁగు
పురట్టు	(పొరంటు) = పొరఁటు	పొరంటు=పొఱట్టు = (ఉద్గమించు)	పొరలించు
మడిప్పు	(మడంత) = మడఁత	మడితె	చాఁకి చేసిన మడఁత
మఱై	(మఱుంగు) = మఱుఁగు	మఱుగు	చాటుఁగనుండు
మావుత్తన్	మావంతి = మావన్తి	మావంతి = మావన్తి	హస్తిపకుఁడు

(ద్రా-పా ౧౦ సూ. ౪ వివ.) పౌలస్త్యాసేక్షకృత పరుష ద్విత్వాదులు

అఱవము	తెలుఁగు	కర్ణాటకము	అర్థాది వివరణము
ముఴుకు	(మునుంగు) = మునుఁగు	ముఴుంగు = ముఴ్గు	నిమగ్నమగు
ముసుక్కు	(ముసుంగు) = ముసుఁగు	ముసుంకు = ముసుక్కు	మేలి ముసుఁగు
వేట్టై	(వేంట = వేఁట	బేంటె = బేట్టె	మృగయ
వేప్పమరమ్	(వేంప చెట్టు = వేఁప చెట్టు	బేవుమరమ్	నింబవృక్షము
సరిప్పడు	(సరింబడు) = సరిఁబడు	సరిపడు	సరిఁబడు
అడక్కు(క్గు)	(అరంగు)=అరఁగు	అడంగు=అడగ్గు	
నీన్తల్(న్దల్)	(ఈంత = ఈఁత	ఈసు	నమ్రమగు
ఊన్రు	(ఊంత) = ఊఁత	ఊఱు	నీటిపైఁ దేలు
ఇఱైఞ్చు	(ఎఱంగు= ఎఱఁగు	ఎఱగు	అవలంబము నమస్కరించు
కలక్కు(క్గు)	(కలంగు = కలఁగు	కలక్కు=కలంకు	క్షుభితమగు
చాన్తు=(న్దు)	(చాంచు) = చాఁచు	సాందు = సాన్దు	మర్దించు
చుటు(డు)	(చూంచు = చూఁడు	సూడు	కాల్చు
తెన్కు=(న్గు)	(చెన్నంగి) = చెన్నఁగి	తెంగు = తెగ్గు	నారికేళము
చేన్తు(న్దు)	(చేందు)=చేఁదు	సేదు	నీరుచేఁదు
చిణుక్కు(క్గు)	(జినుంగు) = జినుఁగు	జినుఁగు=జినుగ్గు (అవ్యక్తశబ్దము)	సూక్ష్మము
(తినవు)	(తీంట) = తీఁట	తీంటె=తీణ్టె	గజ్జి

(ద్రా-సా ౧౦ సూ. ౪ వివ.) సౌలభ్యాపేక్షకృత పరుష ద్విత్వాదులు

అఱవము	తెలుఁగు	కర్ణాటకము	అర్థాది వివరణములు
తూఙ్కు-(ఙ్గు)	(తూంగు) = తూఁగు	తూగు	తూఁగు
తుణ్టు(ణ్డు)	(తుంట=తూఁట)	తుండు=తుణ్డు	తునిసిన ముక్క
తొడఙ్కు-(ఙ్గు)	(తొడంగు= తొడఁగు	తొడగు	ఆరంభించు
తోణ్టు(ణ్డు)	(తోండు) = తోఁడు	తోడు	పెల్లగించు
తాణ్టు=(ణ్డు)	(దాఁటు) = దాఁటు	దాంటు= దాణ్టు	లఘించు
తూణ్టు=(ణ్డు) = (ప్రేరించు)	(దూంటు) = దూటు	దూంటు=దూణ్టు (అతిక్రమించు)	పొడుచు
తణ్టు=(ణ్డు)	(దూంటు) = దూఁట	దంటు=దణ్టు	అనఁటిదూఁట
నడుఙ్కు-=(ఙ్గు)	(నడుంకు) = నడుఁకు	నడుంగు=నడుఙ్గు (కృశించు)	కంపించు
నలఙ్కు-(ఙ్గు)	(నలంగు)= నలఁగు	నలుగు నేగిల్	నలంగిపోవు లాంగలము
నాఞ్చ(ఞ్జ)ల్	(నాంగలి) = నాఁగలి	నాళ్	దినము
నాన్ఱు	(నాండు)=నాఁడు	పెణగు	పెనఁగులాడు
పిణఙ్కు-(ఙ్గు)	పెనంగు)=పెనఁగు	బెడంగు=బెడఙ్గు	విలాసము
విడఙ్కు- (ఙ్గు)	(బెడంగు) = బెడంఁగు	మసగు	విజృంభించు
మయఙ్కు-(ఙ్గు)	(మసంగు) = మసఁగు	బాడు	మాఁడిపోవు
మాణ్టు(ణ్డు)= చచ్చి	(మాండు)= మాఁడు		

(ద్రా-సా ౧౦ సూ ౪ వివ.) సాంఖ్యాపేక్షకృత పరుష ద్విత్వాదులు

అఱవము	తెలుఁగు	కర్ణాటకము	అర్థాదివివరణములు
మూఙ్గై-(ఙ్గై)	(మూంగ)= మూఁగ	మూగ	మూకుఁడు= (మూక)
మూన్ఱు	(మూండు)= మూఁడు	మూఱు	త్రిత్వ సంఖ్య
ముఴఙ్గు-(ఙ్గు)	(మ్రోంగు)= మ్రోఁగు	మొఱంగు= మొఱఙ్గు	శబ్దించు
మీఙ్గు-(ఙ)	(మీంగు)=మీఁగు	మీగు	అఁతిశయించు
విళఙ్గు (ఙ్గు)	(వెలుంగు)= వెలుఁగు	బెళగు	ప్రకాశించు
వేఙ్గై-(ఙ్గై)	(వేంగి)=వేఁగి	బగ్గ	వ్యాఘ్రము
వేణ్డు(ణ్డు)	(వేండు) = వేఁడు	బేడు	ప్రార్థించు=
కాఙ్గు-(ఙ్గు)	(సాంకు)=సాఁకు	సాకు	రక్షించు
సుఱుఙ్గు-(ఙ్గు)	(సుఱుంగు)= సుఱుఁగు	సొరగు	శుష్కించు= అదృశ్యమగు

౫ వివ :— ఆంధ్రమున్ర త కార్యమూత 'గ-జ-డ-ప-బా' దేశా పరావతారములు, 'గ-స-డ-ద-వా' దే (ప్రథమావిభక్తిమీఁద) శాప రావతారములు నగు పరుషద్విత్వములును బరుషవర్గీయాను నాసిక పూర్వక సంయోగమును దమిళమున విస్తరిల్లినవి. కర్ణాటకమున సామాసిక సరళాదేశము విస్తరిల్లినది. తెల్గున ద్రుత రూపాంతరాను స్వార పూర్వక 'గ-జ-డ-ద-బా దేశము' ప్రథమాదుల మీఁది 'గ-స-డ-ద-వా' దేశమును విస్తరిల్లినవి. ఈమూఁడును సజాతీయములె యనఁదగును. ఇవిగాక మూఁడు భాషలందును విజాతీయములగు వేఱు వేఱు సరళాదేశములును విస్తరిల్లినవి. అట్టి విజాతీయ సరళాదేశము లీపట్టున వివరింపఁబడెను. (చూ, ౧ సూ. ౩-౪ వివ.)

ద్రా. పా. ౧౦ సూ. ౫౭౪.) అటవపరపరుషద్విత్వవర్గీయానునాసిక సంయోగములు

తమిళమున నతిప్రచురమగు పరుషద్విత్వము పదాదియందును బూర్వపదాంతిమనుస్వార పూర్వకముగనే యుండునుగాని కేవల పదాది నుండదు. పూర్వపదాంతిమ మకారాదులు లోపించి యీ ద్విత్వమును గలిగించు ననఁదగును. ఒక్క 'ఙ్-ర్ ట్' అను హల్లులమీఁద మాత్రమీ పదాది పరుషద్విత్వము కన్పట్టుచున్నది. అచటి పూర్వ పదాంతిమ యకారాదులు లోపాదులను బొందవు తక్కిన హల్లుల మీఁద నజంతాగమములు నిల్చును. కొన్నియెడల నిట్టి పరపదాది పరుషద్విత్వమునకుఁ బర్యాయముగఁ బరపదాది పరుషవర్గీయాను నాసిక పూర్వక పరుషసంయోగము గల్గును. కాలక్రమమున నట్టి సంయోగ మనునాసికపూర్వక సరళ సంయోగముగఁ బరిణమించినది. నకారాంత మకారాంతములకు షష్ఠీతత్పురుష సమాససంధిలోఁ బర పరుషద్విత్వము తఱుచుగ నగును. తద్భిన్న సంధులలోఁ బరపరుష వర్గీయానునాసిక పూర్వక పరుషసంయోగము లేర్పడును. కొన్ని యెడల నిట్టి రెండు రూపములును గల్గును. ఇట్టి విషయములు తొల్కాప్పియమున విరివిగా సూత్రింపఁబడెను. (చూ. ద్రా. పరి. ౭౦౩ పుట)

ఉదా:- మాంతశబ్దములమీఁద:— మరమ్+కోడు= మరక్కోడు = (చెట్టుయొక్క కొమ్మ). మరమ్ + కళిదు = మరక్కళిదు =(చెట్టుపొట్టిది) కుళమ్+కరై =కుళక్కరై =కుళఙ్కరై = (కొలనియొక్క గట్టు) ఇట్లు కొన్ని షష్ఠీతత్పురుష సమాసములందును ద్వివిధరూపము లుండును. నాంతశబ్దములమీఁద: అటిన్ + పానై =అటిప్పానై (పీనుఁగుయొక్క కుండ.) తేన్+కుడమ్= తేక్కుడమ్= (తేనె యొక్క కుండ) 'తేఙ్కుడమ్' అనియుఁ గలదు. ఆయిరమ్+కలమ్=ఆయిరక్కలమ్=(వేయి యొక్క కలములు= వేయికలములు. కలమనఁగా ౨౨ తూములు) ఎల్లామ్+కళియ+ఉమ్=ఎల్లాక్కళియవుమ్= (పొట్టివన్నియు) ఇట్లు షష్ఠీసమాసేతర స్థలములందును బరపరుష ద్విత్వముకల్గుట గలదు.

(ద్రా-పా ౧౦ సూ. ౫ వివ.) ఆఱవమందలి పరుషద్విత్వ వర్గీయానునాసిక సంయోగములు.

అజంత శబ్దములమీఁదను బొట్టి 'ఉ' కారముమీఁదను దఱుచుగఁ బరపదాది పరుషము ద్విత్వమునందును, కొన్నియెడలఁ బర పరుష వర్గీయానునాసిక సంయోగ మేర్పడును. ఉదా:— ఉరువిఴ + చాత్తన్ = ఉరువిఴచ్చాత్తన్ = (ఉరువిఴగ్రామముయొక్క చాత్తనను వాఁడు) తారా + కాల్ = తారాక్కాల్ = (బాతుయొక్క కాలు) కిఴి + కాల్ = కిఴిక్కాల్ = (చిలుకయొక్క కాలు) ఈ + కాల్ = ఈక్కాల్ = (ఈఁగయొక్క కాలు) కడు + కాయ్ = కడుక్కాయ్ = (కరకయొక్క కాయ) విఴ + కుఱిదు = విఴక్కుఱిదు = (వెలగ చెట్టు పొట్టిది.) విఴ + కోడు = విఴఙ్కోడు = (వెలగ చెట్టుయొక్క కొమ్మ) ఉణ్ణ + చెన్ఱాన్ = ఉణ్ణచ్చెన్ఱాన్ = (భుజింప నేఁగెను) చావ + కుత్తినాన్ = చావక్కుత్తినాన్ = (చచ్చునట్లు గ్రుచ్చెను) తారా + చిఱిదు = తారాచ్చిఱిదు = (బాతు చిన్నది) పరుత్తి + కుఱిదు = పరుత్తిక్కుఱిదు = (ప్రత్తిచెట్టు పొట్టిది) ఈ + కడిదు = ఈక్కడిదు = (ఈఁగ కఠినమైనది) కడు + కుఱిదు = కడుక్కుఱిదు = (కరకకాయ పొట్టిది.) పొట్టి 'ఉ' కారము మీఁద:- కాటు(డు) + చెడి = కాట్టుచ్చెడి = (అడవియొక్క చెట్టు = అడవి చెట్టు) కొక్కు + పెఱిదు = కొక్కుప్పెఱిదు = (కొంగ పెద్దది) ఆఙ్కు + చెన్ఱాన్ = ఆఙ్కుచ్చెన్ఱాన్ = (అచటఁ జనియెను = అచటికి నడిచి చనియెను.) ముయిఱు + కాల్ = ముయిఱ్ఱు (ట్టు) కాల్ = (ఒక జాతి చీమయొక్క కాలు) కురఙ్కు + కుట్టి = కురఙ్కుక్కుట్టి = (కోతి పిల్ల) కొక్కు + కాల్ = కొక్కుక్కాల్ = (కొంగ యొక్క కాలు.)

తమిఴ పదాంతమునందలి (పొట్టి 'ఉ' కారముతోఁ గూడిన) 'ఱు-టు'లకు స్వరపరకత్వమున ద్విత్వ మగును. ఉదా:- కాటు(డు) + ఆఱు = కాట్టాఱు = (అడవియొక్క యేఱు = అడవియేఱు) ముయిఱు + ఎఱుమ్బు = ముయిఱ్ఱె(ట్టె)ఱుమ్బు = (ముయిఱనెడి చీమ) (చూ. ౧౩ సూ.)

(ద్రా-సా ౧౦సూ. ౩. ౬ వివ.) అలవమందలి ద్విత్వము. మలయాళ పరుష ద్విత్వాదికము.

'య్-ర్-ట్' తప్పఁ దక్కిన కొన్ని హలంతములపై నజంతాగమములు నిల్చి వానిపైని పరపరుషద్విత్వము కల్గుటకు-ఆయిరమ్+ఒన్ఱు=అయిరత్తొన్ఱు=(వేయునొకటి) చెమ్+కడుమై=చెమ్మక్కడుమై=(కుండమీఁదియొక్క కాఠిన్యము). తెవ్+తీమై=తెవ్వుత్తీమై=(పగయొక్క చెడ్డతనము.) తాళ్+కోల్=తాటక్కోల్=(తాళముయొక్క చెవి) తుళ్+కడుమై=తుళ్ళుక్కడుమై=(త్రివ్వటయొక్క కష్టము.) పుళ్+చిఱుమై+పుళ్ళుచ్చిఱుమై=(పక్షి యొక్క చిన్నతనము) ఎకిన్+కాల్=ఎకినక్కాల్=(హంసయొక్క కాలు) మిన్+కడుమై=మిన్నుక్కడుమై=(మెఱుపుయొక్క ప్రకాశము)

కొన్నియెడల నజంతములపైని సైత మజాతాగమములు వచ్చి వానిపై పరపరుష ద్విత్వము వచ్చును. ఉదా:— పల+కోడు=పలవట్టు (ట్టు) క్కోడు=పెక్క(చెట్లయొక్క) కొమ్మలు, మగ+కై=మగత్తుక్కై=(శిశువుయొక్క చేయి) ఇరా+పగల్=ఇరా అప్పగల్=(రాత్రిందివము) పలా+కోడు=పలాఅక్కోడు=(పనస చెట్టుయొక్క కొమ్మ ఎరుతు+తిమిల్=ఎరుత్తుత్తిమిల్=(ఎద్దుయొక్క రెంటెము) కన్ఱు+కూకై=కన్ఱుక్కూకై=(కొకడమీఁది గుడ్లగూబ.)

'య్-ర్ ట్' అను వానిమీఁది ద్విత్వము:- నాయ్+కాల్=నాయ్క్కాల్=(కుక్కయొక్క కాలు. వేయ్+కోల్=వేయ్క్కోల్=(వెదురుయొక్కకోల=వెదురుకోల) తేర్+కాల్=తేర్క్కాల్=రథముయొక్క చక్రము) తాళ్=కోల్=తాట్క్కోల్=తాళము యొక్క చెవి, కీళ్+కళమ్=కీళ్క్కళమ్=(తూర్పుయొక్క చెఱువు=తూర్పున నున్న చెఱువు.)

౬ వివ:- మలయాళమునందును నీపరుషద్విత్వాదికము కలుగును.

I సమాసమందుఁ బరపదాది పరుషములకు ద్విత్వము గల్గును. (లీలా. ౨ శిల్ప. ౨౬ సూ.) ఉదా:— ఆన+కాడు=ఆనక్కాడు=(ఏనుగులయొక్క అడవి) వాళా+పాడం=వాళాప్పాడం=(కృషి చేయని నేల.)

(ద్రా-సా ౧౦సూ ౬విద.)మలయాళమందలి పరుషద్విత్వ వర్గీయామవాసికములు

II హ్రిస్వమగు 'ఎ' శబ్దమునకుఁ బరములగు 'క-చ ట-ఱ-త ప'లకు ద్విత్వ మగును. ఉదా:- అదినె+కణ్ణు (ణ్ణు)=అదినెక్కణ్ణు=(దానినిజూఁచి) ఇది తప్పఁదక్కిన యచ్చులకుఁ బరమగు పరుషములకు వ్యస్తతలో ద్విత్వము లేదు. ఉదా:- ఆన+కాణ్క=ఆనకాణ్క=(ఏనుఁగును జూచునది) (లీలా. 3 శిల్ప ౮౩ సూ.)

III 'అ-ఆ-ఇ-ఊ' అను నచ్చులకుఁ బరుషములు పరమగు నపుడు తద్వర్గీయ పంచమాక్షరాగమము క్వాచిత్కముగ నగును. ఉదా:- ముళ+కొమ్బు= (ముళఙ్కొమ్బు) ముళఙ్గొమ్బు= (వెదురు గడ) ఇట్లె మాఙ్గొమ్బు=(మామిడికొమ్మ) పుళఙ్గొమ్బు= (చింతకొమ్మ) పూఙ్గణ=(పుష్పబాణము) (లీలా 3 శిల్ప ౧౨ సూ)

IV మకారమునకుఁ బరుష పరకత్వమునఁ బ్రియోగానుసార ముగఁ బరుషద్విత్వమును, బరపరుష వర్గీయానునాసికాగమము నగును. కొన్నియెడల మకారలోపమును గల్గును. ఉదా:- 'మరమ్+కుటితు= మరఙ్కుటితు=(మ్రానుపొట్టిది) మరమ్+చెటితు=మరఞ్చెటితు = మరఞ్జెటితు=(మ్రాను చిన్నది). వట్టమ్+పలక=వట్టప్పలక=(వర్తుల మగుబల్ల) చతురమ్+కిణఱు=చతురక్కిణఱు— (చదరమగు నూయి) (లీలా-3 శిల్ప ౧౭-౧౯ సూ.)

V 'య్-ర్-ల్-ళ్' అను వానికిఁ బరుషపరకత్వమున నా పరు షములు ద్విరుక్తినందును. ఉదా:—పొయ్+కుదిర=పొయ్కుదిర=(అసత్యపు గుఱ్ఱము). నీర్+కోటి=నీర్కోటి=(నీటికోడి.) పాల్+కిణ్డి=పాల్క్కిణ్డి=పాల్కిణ్డి=(పాల గిండి) వాళ్+కణ్=వాళ్క్కణ్ = (ఖడ్గమువంటి కన్ను) ముళ్+కొమ్బు=ముళ్కొమ్బు= (ముళ్ళ కొమ్మ) (లీలా-3 శిల్ప ౨౦ సూ.)

VI పరుష పరకత్వమున 'న' కారమునకుఁ బరముగ నర్థ మాత్రికోకారము నిల్చును. ఉదా:- తేన్+కల్లు=తేవుకల్లు= అరిగి పోయిన ఱాయి) (లీలా, 3 శిల్ప. ౨౨ సూ.)

(ద్రా-సా. ౧౦ సూ. ౭ వివ.)

కర్ణాటకమునందలి సరళాదేశము. బకార వకారాదేశములు.

VII వివ :— కర్ణాటాంధ్రములలో నుచ్చారణ సౌలభ్యాపేక్షచే ద్విత్వాది కార్యములు గల్గవు. ఈభాషలం దుచ్చారణ సౌలభ్యాపేక్ష చేత సరళాదేశములు గల్గినవి. పూర్వస్థిత నాదముల సోకున నట్టి నాదభూత సరళాదేశము గల్గియుండును. (వర్గతృతీయ చతుర్థ పంచమములును 'య-ర-ల-వ' లును నచ్చులును నాదములు, తక్కినవి శ్వాసములు ననిపించుకొనును.)

I కర్ణాటమున సంహిత సమాసమందే నియతముగాన నా భాషలో సమాసమందు మాత్రమె సరళాదేశము గల్గును. అందుఁ బదాది 'క-త'లకు 'గ-ద'లు నియతముగా నగును.

II ఈ భాషయందు తెల్గులోని 'గ-జ-డ-ద-బా' దేశ మను నాసికములమీఁద నరుదుగ నగును.

III సమాసమున 'ప' వర్గమునకు 'వ' కారాదేశము గల్గును. పదాది నితరభాషలలో 'వ'కార మున్నచోఁ గర్ణాటకమున నా వకారమునకు 'బ' కారాదేశ మగును. అట్టి 'బ' కారమును 'ప' వర్గములోనిదే కాన దానికిని నీ 'వ' కారాదేశము సంభవించును.

I సమాసమున క-త'లకు 'గ-ద'లు వచ్చుటకు:— పళగన్నడం-హొసగన్నడం-ఆట గబ్బం = (చెడుకావ్యము) కెన్దళిర్ = కెందళిర్ = (ఎఱ్ఱని చిగురు) బాన్దొరె = బాందొరె = (ఆకాశ గంగ)

II గ-జ-డ-ధ-బా దేశమునకు:— ముంజూర్ = ముజ్జూర్ — (ముంజూరు) పొంజురిగె = పొజ్జురిగె = (బంగారు కత్తి) తణ్బుటిల్ = తంబుటిల్ (చల్లని పులినము).

III వకారాదేశమునకు:— నీర్ + మానిసం = నీర్వానిసం (నీటి మానిసి) కల్ + బాతె = కల్వాతె = (కఠినమైన కవళి). మెయ్ + బసం = మెయ్వసం = (దేహబలము) మెయ్ + పసం = మెయ్బసం = మెయ్వసం = (శరీరపారవశ్యము) నీర్ + బావు = నీర్వావు = (నీటిపాము) బల్లిదు + పడె = బల్వడె = (బలముగలసేన) పొసపు + పెసర్ = పొసవెసర్

(ద్వి-సా. ౧౦ సూ. ౮ వివ) తెలుగునందలి సరళాదేశము. గసడదవా దేశము.

= (క్రొత్త పేరు, క్రొత్త పెసలు.) కెయ్ + పఱె = కెయ్‌వఱె = (హస్తతాళము) ఇట్లు స్థానములను 'స ర ల'లను వాసికెను బలముగా 'వ' కారాదేశము [illegible] సకారాదముగ [illegible]ముగ నగును. [illegible] [illegible] [illegible] (శుభసూచకము) [illegible] (చకితమునకటి [illegible]) [illegible] (కొత్తవారి) [illegible] (వార్షికమేఘము) మున్నగువాటిని వకారాదేశము లేదు.

VIII వివ :- తెలుగున 'కళలు-ద్రుతప్రకృతికములు'నని శబ్దము లెల్ల రెండు విధములు. నకారాంత పదములెల్ల ద్రుత ప్రకృతికములు తక్కిన పదములు కళలు. 'ప్రథమా విభక్తి; కూర్చి-కయి-పట్టి-యొక్క' అనునవి తప్ప తక్కిన నామవిభక్త్యంత పదములును నత్తను పురుషైక వచనములు భూతార్థక్వార్థక ప్రథమపురుషైక వచనములును 'అన్' అను నాశీరర్థకమును శత్రు-తుమ్ భావలక్షణ చేనార్థకములును 'వలెన్-ఉన్' మొదలగు నవ్యయపదములును నకారాంతములగు యనఁగా ద్రుతప్రకృతికములై యుండును. 'నేన్-నీన్-తాన్' అనునవి ప్రథమాంతములైనను ద్రుతప్రకృతికములై యగును. తక్కిన పదములు కళలు.

ద్రుతప్రకృతికపదముల పరుషములు సరళములగును. అచట ద్రుతము సున్నగా నిల్పవచ్చును. ఉదా :- వచ్చెన్ + తండ్రి = వచ్చెఁ దండ్రి-వచ్చె దండ్రి-వచ్చెన్ దండ్రి.

ద్వంద్వ సమాసమునఁ బరుషములు సరళములగుట సర్వసమ్మతము. 'నేన్-తాన్' అను పదములు తప్పఁ దక్కిన 'ప్రథమాంతములు ప్రథమాసమములు' అను వానిపైనున్న పరుషములు నిత్యముగా 'గ-స-డ-ద-వ'లుగ మారుట భారతకవనమున వెలయుచున్నది. కాల క్రమమున నీ యాదేశము బహుళముగా మారినది. కొన్ని సమాస పదములు (తల్లిదండ్రు - అన్నదమ్ములు - నలుగడ - మొ) సర్వసమ్మతముగా 'గ-స-డ-ద-వ'లచే ఘటితములై యగపడుచున్నవి. ద్వంద్వ :- తల్లి

(ద్రా-సా॰ ౧౦-౧౧ సూ. $\frac{\text{VIII-IX}}{౧౦}$ వివ.)

తెలుగు గసడదవా దేశము. తెలుగు త్రిక సంధి

పుట్టు గెలు-కూరగాయలు మొ. ప్రథమాన్త :- భారత :- కావలియై సురరాజ్య! శ్రీ పాలింపంగ...(ఉద్యో. ౧౩ ౧౮౭)క. చేసమరికొంచు... । చూసి... (ఆది-౬ ఆ ౨౦౬ ప) మా। సుగ...(ఆది ౭ ఆ ౭౯) క. కనద్గసలును...ఏ। ను వివప గిగియోస... (శల్య. ౨ ఆ 333) దీని బాహుళికే :- ఆ-సె-వెలయు నఖిల భువనములలోన వారణనగరి। పురమతల్లి... (రాఘ. ౧ ఆ ౧ ప) (నగరి పురిమతల్లి. భారతా. అవారణ నగరిపు రమతల్లి) (రామాయు).

IX వివ :— ద్రావిడ భాషలలోని సమానపదములందలి (అఖండపదములందలి) సరళాదేశము లీవిధమున వివరింపఁబడెను. (చూ. సంజ్ఞా ౧ సూ. ౩-౮ వివ) (చూ. ద్రా-పరి. ౧౫౮ మొ. పుటలు)

> తెలుగునందలి 'ఆ-ఈ ఏ' అను శబ్దముల యొక్క రేఫే తర హల్లులు పరమగునప్పుడు వానికి హ్రస్వమును బరము నందున్న హల్లునకు ద్విత్వమును వికల్పముగా నగును. తమిళమునందు 'అ-ఇ-ఉ-ఎ' అను శబ్దములకును మల యాళమున 'అ-ఇ-ఎ' అను శబ్దములకును బరమగు 'క-చ-త-ప-ఞ-న-మ-వ' అను సహాదివర్ణములకు ద్విత్వము కలుగును. ౧౧ (చూ. ద్రా-పరి. ౨౭౦ ౨౭౯ పుటలు-౭౯ ! వివ). (ద్రా-పరి. ౭౮౬ పుట) (లీలా ౩ శిల్ప ౯-౧౧ సూ).

౧ వివ :— తెలుగునందలి 'ఆ-ఈ-ఏ' అను సర్వనామములకు 'త్రికము' అని సంజ్ఞ. తమిళమునందలి 'అ-ఇ-ఎ' అను సర్వనామ శబ్దము లకు 'చుట్టు' అని సంజ్ఞ. వీనికి దీర్ఘరూపములు తమిళ పద్యకావ్యము లందుఁ గలవని తొల్కాప్పియమునఁ జెప్పఁబడెను. పరిశీలింపఁగా నవి ద్విత్వ సంధినిబట్టి వీని దీర్ఘరూపము నిహాచమని అంగడపి దీర్ఘాంత మున 'ఆ-ఈ-ఏ' శబ్దములు గలవు. ఈ ద్విత్వసంధి కన్నడభాష యందు లేదు. అనుసంధానము(అచ్చట్టు) 'అన్నులం' అనురూపము కన్నడ మున లేదు. అంధ్రి తమిళములందుఁ గలదు తెల్గ :— ఆ పుర

(ద్రా-పా. ౧౧ సూ. ౨-౩ వివ.)

తమిళ మలయాళములందలి 'అ-ఇ-ఉ-ఎ' అనువాని సంధి.

షుఁడు = అప్పురుషుఁడు. ఈ మగువ = ఇమ్మగువ. ఏనాఁడు ఎన్నఁడు—మొన.

౨ వివ:- తమిళమున నీసంధి కీ క్రింది తొల్కాప్పియ ప్రయోగములు చూపఁబడుచున్నవి

I 'ఎప్పారుళాయినుమ్ అల్లదిల్లెనల్ అప్పొరుళ్ అల్లా ప్పిఱిదు పొరుళ్ కూఱల్' (తొల్కా. ౫౧౮)

II 'ఎన్నిల మరుఙ్గిల్ పూవుమ్ పుళ్ళుమ్ అన్నిలమ్ పొళుదొడు వారావాయినుమ్ । వన్ద నిలత్తిల్ పయత్తవాగుమ్' (తొల్కా. పొరుళధికారమ్-౨౧ సూ.)

I ఎప్పొరుళ్ (ఎ + పొరుళ్) ఆయినమ్= ఏవస్తువైనను, అల్లతు (దు) + ఇల్ + ఎనిల్ = అడిగినది లేనియెడల. అప్పొరుళ్ = (అ+పొరుళ్) + అల్లా=ఆవస్తువు కానట్టి. పిఱిదు పొరుళ్ వేఱువస్తువును (కలవని) కూఱల్ = చెప్పునది.

II ఎన్నిలమ్ (ఎ+నిలమ్) మరుఙ్గిల్ = ఏనేలయందుండవలసిన, పూవుమ్-పుళ్లుమ్- పూవును బట్టయును. అన్నిలమ్ (అ + నిలమ్) పొళుదొడు = దానికాలము వీనిలో, వారా + ఆయినుమ్ = రానివైనను, వన్ద నిలత్తిల్ = వచ్చిన నేలను, పయత్త+ఆగుమ్ = ప్రయోజనముగలవగును.

3 వివ - మలయాళమున:- అ + ఞాణ్ =అఞ్ఞాణ్ = (ఆదారము) ఇ + ఞాణ్ =ఇఞ్ఞాణ్ = (ఈ దారము) ఎ + ఞాణ్ =ఎఞ్ఞాణ్ = (ఏదారము) ఇట్లె-అమ్మరం (ఆచెట్టు) ఇమ్మరం=(ఈ చెట్టు) ఎమ్మరం= (ఏచెట్టు) (లీలా-3శిల్ప ౯-౧౦ సూ.)

తమిళమున 'మూన్రు', కన్నడమున 'మూఱు' తెలుగున 'మూఁడు మూఁడు', మలయాళమున 'మూన్ను', అనునవి త్రిత్వవాచకములు, వీనిలోని 'మూ' శబ్దము సమానాధికరణ పదాది హల్ పరకత్వమున శేషించి

(ద్రా-పా. ౧౨ సూ. ౧-౨-౩ వివ) మూన్దు శబ్దమంది.

హ్రస్వమునందు పరపదాది హల్లునకు ద్విత్వమును ద్రావిడభాషలలో నొదవించును. స్వరపరకత్వమున సంహితావ్యవధాయకము నిల్పి పయికార్యముల నం దును. ౧౨. (చూ. ద్రా-పరి ౨౭౯-౨౮౦ పుటలు)

౧ వివ :— ఉదా :- తెలుఁగు :- ముచ్చిచ్చు = (మూఁడగ్నుల మొత్తము) ముక్కారు = (మూఁడుకాఁకల మొత్తము) ముప్పాతిక = మూఁడుపాతికల మొత్తము.) ముత్త్రోవ - (మూఁడుత్రోవల మొత్తము) ఇట్లు సమాహార ద్విగువున నేకవచనాంతత్వ మాద్ధిక ద్విగువులో మాత్రము గల్గును. (ముచ్చోటులనియుఁ బ్రయోగము గలదని బాల వ్యాకరణము) మిశ్రద్విగువున - ముల్లోకములు - ముజ్జగములు మొ).

౨ వివ :— తమిళము :- మూన్ఱన్ + కలమ్ = ముక్కలమ్ = (మూఁడుకలముల కొల్త) మూన్ఱు + పలమ్ = ముప్పలమ్ = (మూఁడు పలముల మొత్తు) మూన్ఱు + పత్తు = ముప్పతు — (ముప్పది) (తొల్కా. ౪౩౮-౪౪౨ ౪౪౮ సూ)

౩ వివ :— కర్ణాట - కన్నడము ద్విత్వము వైకల్పికము. ఉదా :- మూఱు + చోటుగళ్ = ముచ్చోటు = మూచోటు = (మూఁడు చోటులు), మూఱు + గుడ్డె = ముగ్గుడె = మూగుడ్డె = (మూఁడుపోఁకలు) ముమ్మె = మూమె = (మూఁడుమార్లు). ముప్పుర = మూవర్ = (ముప్పురు) ముయ్యేళ్ = మూయేళ్ = (మూఁడేడులు = ఇరువది యొక్కటి). 'మూగావుదం = మూఱుగావుదం = (మూఁడుయోజనములు) మూవతెలెయం = మూఱుతలెయం = (మూఁడు తలలు గలవాఁడు) = త్రిశిరుఁడు)' అనుకీతిని గొన్నియెడల ద్విత్వము రాదు. (కర్ణా శబ్దా- ౩౫౨-౩౫౩ ౩౫౪ సూ.) (శబ్దమణి ౧౮౮ పద్య.)

మలయాళమున లీలాతిలకమున లేకున్నను దమిళమంమవలెనె యగునని యెన్నవగును.

(ద్రా. సా. ౧౩ సూ. వివ) శబ్దాంతమ 'ఱు-టు'ల ద్విత్వము ప్రాచీన అకారము.

> ద్రావిడభాషలందు 'ఱు - టు'(డు) అనునవి పదాంత మందుండఁగా వానికచ్చు పరమగునపుడు ద్విత్వమగును. ౧౩. (చూ. ౧౦ సూ. ౫ వివ). (ద్రా)-పరి ౫౮౧ పు. ౫౦ వివ)

ప్రాచీనకాలమందు ఱకారము 'ట - త' మధ్యస్థోచ్చారణము గల్గియుండెడిది. కాలక్రమమున నద్వియుక్తావస్థలలో నా ఱకారము నకు నలఘు రేఫోచ్చారణము గల్గినది. కావున నా 'ఱ' కారముచోట తెలుఁగున 'ట'కారము నిల్చుట సంభవించెను. కర్ణాటమున 'ఱ' కారము 'త' కారముగఁ బరిణమించెను. ఉదా:- తమిళ-కుఱుమై + ఉయిర్ = కుఱ్ఱు(ట్టు) యిర్ =(చిన్న ప్రాణము). చిఱుమై + ఎలి = చిఱ్ఱె (ట్టె) లి = (చిట్టెలుక) తెలుఁగు - కుఱు + ఉసురు (సంస్కృ-అసు)- కుట్టుసురు. (చూ. బాలవ్యా. సంధి-౧౫ సూ.) చిఱు + ఎలుక = చిట్టెలుక. కర్ణాట: కిఱిదు + అడి = కిత్తడి = (చిన్న పాదము-హీఁదూ ముని) తమి-నటు(డు) మై + ఆఱు = నట్టాఱు. (నట్టేఱు) తెల్గు-నడు + ఏఱు = నట్టేఱు. కన్నడ: నడు + ఇరుళ్ = నట్టిరుళ్ = (మధ్యరాత్రము) మలయాళమున-ఆఱు + అకం = ఆఱ్ఱ (ట్ట) కం + (ఏటిలో) నాటు + అకం = నాట్టకం = (దేశములో) కర్ణాటకమందు 'కిడిదు-విడిదు' అని యున్నట్లె తమిళమందును 'కడిదు-నడువణదు-నెడిదు-కఱిదు-చిఱిదు' అనియుఁ బూర్వపదములు కావచ్చును. తమి-కడుమై = కడిదు + ఎఱుమ్బు = కట్టెఱుమ్బు = (క్రూరమగు చీమ) నెటి (డి) దు + ఆఱు = నెట్టాఱు. కన్నడ:- కడు + ఆళ్ = కట్టాళ్ = (కఠినమైన సేవకుఁడు) నిడిదు + అడకిల్ = నిట్టడకిల్ = పొడుగగు వరుస) తెల్గు:- కడు + ఎదురు = కట్టెదుర. నిడు + ఊరుపు = నిట్టూరుపు. హాల్ పరకత్వమున నిట్టి టకార ద్విత్వాదేశము లేదు. తమిళ:- చిఱుమగన్ = (చిన్న మానిసి). కన్నడ - కడుగుదిరె = (బలమైన గుఱ్ఱము) నిడుదోళ్ = (పొడవగు బాహువు) (సంస్కృ-దోర్) కిఱునేలె = (చిన్న నేల)- తెలుఁగు-చిఱు చెమట-నడురేయి-నిడుఁబ్రోలు మొ. (తొల్కా- ౪౧౫. ౧౮౭ సూ.)

(ద్రా-పా ౧౪-౧౫ సూ వివ) తెల్గు 'టు' గాగమ 'రు' గాగమ సంధులు

(కర్ణాట భాష. ౧౩౯-౧౪౩ సూత్రములు) (బాలవ్యా. సంధి ౧౨ సూ.)

> విశేషణముల తుదిని తచ్ఛబ్దము నిలుచుట సహజమగుట చేత నట్టి ప్రాచీన తచ్ఛబ్దామహద్రూపమగు 'అతు' శబ్దపు భాగమైన 'తు' అనునదె తెల్గు 'టు' గాగమ సంధికి మూల మనఁదగును. ౧౪. (చూ. ద్రా. పరి. ౫౪౨-౫౪౩ పు.)

వివ:— 'పత్తన = పట్టణ' మున్నగువానివలెఁ 'త' కారము 'ట' కారమగుట ప్రసిద్ధమే కదా. ఉదా:- కఱసి+(ఁ తు = తు=టు) టు+అమ్మ = కఱసిటమ్మ. నిగ్గు + టు + అద్దము = నిగ్గుటద్దము. 'చిరుగు' మున్నగు విశేష్యములు విశేషణములుగా వాడవచ్చునని యెఱుఁగునది. విశేషణముల తుదిని తచ్ఛబ్దము నిలుచుట ద్రావిడ భాషలందుఁ బ్రసిద్ధము. ఉదా:- తమిళ: కరియదు (నల్లనిది) పెరియవు (పెద్దవి). కర్ణాట:- పిరిదు = (పెద్దది) పిరియువు (పెద్దవి) కిఱుదు = (చిన్నది) కిఱియువు=(చిన్నవి)- తెలుఁగు:- చిన్నది-చిన్నవి మొ.

> 'లు' అనునదె ప్రాచీనమని శ్రీ రెడ్డిగారు. లు అను బహువచన ప్రత్యయ మవతరింపకముందు ద్రావిడభాషలలో 'రు' ప్రత్యయమెల్ల శబ్దములకు నిలిచెడిది. తెలుఁగున దానిపై 'అ' అను విభక్తి పూర్వాగమము నిల్వఁగా నేర్పడు 'ర' అనునదె రాగమసంధికి మూలమని తోఁచును. ౧౫. (చూ-ద్రా-పరి. ౨౮౪-౨౮౫ పు.)

వివ:— పేదర (పేదల) + అలు = పేదరాలు (బీదస్త్రీ). ఇట్టి వాని సామ్యముననే 'ధీరురాలు-గుణవంతురాలు' మున్నగునవి యేర్పడి యుండును 'బాలురు-నృపాలురు' మున్నగు రీతిని తత్సమములందును. 'రు' ప్రత్యయస్థితి నేఁడును గలదు. 'వారు వీరు-ఎల్లరు' మున్నగు నాచ్ఛికములందు 'రు' ప్రత్యయము బహువచన బోధకమై నిలుచుట

(ద్రా-పా ౧౬ సూ ౧.౪ వివ) తెల్గు వకారము సంహితావ్యవధాయకము కాదు.

సుప్రసిద్ధము. దీనిని 'య-వ'ల వంటి సంహితా వ్యవధాయక వర్ణమని డా. కాల్డువెల్లుగారు మున్నగువారు తలంచుట సరికాదు.

> తెల్గు సమాసములం దాగమముగా విధింపఁబడు 'వ' కార మర్థవంతము. కొన్నియెడల నది ద్రుతప్రకృతిక శబ్దాంతిమ 'న'కారమునలె శబ్దావయవము. ౧౬ (ద్రా-పరి ౨౧౪-౨౧౫-౨౮౫-౨౮౬ పుటలు.)

౧ వివ :— ఇట్టి యనునాసికము ద్రావిడభాషలందెల్ల వెలయుచున్నది. ఇది 'య-వ ల వంటి సంహితా వ్యవధాయక వర్ణమని డా॥ కాల్డువెల్లుగారు తలంచుట పొరపాటు. (చూ. ద్రా పరి. ౨౪ I-౨౮ IX వివ.)

౨ వివ :— 'తళుకుం జెక్కులు' మున్నగుచోటులందలి 'న' కారము సార్థకము. నీలంచ తదుత్పలంచ = నీలోత్పలమ్ మున్నగు విగ్రహములలోని చ కారమువంటిది.

3 వివ :— ప్రేత + పలుకులు = ప్రేఁబలుకులు. లేఁత + ప్రాయము = లేఁబ్రాయము. మీఁదు + కడ = మీఁగడ కెంపు = తామర = కెందామర. చెన్ను + తొవ = చెందొవ' మున్నగు చోటులందలి యనునాసిక మాగమ మనరాదు అది శబ్దావయవమె యన నగును. (ఆగమమనుటవ్యాకరణపద్ధతి). క్రొత్త + చాయ = క్రొంజాయ. సగము + కోరు = సంగోరు మున్నగుచోటులందలిది లుప్తపూర్వావయవ శబ్దభాగమునకుఁ బదులుగా నిలఁబడిన యనునాసికాగమము. (చూ. ౧౫ సూ ౧ వివ.)

౪ వివ :— 'రాజుయొక్క + ఆజ్ఞ = రాజునాజ్ఞ' మున్నగుచోటులందలి 'న కారము షష్ఠ్యర్థక ద్వితీయావిభక్తి సంబంధి. ఈ విషయమునె 'షష్ఠీభవే ద్వితీయా తుల్యా। తత్పురుష సంస్థితా నామ్నామ్' అను చింతామణి సూత్రము తెలుపుచున్నది అట్టి ద్వితీయా 'న'కార లోపమును నచట నుమాగమమును విధించుటయు వ్యాకరణమార్గము లని యెన్నునది.

(ద్రా·సా ౧౬-౧౭ సూ. ౫/౧౬ వివ) అణ్డు మొ:
ఆకార మావయవికము 'పు-ంపు'లు ప్రథమా విభక్తులె.

౫ వివ :— ఇట్టి యనునాసికము లుచ్చారణార్థకములని డా॥ కాల్డువెల్లుగారు మున్నగువారు తలంచుట పొరపాటు (చూ-ద్రా-పరి ౨౭ మొ ౨౮ IX వ. 30 మొ-38 వ. విష) దిజ్మాత్రి మిటు నొక్క స్థలమును జూపెదను.

తమి:- 'అణ్డు=(అక్కడ) ఈణ్డు=(ఇక్కడ) యాణ్డు=(ఎక్కడ)' అను వానిలోని యనునాసికము లుచ్చారణ మాత్రార్థకములై చేసిన వాదము. అది సరికాదు. అవి యర్థవంతములు. ఆవయవికములు. అ + అణ్ = అవణ్ =(ఆస్థలము) ఇ + అణ్ = ఇవణ్ (ఈస్థలము). యా + అణ్ = యావణ్ —(ఏస్థలము). వీని తుదిని 'అదు' అను సర్వనామ శబ్దము చేరఁగా 'అవణదు=(అక్కడిది) ఇవణదు=(ఇక్కడిది) యావణదు=(ఎక్కడిది). వీనికిఁ బ్రాచీన తమిళ గ్రంథములందుఁ బ్రయోగములు పెక్కుగలవు. వీని సంక్షేపరూపములు :- 'అవణదు = అవణ్డు = అణ్డు = (అక్కడిది = అక్కడ) ఇవణదు = ఇవణ్డు = ఈణ్డు = (ఇక్కడ) యావణదు = యావణ్డు = యాణ్డు-'ఎక్కడ)'. శబ్దప్రక్రియానభిజ్ఞతచే నిట్టి యావయవికముల నుచ్చారణార్థకము లనుట సరియా' (శ్రీ-వేంకటరాజులు రెడ్డిగారు) (చూ- ద్రా-పరి. ౨౨3 పుట.)

'మ్ము' అను రూపాంతరము గల 'ంబు-బు-ము' అను ప్రథమా విభక్తులలో నచ్చెడి 'మ్బు' అను ప్రాచీన రూపముయొక్క వికృతులె తెల్గున సమానాధికరణ ములలో నచ్చెడి '-ంపు-పు' అను వర్ణకములు. ద్రావిడ భాషలలో నర్వాచీనముగాఁ బ్రవేశించిన సరళాదేశపు వికారములె 'ంబు' మొదలగు విభక్తులు. ౧౭ (చూ. ద్రా. పరి. ౫3 విష.)

విన :— ప్రాచీన ద్రావిడభాషలో సరళములె లేవు. కాన 'ంబు-బు-మ్ము-ము'అను ప్రథమాదులలో నచ్చునవి యర్వాచీనములు. 'ంపు-పు'లె ప్రాచీన ప్రత్యయములనుటకు సందియము లేదు. తెలుఁగున నిట్టి 'ంపు-పు'లు విశేషణములకు నచ్చు ప్రత్యయములుగా వాడఁ

బడుచున్నవి. 'ంపు-పు' అనునవి రాఁదగినచోటులందు 'ము' ప్రత్యయము నచ్చుటయుఁ గలదు. 'చ.....సూతకృత్యమునకుఁ జొచ్చెను బ్రమదంబున నప్పటి కియ్యకొంటి లోకము సమరంబు లట్ల యని (విరా. ౫ ఆ. 332). కం...వాత్సల్యంబున మత్స్యమైన య్యాపంబున...(అర. ౪ ఆ ౨3౨ ప) 'ంబు-మ్ము ము' అనువానికిఁ బూర్వరూపము మ్పు అనునదని యీక్రింది ప్రాచీన శాసన ప్రయోగములు తెల్పుచున్నవి. 'మిరియమ్పు భోళజకు' (లక్ష్మీపురపు ౯-౭౫ (క్రీ. శ) ప్రాతఘంటలి శాసనము) 'పుణ్యమ్పు (సత్యాదిత్యుని మాలెపాడు శాసనము. ౮ శతాబ్దమునాఁటిది) 'పుణ్యమ్పు' అనునది 'పుణ్యము' అనుదానిచో వాడఁబడినది. 'పదేన్దుమ్బు - వక్రిమ్బు' మున్నగువానిలోని యర్వాచీన సరళాదేశము పోఁగాఁ బరుషరూపము 'పదేన్దుమ్పు-వక్రిమ్పు' అనునవికదా!

ఆమ్రేడిత సంధియందును బ్రకృతి ప్రత్యయ సంధి యందును గల్గు తెలుఁగు పరరూపసంధి కేవలము సహజము కావుననే యట్టిని దీర్ఘములకును నిత్యముగా వర్తిల్లుచున్నది. ౧౮ (ద్వి-పరి ౫౪ I విష)

ఉదా :— ఓహో + ఓహో = ఓహోహో. ఔరా + ఔరా = ఔరౌరా. పీసె + ఎఁడు = పీసెఁడు. పుట్టి + ఎఁడు = పుట్టెఁడు. మొ. రెండుసార్లు పలుకఁబడిన శబ్దములతో రెండవది యామ్రేడిత మనఁబడును.

ఆమ్రేడిత పరకత్వమున వేగాతిశయముచేతఁ బూర్వపదమున ననాది వర్ణముల లోపము సహజముగ నగును. అట్లు లోపించిన వర్ణములకుఁ బరిహారముగా బిందువుగాని యామ్రేడిత పరపదాద్యక్షరమునకు ద్విత్వముగాని తడఁబాటుచేఁ బూర్వపద వర్ణములలో నేదేని నిల్చి యస్థానికి ద్విత్వముగాని గల్గును ౧౯. (చూ. ద్వి పరి. ౫౪ II విష. మొ)

(ద్వి-పా. ౧౯ సూ. ౧౫ వివ.) ఆంధ్రకర్ణాటములందలి యామ్రేడిత సంధ్యుదాహృతులు.

౧ వివ :— లోపమునకు :- నాఁడు + నాఁడు = నానాఁడు. నాఁటికిన్ + నాఁటికిన్ = నానాఁటికిన్. ఊరన్ + ఊరన్ = ఊఁహూరన్. ఇంచుక + ఇంచుక = ఇంచించుక. ము. బిందువునకు :- అదుము + అదుము = అందదుము. ద్విత్వమునకు :- 'నడుమ + నడుమ నట్టనడుమ. కడ + కడ = కట్టకడ.' (వీనిలోని డకార సరళ మర్వాచీనము. కాన టపరుషద్విత్వము కల్గినది) తుము + తుము = తుత్తుముము. తుదను + తుదను = తుట్టతుదను. మొదటను + మొదటను మొట్టమొదటను. వీని సరళము లచ్చో బరుషములై ప్రాచీనకాలమున నుండెడివి. వాని 'త' కారము 'ట' కారమగుట 'పత్తన = పట్టణ'మున్నగువానియందు వెలసియున్నది. కన్నడమున 'తుత్తతుది-మొత్తమొదలు' అనియే యున్నవి. పైవాని సామ్యమున 'పట్టపగలు' 'కొట్టకొన' 'చిట్టచివర' మొదలగు చోటు లందలి 'ట' కార ద్విత్వము కల్గియుండును. 'చెదరులు + చెదరులు = చెల్లచెదరులు-చెల్లాచెదరులు' అనుచోటి 'ల' కార ద్విత్వము 'చెదర్లు-చెదల్లు' అనురీతిని సంభవించి యుండును. 'ఇగ్గులు + ఇగ్గులు - ఇల్లిగ్గులు' ఇందును దఱచుబాటుచేత 'ల' ద్విత్వము కల్గియుండును. 'మిట్టులు + మిట్టులు = మిఱుమిట్లు (శబ్దార్థవర్ణనమునఁ గన్నులుతుపొడుచుట) 'మిట్టు-మిట్టు' శబ్దములు 'మిట్టు' శబ్దసంబంధులుగాన 'ఱ' కారము వచ్చియుండును. 'ఇట్టికిలు' అనునది ఇటు + ఇంకు' అను శబ్దముల జోడింపువలనఁ గల్గియుండును. ఇటికించుటచే నింకుట సంభవించును

౨ వివ :— కర్ణాటమునందును నిట్టి లోపద్విత్వములు గలవు. 'ఆధిక్యే' (కర్ణాటశబ్దా ౩౮౮ సూ.) 'ఆధిక్యమ్ = ప్రకర్షః - తస్మిన్ ద్యోత్యే యద్వర్తతే తత్పదం వాక్యం వా ద్విః ప్రయుజ్యతే. ఉదా :- తుట్టిల్ + తుట్టిల్ = అధికం నమ ఇత్యర్థః అన్యః కరణే భక్తివిశేషో ద్యోత్యతే (మకరంద వ్యాఖ్య) (ద్వి-పరి. ౯౧ పుట. సూ.) 'తుది మొదలః పూర్వస్వర స్యాది స్వరాత్ 'త్తు' 'త్త' (కర్ణాట శబ్దా. ౩౮౯ సూ) తుత్తతుది-మొత్తమొదలు. 'కడెనడో ట్టః (కర్ణాట శబ్దా

(ద్రా-సా ౨౦ సూ ౧-౨-౩ వివ.) అరవమునందలి 'న-ల ణ-ళ' అను వానిసంధులు.

౩౯౦ సూ.) కడె+కడె=కట్టకడె. నడు+నడు=నట్టనడు. 'గో ర్వ్యఞ్జ నాదే ర్లుప్ కర్ణాట శబ్దా. ౩౯౨ సూ.) వృత్తిః :- ఆధిక్యే ద్విరుచ్యమానానాం గు శబ్దాన్తానాం వ్యఞ్జ నాదీనాం శబ్దానాం పూర్వస్య గో ర్లు బ్భవతి ('దు' అనఁగా దుఃవర్ణమునకు సంజ్ఞ) కలఁగె+కలఁగ-కలకలఁగె పోదం=అత్యన్త మధోగత ఇత్యర్థః'.

తమిళమున మాత్రమె 'అన' -నెడి 'అ' వర్గము గలదు. అక్కారణమున వీనిసంధి యిందు విశేషించి యున్నది. అరవమున సంధివిషయమున ,ల, కారము ,న, కార సదృశము. ,ళ,కారము ,ణ,కార సదృశము. ౪౦. (తొల్కా- ౧౮౮-౧౯౦౧౯౧- ౩౦౩-౩౩౩ ౩౬౯ ౩౭౦ ౩౭౧ ౩౯౭-౩౯౮ ౩౯౯ ౪౦౦ సూ)

౧ వివ :— ఆగమ (చారియై=సారియై) ములందలి ,న,కారము నకుఁ ఖచుపరకత్వమున నానునాసిక్యము లోపించును. దానిచోట ,అ, కారము నిల్చును. ఉదా :- పరణియాన్ + కొణ్డాన్ = పరణియాఱ్కొణ్డాన్. (భరణీనక్షత్రమునాఁడు కొనెను.)

సంఖ్యాపరిమాణ వాచకములందలి ,ఇన్, అనుదాని ,న,కారము చోట స్వరపరకత్వమున ,అ, కారము నిల్చును. ఉదా: పఃన్ + ఒన్రు=పత్తొ(ట్రొ)న్రు=(ఒకపది) (తొల్కా- ౧౯౨ సూ.)

౨ వివ :- ,న-ణ,లకు ,త, కార పరకత్వమున తకారము పోయి దానిచోట ,అ-ట,లు నిల్చును. అనఁగా నకారమునకుఁ దర్వాత ,అ, కారమును ,ణ, కారమునకుఁ దర్వాత ,ట, కారమును నిల్చును. ఉదా :- పొన్+తీమ=పొన్ఱీమ (బంగారు చెడ్డ) మణ్ + తీదు= మణ్టీదు (మన్ను చెడ్డది.)

౩ విన :— లకారమునకు ,త,కారము పరమగునపు డారెండును గూడి ,అ,కార మగును. ,ళ.కారమునకు ,త,కారము పరమగునపు డారెండును గూడి ,ట, కార మగును. ఉదా :- కల్+తీదు=కత్తీ(ట్రీ)దు=(రాయి చెడ్డది) ముళ్ + తీదు =ముట్టీదు =(ముల్లు చెడ్డది).

(ద్రా-సా. $\frac{౪౩}{౨౯}$ వివ) ఆటవమునందలి 'న-ల-ణ-ళ' అనువాని సంధులు

౪ వివ :— 'ల-న' లకు బకుష పరకత్వమున సమాససంధిలో 'అ'కారమగును. 'ణ-ళ' లకు బకుష పరకత్వమున సమాసస ధిలో 'ట'కార మగును. కల్ + కుడమ్ = కఱ్కుడమ్ (రాతికుండ) పొన్ + కుడమ్ = పొఱ్కుడమ్ = (బంగారు కుండ) ముళ్ + కుఱై = ముట్కుఱై = (ముల్లుయొక్క కొఱంత) మణ్ + కుడమ్ = మట్కుడమ్ = (మంటి కుండ) (తొల్కా ౧౪౮ సూ).

ఈ ౧౪౮ సూత్రము చెప్పిన వ్యస్తసంధిలో 'న-ణ' లకు మార్పేమియు లేదు. ఉదా:- పొన్ + కడిదు = పొన్కడిదు = (బంగారు) కఠినమైనది. మణ్కడిదు = (మన్ను కఠినమైనది). కాని 'న' కారము నకు గొన్ని వ్యస్తసంధులలోను 'అ కారము వచ్చుట గలదు. ఉదా :- అదు మన్ + కొణ్కన్ తేర్ = (అది నిశ్చయముగా నాయకుని రథము) = అదు మఱ్కొణ్కన్ తేర్. ఇట్టి కార్యము 'చిన్' మున్నగు మఱికొన్ని శబ్దములకును నగును.

మలయాళమున సమాససంధిలో సయితము న-ణ'లకిట్టి'అ-ట'లు రావు. ఉదా :- పొన్ + విల = పొన్ విల = (బంగారుయొక్క విలువ). మణ్కుడమ్ = (మంటి కుండ) మట్కుడమితి పాండ్య (తమిళ) భాషా యామ్. (లీలా 3 శిల్ప. 3౮ సూ)

౫ వివ :- 'ల-న'లకు నకారము పరమైనచో ద్విరుక్త 'న' కార మగును. 'ణ-ళ'లకు నకారము పరమైనచో ద్విరుక్త 'ణ'కారమగును. ఉదా :- కల్ + నన్ఱు-కన్నన్ఱు = (రాయి మంచిది) పొన్ + నన్ఱు = పొన్నన్ఱు (బంగారు మంచిది). మణ్ + నన్ఱు = మణ్ణన్ఱు = (మన్ను మంచిది) ముళ్ + నన్ఱు = ముణ్ణన్ఱు (ముల్లు మంచిది.) మొ.

౬ వివ :— దీర్ఘాక్షర పూర్వక వ్యంజనము లోపించును. ఉదా :- తమి : కోల్ + నన్ఱు = కోనన్ఱు = (కోల = 'రాజుచేతికఱ్ఱ'మంచిది)

౭ వివ :- విశేషించి చెప్పనపుడు తమిళరూపములె మలయాళ మున నగును.

—: ఇది II సంధి ప్రకరణము :—

ద్రావిడ భాషా సామ్యములు.

నామవ్యాకరణము III

౧ వివ:— ద్రావిడ వ్యాకరణములు సంస్కృత వ్యాకరణ మార్గానుసారులె కావున వానిలోని విభాగములును సంస్కృత వ్యాకరణ మార్గానుసారులె.

౨ వివ:— ధాతువనఁగా మూలభూతశబ్దమనియు ధాతువులు శబ్దములకెల్ల మూలములనియు డా॥ కాల్డువెల్లుగారు మొదలగువారు వ్రాసిరి. కాని యిది సంస్కృత వైయాకరణుల సంప్రదాయము కాదు. నామములు ధాతుజములుగాని ధాతువులు గావనియు వ్యాపార మాత్ర బోధకములు ధాతువులనియు వైయాకరణ సిద్ధాంతము. ప్రకృతులు ధాతువులనియుఁ బ్రాతిపదికములనియు రెండువిధములు. 'డు-ము-వులు' మున్నగు నామవిభక్తి ప్రత్యయములు నిల్పఁదగినవి ప్రాతిపదికములు. 'ను-ము-వు-ను' మున్నగు క్రియా విభక్తి ప్రత్యయములు నిల్పఁదగినవి ధాతువులు. 'నామవాచకములు సర్వనామములు-సంఖ్యావాచకములు (ఇవియు సర్వనామములె యని యాంధ్ర వైయాకరణుల యభిప్రాయము) విశేషణములు అవ్యయములు' అను నవి నామవిభక్తులతోఁ గూడియుండును. కొన్నిట నవి లోపించును. నామ-ప్రా రామ విభక్త్యంతము రాముఁడు. మొ. సర్వనామ. ప్రా. అ-విభక్త్యంతము - వాఁడు - మొ. సంఖ్యావాచక-ప్రా ఒక-విభక్త్యంతము ఒకఁడు. మొ. విశేషణ-ప్రా-సుందర విభక్త్యంతము సుందరము. ప్రా-బల్లిద-విభక్త్యంతము-బల్లిదుఁడు. అవ్యయ - ఔర అహా. మొ. వీని ప్రాతిపదికములపైని విభక్తులు నిల్చి లోపించును కావునను వీనిని 'లింగ-విభక్తి వచన' శూన్యము లందురు. ఇట్లనుటచేత నివి యన్ని విభక్తులయర్థములును గలవెయని యర్థము. 'శ్లో॥ సదృశం త్రిషు లింగేషు సర్వాసుచ విభక్తిషు। వచనేషుచ సర్వేషు। యన్నవ్యేతి తద

(బాల-వ్యా. ౭-౩ వివ. ౨౧ సూ.) ప్రకృతి ప్రత్యయములు, వాక్యప్రయోగార్హత

న్యాయమ్' చిరాయ-చిరాత్-చిరస్య మున్నగునవి విభక్త్యంతములవలె నగపడును గాని యని చతుర్థ్యేక వచనాదికములు కావు.

'రమ తల్లి-తండ్రి' మొదలగువానికిఁ బ్రథమైక వచనము నిల్చి లోపించు ననునది వ్యాకరణపద్ధతి. అట్లు లోపించినంగాని యాశబ్దములకుఁ బదత్వసిద్ధి గల్గి వాక్యప్రయోగార్హత గల్గనేరదు. విభక్త్యంతము గాని ప్రకృతి వాక్యప్రయోగార్హము కాదు. తమిళాది ద్రావిడభాషలలోఁ బ్రాతిపదిక రూపముతోనే ప్రథమైక వచనముగా నుండునట్టి రూపము లధికముగా నుండును.

3 వివ :— ప్రకృతిపై నిల్చునది ప్రత్యయ మనఁబడును. అట్టి ప్రత్యయమును నొకప్పుడు పదమై యుండును. కాలవ్యవధిచే దానిలోఁ గొన్నిటి చరిత్ర తెలియకుండును. ఇట్లు తెలియకుండుట సంస్కృతమునఁ దఱుచు.

> సంస్కృత ప్రసిద్ధములగు లౌకికలింగ పారిభాషిక లింగములలో నేదియు సరిగా ద్రావిడభాషలలో నుపయోగింపఁబడదు. కొన్నిమార్పులతో, బై రెండువిధములగు లింగములును వాడఁబడును. ౨౧ (ద్రా-ప్ర. ౬౫ మొ. ౭౧ వ విభ.) (3౬౬ మొ. 3౭౬ వ-పుటలు.)

ఉదా :— శ్లో॥ స్తనకేశవతీ స్త్రీ స్యా ల్లోమశః పురుషః స్మృతః। ఉభయో రన్తరం యచ్చ తదభావే నపుంసకమ్॥ అనుటచేత (కేశ = ఆఁడు గుఱి. లోమ = మగగుఱి. లోమశః = మగగుఱి గలవాఁడు) మగగుఱి గలవారిని దెల్పు శబ్దములు పుంలింగ వాచకములు. ఆఁడుగుఱిగల వారిని దెల్పు శబ్దములు స్త్రీలింగ వాచకములు. ఈరెండును లేనివానిని దెల్పు శబ్దములు నపుంసకలింగ వాచకములు. ఇది లౌకిక లింగ పద్ధతి. సత్త్వోపచయరూప పారిభాషిక పుంస్త్వము గలవారిని దెల్పుశబ్దములు పుంలింగ వాచకములు. ఉదా: రామః. సత్త్వాపచయరూప పారిభాషిక స్త్రీత్వము గలవారిని దెల్పు శబ్దములు స్త్రీలింగ వాచకములు. ఉదా: రమా. సత్త్వసామ్యరూప పారిభాషిక నపుంసకత్వము గలవానిని

దెల్పు శబ్దములు నపుంసక లింగవాచకములు. ఉదా: వనమ్-ము. ఇది పారిభాషిక లింగపద్ధతి. ఈ పారిభాషిక లింగపద్ధతిని బట్టి వృక్షాది శబ్దములు పులింగవాచకములగును. దేవతాశబ్దములు స్త్రీలింగవాచకములగుచున్నవి. సంస్కృతమున నిట్టి పారిభాషిక లింగపద్ధతియె వైయాకరణులచే నంగీకరింపబడినది. లౌకికలింగపద్ధతి యుపయోగింపబడలేదు

౧ వివ :— తమిళమున, మానవ స్త్రీలను బురుషులను దెల్పు శబ్దములు 'ఉయర్ తిణై చ్చొల్' (ఉయర్ = ఉన్నత తిణై = జాతి. చొల్ = శబ్దము) అనియుం దక్కిన శబ్దములు 'అఃఱిణై చ్చొల్' (అల్ + తిణై = అఃఱిణై) (అల్ నఞర్థము) అనియుం జెప్పంబడును.

పుంస్త్వముగాని స్త్రీత్వముగాని సరిగాలేని నపుంసకుని దెల్పు శబ్దమును, దేవతావాచకమును నిట్టిజాతిలోనివని తెల్పు ప్రత్యయములు వేఱలేవు (తొల్కా- ౨౮౭ సూ) కర్ణాటక వైయాకరణులు వానికి సయితము లింగనిర్ణయము చేసిరి. తమిళ వ్యాకరణ వ్యాఖ్యాతలును నట్టివి ఉయర్ తిణైలోనే చేరునని చెప్పి యట్లుదాహరించిరి. ఉదా :— పేడి వన్దాళ్ = (నపుంసకుడు వచ్చెను). ఇచటి ళకారమునుబట్టి 'పేడి' అనున ఉయర్ తిణైలోను స్త్రీగా నంగీకరింపంబడెనని. తెలుచున్నది. 'వాసుదేవన్ వన్దాన్' = (వాసుదేవుడు వచ్చెను) ఇచటి నకారమునుబట్టి యీ దేవతావాచకము ఉయన్ తిణైలోం బురుషుడుగా నంగీకరింపం బడెనని తెలుచున్నది. ఇందులకుం బ్రమాణము :—

'నఃకాన్' (తొల్కా- ౨౮౮ సూ) పురుషులను దెల్పు శబ్దమేకత్వమున నకారాంతమై యుండును 'ళఃకాన్' (తొల్కా-౨౮౯ సూ). స్త్రీలను దెల్పు శబ్దమేకత్వమున ళకారాంతమై యుండును. 'రఃకాన్' (తొల్కా- ౨౯౦ సూ). పై రెండింటి బహువచనము రేఫాంతమై యుండును. ఉదా :- అవన్ = (వాడు) అవళ్ = (ఆస్త్రీ) అవర్ = వారు = (ఆపురుషులు ఆస్త్రీలు). తోళిమార్ = (చెలికత్తెలు- స్నేహితులు). కొన్నిక్రియలు బహువచనమున 'ప' కారాంతములై

ద్రా-సా. ౨౧ సూ. ౨ విశ). తెల్గునందలి లింగము. పారిభాషికమును గలదు యుండును. ఉదా:- ఎన్ప = (అందురు). 'ఒన్రణికిళవి' (తొల్కా- ౯౧ సూ) అ.ి. టిణై శబ్దముల తుద నేకత్వమున 'తు = (దు), టు, ఱు(దు)' ఆనునవి నిల్చును. ఉదా:- అ.ి. తు(దు)=(అది=ఆవస్తువు) అ-ఆ-వ' (తొల్కా- ౯౮-౨ సూ) అ.ి. టిణై శబ్దముల బహువచనము తుదను 'అ-ఆ-వ' అనువానిలో నేదేని నిల్చును. ఉదా:- పొరుళన =(వస్తువులు).

౨ విశ:— తెల్గునందును జాలవఱకు ద్రమిళమందువలెనె లింగము వర్తిల్లును. మనుష్య దేవ యక్ష రాక్షసాదులలోని పురుషులను దెల్పు శబ్దములు మహద్వాచకము లనఁబడును. (తెల్గు-మహత్ = ద్రమిళ ఉయర్ = ఉన్నత) అట్టి స్త్రీలను దెల్పునవి మహతీవాచకము లనఁబడును. తక్కినవి యమహద్వాచకము లనఁబడును. కాని తెల్గున మహత్తులు కాని వెల్ల నమహత్తులె కాన మహతీవాచకములగు సీతా-రమాది శబ్దము లమహత్తులు ననఁబడును. ద్రమిళ వైయాకరణు లిందులకు సమ్మతింపరు.

మఱియును దెల్గున సంస్కృత సమములు విస్తృతముగా నుండును గాన వానివిషయమున సంస్కృత ప్రసిద్ధ పారిభాషిక లింగము నుపయోగింపక తీరదు. 'మహత స్సో గ్దు జనితో భవే త్పుంసి' (ఆం-చిం) (వ్యా-స-౧-౯-౧౩౦ విశ) 'పుంలింగమగు మహద్వాచకమునకు డుజ్జగు' (బాల-తత్స ౨౨ సూ). ఈ చింతామణి బాలవ్యాకరణము లందుఁ జేర్కొనఁబడిన పుంస్త్వము పారిభాషికలింగమె. ఇట్లె 'అనుతాం స్త్రీణాం సమానాం సర్వస్య స్త్రీ సమస్యచ సులోపః' (ఆం-చిం) 'స్త్రీ లింగంబుల ప్రథమైక వచనంబునకు లోపం బగు' (బాల-తత్స- ౫౭ సూ.) వీనిలోఁ జేర్కొనఁబడిన స్త్రీత్వమును బారిభాషికలింగమె. మఱియు నాచ్ఛికశబ్దములను సైతము 'పుంలింగసమములు' (చందురుఁడు) స్త్రీ లింగసమములు (తండ్రి-అన్న తల్లి-మొ) నపుంసక లింగసమములు (సున్నము-బియ్యము-పున్నెము మొ.) నని విభాగింపక తీరదు. అట్లు విభాగింపనిచో 'కొమారుఁడు - బల్లిమఁడు - తండ్రి -

(ద్వి-పా. ౨౧ సూ ౨ ౩ వివ) కర్ణాటకభాషలోని లింగము వివృతి.

చెల్లెలు తల్లి చెఱువు మున్నగు రూపములు సిద్ధింపనేరవు. ఈ విభాగము సైతము చాలవఱకుఁ బారిభాషిక లింగమువంటిదె. ఇదియు లోకాశ్రయమె = ప్రయోగాశ్రయమె. 'లిఙ్గ మశిష్యం లోకాశ్రయత్వా ల్లిఙ్గస్య' అనిగదా మహాభాష్యము లింగవిషయమున వక్కాణించుచున్నది.

3 వివ:— కన్నడము: కర్ణాటకమందలి లింగమును జాలవరకుఁ దమిళాంధ్రముల వంటిదె. 'స్త్ర్యర్థః స్త్రీ' (కర్ణాటశబ్దా - ౨ పాద. ౧౦౨ సూ). స్త్రీలను దెల్పు శబ్దములు స్త్రీ లింగములు 'పుమాన్ పుమర్థః' (కర్ణాటః శబ్దా-౨ పాద. ౧౦౩ సూ) పురుషులను దెల్పు శబ్దములు పుంలింగములు. 'న బస్యత్' (కర్ణాటకశబ్దా. ౨ పా. ౧౦౪ సూ). స్త్రీ పురుష వాచకేతరములు నపుంసకలింగ వాచకములు. ఈ సూత్రములచేఁ జెప్పఁబడిన స్త్రీ పున్నపుంసక లింగములు పారిభాషికములు కావు. ఇచటి పుం స్త్రీ నపుంసకములు తెల్గులోని మహన్మహత్యమహత్తులె. ఇవి తమిళములోని 'ఉయర్‌తిణై - అఃఱిణై'లకు విలక్షణములు కావు.

కర్ణాట మలయాళములందును తమిళమందువలెనె పుంలింగములనఁగా మహత్తులు నకారాంతములు, స్త్రీ లింగములనఁగా స్త్రీ వాచకములు = మహతీవాచకములు ళకారాంతములు నగుచుండును. ఉదా:- కర్ణా. (అవన్) అవం = (వాఁడు). అవళ్ = (ఆస్త్రీ). నపుంసక-విశేషణముల తుదను 'అదు = (దు)' శబ్దము చేర్చును. ఉదా:- కళత్ర మొళ్ళితు = (భార్య మంచిది) కూసు సొగయిసిత్తు = (బిడ్డ యందముగా నున్నది) 'కళత్రాదయః' (కర్ణాటకశబ్దా ౨ పా ౧౦౫ సూ). కర్ణాటమునఁ గళత్రాదిగణము నపుంసకలింగ రూపములనె పొందును. కళత్ర - దార - అపత్య - తోక (శిశువు) మొదలగునవి కళత్రాదులు - ఆకృతిగణము. కళత్రాదిగణ పఠితములు స్త్ర్యర్థాదులయ్యు నపుంసక లింగరూపములనె పొందునని భావము. తమిళమునను నవి యమహత్ప్రత్యయములతోనె వాడఁబడును. తెలుఁగునఁ గొన్ని పారిభాషిక నపుంస

(ద్రా.పా ౨౧ సూ. ౩-౪ వివ). కర్ణాటలింగము. మొత్తముమీఁద లింగము

కములు గాన నపుంసకరూపమునె పొందును. 'దార' శబ్దము పుంలింగ మైనను 'దారశబ్దస్య పుంలింగత్వేసి మహద్వాచక త్వాభావాత్ 'దారము:' ఇత్యేవ' అని యహోబలుఁడు చెప్పినట్లు తెలుఁగున 'ము' వర్ణాంతరూపమె 'దారా' శబ్దమునుండి 'దార' అనియు రూపము సిద్ధించును అపత్యశబ్దము తెలుఁగున మహ దమహ ద్రూపములతో నుండును ఉదా:- అపత్యము అపత్యుఁడు ఇట్లు కర్ణాటభాషా ప్రక్రియలను గొంచెము భేదము గల్గును.

భూత ప్రేత పిశాచాది వాచకములు కన్నడమున నపుంసక లింగ రూపములనే పొందును. 'గ్రహార్క్షః పుమాన్' (కర్ణాటశబ్దా ౨ పా. ౧౦౮ సూ) 'వసన్తాదయః' (కర్ణాటశబ్దా. ౨ పా. ౧౦౯ సూ). = గ్రహవాచకములు వసంతాది గణపఠితములును (ఇది యాకృతిగణము) బున్న పుంసక రూపముల నందును. ఉదా:- కన్నడ:- సూర్య నుదయిసిదం = సూర్య నుదయిసిత్తు = (సూర్యుఁ డుదయించెను = సూర్యబింబ ముదయించెను). రవి మాడిదం = రవి మాడిత్తు = (రవి చేసెను). ఈతం మంగళం = (ఇతఁడు కుజుఁడు) = ఇదు మంగళం = (ఇది కుజ గ్రహము). వసంతం బందం = (వసంతుఁడు వచ్చెను. వసంతఋతువు వచ్చెను). తెల్గునఁ బైరీతిని విశేషవశమున లింగరూపములుమారును. 'దేవతాయా నప్ స్త్రీ' (కర్ణాటకశబ్దా .౨ పా ౧౧౦ సూ). = దేవ తాది గణపఠిత శబ్దములు నపుంసక లింగరూపములను స్త్రీ లింగ రూపములను నందును. ఉదా:- కర్ణాట:- శ్రీరామదేవతె వర మనిత్తళ్ = శ్రీరామదేవతె వర మనిత్తుదు = (దేవత వరము నిచ్చినది). ఇదియు నాకృతిగణమె. దేవతె-గణి-సిరి-పెండతి = (భార్య) మొ.

౪ వివ:— సంస్కృతమందలి పారిభాషిక స్త్రీత్వమున 'టాప్-(అ) జీప్ (ఈ) ఊప్' (ఊ) ప్రభృతి ప్రత్యయము లగును. అట్టి 'లతా-విద్యా-నదీ గౌరీ కరభోరూ' ప్రభృతి శబ్దములు హ్రస్వత నంది సాధారణముగా ద్రావిడభాషలలో వాడఁబడును. తెల్గునఁగల 'అ' అనునది కన్నడమున 'ఎ' అని మారునుగాన 'తెల్గు.లత.కన్న.లతె'.

అనురీతిని వాడఁబడును. ద్రావిడభాషలందలి తెల్గున స్త్రీ సమము లనుచు 'గోడ-మేడ-ాకిలి-తండ్రి-ఇల్లు-చెఱువు-వదినె' మున్నగు శబ్ద ములు 'అ-ఇ-ఉ-ఇ' వర్ణాంతములై వెలయుచున్నవి.

౫౭ తెల్గు స్త్రీ ప్రత్యయములు :— ద్రావిడ స్త్రీ ప్రత్యయము లలో నజ్ఞాతచరిత్రక మనఁదగు (ద్రా-పరి. ౭౩ II విఁగ, ౩౫౭ పుట.) 'ళ'కారము తమిళ కన్నడములలో ముఖ్యమగు స్త్రీ ప్రత్యయము. తమి-కన్న-అవళ్ = (ఆస్త్రీ) ఇవళ్ = (ఈస్త్రీ). దీని పరిణామమె యనఁదగు (అవళ్ = ఆలు) 'ఆలు' శబ్దము తెల్గున స్త్రీ వాచియై యున్నది. ఉదా:- తెల్గు: ఆయాలు=(ఆ స్త్రీ) ఈయాలు (ఈస్త్రీ) గుణవంతురాలు-ధీమంతురాలు-ముద్దరాలు-జవరాలు-కోడలు-చెల్లెలు-మఱఁదలు. మొ

తెల్గున-'అ-ఇ-ఉ-ఎ' అనునవి యాదృచ్ఛిక స్త్రీ ప్రత్యయములు. ఉదా:— అమ్మ-తల్లి తండ్రి-చిగురు-చెఱువు-వదినె. మొ. తెల్గున నిట్టి శబ్దములు స్త్రీ సమము లనఁబడును. ఇందలి స్త్రీత్వము పారిభాషికమె. 'అ-ఇ ఉ' అనునవి సంస్కృతమందలి 'టాప్ జీప్ ఊఙ్' అనువాని పరిణామములని కొందఱు తలంచెదరు. (చూ-ద్రా-పరి. ౩౭౦ మొ. ౩౭౨ పుటలు) పరిశీలింపఁగా 'అతు (దు) ఇతు (దు)' అను తమిళ ప్రాచీన కన్నడ శబ్దములపైని 'జీప్ = ఈ అనుదాని హ్రస్వరూపమగు 'ఇ'అను తెల్గు స్త్రీ ప్రత్యయము నిల్చుటచేత 'అవి ఇవి' (ఆ స్త్రీ-ఈ స్త్రీ) అను తెలుఁగు శబ్దము లేర్పడిన వనఁవగును. తమిళ కన్నడ ములలోని 'అతు (దు) ఇతు (దు)' అనువానికి మహతీవాచక పదార్థము లేదు. 'అతు' అను ద్రావిడశబ్దముయొక్క 'తు' అనునది 'అ-ఇ-ఉ-ఎ' అను తెలుఁగు స్త్రీ ప్రత్యయములతోఁ గూడి 'త-తి-తు-తె' అను తెలుఁగు స్త్రీ ప్రత్యయము లేర్పడియుండును. 'త-తు తె అను వానితోపాటు 'తి' యనియు నేర్పడి యుండును గాన 'స్త్రీ' శబ్దభవము 'తి' అను తెలుఁగు స్త్రీ ప్రత్యయమని భ్రమింపరాదు. ఉదా:— ఒకరిత = ఒకత = ఒకరితి = ఒకతి-ఒకర్తు-ఓర్తు-ఒకరితె = ఒకతె

(ద్రా.సా. ౨౧ సూ. ౬౬ వివ.) కర్ణాటాంధ్ర మలయాళ స్త్రీ ప్రత్యయములు.

ఒక స్త్రీ). ఎవరిత = ఎవత, ఎవరితి = ఎవతి-ఎవర్తు-ఎవరితె = ఎవతె-ఏ స్త్రీ) మొ. పాలుత = (బ్రాహ్మణ స్త్రీ) ముట్టుత = (రజస్వల) చాకిలి=(చాకలి స్త్రీ) బోయతి=(బోయ స్త్రీ) మిండతి=మిండని స్త్రీ).

౬ వివ :— కన్నడ స్త్రీ ప్రత్యయములు :- కర్ణాటమందును ళ'కారమేకాక 'ఉ ఎ ఇ-తి-ఇతి-త్తి' అను స్త్రీ ప్రత్యయములు గలవు. ఉదా :- అవళ్ = (అ స్త్రీ). ఇవళ్ = (ఈ స్త్రీ). ఉ :- గాళు= (ధిష్టురాలు). ఎ :- చదురె=(చతురయగు స్త్రీ). ఇట్లె సంస్కృతమునందలి 'ఆ' అను స్త్రీ ప్రత్యయముగల శబ్దములెల్ల 'ఎ' కారాంతములై కన్నడమున వెలయును. జాణె=(జాణయగు స్త్రీ) ఇ :- ముదుకి =(వృద్ధ స్త్రీ) నాణిలి=(లజ్జలేని స్త్రీ). నిడుగణ్ణి=(వాలికలగు కన్నులు గల స్త్రీ). తి :- కుంబఱతి=(కుంభకార స్త్రీ) కమ్మఱతి=(కమ్మఱపు పనివాని స్త్రీ) అడపవళ్తి = (తాంబూల కరండవాహిని) పడెవళ్తి = (సేనాధికారిణి) ఇతి-లంచగి-లంచగితి = (లంచగొండి స్త్రీ) మాతుగి-మాతుగితి = (మాటల చాతుర్యని జీవించు స్త్రీ). నారుగి-నారుగితి = (ఓషధీ ప్రయోగ ప్రవణస్త్రీ). పూవడిగితి = (పువ్వులమ్మెడి స్త్రీ). మాలెవడిగితి = (మాలికలమ్మెడి స్త్రీ). కబిగితి = (కావ్యకర్త్రి). కాంస్యవడిగితి = (కంచరి స్త్రీ) అరసితి = (రాజభార్య) బ్రాహ్మణితి= (బ్రాహ్మణ స్త్రీ). త్తి :- బళెగార్త్తి=(గాజులది) ఆటగార్త్తి=(నటి) గెల్లగార్త్తి=(విజయ శీలిని) (కర్ణాటశబ్దా-౨ పా. ౧౯౦ మొ. ౨౦౨ సూ).

౭ వివ :— తమిళ స్త్రీ ప్రత్యయములు :- తమిళమునందును 'ళ' కారమేకాక 'త్తి-తి-ఇ' అను స్త్రీ ప్రత్యయములు వెలయుచున్నవి. ఉదా :- వెళ్ళాళత్తి=(కాపుది వ్యవసాయపు స్త్రీ) ఒరుత్తి = (ఒకతె) (వణ్ణాత్తి=రజకి) తలైవి=(తలగల స్త్రీ=గొప్ప స్త్రీ) మొ:

మలయాళమందును 'ళ' కారమేకాక 'ఇ' అనునదియు స్త్రీ ప్రత్యయముగలదు. 'ఇశ్చ జాతి పుంయోగయోః' (లీలా ౨ శిల్ప-౧౭ సూ) ఉదా :- చెట్టిచ్చి=(వైశ్య స్త్రీ) సూవరిత్తి=(సూవరి స్త్రీ)

(ద్రా-సా. ౨౧ సూ. ౮-౯ వివ.) ద్రావిడభాషల స్త్రీప్రత్యయములమార్పులు-వచనము

౮ వివ :— ఆంధ్రకర్ణాటమలాదుల వత్సమశబ్దము లధికముగఁ గలవు. సంస్కృతమునందలి దీర్ఘాంతములు ద్రావిడభాషలలో హ్రస్వాంతములగును. ఏకాక్షర శబ్దముల దీర్ఘము హ్రస్వము కాదు. సంస్కృతమునందలి 'ఆ'కారాంతములు తమిళమున 'ఐ' కారాంతములగును. కర్ణాటమున 'ఎ'కారాంతములగును. తెలుగున 'అ'కారాంతములగును. మలయాళమునందును 'అ' కారాంతములె యగును. తమిళమున 'ఐ' కారాంతము మలయాళమున 'అ'కారాంతమగును గదా: సంస్కృ-సీతా-తమి-సీతై. మల-సీత. కర్ణా సీతె తెలుగున సీత. తెలుఁగున 'వు' ప్రత్యయము 'ఉ' కారాంతముల కగును. ఉదా :- (గురు)-గురువు-(సంస్కృ-సరయూ) సరయువు (సంస్కృ-వధూ) వధువు (తరు) తరువు. మొ. ఏకాక్షరముల దీర్ఘము హ్రస్వము కామికి :- శ్రీ స్త్రీ ధీ-మొ.

౯ వివ :— ద్రావిడభాషలందును 'ఏకత్వ' సంఖ్యను దెల్పునవి 'ఏకవచనము'. ఒకటికంటె నెక్కువసంఖ్యను దెల్పునది బహువచనము సంస్కృతమున ద్విత్వసంఖ్యను బోధించునది ద్వివచనము గలదు. అది ప్రాకృతముల నాఁటికే యంతరించినది. పూజ్యతయం దేకవచనము చోట బహువచనము వైకల్పికముగా వాడఁబడుట ద్రావిడభాషలందును గలదు. (తొల్కా- ౫౧౦ సూ. కర్ణాట శబ్దా-3 పా. 3౨౪ సూ. వ్యా సం-౨౧౧ ll విమ) ఉదా :- అవన్ వన్దార్ =(వాఁడు వచ్చెను. కన్న తందెగళ్ =(తండ్రి) తెలుగు.కం. మీకుం బ్రియశిష్యుఁ డటె యమిథ్యావచనా (ఆది-౫ ఆ ౨౪౦)-(ఓ ద్రోణాచార్యుఁడా యతఁడు నీకుఁ బ్రియశిష్యుఁడా?)

విశేష్యలింగ వచన విభక్తులు విశేషణముల కగుట ద్రావిడభాష లన్నిటను గలదు.

> సంస్కృత ప్రసిద్ధములె ద్రావిడ భాషలందును నెనిమిది విభక్తులును గలవు. వానిరూపములు ద్రావిడభాషలవి వేఱురీతిగా నుండును. ఆరెంటింటికిని బోలిక యేమాత్రమును లేదు. ౨౨ (ద్రా-పరి. ౪౦౪ పుట.)

౧ వివ :— (సంస్కృత ప్రసిద్ధములె యనఁగా· అవే పేరులు). ౧ ప్రథమావిభక్తి. ౨ ద్వితీయావిభక్తి. ౩ తృతీయావిభక్తి. ౪ చతుర్థీవిభక్తి. ౫ పంచమీవిభక్తి. ౬ షష్ఠీవిభక్తి. ౭ సప్తమీవిభక్తి. ౮, సంబోధన ప్రథమావిభక్తి. (కర్ణాట శబ్దా. ౨ పా. ౨౧౩ సూ. తెల్గున వ్యా·సం ౧౧౮ విష).

తమిళమం దీపేరులే తమిళభాషలోఁ జేర్కొనఁ బడెను ౧ ముదల్ వేట్రు (ట్టు) మై. (ముదల్ = మొదలు = ప్రథమ. వేట్రు (ట్టు) మై = విభక్తి). ౨ ఇరణ్డామ్ వేట్రు (ట్టు) మై=(అమ్ - అగు ఇరణ్డు + ఆమ్ = రెండవ = ద్వితీయ). ౩ మున్ట్రామ్ వేట్రు(ట్టు) మై = (తృతీయావిభక్తి). ౪ నాన్కామ్ వేట్రు (ట్టు) మై =(చతుర్థీ విభక్తి). ౫ ఐన్దామ్ వేట్రు (ట్టు) మై = (పంచమీవిభక్తి). ౬ ఆఱామ్ వేట్రు (ట్టు) మై = (షష్ఠీవిభక్తి). ౭ ఏఱామ్ వేట్రు(ట్టు)మై=(సప్తమీవిభక్తి). ౮ ఎట్టామ్ వేట్రు (ట్టు) మై = (ఎనిమిదవవిభక్తి = విళి వేట్రు (ట్టు) మై = (విళి = సంబోధన). (చూ. ద్రా. పరి. ౪౦౫ పుట).

—♦ సంస్కృతనామ విభక్తులు ♦—

	ఏ	ద్వి	బ
ప్రథ	సు	ఔ	జస్
ద్వితీ	అమ్	ఔట్	శస్
తృతీ	టా	భ్యామ్	భిస్
చతు	జే	భ్యామ్	భ్యస్
పంచ	జసి	భ్యామ్	భ్యస్
షష్ఠీ	జస్	ఓస్	ఆమ్
సప్త	జి	ఓస్	సుప్

పిలుచుటను దెల్పునది సంబోధన ప్రథమావిభక్తి. ప్రథమా ప్రత్యయములె దీనికిని బ్రత్యయములు. వీనిలోని 'సు' అనుదాని 'ఉ'

(ప్ర పా ౧౨.సూ. ౨ వివ). ద్రావిడభాషలలోఁ బ్రథమైకవచనము ప్రాతిపదికమె

కారమును. 'జసి' అనుదానిలోని 'ఇ' కారమును నుచ్చారణార్థకములు. 'జ శ-ట జ-ప' లిత్వర్ణములు. ఆద్యంతములను జేర్పఁగా 'సుప్' అను నది ప్రత్యాహారము. సుబ్విభక్తులు - నామవిభక్తులు

౨ వివ:— ద్రావిడభాష లన్నిటియందును. దఱుచుగా నామమె ప్రథమైకవచనరూప మగుచుండును. (తొల్కా ౧౮౮) (లీలా. ౨ శిల్ప. ౧౧ సూ). కాని మహద్వాచకముల తుదను తమిళ కన్నడములలో 'న' కారమును మహతీవాచకముల తుదను 'ళ' కారమును నిల్చును. అట్టిసూత్రము లీవలనె యుదాహరింపఁబడెను. ఉదా:- అవన్ = (వాఁడు) ఇవన్ (వీఁడు) యాన్ = (నేను) తాన్ = (తాను) నాన్ = (నేను). అవళ్ = (ఆ స్త్రీ) ఇవళ్ = (ఈ స్త్రీ). కర్ణాటమునందుఁ బదము తుది 'న-మ లు బిందువు లగును. (అవన్) = అవం = (వాఁడు. (ఇవన్) ఇవం = (వీఁడు) (ఆన్ - ఏక-ఆమ్ - బహు) = ఆం = (నేను మేము) (నాన్ - నామ్) - నాం = (నేను - మేము) (తాన్ - తామ్) = తాం = (తాను-తాము). అవళ్ = (ఆ స్త్రీ) ఇవళ్ = (ఈ స్త్రీ).

తమిళమునఁ గొన్ని నామముల తుదిని నకార మకారములు నిల్చును. వానిని బ్రథమైక వచన ప్రత్యయములన రాదు. ఉదా:- నిలన్ = నిలమ్ — (నేల) మరన్ = మరమ్ = (వృక్షము) కళన్ కళమ్ (కొలను) తోట్టమ్ = (తోఁపు) ఆయిరమ్ = (వేయి) (చూ-ద్రా-ప. 323-౪౦౯-౯22. పుటలు.) వీనిలోఁ గొన్ని ప్రథమైక వచన ప్రత్యయములె యని మలయాళ లీలాతిలకమున వ్రాయఁబడెను.

కర్ణాటాంధ్ర పండితులు ప్రాతిపదికమునకుఁ బదత్వ సిద్ధికయి యునఁగా వాక్యప్రయోగార్హతకై ప్రథమైకవచన ప్రత్యయము నిల్పి లోపించునని యట్లు ప్రథమైక వచనమును జెప్పి దానికి లోపమును విధింతురు. 'తాన్తు మమింకె ఆవదాళ్' (కర్ణా. భూ 3౮ సూ). ప్రథ-మ్; ద్వితీ అమ్; తృ. ఇం; చతు కె; పం అత్ + తణిం; ష అదు; సప్త. ఒళ్. ఇవి కర్ణాట విభక్తి ప్రత్యయములు. 'అన్యస్మాల్లోపః' (కర్ణా-భూ-౪౬ సూ.) అకారాం తేతర ప్రాతిపదికములపై నున్న

(ద్రా-పా. ౨౨ సూ. ౨ వివ). ద్రావిడ ప్రథమావిభక్తి.

ప్రథమైకవచన 'మ'కార ప్రత్యయము లోపించును. ఉదా:- బిది = (విధి) కెఱె=(చెరువు) సిసు=(శిశువు) కిఱుదు=(చిన్నది—అల్పము) తొఱె = (నది) తోళ్=(బాహువు) (సంస్కృ. దోర్) వాళ్=(వాలు కత్తి) అదు=(అది)-ఇదు=(ఇది). కన్నడమున సంస్కృతసమములం దును నై రీతినే లోపించును. విధి=(బ్రహ్మ) కరి=(ఏనుఁగు) నది=(ఏఱు) గురు=(గురువు) వధు=(వధువు) విధు=(చంద్రుఁడు) మధు = (మధువు) పితృ = (తండ్రి) సవితృ = (సూర్యుఁడు) అకారాంతముల కన్ననో! ధర్మం = (ధర్మము) (నరన్) = నరం = (మనుష్యుఁడు) (రామన్) = రామం=(రాముఁడు) సీతె=(సీత). అచ్ఛకర్ణా:- మరం= (చెట్టు). నెలం=(నేల) (అవన్)=అవం=(వాఁడు) (ఇవన్)=ఇవం =(వీఁడు) అవళ్=(ఆ స్త్రీ) ఇవళ్= ఈ స్త్రీ) మొ.

మలయాళమున 'అ'కారాంతములగు నమహత్తులకు 'మ'కారమె ప్రథమైకవచన ప్రత్యయమని చెప్పఁబడెను. 'నపుంసకే మోఽదన్తే' యథా:- మరమ్ = (మ్రాను) పాలమ్ = (వంతెన) అదన్త ఇతికిమ్-పాల్ = (పాలు) వాళ్ = (కత్తి)-తేన్ =(తేనె) (లీలా. ౨ శిల్ప. ౧౯ సూ).

తెలుఁగునందును నాచ్ఛిక శబ్దములలో స్త్రీ సమములె యనఁగా బ్రథమైక వచనప్రత్యయము లోపించిన శబ్దములె యధికముగ నున్నవి. ఉదా:- అమ్మ-అన్న-మిన్న జాణ గాడ-ఓడ-మేడ మిద్దె-తండ్రి-తల్లి-వదినె మొసలి-ఊరు-పేరు-చిగురు-చెఱువు-పూవు-పూ-ముత్తో-నవలా-నవల-నేజా-తవు-నెలవు-కొమురు-కూఁతురు-ఆలు-వన్నె-తే(ఁడు) వేరె మొ. సంస్కృత స్త్రీ లింగాదులు స్త్రీ సమములవలె నుండును. ఇకారాంతములు-స్త్రీ లింగములు ఉగంతములు మొదలగునవి యాదిశబ్దముచే గ్రాహ్యములు. ఉదా:- ఇకారాన్త:- విధి-హరి-గిరి-రవి-కరి వారి. స్త్రీ లింగములు:- రమ-సీత-గౌరి-నది. ఈకారాంతములు స్త్రీ-శ్రీ-ధీ-భీ-మొ. ఉగంతములు:- వాస్తు-వాస్తు రాట్టు. రాటు-ఇతర సంస్కృత స్త్రీ సమములు:- అసుర-సురభి-

(ద్రా-ప్ర. ౨౨-౨౩ సూ. ప్రథమా విభ.) ద్రావిడ ప్రథమావిభక్తి. కళ్ ప్రత్యయము

దూత-గ్లా-గ్లో-రై-రో-మొ. కన్నడ మలయాళములందువలెనె 'ము' ప్రత్యయాంతములగు నపుంసక నామములు - అన్నము - సున్నము - బియ్యము. ఉకారాంతేతరములు :- గారాము-గోతాము-గాము-గీము అన్నెము-పుష్నము-నాడెము-మోము. గోము-ముత్తో-మొ.

ప్రాచీనాంధ్రమున 'ంపు పు' అనునవె యమహత్ ప్రథమైక వచనములు. కాలక్రమమున నవి 'ంబు-బు-మ్ము-ము' అనునవిగాఁ బరిణమించినవి. 'వికృతౌ సర్వే శబ్దాః। క్లీబసమాః స్త్రీ సమాశ్చ నాన్యే స్యుః। క్లీబసమా అమహత్త్వాత్। స్యుః స్త్రీవత్ స్యుః స్త్రీ సమాః' (ఆం. చిం) (వ్యా-సం ౧౮౯ విమ.)

అలంతిగాఁ బుంలింగనామములును గలవు. ఉదా :- కొమారుఁడు కొమరుఁడు-జముఁడు-మరుఁడు. చందురుఁడు-మగఁడు-పాపఁడు రాయఁడు - తేఁడు - మనుమఁడు-విలుకాఁడు-సాలీఁడు అల్లుఁడు ఒకఁడు. బల్లిదుఁడు - మొ.

ద్రావిడభాషలయందుఁ బ్రథమైక వచనరూపముపైని బహుత్వ బోధక ప్రత్యయము నిలుచును. తమిళ మలయాళ కన్నడములలోఁ బెక్కులు మహన్మహతీ శబ్దములపై బహుత్వబోధక రేఫము నిల్చును. (ర్-ఇర్-విర్-మార్) తెలుగున నరుదుగ 'రు' ప్రత్యయమును దఱచుగ 'లు' ప్రత్యయమును నిల్చును. బహుత్వబోధక ప్రత్యయము నిల్చునపు డేకత్వమున నిల్చు నకార ళకారములును నకార 'తు' ప్రత్యయసంయోగమునఁ బుట్టు బిందుపూర్వక 'డు' వర్ణకమును లోపించును.

> అమహద్బహు వచనమునఁ దమిళమున 'కళ్' ప్రత్యయమును గన్నడమున 'గళ్' ప్రత్యయమును దెలుఁగు 'లు' ప్రత్యయమును నిల్చును. కొన్ని సర్వనామ విశేషములకు బహుత్వమున 'మ'కారమును నమహత్త్వమున వకారమును నిల్చును. ౨౩.

I తమిళము :— రకారము-యావర్ = (ఎవరు), ఎల్లార్ = (ఎల్లరు), నీయిర్ = (మీరు), అవర్ = (ఆ పురుషులు-ఆ స్త్రీలు),

ఇవర్ =(ఈ పురుషులు-ఈ స్త్రీలు), ఇరువర్ =(ఇరువురు), మూవర్ = (మూవురు), రామర్ = (రాములు), సీతైయర్ = (సీతలు). మకారము :- యామ్ = (మేము), నామ్ = (మనము), తామ్ = (తాము), 'వ'కారము:- అవై =అవ్ =(అవి) ఇవై =ఇవ్ =(ఇవి) యావై =(ఏవి) కొన్నిటికిఁ దమిళబహువచనమున నమహత్త్వమున 'అ'కారమునిల్చును ఉదా :- పొరుళ్ =(వస్తువు) పొరుళ=పొరుళన=(వస్తువులు) పల=పెక్కులు చిల=(కొన్ని). సాధారణముగాఁ దమిళమున నేకవచనమే యమహత్త్వమున బహువచనమును నగును. అపుడు వాని యేకత్వ బహుత్వములు క్రియలవలనఁ దెలిసికొనవలయును. అట్లు క్రియలవలన బహుత్వము తెలియనపుడు 'కళ్' ప్రత్యయ మాయమహత్తులకు నిల్చును. ఉదా :- పొరుళ్=(వస్తువు-వస్తువులు). నాయ్ =కుక్క-కుక్కలు) యానై =(ఏనుఁగు-ఏనుఁగులు). ఈ క్రింది వాక్యము వంటి వానిలో 'కళ్' ప్రత్యయము బహుత్వబోధకమై యుండిలీరవలయును. 'అవనుమ్ యానైకళుమ్ పోయినర్=(వాఁడును నేనుఁగులును బోయిరి. 'కళ్ళొడు...' (తొల్కా- ౬౫౩ సూ).

II కర్ణాటకము :— రేఫము :- అవర్=(వారు=ఆ పురుషులు-ఆ స్త్రీలు) ఇవర్ = (వీరు = ఈ పురుషులు-ఈ స్త్రీలు) దేవర్ - దేవర్కళ్ = (దేవతలు) గురువర్ = (గురువులు) సీతైయర్ = (సీతలు) హరియర్ =(హరులు) ఇర్వర్ =(ఇరువురు) అర్ =(ఎవరు). కన్నడమునఁ బదాంత నకార మకారములు సున్నయగును. ఉదా :- (తామ్) తాం= తాము). (ఆమ్)=అం=(మేము). (నామ్) నాం=(మేము) (నీమ్)=నీం=(మీరు). వకారము :- అవు = [అవి]. ఇవు = [ఇవి]. ఆవువు=[ఏవి]. ఎల్లవు=[ఎల్లవి]. ఇనివు=[మధురములు]. కణ్గళ్ = [కన్నులు] నెలంగళ్ =[నేలలు] మరంగళ్ = మరగళ్ = [మ్రాఁకులు] 'న-మ'లు పదాంతమున సున్న యగును గాన దాని కచ్చుపరమగు నపుడాసున్న 'న-మ'లలో దేనినుండి పుట్టెనో దానిరూపము నందును'. [శ్రీ వెంకటరాజులురెడ్డిగారు].

III తెలుఁగు :— అఁగదగు 'రు' ప్రత్యయము :- వారు = వాండ్రు: వాఁడురు. (వారలు). వీరు = వీండురు = వీండ్రు = [వీరలు]. ఎవరు = ఎవండురు = ఎవండ్రు. ఎల్లరు. విలుకాండురు = విలుకాండ్రు = [విలుకాండ్రు] వేఁటకాఁడురు = వేఁటకాండ్రు - [వేఁటకాండ్రు] అల్లురు. మల్లురు. [మల్లులు] పగతురు. ఆండురు = ఆండ్రు. కోడండురు = కోడండ్రు. మీారు = మీారలు. పాలురు - నృపాలురు. ఇరువురు = ఇరుగురు - మూవురు = మూగురు. తారు - [తాము]. తెలుఁగున మిక్కిలి తఱచగు 'లు' ప్రత్యయము :- ఉదా : రాములు - హరులు - గురువులు-గురులు సీతలు. వనంబులు=వనమ్ములు-వనములు. కొలఁకులు - ధేనువులు - వధువులు-తరువులు - తరులు. నదులు గిరులు - మొ. సర్వనామ మహద్బహుత్వమును 'ము' ప్రత్యయము: తాము [తారు]. మేము=ఏము=నేము. మనము. వకారము:— అవి ఇవి. ఏవి. ఆకారము :— అందఱు-ఇందఱు-ఎందఱు కొందఱు చూపఱు-పగఱు.

ప్రథమైకవచన సదృశ రూపముపైని ద్వితీయా ద్యేకవచన ప్రత్యయములును బ్రథమా బహువచన సదృశ రూపముపైని ద్వితీయాది బహువచన ప్రత్యయములు దమిళ మలయాళములలో నిల్చును. ఇట్లు ద్వితీయాది విభక్తి ప్రత్యయములు నిల్చుటకు ముందు విభక్తి పూర్వాగమములు నిల్చుట తెలుచు. కర్ణాటాంధ్ర వైయాకరణులు సంస్కృత వ్యాకరణ పద్ధత్యనుసారులుగానఁ బ్రాతిపదికముపైన విభక్తులు నిల్చునట్లు ప్రక్రియ నడుపుదురు. ౨౪. (ద్రా-పరి ౧౨ I మొ. ౧౨ IX వ విష).

౧ విన. విభక్తిపై విభక్తి నిల్చు ననుట సరికాదు గాన ప్రథమా విభక్తి సదృశరూపముపై నని చెప్పఁబడెను. తమిళ: - 'కూఱియముఖై యిన్...' [తొల్కా ౫౫౩ సూ]. తమిళమునఁ బ్రథమారూపముపై నేమార్పును గలుగకయే ద్వితీయాదీతర విభక్తులు నిల్చును. 'పై

యరుమ్' (తొల్కా. ౧౩౩ సూ). = నామముపై (ప్రథమావిభక్తి రూపముపై) 'ఒడు' ప్రత్యయేతర విభక్తి ప్రత్యయములు నిల్చును. అపుడు విశేష విధిలేనిచో వానినడుమ సాధారణముగ నేదోయొక విభక్తి పూర్వాగమము (చాఙ్ = (చేరు). చారియై = (ఆగమము) నిల్చును 'ఒడు' ప్రత్యయ పరకత్వమునఁ గొన్నిమొదల విభక్తి పూర్వాగమము నిలువకపోవచ్చును. 'అట్టు(ట్టు) వఱి...' (తొల్కా- ౧౧౯ సూ.) తమిళ ప్రథమా విభక్తిపైని విభక్తి పూర్వాగమములు నిలుచును. 'అవ్వై తామ్...' (తొల్కా- ౧౨౦ సూ). అట్టి విభక్తి పూర్వాగమము లిక్రిందివానిలోనివై యుండును. 'ఇన్-అన్-ఆన్-అత్తు-అమ్-ఒన్-అక్కు-ఇక్కు-వట్టు-(ట్టు) అట్టు(ట్టు)=(అన్ +తు)' అనునవి విభక్తి పూర్వాగమములు (ఇందు 'వట్టు'=(ట్టు) అనునది 'అట్టు(ట్టు)' అను రూపముతో నిర్దేశ సర్వనామాంతమహద్బహువచనముపై నిల్చును. ఉదా:- అవై + వట్టు=అట్టు + ఐ = అవైయట్టై (ట్టై) = (వాటిని). అవ్+అట్టై=(ట్టై) అవట్టై=(ట్టై)=(వాటిని). విభక్తి పూర్వాగమము లెల్ల 'అదు-అవు; ఇదు-ఇవు' అను సర్వనామముల రూపాంతరములె యనవచ్చును. 'మన్నుమ్ చిన్నుమ్...' (తొల్కా. ౩౩౪ సూ.) అను సూత్రమున 'ఆన్'=(అక్కడ), 'ఈన్' = (ఇక్కడ) అని చెప్పఁబడుట చేత నవి ప్రాచీన ద్రావిడ శబ్దములనుట నిశ్చయము. వీనినుండి ('ఆన్) = 'అన్ = అమ్; (ఈన్) 'ఇన్-ఇమ్' అనునవి యవతరించె ననవచ్చును. 'అ-ఇ' అనునవియు 'ఆ' = (అ) ఈ = (ఇ)' అనువాని రూపాంతరములె. ఇవెల్ల సంబంధమును బోధించును గాన వీని రూపములుగల విభక్తి పూర్వాగమములు ప్రకృతి ప్రత్యయ సంబంధమును దెల్పునవగుచున్నవి. తొల్కాప్పియమున నేయే విభక్తి పూర్వాగమము లెప్పుడెప్పుడు వచ్చునో, (తొల్కా. ౧౭౪ సూ. మొ. ౨౦౩ సూ. వ.) వాని సంధికార్యము లెట్టివో? (తొల్కా. ౧౨౧ సూ. మొ.

(ద్రా-ప్రా. ౨౪ సూ ౨-౩ వివ) కర్ణాటాంధ్ర విభక్తి పూర్వాగమములు ౧౩౮ సూ. వ.) వివరింపఁబడెను. తమిళమున నీవిభక్తి పూర్వాగమములు నిల్చుట మిక్కిలి తఱచు.

౨ వివ :— కన్నడమున 'ఇన్' అను విభక్తి పూర్వాగమము తృతీయాది విభక్తుల స్వాద్యేక వచన పరకత్వమున నె 'ఉ' కారాంత శబ్దములకు మాత్రము బహుళముగ నిలుచును. 'అ' కారాంతాఽమహచ్ఛబ్దములకుఁ దృతీయాద్యేకవచన పరకత్వమున 'అదు' అను విభక్తి పూర్వాగమము నిల్చును. దీనిని గన్నడ వైయాకరణులు 'ద' అను నాగమముగఁ జెప్పుదురు. (ప్రక్రియ భేదంచినను సిద్ధరూపము భేదింపదు) మఱియుఁ గన్నడమున నిర్దేశక సర్వనామముల యమహచ్ఛబ్దముల కేకత్వ బహుత్వములయందు 'అట్' అను విభక్తి పూర్వాగమము నిల్చును. ఇది తమిళమందలి (అదు+అన్+ఐ' = అదనై) 'అన్' అనెడి విభక్తి పూర్వాగమమును సంబంధించిన దనవచ్చును.

3 వివ :— తెలుఁగు :- తెలుఁగున 'అదు-ఇదు' అను సర్వనామములకు మూలములనఁదగు 'అ-ఇ' అను శబ్దముల విభక్తి పూర్వాగమములగును. తెలుఁగున మహత్ప్రథమైక వచనము 'రామన్ + తు = రామన్తు= రామండు= రాముండు — రాముఁడు' 'అ+అన్ = తు= అవన్తు - (వ్యత్యయవికృతిచే) = వాన్తు = వాండు = వాఁడు' 'ఇ+అన్ + తు = ఇవన్తు (వ్యత్యయవికృతిచే) వీన్తు = వీండు = వీఁడు' అనురీతి నేర్పడును. కాన నితరవిభక్తులు పరమగునపుడట్టి 'తు' ప్రత్యయ జన్యమగు 'డుజ్' ప్రత్యయము లోపించును. అట్లు లోపించుటచేత 'రామన్-వాన్-వీన్' మున్నగునవి నిల్చును. వానిపైని ద్వితీయాది విభక్తులు నిల్చునపు డేకత్వమున 'ఇ' శబ్దమును బహుత్వమున 'అ' శబ్దమును విభక్తి పూర్వాగమములుగ నిల్చును. కాఁగా నేకత్వమున 'రామునిన్ - రామునిచేతన్ - రామునికొఱకున్ - వానిన్ - వానిచేతన్ - వీనిన్ -వీనిచేతన్' మున్నగు రూపములును బహుత్వమున, రాములన్-రాములచేతన్-రాములకొఱకున్ - వనములన్ -వనములచేతన్-వనములకొఱకున్, స్త్రీలన్-స్త్రీలచేతన్-స్త్రీలకొఱకున్, (నిర్దేశక సర్వనామ

మహద్ బహువచన రూపముల విషయ మీక్రింద వ్రాయఁబడును) మున్నగు రూపములును నేర్పడును. నిర్దేశకమహత్ సర్వనామైక వచనములందును బహువచనములందును 'ఇ' శబ్దమే విభక్తి పూర్వాగమ మగును. ఉదా:- వారిన్ - వారిచేతన్ - వారికొఱకున్, వీరిన్ - వీరిచేతన్ - వీరికొఱకున్. మొ. నిర్దేశక సర్వనామముల యమహత్తులం దేకవచనమున 'అదు + అన్ = దాన్ - ఇదు + అన్ = దీన్' అని వ్యత్యయ వికృతిచే నేర్పడును. ఇట్లే బహుత్వమునందును 'అవి + అన్ = వాన్ - ఇవి + అన్ = వీన్' అని రూపము లేర్పడును. (ఈ 'అన్' అనునది తమిళము నందలి యమహదేక వచనమున వచ్చు విభక్తి పూర్వాగమ సంబంధి. ఇదే కన్నడమునం దేకత్వ బహుత్వములలో 'అత్' అని వచ్చుచున్నది.) వీనిపై నమహత్త్వమున నేకత్వ బహుత్వములలో 'ఇ' శబ్దమే మహత్త్వమందువలెనె నిల్చును. కాఁగా-(ఏ) దానిచేతన్-(బ) వానిచేతన్ (ఏ) దీనిచేతన్-(బ) వీనిచేతన్-మున్నగు రూపములు సిద్ధించును. 'అది-ఇది' అనునవి 'ఆ స్త్రీ-ఈ స్త్రీ' అను మహత్త్వర్థములను సైతము దెల్గున బోధించును గాన 'దానిని' మున్నగునవి మహత్త్వర్థకములు నగును.

తెలుగున 'రమ' మున్నగు స్త్రీ లింగాదులపైని విభక్తి పూర్వాగమమె నిల్వదు. అవు డాశబ్దములు షష్ఠీరూపమున నుండును గానను షష్ఠియే యచట ప్రకృతి ప్రత్యయముల సంబంధమును విభక్తి పూర్వాగమమువలెఁ దెల్పును. ఉదా:- రమన్-రమచేతన్, హరిన్-హరిచేతన్, గురున్-గురుచేతన్-గురువున్-గురువుచేతన్.

౪ వివ:— తమిళ విభక్తులు:- నామమే ప్రథమైక వచనము, బహుత్వమున రేఫము నిల్చును. ఉదా:- రామన్ (ఏ). రామర్ (బ) ఐ=ద్వితీయావిభక్తి. 'ఒడు' అనియు 'ఆన్' అనియుఁ దృతీయావిభక్తి. కు-చతుర్థీవిభక్తి. ఇన్-పంచమీవిభక్తి. అదు-షష్ఠీవిభక్తి. కణ్-సప్తమీవిభక్తి. (తొల్కా- ౫౪౭. సూ.) 'విళి'=సంబోధన ప్రథమా విభక్తి. మలయాళ విభక్తులు చాలవరకు తమిళ విభక్తులవలెనె

యుండును. పేర్ - నామమే ప్రథమావిభక్తి. 'ఎ' - ద్వితీయావిభక్తి. 'ఓడ్' తృతీయా విభక్తి. 'కు' చతుర్థీ విభక్తి. 'సిన్టు' పంచమీవిభక్తి 'ఉడ'-షష్ఠీవిభక్తి. 'ఇల్'-సప్తమీవిభక్తి. విళి =(సంబోధనప్రథమా విభక్తి.) 'ఇత్యష్టకమ్.' (లీలా-౨ శిల్పము ౧౧ సూ.)

ప్రాచీన కర్ణాటక విభక్తులు:- 'తాస్తు మమింకె అవదాళ్' (కర్ణా-భూ. 3౯ సూ.) ప్రథమ-'మ్.' ద్వితీయ-'అమ్.' తృతీయ 'ఇమ్' చతుర్థి 'కె.' పంచమి-'అత్ +(తణం=ప్రదేశము) షష్ఠి అద్' సప్తమి-'ఒళ్-అల్లి' 'ఆమన్త్రణే ప్రథమైకవచనస్య లోపః (కర్ణా-భూ-౭౦సూ.)

హాంసగన్నడ విభక్తులు:- ప్రథమ 'ఉ.' సంబోధన ప్రథమ 'ఎ.' ద్వితీయ 'అన్ను. తృతీయ 'ఇంద.' చతుర్థి 'ఇగె.' పంచమి 'దెస యిండ. షష్టి 'అ.' సప్తమి-'అల్లి.'

తెల్గు విభక్తులు. 'శ్లో' 'డు - ము - వు - ల - వః ప్రథమాస్స్యాః। తుగ్నార్చి ల-ను నయో - వేద్ద్వితీయా తు। తో-చే-(చ) తోడ-చేత-తృ। తీయాయాః-కొఱకు-కయి చతుర్థ్యాః స్మృః॥ పట్టి - వలన - కంటే (ఇతి)। పఞ్చమ్యర్థ లోపల-కి-క-యుక్తా న్స్యా। అందు-నందు-నా స్తు' సప్త। మ్యోయీ త్యామన్త్రణం చ వికృతౌ స్యాత్' (ఆం - చిం) (వ్యా.సం. ౧౦౯ - ౧౨3. వివ) ఈ ప్రత్యయములె కాక మఱికొన్ని విభక్త్యర్థాభిధాయ కావ్యయములును దెలుఁగునఁగలవు ద్వితీయ గుఱిచి. గుఱించి-తృతీయ-'చేసి మెయిన్ మయిఁ-మైన్-నన్' చతుర్థి 'కై-పొంటెన్' పంచమి - 'వల్లన్ - కన్నన్' (సంస్కృతమున 'ఎ' కార హ్రస్వము లేమింజేసి 'కంటే' అనిచెప్పఁబడెను. గాని 'కంటె' అనునదె పంచమీ ప్రత్యయము.) సప్తమి-'లో' మొదలయినవి.

౫ వివ :— ఈ ద్రావిడ నామవిభక్తులకు రూపములందును నర్థములందును మిక్కిలి సంబంధముగలదు. సంస్కృత విభక్తులవలె నివి యజ్ఞేయ చరిత్రకములు కావు.

(ద్రా-భా. ౨౪ పూ. ౮౫) అరవ మలయాళ విభక్తుల భిన్నములు.

I మలయాళము తమిళపుత్త్రియే యగుటచేత తమిళ మల యాళములు రెండుభాషల విభక్తులును జాలవఱకు నభిన్నములె యన నగును. తమిళమందువలెనె మలయాళమందును ప్రాతిపదిక సవర్ణ రూపమె 'ప్రథమైక వచనమై' యుండును. మహత్ప్రథమైక వచన ములు 'నాంతములు'. మహతీ ప్రథమైక వచనములు 'ళాంతములు'. రెండు భాషలందును మన్మహతీ ప్రథమా బహువచనములు రేఫాంతములె. అమహత్ప్రథమా బహువచనాంతములు కొన్ని 'కళ్' ప్రత్యయాంతములు. తమిళ ద్వితీయయగు 'ఐ' ప్రత్యయ పరి ణామమె 'ఎ' అను మలయాళ ద్వితీయా ప్రత్యయము. తమిళ తృతీయ యగు 'ఒడు' ప్రత్యయమును మలయాళ తృతీయయగు 'ఓడు' ప్రత్య యమును బరస్పర సంబంధులు. చతుర్థి యీరెండు భాషలందే కాక పెక్కు భాషలలో కకార=గకారములలో నున్నది. పంచమీ షష్ఠీ సప్తములు తమిళ మలయాళములలో విభిన్న శబ్దములెయైనను వాసి బలమైన సంబంధము గలదు. మలయాళ పంచమి 'నిన్ఱు' ప్రత్యయ మైనను దాని యుదాహృతి లీలాతిలకము ౨ శిల్పము ౧౧ సూత్రమున 'మరత్తిల్' అని యుదాహరింపఁబడెను. ఇందు 'మరమ్' (చెట్టు) అనునది నామము. 'అత్తు' అనునది విభక్తి పూర్వాగమము (మకా రాంతముల కిట్లు రెండుభాషలందును 'అత్తు'అను విభక్తి పూర్వాగమము నిల్చును) 'ఇల్' అనునది మలయాళ సప్తమీ ప్రత్యయము. దీనితో 'నిన్ఱు' — (నిల్చి = ఉండి) అను శబ్దమన్వయించి పంచమ్యర్థమును బోధించును. ఇది తెలుఁగులోని 'ఆందుండి' అనుదానితో సరిపడి యుండును. మలయాళమందలి 'ఉడె' ప్రత్యయము తమిళమందలి 'ఉడైమై'=(కలిమి) అను శబ్దమును సంబంధించియున్నది. ఇది స్వామి త్వమును బోధించును. మలయాళ సప్తమి 'ఇల్' ప్రత్యయము గృహా ర్థకము. తమిళ సప్తమీ ప్రత్యయమగు 'కణ్' స్థలవాచకము. తమిళమున 'పుఱమ్' (బహిః ప్రదేశము) 'అకమ్=ఉళ్' (లోపలి

ప్రదేశము) అనునవియును సప్తమ్యర్థకములెయని తొల్కాప్పియమునఁ (౪౬౬ సూ.) జెప్పఁబడెను.

II పఱగన్నడ సప్తమీప్రత్యయమగు 'ఒళ్' ప్రత్యయమును దెనుఁగు సప్తమ్యర్థకమగు 'లో' శబ్దమును స్థలవాచకములె.

తమిళ షష్ఠీప్రత్యయమగు 'అదు' అనునదియుఁ 'బఱగన్నడ షష్ఠి 'అద్' ప్రత్యయమును దెలుఁగులోని యొక్కార్థకములగు 'ది' (ఏకవచనము) 'వి' (బహువచనము) ప్రత్యయములును 'అది' 'అవి' శబ్దసంబంధులయి స్వస్వామిభావాది సంబంధమును దెల్పును.

'మన్నుష్-చిన్నుష్ ..' (తొల్కా- ౩౩౪ సూ.) అను సూత్రమునఁ జేర్కొనఁబడిన 'ఆన్' (ఇక్కడ) అను శబ్దము మూలముపదగు తమిళ తృతీయా ప్రత్యయములగు 'ఆల్ = ఆన్' అనునవియుఁ దెల్గులోని రూపవిభక్తికముల తృతీయా సప్తమ్యేకవచనములందుఁ దెలుఁగున నిల్చెడి 'నన్' ప్రత్యయమును దెలుఁగులోని 'అందు' (అన్ + తు) ప్రత్యయమును బరస్పరసంబంధము గల్గియున్నవి. 'అందుల-అంపలి' అను తెల్గుశబ్దముల సంబంధియె కన్నడమ దలి 'అల్లి' ప్రత్యయమగును.

పయి తొల్కాప్పియ సూత్రమునఁ జేర్కొనఁబడిన 'ఈన్' శబ్దపు సంబంధులే తమిళ పంచమియగు 'ఇన్' ప్రత్యయమును గన్నడ తృతీయా ప్రత్యయమగు 'ఇమ్' ప్రత్యయమును ననఁదగును. 'ఇందం-ఇందె' అను కన్నడ ప్రత్యయములును వీనిసంబంధులె (చూ- ద్రా పరి. ౪౬౦ పుట.) ఈ 'ఇమ్' ప్రత్యయమునకుఁ గన్నడమున సహాదావ నిర్ధారణాద్యర్థములు గలవు. అట్లె తమిళ 'ఇన్' ప్రత్యయమునకు నట్టి యర్థములు గలవు.
ఉదా:- కన్నడ- 'కెఱెయిం బర్దుకిదం = (చెఱలోనుండి బ్రదికెను.) మనెయిం పోరమట్టం = (గృహమునుండి పోయెను.) ఒరయిందె ఉర్చిదం=(ఓరలోనుండి (కత్తిని) ఆకర్షించెను.) (కర్ణా-భూ. ౮౮ సూ.)
మనదిం బేగం = (మనసుకంటెను వేగముగ) (కర్ణా-భూ - ౪౧ సూ.)

(ద్రా-సా. ౨౮ సూ. ౩ విభ.) కన్నడ విభక్తుల సంబంధము

కన్నడపంచమి 'అత్తణిం' అనుదానికి 'అత్తణ + ఇమ్' అని ఛేదము. 'అత్తణ' అనఁగా నాప్రదేశము. కాఁగా నదియు 'ఇం' ప్రత్యయాంతమె యనఁదగును. హొసగన్నడమందలి 'దెసయింద'అను పంచమీ ప్రత్యయమును 'ఇం' ప్రత్యయ ఘటితమె 'దెస=దిశ. దెస = ఇంద= దెసయింద'అని యర్థము నెన్నునది. ఉదా :- హిమవదత్తణిం గంగె బన్దుదు=(హిమవంతము నందుండి గంగవచ్చును).

కన్నడమందలి 'అమ్' ప్రత్యయమును దెలుగునందలి 'న్ - ను - ని, అను ద్వితీయా ప్రత్యయములును సంస్కృతములోని 'అమ్' అను ద్వితీయైకవచన ప్రత్యయమును సంబంధించినవె. (సూ-ద్రా-పరి. ౧౫౭ పుట. ౮౩ III విభ).

తమిళ తృతీయయగు 'ఒడు' ప్రత్యయమునకు సహార్థ కరణార్థములు రెండును గలవు. ఉదా :- వాణిగత్తొడు ఆయినాన్ =(వాణిజ్యముచేత వృద్ధినందెను). ఇట్లిది హేత్వర్థకముగానఁ బంచమ్యర్థకమగు 'ఇన్, ప్రత్యయమును నీయర్థమున నగును. ఉదా :- వాణిగత్తిన్ ఆయినాన్ =(వాణిజ్యమువలన వృద్ధినందెను). (తొల్కా. ౫౫౭ సూ. ౫౭౬ సూ). ఒడు ప్రత్యయ సహార్థమునకు. ఉదా :- చా (సా)త్తనోడు రామన్ వన్దాన్ =(చాత్తనను వానితో రాముఁడు వచ్చెను) (తొల్కా. ౫౫౭ సూ). కన్నడమున 'ఒడనె' అనునది సహార్థకము. ఉదా :- మగనొడనెబందం తందె =(కొడుకుతోడన తండ్రివచ్చెను).

తమిళమునందలి 'ఇన్' ప్రత్యయమునకు హేతు నిర్ధారణార్థములు రెండును గలవు. ఉదా :- వాణిగత్తిన్ ఆయినాన్ =(వాణిజ్యమువల్ల వృద్ధినందెను). ఇది హేత్వర్థము. ఇది పైని జూపఁబడెను. కాక్కైయిఱ్ కరిదు కళంపళమ్ =(కాకికన్నను కళమనెడి ఫలము నలుపు). ఇది నిర్ధారణార్థము (తొల్కా. ౫౬౨ సూ). తమిళమందలి 'ఆల్ = ఆన్, ప్రత్యయములును హేత్వర్థముగలదు గాన నవి తృతీయగా నెన్నఁబడును. ఉదా :- నాయాల్ కడిక్కప్పట్టాన్ = (కుక్కచేతఁ గఱవఁబడెను).

తేర్ తచ్చనాల్ చెయ్యప్పట్టసు=(రథము వడ్రంగిచేఁ జేయఁబడినది)
(తొల్కా. ౫౫౭ సూ)

III తెల్గునందలి 'డు' ప్రత్యయము, తమిళ కన్నడ మహా ప్రసిద్ధమైన వచక నకారము 'తు' ప్రత్యయముతోఁ గలియుటచేత సంభవించును ఉదా:- రామన్ + తు = రామన్తు = (రామంటు = రామంఢు) = రాముండు = రాముఁడు. తెలుఁగు 'ము' ప్రత్యయమును గన్నడమందలి 'మ్' ప్రత్యయమును నభిన్నములు. 'మ్' ప్రత్యయము తమిళమందును గొన్నియెడల వచ్చును. ఉదా - తమి-తోట్టమ్ = (తోఁట) నిలమ్ = (నేల) మరమ్ = (మ్రాను) ఆయిరమ్ = (సహస్రము) కళమ్ = (కొలను) (చూ-౨ సూ ౨ వివ) (ద్రా-పరి ౩౭౩-౪౦౯-౬౭౭ పుటలు) 'వు' అను తెల్గు ప్రథమా ప్రత్యయము 'ఉ' కారాంత తత్సమ శబ్దములకుఁ బరమందా 'ఉ' కాగము మూలము నను యేర్పడును. తెలుఁగునందలి బహువచన 'రు-ర'లును 'లు-ల' లును బరస్పర సంబంధము గలవి ఇవి సంస్కృత 'జస్ = ర్' అను ప్రత్యయమునుండి యేర్పడినవని తోఁచును

తెలుఁగునందలి 'కంటెన్-కన్నన్' అనునవి యేకవిధములె. ఉదా — నాకున్ + అంటివి = అంటి + ఏనిన్ = ఏన్ = నాకంటెన్ = నాకంటెన్. నాకు + అన్నన్ = నాకన్నన్. నీకంటె నధికుఁడు = నీకన్న నధికుఁడు మొ

ఔపవిభక్తికములకు వచ్చు 'అన్' ప్రత్యయముతోఁ గూడినవె (చేతి + అన్ = చేతన్ - వలని + అన్ = వలనన్) 'చేతన్ = చేన్ - వలనన్ = వల్లన్' ప్రత్యయములు 'చేత = వలన' లొకదానిచో నొకటి వాడ వచ్చును. ఉదా:- విద్యచేత = విద్యచేఁ గీర్తిగలుగును - విద్యవలన = విద్యవల్లఁ గీర్తి గలుగును సప్తమ్యంతమగు నీ 'అన్' ప్రత్యయాంతము పంచమ్యంతమువలె నగపడును. ఉదా నాయం, దనురాగము = నావలన ననురాగము. ఇగటి 'వలనన్' అనునది యపాదానార్థకమగు

(ద్రా-పా. ౨౪ సూ. ౫-౬ వివ) ద్వితీయార్థ ప్రథమాదులు. తమిళ సిద్ధరూపములు.

పంచమీవిభక్తి యని భ్రమింపరాదు. హేత్వర్థక పంచమి యనియుఁ దలంపరాదు. ఇది యధికరణార్థకమగు సప్తమియె.

తెల్గున ద్వితీయార్థమునఁ బ్రథమయుఁ దృతీయా సప్తమ్యర్థము లందు ద్వితీయము వికల్పముగ 'ఉ' దంచేత రామహత్తుల కగును. ఉదా:- ద్వితీయార్థక ప్రథమ-ఇల్లు వేసెను = ఇంటిని వేసెను. నీరు త్రాగెను నీటిని ద్రాగెను. తృతీయార్థక ద్వితీయ-కత్తిని నఱకెను = కత్తిచే నఱకెను=కత్తితో నఱకెను సప్తమ్యర్థక ద్వితీయ-వనముల నుండెను = వనములం గూండెను ఉపంతముల కేకత్వమున 'వన్' వచ్చును. ఆయుదంతము లాపవిభక్తికము లయ్యెనని 'అన్' అనునది తృతీయా సప్తములలో వైకల్పికముగ నగును. ఉదా:- వనమున నుండెను=వనమందుండెను. ఖడ్గమున నఱకెను = ఖడ్గముతో నఱకెను. కొప:- త్రాటఁ గట్టెను-త్రాటితోఁ గట్టెను. త్రాట నుండెను = త్రాటియందుండెను, మొ.

౬ వివ:— ద్రావిడభాషలందలి రూపసాధన ప్రక్రియ చూపుటయు విద్యార్థులు గ్రహించుటయుఁ గష్టముగ నుండును. కాన నిట వాని సిద్ధరూపములను జూపెదను. అందు ముందుగ దమిళనామ విభక్త్యంత సిద్ధరూపములు చూపఁబడుచున్నవి.

యా శబ్దము=అస్మదర్థకము

	ఏ	బ
ప్రథ	యాన్	యామ్
ద్వితీ	ఎన్నై	ఎమ్మై
తృతీ	ఎన్నొడు	ఎమ్మొడు
చతు	ఎనక్కు	ఎమక్కు
పంచ	ఎన్నిన్	ఎమ్మిన్
షష్ఠి	ఎనదు	ఎమదు
సప్త	ఎన్ కణ్	ఎమ్ కణ్

నీ శబ్దము=యుష్మదర్థకము.

	ఏ	బ
ప్రథ	నీ	నీయర్
ద్వితీ	నిన్నై	నుమ్మై
తృతీ	నిన్నొడు	నుమ్మొడ
చతు	నినక్కు	నుమక్కు
పంచ	నిన్నిన్	నుమ్మిన్
షష్ఠి	నినదు	నుమదు
సప్త	నిన్ కణ్	నుమ్ కణ్

(ద్రా-పా. ౩౪ సూ. ౬ వివ.) తమిళ సిద్ధరూపములు. తా. అ. శబ్దములు.

తక్కిన భాషలందువలెనె ద్రావిడభాషలందును 'అస్మ ద్యుష్మ దాత్మార్థకములు మూడులింగములందును నొక్కరీతిగనే యుండును. తమిళమున నస్మదర్థకము 'నాన్' శబ్దము నవ్యము. కన్నడ సంపర్కమున వచ్చియుండును. 'నామ్' మున్నగు బహువచన రూపములుభయార్థకములని తొల్కాప్పియమందె చెప్పబడెను. నామ్= (మనము) నమ్మై – (మనను). నమ్మొడు = (మనతోన్) నమక్కు (మనకై). నమ్మిన్ = (మనవల్ల). నమదు = (మనయొక్క) నమ్ కణ్ = (మనయందు).

—♦ తాశబ్ద మాత్మార్థకము ♦—

	ఏ	బ
ప్రథ	తాన్	తామ్
ద్వితీ	తన్నై	తమ్మై
తృతీ	తన్నొడు	తమ్మొప
చతు	తనక్కు	తమక్కు
పంచ	తన్నిన్	తమ్మిన్
షష్ఠి	తనదు	తమదు
సప్త	తన్కణ్	తమ్కణ్

తద్ శబ్దము

(ద్రావిడభాషలందు 'అ' శబ్దము దూరవాచి).

మహద్వాచకము (వాఁడు)		మహతీవాచకము (ఆమె)	
ఏ	బ	ఏ	బ
ప్రథ-అవన్	-అవర్	ప్రథ-అవళ్	-అవర్
ద్వితీ-అవనై	-అవరై	ద్వితీ-అవళై	-అవరై
తృతీ-అవనొడు	-అవరొడు	తృతీ-అవళొడు	-అవరొడు
చతు-అవనుక్కు	-అవరుక్కు	చతు-అవళుక్కు	-అవరుక్కు
పంచ-అవనిన్	-అవరిన్	పంచ-అవళిన్	-అవరిన్
షష్ఠి-అవనదు	-అవరదు	షష్ఠి-అవళదు	-అవరదు
సప్త-అవన్ కణ్	-అవర్కణ్	సప్త-అవళ్ కణ్	-అవర్కణ్

(ద్రా.పా. ౨౪ సూ. ౬ వివ.) అటువ సిద్ధరూపములు. "అ" "యావన్" శబ్దములు

'ఉ' శబ్దము తమిళ కర్ణాటములలోఁ గలదు. (తెల్గున లేదు.) తమిళమున 'అ-ఇ-ఉ' అను నిర్దేశక సర్వనామములకుఁ 'చుట్టు' అని పేరు. 'ఉ' శబ్దము దూరసమీప మధ్యవర్తి. 'అ' శబ్దమువలెనె 'ఇ-ఉ' శబ్దముల రూపముల సాధింపవలెను. నిర్దేశవాచులపై నిల్చు 'అ' శబ్దము తద్వత్త్వావాచి. అ+అన్ = అవన్. ఇ+అన్ = ఇవన్. ఉ+అన్ = ఉవన్. ఇవన్-ఇవళ్ మొ. నకారము పరుమ పరకత్వమున ఱ కార మగును.

అమహద్వాచకము (అది)

	ఏ	బ
ప్రథ.	అతు = అః తు (తు = దు)	అవై = అవ్
ద్వితీ.	అతనై = (అవనై)	అవైయట్టై = అవట్టై (ట్ట = ట్ట).
తృతీ.	అతనొదు = అదవా	అవైయట్టొడు = అవట్టొడు.
చతు.	అతఱ్కు = (అవఱ్కు)	అవైయట్టుకు = అవట్టుకు.
పంచ.	అత ఏన్ = (అవఏన్)	అవైయట్టిన్ = అవట్టిన్.
షష్ఠి.	అతెపదు = (అదపదు)	అవైయట్టదు = అవట్టదు.
సప్త.	అపక్కణ్ = (అవక్కణ్)	అవైయట్టుక్కణ్ = అవట్టుక్కణ్.

వీనికి ('అ-ఇ-ఉ' శబ్దములకు) ద్వితీయైకవచనము మున్నగు నేక వచనములు పరమగునపుడు 'అన్' అను నాగమము (సారియై)వచ్చును. అపుడు (ః) ఆయ్తము లోపించును. బహుత్వమున 'అట్టు' (ట్టు) అను విభక్తి పూర్వాగమము వచ్చును. వీని యేకత్వమున వచ్చు 'అన్' అను దానిలోని వకారము పరుమపరకత్వమున 'ఱ'కారమగును.

తమిళమున యచ్ఛబ్దార్థకము లేనేలేదని డా. కాల్డువెల్లుగారు వారి యనుయాయులు చెప్పిరి. కాని, తొల్కాప్పియమందె యచ్ఛబ్దార్థక శబ్దము గలదు. (చూ-ద్రా. సా. సంధి ౧౧ సూ. ౨ వివ. ౬౪ పుట.) (ద్రా-పరి. ౭౪౯ పుట.) కానఁ దమిళమునందలి 'యావన్' శబ్దము యత్కిమర్థక మనఁదగును.

(ద్వి-పా. ౨౪ సూ. ౬ వివ.) అజన్త సిద్ధరూపములు "యావన్" శబ్దము. సంఖ్యావాచకములు.

మహద్వాచకము.			మహతీవాచి			అమహద్వాచి		
	ఏక	బహు		ఏ	బ		ఏ	బ
ప్రథ	యావన్	యావర్	ప్రథ	యావళ్	యావర్	ప్రథ	యాదు	యావై
ద్వితీ	యావనై	యావరై	ద్వితీ	యావళై	యావరై	ద్వితీ	యాదనై	యావట్రై (ట్టై)
తృతీ	యావనొడు	యావరొడు	తృతీ	యావళొడు	యావరొడు	తృతీ	యాదనొడు	యావట్రొ(ట్టొ)డు
చతు	యావనుక్కు	యావరుక్కు	చతు	యావళుక్కు	యావరుక్కు	చతు	యాదనుక్కు	యావట్రు(ట్టు)క్కు

సంఖ్యావాచకములకు 'అన్' అను ఆగమము (చారియై) వచ్చును. ప్రథ-(ఏకత్వవాచి):- ఒన్రు- ద్వి-ఒన్రనై. తృ-ఒన్రనొడు. చతు ఒన్రనుక్కు. పం-ఒన్రనిన్. ష-ఒన్రనదు. సప్త-ఒన్రన్కణ్. ద్విత్వవాచి:- ప్రథ-ఇరణ్డు-ద్వి-ఇరణ్డనై. తృ-ఇరణ్డనొడు. చ-ఇరణ్డనుక్కు. పం-ఇరణ్డనిన్. ష-ఇరణ్డనదు. సప్త ఇరణ్డన్కణ్. ఇట్లే ప్ర-ఏళ్ (ఏడు) ద్వి-ఏళనై. తృ-ఏళనొడు మొ. సంఖ్యావాచకముల తుది 'ఉ' కారము పోట్టిన. వీనికి(తొల్కా ౧౯౯ సూ. చెప్పిన 'అన్' సారియైవచ్చును. ౧౯౬ సూ. చెప్పిన 'ఇన్' విభక్తి పూర్వాగమము రాదు.

(ద్రా-సా ౨౮ సూ. ఓ-వివ.) మఱికొన్ని శబ్దముల విభక్తి సిద్ధరూపములు.

సంఖ్యావాచకేతరములగు పొట్టి 'ఉ' కారాంతములకును 'అ-ఆ ఉ-ఊ-ఏ-ఔ' అను నక్షరములు తుదిని గలవానికిని 'ఇన్' అనునది విభక్తి పూర్వాగమమై నిల్చును ఉదా —

పొట్టి 'ఉ'కారాంతములు	'అ-ఆ' మొదలగునవి తుదనిగల శబ్దములు.	
ప్రథ పరకు (అరుక)	ప్రథ విళ-(వెలగ)	పలా-(పనస)
ద్వి పరకినై	ద్వి విళవినై	పలావినై
తృ పరకినొడు	తృ విళవినొడు	పలావినొడు
	సప్త విళవత్తుక్కణ	పలావత్తుకణ్

'ఓ'కారాంతములకు 'ఒన్' అను నాగమము వచ్చును ప్రథ- కో ఒన్ (కో=రాజు). ద్వితీ కో ఒనై. తృతీ-కో ఒనొడు. మొ.

'మ'కారాంత వృక్షవాచకముల కిట్లు - ప్రథమ మరమ్ -ద్వితీ- మరత్తై-తృతీ-మరత్తొడు చతు-మరత్తుక్కు మొ

ద్విత్వమువచ్చెడి 'టు-ఱు' వర్ణాంతముల కేయాగమమును(నారిమై) రాదు 'టు' వర్ణాంతములకు - ప్రథ యాడు(నడు) ద్వితీ (యాట్టై=ట్టై) తృతీ-యాట్టొ(ట్టొ)డు మొ 'ఱు' వర్ణాంతములకు ప్రథ యాఱు= (యాడు) (మేకపిల్ల) ద్వితీ-యాఱ్ఱై తృతీ-యాఱ్ఱొడు. మొ

దిగ్వాచకములకును నేవిభక్తి పూర్వాగమమును రాకుండుటయుఁ గలదు ప్రథ కిఴక్కు=(తూర్పు) ద్వితీ కిఴక్కై- మొ ప్రథ - మేఱ్కు =(పశ్చిమము) ద్వితీ మేఱ్కై మొ. ప్రథ తెఱ్కు=(దక్షిణము) ద్వితీ-తెఱ్కై మొ ప్రథ వడక్కు-(ఉత్తరము) ద్వితీ వడక్కై. మొ ఈ దిగ్వాచకములకు సప్తమీ విభక్తి పరకత్వమున నత్యలోపమగును. కిఴక్కణ్ = (కిఴక్కు + కణ్) = (తూర్పునకునందు) మేఱ్కణ్=(మేఱ్కు + కణ్) తెఱ్కణ్ = (తెఱ్కు + కణ్). వడక్కణ్-(వడక్కు+కణ్).

ఉఱవ సంబోధనము - సర్వనామములకు సంబోధన లేదు. సమీప సంబోధనమున నంత్య న కారలోపము గల్గుటయుఁ గలదు ఉదా -- రామ=రామన్ (రామఁడా) మఱి యేమార్పును గలుగదు.

37645

దూరసంబోధనమున నీక్రింది కొన్ని మార్పులుగల్గును. సంబోధ్యవాచకము తుది 'ఇ'కారము దీర్ఘమగును ఉదా :- నమ్బ్యా=(పూజారీ) 'ఐ'కారాంతముల 'ఐ'కారము 'ఆయ్' అగును. ఉదా · (నశ్లై) నఙ్గాయ్ (స్త్రీ శ్రేష్ఠనూ) ఓకారము తుదిని గలవానికిని మఱికొన్నిటికిని దుదిని 'ఏ' నిల్చును. ఉదా కోనే (రాజా). వేన్దే (రాజా). మగనే (కొడుకా) కరియురే (నల్లనివారలారా). హలంతములలో యగు 'అన్' అనునది 'ఈర్' అని యగును పార్ప్పీర్ -(విప్రులారా). శబ్దము తుదినున్న 'అన్ అనునది. ఆన్ అనియగును. చేర్పన్ (ప్రథమ). చేర్పాన్ (సంబోధనప్రథమ) (సముద్రతీరవాసీ) శబ్దము తుదినున్న 'అన్' అనునది 'ఆయ్' అనియగును. (కరియాన్) కరియాయ్ (నల్లనివాఁడా) శబ్దము తుదనున్న 'ల-ళ'లకు ముందుండెడి స్వరము దీర్ఘమగును. ఉదా :- కోనూళ్ రాజ్ఞీ) మొ.

౭ విభ. కర్ణాటకము:

	అస్మదర్థకము. ఏ	బ	అస్మదర్థక రూపాంతరము. ఏ	బ
ప్రథ	ఆ(న్)ం	ఆ(మ్)ం	నా (న్) ం	నా (మ్) ం
ద్వితీ	ఎన్న(మ్)ం-ఎమ్మ(మ్)ం		నన్న (మ్) ం	నమ్మ (మ్) ం
తృతీ	ఎన్ని(మ్)ం-ఎమ్మి(మ్)ం		నన్ని (మ్) ం	నమ్మి (మ్) ం
చతు	ఎనగ	ఎమగె	ననగె	నమగె
పంచ	ఎన్నత్తణి(మ్)ం-ఎమ్మత్తణి		నన్నత్తణి(మ్)ం	నమ్మత్తణి(మ్) ం
షష్ఠి	ఎన్న	ఎమ్మ (మ్)ం	నన్న	నమ్మ
సప్త	ఎన్నొళ్ / ఎన్నల్లి	ఎమ్మొళ్ / ఎమ్మల్లి	నన్నొళ్ / నన్నల్లి	నమ్మొళ్ / నమ్మల్లి

అస్మద్యుష్మ దాత్మార్థకములు మూఁడులింగములందును సమములు యని యీవలకె వ్రాయఁబడెను.

ఉభయార్థకమనఁగా 'మన'శబ్దార్థకము కర్ణాటమున లేదు. ఉభయార్థక కర్తృక సమాపక క్రియగలదు. 'నావ్' శబ్దము కర్ణాటమున నుభయార్థకము గాదు. అది 'ఆమ్' శబ్ద రూపాంతరము.

(ద్వి-పా. ౨౪ సూ ౭ వివ.) కర్ణాటక విభక్తి సిద్ధరూపములు.

	యుష్మదర్థకము. ఏ	బ	ఆత్మార్థకము. ఏ	బ	ప్రశ్నార్థకము ఏకవచన మాత్రము. ఏ	బ
ప్రథ	నీ (న్) ం	నీ(వ్)ం	తా (న్) ం	తా (వ్) ం	ఏ (న్) ం (ఏది)	లేదు
ద్వితీ	నిన్న (మ్) ం	నిమ్మ(మ్)ం	తన్న (మ్) ం	తమ్మ (మ్) ం	ఏన (మ్) ం (దేనిని)	,,
చతు	నిన్ని (మ్) ం	నిమ్మి(మ్)ం	తన్ని (మ్) ం	తమ్మి (మ్) ం	ఏతటి (మ్) ం (దేనిచేతను)	,,
తృతీ	నినగె	నిమగె	తనగె	తమగె	ఏతర్కె = (దేనికై)	,,
పంచ	నిన్నత్తణి(మ్)ం	నిమ్మిత్తణిం	తన్నత్తణి(మ్)ం	తమ్మత్తణి (మ్)ం	ఏతటిత్తణి (మ్) (దేనివల్ల)	,,
షష్ఠి	నిన్న	నిమ్మ	తన్న	తమ్మ	ఏతట = (దేనియొక్క)	,,
సప్త	నిన్నొళ్ } నిన్నల్లి }	నిమ్మొళ్ నిమ్మల్లి	తన్నొళ్ తన్నల్లి	తమ్మొళ్ తమ్మల్లి	ఏతఱొ(రొ)ళ్ ఏతఱ(ర)ల్లి (దేనియందు)	,,

—॥ యచ్ఛబ్దార్థకము ॥—

	(పుంలింగము) మహద్వాచకము ఏ	బ	స్త్రీ మహతీ వాచకము ఏ	బ	(నపుం) అమహద్వాచకము ఏ	బ
ప్రథ	అవ(మ్)ం	అర్	అవళ్	అర్	అవుదు	అవువు
ద్వితీ	అవన(మ్)ం	అర(మ్)ం	అవళ(మ్)ం	అర (మ్) ం	అవుద(మ్)ం	అవువ(మ్)ం
తృతీ	అవని(మ్)ం	అరి(మ్)ం	అవళి(మ్)ం	అరి (మ్) ం	అవుదటి(మ్)ం	అవుగటి(మ్)ం
చతు	అవంగె	అర్గె	అవళ్గె	అర్గె	అవుదర్కె	అవువర్కె
పంచ	అవనత్తణి(మ్)ం	అరత్తణిం	అవళత్తణి(మ్)ం	అరత్తణి(మ్)ం	అవుదత్తణి(మ్)ం	అవుటత్తణి (మ్)ం

(దా-పా. ౨౪ సూ. ౩ వివ.) కర్ణాటక సిద్ధరూపములు.

	ఏ	బ	ఏ	బ	ఏ	బ
షష్ఠి	ఆవన	ఆర	ఆవళ	ఆర	ఆవువఱ	ఆవువఱ
సప్త	ఆవనొళ్	ఆరొళ్	ఆవళొళ్	ఆరొళ్	ఆవువఱొళ్	ఆవువఱొళ్
	ఆవనల్లి	ఆరల్లి	ఆవళల్లి	ఆరల్లి	ఆవువఱల్లి	ఆవువఱల్లి

—౯ గచ్ఛద్బార్థకము ౯—

	(పుంలిఙ్గ) మహద్వాచకము		(స్త్రీ) మహతీ వాచకము		(నపుంసక) అమహదర్థకము	
ప్రథ	అవ(న్)ం	అవర్	అవళ్	అవర్	అదు	అవు
ద్వితీ	అవన(మ్)ం	అవర(మ్)ం	అవళ(మ్)ం	అవర(మ్)ం	అద(మ్)ం	అవ(మ్)ం
తృతీ	అవని(మ్)ం	అవరి(మ్)ం	అవళి(మ్)ం	అవరి(మ్)ం	అదఱి(మ్)ం	అవఱి(మ్)ం
చతు	అవ(న్)ంగె	అవర్గె	అవళ్గె	అవర్గె	అదర్కె	అవర్కె
పంచ	అవనత్తణి(మ్)ం	అవరత్తణి(మ్)ం	అవళత్తణి(మ్)ం	అవరత్తణి(మ్)ం	అదఱత్తణి(మ్)ం	అవఱత్తణి(మ్)ం
షష్ఠి	అవన	అవర	అవళ	అవర	అదఱ	అవఱ
సప్త	అవనొళ్	అవరొళ్	అవళొళ్	అవరొళ్	అదఱొళ్	అవఱొళ్
	అవనిల్లి	అవరల్లి	అవళల్లి	అవరల్లి	అదఱల్లి	అవఱల్లి

(ద్రా-సా. ౨౪ సూ. ౩ వివ.) కర్ణాటక సిద్ధరూపములు.

కర్ణాటకమున 'ఆ - ఈ - ఊ' అను దీర్ఘాంతములె గలవు. హ్రస్వాంతములు లేవు. అవి మహదాది రూపములలో హ్రస్వము లగును. కావునసె 'ఆతం=(అతఁడు) - ఈతం=(ఇతఁడు) ఊతం= (ఇతఁడు) ఆకె = (ఆమె) ఆకెయర్ = (ఆస్త్రీలు) ఈకె = (ఈస్త్రీ) ఈకెయర్ =(ఈస్త్రీలు)' మున్నగు దీర్ఘాంతరూపములు సిద్ధించుచున్నవి. 'ఆ' శబ్దపు మహదాది రూపములవలెనే 'ఈ-ఊ' శబ్దముల మహదాది రూపములను గ్రహించునది. ఉదా :- ఇవం=(వీఁడు). ఇవర్ =(వీరు) ఇవళ్ =(ఈమె). ఇవర్ =(ఈస్త్రీలు) ఇదు=(ఇది) ఇవు=(ఇవి) మొ. 'అదు-ఇదు-ఉదు' శబ్దముల (అమహద్వాచకములకు) కేకత్వ బహుత్వములందు 'అఱ్' అను విభక్తి పూర్వాగమము తృతీయాది విభక్త్యులందు వచ్చును. ఇది తమిళమందలి యేకవచనమున వచ్చు 'అన్' అను విభక్తి పూర్వాగమపు పరిణామమై యుండును. అకారముయొక్క యనునాసికమగు ('న') మూర్ధన్యపు ణ కారము తమిళసంధిలో 'ఱ' కారమగును. కన్నడ మర్యాదచొప్పున హలంతర సంయోగమున 'ఱ'కారము రేఫమై చతుర్థీ విభక్తిలో 'అదర్కె-అవర్కె' అను రూపము లందెను.

కర్ణాటకమున 'అ'కారాంతములగు నమహత్తుల కేకవచనమునఁ దృతీయాది విభక్తుల స్వాది ప్రత్యయము పరమగునపుడు 'అదు' శబ్దము విభక్తి పూర్వాగమముగ నిల్చును. దీనినె వైయాకరణులు 'ద' అను విభక్తి పూర్వాగమ మందురు. అకారాంతములపై నిల్చు 'అదు' శబ్దము 'ద'కారమె యగును గాన సిద్ధరూపములలో భేదము గల్గనేరదు.

(ద్రా-పా ౨౪ సూ. ౭ వివ.) కర్ణాటక విభక్తి సిద్ధరూపములు.

అకారాంత మహద్ వాచకము.

	ఏక	బ
ప్రథ	దేవం	దేవర్ = దేవర్కళ్
ద్వితీ	దేవనం	దేవరం = దేవర్కళం
తృతీ	దేవనిం	దేవరిం = దేవర్కళిం
చతు	దేవంగె	దేవరె = దేవర్కళ్గె
పంచ	దేవనత్తణిం	దేవరత్తణిం = దేవర్కళత్తణిం
షష్ఠి	దేవన	దేవర = దేవర్కళ
సప్త	దేవనొళ్	దేవరొళ్ = దేవర్కళొళ్
	దేవనల్లి	దేవరల్లి = దేవర్కళల్లి

ఆకారాంత మహతీ వాచి

ప్రథ	సీతె -	సీతెయర్ = సీతెయర్కళ్
ద్వితీ	సీతెయం -	సీతెయరం = సీతెయర్కళం
తృతీ	సీతెయిం -	సీతెయరిం = సీతెయర్కళిం
చతు	సీతెగె -	సీతెయర్గె = సీతెయర్కళ్గె

ఇకారాంత మహద్వాచకము.

ఏ	బ
హరి -	హరియర్ = హరియర్కళ్
హరియం -	హరియరం = హరియర్కళం
హరియిం -	హరియరిం = హరియర్కళిం మొ.

ఉకారాంత మహద్వాచకము

	ఏ	బ
ప్రథ	గురు -	గురువర్ = గురువర్కళ్
ద్వితీ	గురువం -	గురువరం = గురువర్కళం
తృతీ	గురువినిం -	గురువరిం = గురువర్కళిం
చతు	గురుగె -	గురువర్గె = గురువర్కళ్గె మొ.

అకారాంతామహద్వాచకము

నెల (ప్ర)	నెలంగళ్
నెలన (ద్వి) ం,-నెలమ (ప్ర) ం-	నెలంగళ (ద్వి) ం
నెలదె = నెలవి (ద్వి) ం	నెలంగళి (ద్వి) ం
నెలక్కె	నెలంగళ్గె

(వ్యా-సా, ౨౪ సూ. ౭ విశ) కర్ణాటక విభక్తి సిద్ధరూపములు.

	ఏ	బ	ఏ	బ
పంచ	సీతెయత్తణిం-సీతెయరత్తణిం = సీతెయర్కళత్తణిం		నెలదత్తణిం	నెలంగళత్తణిం
షష్ఠి	సీతెయ	-సీతెయర = సీతెయర్కళ	నెలద = నెలదా -	నెలంగళ = నెలంగళా
సప్త	సీతెయొళ్	సీతెయరొళ్ = సీతెయర్కళొళ్	నెలదొళ్	నెలంగళొళ్
	సీతెయల్లి	సీతెయరల్లి = సీతెయర్కళల్లి	నెలదల్లి	నెలంగళల్లి

	ణకారాంత శామహద్వాచకము		మకారాంత శామహద్వాచకము	
ప్రథ	కణ్	కణ్‌గళ్	మర (మ్) ం	మరంగళ్ = మరగళ్
ద్వితీ	కణ్ణ (మ్) ం = కణ్ణా	కణ్‌గళ (మ్) ం	మరమ (మ్) ం	మరంగళ (మ్) ం
తృతీ	కణ్ణి (మ్) ం	కణ్‌గళి (మ్) ం	మరవ (మ్) ం	మరగళ (మ్) ం
చతు	కణ్గె	కణ్‌గళ్గె	మరది (మ్) ం	మరంగళి (మ్) ం
పంచ	కణ్ణత్తణి (మ్) ం	కణ్ణళత్తణి (మ్) ం	మరదె	మరగళి (మ్) ం
షష్ఠి	కణ్ణ = కణ్ణా =	కణ్ణళ = కణ్ణళా		
సప్త	కణ్ణొళ్	కణ్ణళొళ్		
	కణ్ణల్లి	కణ్ణళల్లి		

కన్నడ సంఖ్యావాచకములు:— ప్రథ-ఎరడు = (రెండు) ద్వితీ-ఎరడం. తృతీ-ఎరడఱిం. చతు-ఎరడక్కె పంచ-ఎరడఱత్తణిం. షష్ఠి-ఎరడఱ. సప్త-ఎరడఱొళ్ = ఎరడఱల్లి. ఇట్లు-ఒందఱిం = (ఒకటిచేత) మూఱఱిం = (మూటిచేత) మొ. సంజ్ఞాప్రకరణము, 8 వివరణమున, ద్రావిడ సంఖ్యావాచకములు నిరూపింపబడెను.

ఈ 'అఱ్' అను నాగమము 'అదు-ఇదు' మొదలగు సర్వనామములకును నగును. వానిరూపము లీవలికి చూపబడెను. ఉదా:- అదఱిం = (దానిచే) అవఱిం = (వాటిచేత) ఇనియదఱిం = (మధురమైన

దానిచేత) ఇనియవటిం = (మధురమైన వాటిచేత) విశేషణములకు 'అది-అవి' అను శబ్దము లనుప్రయుక్తములగునని చెప్పఁబడును.

కన్నడ దిగ్వాచకములు :— దిగ్వాచకములకు 'అణ్' అనునది తృతీయాది విభక్తి పూర్వాగమమై నిల్చును. ఉదా :- మూడణిం= (తూర్పుచేత) మూడణ్గె=(తూర్పుకొఱకు). మూడణత్తణిం=(తూర్పు వలన) షష్ఠి-మూడణ = (తూర్పుయొక్క) సప్త-మూడల్ = మూడ = (తూర్పుదిక్కునందు). తెంకణిం=(దక్షిణదిక్కుచేత) సప్త తెంకల్ = తెంక = (దక్షిణ దిక్కునందు). పడువణిం = (పశ్చిమ దిక్కుచేత) పడువల్ = పడువ = (పశ్చిమపు దిక్కునందు). బడగణిం = (ఉత్తర దిక్కుచేత) బడగల్ = బడగ = (ఉత్తరదిక్కునందు). అ + తల్, అత్తల్ =(ఆదిక్కు) అత్తలిర్దం = అత్తిర్దం = (ఆదిక్కున నుండెను). ఇట్లె ఇత్తలిర్దం = ఇత్తిర్దం = (ఈదిక్కున నుండెను). (కర్ణా-వ్యా ౧౯౬ సూ.)

కర్ణాట సంబోధనము :— దిగ్వాచకములకు సంబోధనమె లేదు. ప్రథమా విభక్తి ప్రత్యయమె సంబోధనములకుఁ బ్రత్యయము. కావుననే దీనికి సంబోధన ప్రథమావిభక్తి యని పేరు. సంబోధన ప్రథమావిభక్తి సంబంధమైన యేకవచన బహువచన 'మ'కార ప్రత్యయములకు లోపము గల్గును. సంబోధనమున హ్రస్వములకు దీర్ఘము లగును. తెలుఁగు 'ఓ' శబ్దమువంటిదె కర్ణాటమున 'ఎలె' అను శబ్దము. ఏకత్వమున కర్ణాటమున 'ఎ'కారము బహుత్వమున 'ఇర' అనునదియు నిల్చును. ఉదా :- ఎలె దేవ - దేవ - దేవనె - దేవనే. ఎలె వధు - వధువె-వధువే. (బ) బుధరిర - బుధరిరా, దేవర్కళె - దేవర్కళే - దేవరె-దేవరే. పండితర్కళిర - పండితర్కళిరా. గంగెయా-గంగెయ. గురుగళ-గురుగళా. ఈ తుది నాలుగును యొక్క-షష్ఠులు. 'అ' అను యొక్క షష్ఠికి సంబోధనమున దీర్ఘము వైకల్పికముగ నగును.

౮ వివ :— ద్రావిడ దిగ్వాచకముల యర్థము. (ద్రా-పరి. ౮౨౯ పుట). తమిళమున దిక్కుల నిమ్నోన్నతములనుబట్టి దిగ్వాచకము

లేర్పడును. దక్షిణ హిందూస్థానమునఁ బడమటిభాగ మెత్తుగాను దూర్పుభాగము పల్లముగాను, నుండును. కాన 'మీఁదు'అను నర్థము గల 'మేల్' శబ్దము పశ్చిమ దిగ్వాచిగను. 'క్రింది' అను నర్థముగల 'కీల్' శబ్దము తూర్పుదిక్కునకు వాచకముగాను, నేర్పడెను ('ఇవి ప్రాచీనములు కావనియు, 'కుఅక్కు' అనునది తూర్పునకును, కుడక్కు' అనునది పశ్చిమమునకును వాచకములు' అనియు శ్రీ వేంకటరాజులు రెడ్డిగా రనిరి) మలయమారుతము వీచునదగుటచేఁ జల్లనిది గాన 'తెన్' శబ్దము దక్షిణమునకును. 'వేఁడి' అను నర్థముగల 'వడ' శబ్ద ముత్తరమునకును వాచకములుగ నేర్పడెను. పై రీతి నేర్పడిన దిగ్వాచకములు :- తమిళము - కిఴక్కు = (తూర్పు). మేఱ్కు = (పడమర). తెఱ్కు = (దక్షిణము) వడక్కు = (ఉత్తరము). తమిళమందలి విదిక్కుల పేరులు:- వడక్కిఴక్కు = (ఈశాన్యము). వడమేఱ్కు = (వాయవ్యము). తెన్కిఴక్కు = (ఆగ్నేయము). తెన్మేఱ్కు = (నైరృతి) కిఴక్కే మేఱ్కు = (ప్రాక్పశ్చిమములు). వడక్కే తెఱ్కు = (దక్షిణోత్తరములు). (తొల్కా - ౪౩౨ సూ - 'ఏ' వచ్చును.)

కర్ణాటకమున దక్షిణోత్తర వాచకములు తమిళమునందువలె నేర్పడెను. ప్రాక్పశ్చిమములు తెల్గునందువలె నేర్పడెను - కన్న - తెంక = తెంకల్ = (దక్షిణము) (తిఙ్గళ్ = తమి (చంద్రుఁడు) తణ్ = (నీరు) కర్ణా తింగళ్ = (చంద్రుఁడు) - (తెల్గు - తెమ్మ = చెమ్మ). కన్న:- బడగల్ = బడగ = (ఉత్తరము) (వడ = తాపము = వేఁడి. వడగాలి = శబ్దర). కన్న - మూడల్ = మూడ = (తూర్పు) 'మూడు = ఉత్పత్తౌ' (శబ్దమణిదర్పణ ధాతుపాఠము) కాన 'మూడ' అనఁగా 'ఉద్గమనము' = సూర్యుఁడుదయించునది). కన్న:- పడువల్ = పడువ (పశ్చిమము). 'పడు = మరణే' (శబ్దమణిదర్పణ ధాతుపాఠము). కాన 'పడువ' అనఁగా నస్తమించునది.

తెల్గు - దిగ్వాచకముల యర్థము:- తూర్పు = (ప్రాగ్దిశ) = సూర్యుడు తూఁగును. (పడుమర) - పడమర = (పశ్చిమపుదిక్కు),

సూర్యుఁడు పడిపోవుదిక్కు. వలచకి, = (దక్షిణపు దిక్కు) వలను కడి = పనిచేయుటను వలనుపడు నది. వడచక్కి- (ఉత్తరపు దిక్కు) వడ వేఁడి ('వడ తాపము = వేఁడి వడగాలి.' శబ్దరత్నాకరము.)

ఆర్యభాషలందలి దిగ్వాచకముల యర్థము ప్రాగ్దిశ = (తొలిదిక్కు ప్రథమదిశ) (దానికభిముఖముగానున్నది. దానికి వెనుకటిది పశ్చిమముగా నుండునది). పశ్చిమము ప్రతీచి (పడమర అస్తమించు దిక్కు). (మేరువు హిమవంతము మున్నగువానిచే నెత్తయినది) ఉదగ్దిశ ఉత్తరము = ఉత్ + తర). ('దక్ష—వృద్ధౌ' సంస్కృత ధాతుపా.ము) దక్షిణము (వృద్ధినందునది = సమర్థమైన').

౯. హళగన్నడ సిద్ధరూపములు.

	అస్మదర్థకము		యుష్మదర్థకము		ఆత్మార్థకము	
	ఏక	బహు	ఏ	బ	ఏ	బ
ప్రథ	నాను	నావు నావుగళు	నీను	నీవు నీవుగళు	తాను	తావు = తావుగళు
ద్వితీ	నన్నన్ను	నమ్మన్ను	నిన్నన్ను	నిమ్మన్ను	తన్నన్ను	తమ్మన్ను
తృతీ	నన్నింద	నమ్మింద	నిన్నింద	నిమ్మింద	తన్నింద	తమ్మింద
చతు	ననగె	నమగె	నినగె	నిమగె	తనగె	తమగె
పం	నన్న దెసయింద	నమ్మ దెసయింద	నిన్న దెసయింద	నిమ్మ దెసయింద	తన్న దెసయింద	తమ్మ దెసయింద
షష్ఠి	నన్న	నమ్మ	నిన్న	నిమ్మ	తన్న	తమ్మ
సప్త	నన్నల్లి	నమ్మల్లి	నిన్నల్లి	నిమ్మల్లి	తన్నల్లి	తమ్మల్లి

(దా)-సా. ౨౮. సూ॥ వివ). హళగన్నడ సిద్ధరూపములు.

'తద్' శబ్దము - హళగన్నడమున అకారము లేదు - రకారమె.

	మహద్వాచి		మహతీవాచి		అమహద్వాచకము		మహద్రూపాంతరము	
	ఏ	బ	ఏ	బ	ఏ	బ	ఏ	బ
ప్రథ	అవను	అవరు అవరుగళు	అవళు ఆకె	అవరు ఆకెయరు	అదు	అవు	ఆతను	అవరు
ద్వితీ	అవన్ను	అవరన్ను	అవళన్ను	అవరన్ను	అదన్ను	అవన్ను	ఆతనన్ను	అవరన్ను
తృతీ	అవనింద	అవరింద	అవళింద	అవరింద	అదరింద	అవరింద	ఆతనింద	అవరింద

మొ.

—॥ యద్ శబ్దము ॥—

	మహద్వాచి		మహతీవాచి		అమహద్వాచి		ప్రశ్నార్థకము	
ప్రథ	యావను	యారు	యావళు	యారు	యావదు	యావవు	ఏను	లేదు
ద్వితీ	యావన్ను	యారన్ను	యావళన్ను	యారన్న	యావదన్ను	యావవన్ను	ఏనన్ను	,,
తృతీ	యావనింద	యారింద	యావళింద	యారింద	యావదరింద	యావవరింద	ఏతరింద	,,

(దా)-సా. ౨౮ సూ. ౯ వివ). హాాసగన్నడ సిద్ధరూపములు.

	'రాము' మహద్వాచి		'నెల'=(నేల) అమహద్వాచి		'అణ్ణ'=(అన్న) మహద్వాచి		'కణ్ =(కన్ను) అమహద్వాచి	
	ఏ	బ	ఏ	బ	ఏ	బ	ఏ	బ
ప్రిథ-	రామను	రామరు. రామర్గళు	నెలవు	నెలగళు	అణ్ణ=అణ్ణను	అణ్ణందిరు	కణ్ణు	కణ్ణుగళు
ద్వితీ-	రామను	రామరన్ను	నెలవన్ను	నెలగళన్ను	అణ్ణనన్ను	అణ్ణందిరన్ను	కణ్ణన్ను	కణ్ణుగళన్ను
తృతీ-	రామనింద	రామరింద	నెలదింద	నెలవింద	అణనింద	అణ్ణందిరింద	కణ్ణదింద ('కణ్ణింద' అనియేయుండునని శ్రీ రెడ్డిగారు)	కణ్ణుగళింద

	'గురు' శబ్దము మహత్తు		'కెందావరె' శబ్దము =(ఎఱ్ఱని దామర పువ్వు)	
	ఏ	బ	ఏ	బ
ప్రిథ	గుగు	గురువరు	కెందావరెయు	కెందావరెగళు
ద్వితీ	గురువనన్ను	గురువరన్ను	కెందావరెయన్ను	కెందావరెగళన్ను
తృతీ	గురువినింద / గురువింద	గురువరింద	కెందావరెయింద	కెందావరెగళింద
పంచ	గుగువినదెసయింద	గురువరదెసయింద	కెందావరెదెసయింద	కెందావరెగళు దెసయింద

(దా)-సా. ౨౮ సూ, ౯ వివ). హళెగన్నడ సిద్ధరూపములు.

—౧ గుణవాచకములు. 'కిరి'=(చిన్న) ౧—

	మహద్వాచకము ఏ	మహద్వాచకము బ	మహతీ వాచకము ఏ	మహతీ వాచకము బ	అమహద్వాచకము ఏ	అమహద్వాచకము బ
ప్రథ	కిరియవను	కిరియవరు	కిరియవళు	కిరియవరు	కిరిదు	కిరియవు
ద్వితీ	కిరియవన్ను	కిరియవరన్ను	కిరియవళన్ను	కిరియవరన్ను	కిరిదన్ను	కిరియవన్ను
తృతీ	కిరియవనింద	కిరియవరింద	కిరియవళింద	కిరియవరింద	కిరిదరింద	కిరియవరింద

—౨ సంఖ్యావాచకములు ౨—

	మహద్వాచకము		మహతీవాచకములు		అమహద్వాచకములు	
ప్రథ	ఒబ్బను	(ఒకఁడు)	ఒబ్బళు	(ఒకతె)	ఒందు	(ఒకటి)
ప్రథ	ఇబ్బరు	(ఇద్దఱు)	ఇబ్బరు	(ఇద్దఱు)	ఎరడు	(రెండు)
ప్రథ	మూవరు	(ముగ్గురు)	మూవరు	(ముగ్గురు)	మూరు	(మూఁడు)
ప్రథ	నల్వరు	(నలుపురు)	నాల్వరు	(నలువురు)	నాల్కు	(నాలుగు)
ప్రథ	అయ్వరు	(ఐదుగురు)	అయ్వరు	(అయిదుగురు)	అయ్దు	(అయిదు)

'ఆరు మొదల్గొని - ఆఱుజన - ఆఱుమంది - ఏళుజన - ఏళుమంది' అని యిట్లు వాడవలయును.

సంఖ్యావాచక సదృశములు :- హలవు = (పలు). కెలవు = (కొన్ని). ఎల్లవు=(ఎల్ల). అంథాద్దు = (ఆవిధమగునది). హలవరు (పలుగురు). కెలవరు = (కొందఱు). ఎల్లరు = (ఎల్లవారు). అంథావను=(ఆవిధమైనవాఁడు) అంథావరు = (ఆవిధమయినవారు) మొ

'రామ' మహద్వాచి

	ఏ	బ
ప్రథ	రాముఁడు-రాముండు	రాములు
ద్వితీ	రామునిన్ = రామన్	రాములన్
తృతీ	రామునిచేన్ = రాముచేన్	రాములచేన్
చతు	రామునికై = రాముకై	రాములకై
పంచ	రామునివల్లన్ = రామువల్లన్	రాములవల్లన్
షష్ఠి	రామునికిన్ = రామునకున్	రాములకున్
సప్త	రామునియందున్ / రామునందున్	రాములయందున్ / రాములందున్

'రామన్ + తు = రామన్తు' ఇట్టి ప్రాచీనశాసనములలోనుండును. ప్రాచీనకాలమందు, 'అ' కారము 'ట-త' మధ్యస్థోచ్చారణము కల్గియుండెడిది. కావున 'రామన్తు' అనునది 'రామన్ టు=రాముఁడు' అయి 'రాముండు రాముఁడు' అను రూపముల నందినది. 'రామన్' అనుదానిపై నేకత్వమున 'ఇ' అనునదియు బహుత్వమున 'రాములు' అను దానియందుని 'అ' అనునదియు ద్వితీయాదులందు విభక్తి పూర్వాగమములు నిల్చుటచేత 'రామునిన్ - రాములన్' అనురీతిని రూపసిద్ధికలుగును. అకారాంత మహద్వాచక రూపసిద్ధి యిట్లు కల్గును. తక్కినవానిపై షష్ఠీరూపము విభక్తిపూర్వాగమమై ప్రకృతిప్రత్యయసంబంధమును దెలుపును. అకారాంతము లగు నమహద్వాచకములకు 'మ్ము-ము-౦బు' అనునవి విభక్తి పూర్వాగమము లగును.

—: 'వన' శబ్దము - అకారాంతమగు నమహద్వాచకము. :—

	ఏ	బ
ప్రథ	వనము = వనమ్ము = వనంబు	వనములు - వనమ్ములు - వనంబులు
ద్వితీ	వనమున్ = వనమ్మున్ = వనంబున్	వనములన్ - వనమ్ములన్ - వనంబులన్
తృతీ	వనముచేన్ = వనమ్ముచేన్ = వనంబుచేన్	వనములచేన్ - వనమ్ములచేన్ - వనంబులచేన్.

(ద్రా) సా. ౨౪ సూ. ౧౦ వివ). నెల్లు సిద్ధరూపములు.

ఆకారాంతమగు మహతీవాచకము.

	ఏ	బ
ప్రథ	సీత	సీతలు
ద్వితీ	సీతన్	సీతలన్
తృతీ	సీతచేన్	సీతలచేన్

ద్రావిడ భాషలందు (సంస్కృత) ప్రాతిపదికముల తుది దీర్ఘము హ్రస్వమగును. ఏకాక్షర శబ్దముల కట్లుకాదు. 'శ్రీ-హ్రీ-ధీ భీ అనునవి స్త్రీ ప్రత్యయాంతములుకావు. ఉదా సీతా సీత. నదీ నది. గౌరీ గౌరి. వధూ వధు. స్త్రీ శ్రీ హ్రీ ధీ భీ మొ.

ఇకారాంత మహత్తు. 'హరి' ఊకారాంతమహతి. 'వధూ' ఉకారాంతామహత్తు. 'తరు'

	ఏ	బ		ఏ	బ	ఏ	బ
ప్రథ	హరి	హరులు	ప్రథ	వధువు	వధువులు	తరువు	తరువులు, తరులు
ద్వితీ	హరిన్	హరులన్	ద్వితీ	వధువున్	వధువులన్	తరున్ తరువున్	తరులన్, తరువులన్
తృతీ	హరిచేన్	హరులచేన్	తృతీ	వధువుచేన్	వధువులచేన్	తరుచేన్ = తరువుచేన్	తరులచే తరులచేన్ తరువులచేన్

ఉ కా రాం త మ హ త్తు 'గురు'

	ఏ	బ
ప్రథ	గురువు గురుఁడు	– గురువులు – గురులు
ద్వితీ	గురువున్ గురునిన్	గురువులన్ గురులన్
తృతీ	గురువుచేతన్ గురునిచేతన్	గురువులచేతన్ గురులచేతన్

(ద్రా-పా. ౨౪ సూ. ౧౦ వివ). తెలుఁగు సిద్ధరూపములు.

సంబోధనము :— తెలుఁగు :- సర్వనామములకు సంబోధనము లేదు. తెనుఁగున సంబోధనము 'ఉ' కారము (శబ్దము తుదిది) 'అ' కార మగును. శబ్దము తుదినున్న 'అ-ఇ' అనునవి వైకల్పికముగ దీర్ఘము లగును. 'ఉ' కారాంత మహత్తుయొక్క సంబోధనమున 'ఉ' కారమును నగును. అన్నిటను బహుత్వమున 'ఆర' అనునది శబ్దము తుదిని నిల్చును. 'ఆర అనుదాని తుది 'అ' కారము, దీర్ఘము పై విధి చొప్పుననే యగును. తత్సమ 'అ' కారాంత (సంస్కృత) శబ్దముల 'డుజ్జు' సంబోధనమున లోపించును. ఉదా :-(ఏక) రామ-రామా-రాముఁడ= రాముఁడా (బహు) రాములార-రాములారా. (ఏ) హరి-హరీ. (బ) హరులార-హరులారా. (ఏ) గురువ-గురువా-గురుఁడ-గురుఁడా-గురూ. (బ) గురువులార-గురువులారా-గురులార-గురులారా. వదినె (దీనికి దీర్ఘరూపము లేదు) వదినెలార-వదినెలారా.

యుష్మ దస్మ దాత్మ (న్) శబ్దములు మూఁడు లింగములందును నొక్క విధముగనే యుండును. తెల్గున 'ఆ-ఈ-ఏ' అను శబ్దములకుఁ ద్రికమని పేరు. 'ఊ' అను సర్వనామము తెల్గున లేదు 'అల్ల-ఇల్ల'లతో పాటుగ నొక్క 'ఉల్ల' శబ్దము మాత్రము కనఁబడుచున్నది. 'ఉల్ల తెల్లని తురగోత్తము వాలంబు' (ఆది-౨ ఆ ౩౪). 'ఆ-ఈ-ఏ' అను దీర్ఘాంతములె తెల్గునను గలవు వీనికి హల్లు పరమగునపు డా హల్లు ద్విరుక్తమై యివి హ్రస్వములు వికల్పమున నగును. ఉదా :- ఆ + తరుణి=అత్తరుణి-ఆతరుణి. ఆ + అవి=అయ్యవి-ఆయవి. మొ. 'ఆ' శబ్ద రూపములను వలెనె 'ఈ' శబ్ద రూపములను సాధించునది. ఏ శబ్దమున కింకను విశేషరూపము లుండును. 'అది=అస్త్రీ. ఇది=ఈస్త్రీ' అను మహత్త్యర్థములును గలవు. అట్లు 'ఏది-ఏస్త్రీ' అనరాదు. అట్టి ప్రయోగ ములు లేవు. 'ఏ' శబ్ద, మహతీవాచకములు 'ఏకె-ఏపె-ఏమె' అనునవే కాక ఎవ్వతె-ఎవ్వత-ఎవ్వతి-ఎవ్వతుక - ఎవతె - ఎవత - ఎవతి - ఎవరిత మొదలగు పెక్కు రూపములు గలవు. అట్లె 'ఒకతె-ఒక్కతె-ఒక్కొతె-

(దా°౨-సా. ౩౮ సూ. ౧౦ వివ) తెలుఁగు సర్వనామ సిద్ధరూపములు.

ఒకరి-ఒకరు' మున్నగు పెక్కు మహతీరూపములు గలవు. తెలుఁగున సంఖ్యావాచకములు సయితము సర్వనామములే యని వ్రాయఁబడెను.

'రామున్డు = రాముఁడు' అని యేర్పడినట్లు 'వాఁడు - వీఁడు - ఎవఁడు' మున్నగునవియు నేర్పడెను, 'అవన్ + డు = అవన్డు. ఇవన్ + డు = ఇవన్డు. ఎవన్ + డు = ఎవన్డు' అనునవి వ్యత్యయ ప్రవృత్తి చేత 'వాన్డు-వీన్డు-వేన్డు-వాఁడు - వీఁడు - ఎవాఁడు - ఎవఁడు' అని యేర్పడును. అట్లు 'అవర్-ఇవర్ -ఎవర్' అనునవియు 'వారు-వీరు-వేరు' అను రూపము లగును. 'అ-ఇ-ఏ' శబ్దములకు ద్వితీయాది విభక్త్యంతరమున ఏకత్వ బహుత్వములు రెంటను 'ఇ' అనునదే విభక్తి పూర్వాగమ మగును. అట్టి వానిరూపములను సాధించునప్పుడీ వ్యత్యయ ప్రవృత్తిని గ్రహింపవలయును. అదు + నిన్ = దానిన్ - అవు + నిన్ = వానిన్. అవన్ + నిన్ = వానినిన్ - అవర్ + నిన్ = వారినిన్ - వానిచేతన్ - వారిచేతన్ - దానిచేతన్ - వానిచేతన్ - ఇట్లే ఈ శబ్దమునకు - ఇదు + నిన్ = దీనిన్. ఇవు + నిన్ = వీనిన్. ఇవన్ + నిన్ - వీనినిన్. ఇవర్ + నిన్ = వీరినిన్. వీనిచేతన్ - వీరిచేతన్ - దీనిచేతన్ - వీనిచేతన్. 'ఏ' శబ్దమునకు ఏదు + నిన్ = దేనిన్. ఏవు + నిన్ - వేనిన్. ఎవన్ + నిన్ = వేనినిన్. ఎవర్ + నిన్ = వేరినిన్. వేనిచేతన్ - వేరిచేతన్ - మొ॥ అఱఁడు - దాఁడు - వాఁడు - ఏఁడు మొదలగు రూపములు తెలుఁగునందును (నన్నయాదులవలన) గలవు 'దాని + అన్ = దానన్ - వాని + అన్ = వానన్ - దీని + అన్ = దీనన్. వీని + అన్ = వీనన్. దేని + అన్ = దేనన్. వేని + అన్ = వేనన్' అను రూపములు తృతీయా సప్తమ్యర్థకములై 'అ-ఇ-ఏ' యను వాని యనుహ్యార్థమున రూపవిభక్తిత్వము నొసగ్నను నీ మూఁడును శబ్దములను గల్గును. అస్మదర్థకాదుల విభక్త్యంత సిద్ధరూపము లుదాహరింపఁబడుచున్నవి.

(ద్రా-పా. ౨౮ సూ. ౧౦ వివ.) తెలుగు సర్వనామ సిద్ధరూపములు.

	అస్మదర్థకము - త్రిలింగి ఏ	బ	యుష్మదర్థకము - త్రిలింగి ఏ	బ	ఆత్మార్థకము - త్రిలింగి ఏ	బ
ప్రథ	నేను - ఏను	మేము-ఏము	నీవు=ఈవు	మీరు-ఈరు	తాను	తాము-తారు
ద్వితీ	నన్నున్-ననున్	మమ్మున్ - మముఁ	నిన్నున్-నినున్	మిమ్మున్ మిముఁ	తన్నున్-తనుఁ	తమ్మున్-తమున్
తృతీ	నాచేతఁ	మాచేతన్	నీచేతఁ	మీచేతన్	తనచేతన్	తమచేతన్
చతు	నాకై	మాకై	నీకయి	మీకయి	తనకై	తమకై
పంచ	నావల్లన్	మావల్లఁ	నీవలనఁ	మీవలనన్	తనవలనన్	తమవలనఁ
షష్ఠి	నాకుఁ	మాకున్	నీకుఁ	మీకుఁ	తనకుఁ	తమకున్
సప్త	నాయందున్	మాయందున్	నీయందుఁ	మీయందున్	తనయందుఁ	తమయందున్

—। "తద్"-శబ్దము = తెలుఁగు 'ఆ' శబ్దము ।—

	మహద్వాచకము ఏ	బ	మహతీవాచకము ఏ	బ	అమహద్వాచి ఏ	బ
ప్రథ	వాఁడు-	వారు వారలు వాండ్రు	ఆమె-అది	వారు=వారలు-వాండ్రు	అది-అద్ది	అవి-అవ్వి
ద్వితీ	వానిన్-	వారిఁ వారలన్ వాండ్రిన్	ఆమెన్-దానిన్	వారిన్ = వారలన్ వాండ్రన్	దానిన్	వానిన్
తృతీ	వానిచేన్-	వారిచేఁ వారలచేఁ వాండ్రచేన్	ఆమెచేఁ-దానిచేఁ	వారిచేన్= వారలచేన్ వాండ్రచేన్	దానిచేన్	వానిచేన్

వీనినిబట్టి మిగిలిన తచ్ఛబ్దరూపములను. 'వీఁడు-వీరు-ఈమె వీరు ఇది-ఇవి' మున్నగు 'ఈ'శబ్దరూపములను, 'వేఁడు-ఎవఁడు-ఎవ్వఁడు-ఎవ్వాఁడు-ఏవాఁడు వేరు-ఎవరు-ఎవ్వరు ఎవ్వారు-ఏవారు ఎది ఏది-ఎద్ది ఏయది-ఎవి-ఏవి-ఎవ్వి-ఏయవి' మున్నగు 'ఏ' శబ్దరూపములను నూహింపవలయును.

౧౧ వివ:— ద్రావిడభాషలలోఁ దమిళమునఁ దత్సమ రూపములు మిక్కిలి యరుదు. కర్ణాటాంధ్రములలో నవి మిక్కిలి తఱచుగా నున్నవి. సంస్కృతమునుండి తత్సమ రూపములను సాధించుటలోఁ గర్ణాటాంధ్రములకుఁ గొంత పోలిక గలదు. జంతములు సిద్ధరూపముల నీవల నుదాహరించియే యున్నాను. హలంత సంస్కృత శబ్దములు పెక్కు కర్ణాటాంధ్రములలో సంస్కృత ద్వితీయైకవచన తుల్యప్రాతిపదికములై ప్రవేశించును సకారాంతములు ద్వితీయైకవచన తుల్యములుగాను ప్రథమైకవచనతుల్యములుగాను దెల్గునఁ జేరును. కొన్ని ప్రథమైకవచన తుల్యప్రాతిపదికములై మాత్రము ప్రవేశించును.

సంస్కృతము	తెల్గు	కన్నడము	సంస్కృతము	తెలుఁగు	కన్నడము
విద్వాంసమ్	విద్వాంసుఁడు	విద్వాంసం	ఉశనాః	ఉశనుఁడు	ఉశనం
మరుతమ్	మరుతుఁడు	మరుతం	జాతవేదాః	జాతవేదుఁడు	జాతవేదం
శ్వానమ్	శ్వానము	శ్వానం	వాక్	వాక్కు	వాక్కు
ఉశనసమ్	ఉశనసుఁడు	ఉశనసం	దిక్	దిక్కు	దిక్కు
జాతవేదసమ్	జాతవేదసుఁడు	జాతవేదసం	నభః	నభము	నభం
			మనః	మనము మనస్సు	మనం
			దివ్	దివము | మనసు	దివం

(ఛ) సా. ౨౮ సూ ౧౨ వివ.) తెలుఁగు నందలి "ఔపవిభక్తిక" రూపములు.

౧౨ వివ:- తెలుఁగున విభక్తి పూర్వాగమ రూపములైయను 'టి-ంటి-తి-ఇ ఇటి-ఇంటి-ంటి' మున్నగునవి కొన్ని శబ్దముల ద్వితీయా ద్యేకవచనములందు మాత్రమే వచ్చును. ఇవి వచ్చు శబ్దములు ఔపవిభక్తి కాంతములని యందురు. ఇవి యప్రాతిపదికములకు మాత్రమె వచ్చును. ఔపవిభక్తి కాంతశబ్దములకుఁ దృతీయా సప్తమ్యేకవచనములందు విభక్తి ప్రత్యయములకు మారుగ 'అన్' అను ప్రత్యయ మగును. ఇది యౌపవిభక్తికముల కొక చిహ్నముగ గ్రహింపవలెను. ఔపవిభక్తికములు సంస్కృతాగమముల యనుహారములగు 'టి-ంటి' అనునవె నియతముగా వచ్చును. ఉదా:- గోడింటిన్-రెంటిన్. మొ

పయి నుదాహరించిన 'టి-ంటి' మున్నగునవి విభక్తి పూర్వాగములుగ రానిశబ్దము లనౌపవిభక్తి కాంతములని చెప్పఁబడును. ఔపవిభక్తిక చిహ్నమగు 'అన్' ప్రత్యయము వచ్చెడి 'దానన్-దీనన్ దేనన్-వానన్-వీనన్-వేనన్' అను సర్వనామ శబ్దముల యేకవచన బహువచన రూపములను 'ఔపవిభక్తిక రూపములు' అని చెప్పరాదు. 'ఒక్క-టి' అను ప్రత్యేకమైన వచనరూపమును 'ఔపవిభక్తిక' రూప మనరాదు. 'కాలువు-చెలియలు-చెల్లెలు-కోడలు-మరఁదలు-అలు' అను శబ్దములు ప్రాతిపదికములు గాన వాని ద్వితీయా ద్యేకవచనముల యందిత్వము కల్పించినను (కాలువకు-కోడలికి మొ) వీని యౌపవిభక్తి కాంతము లనరాదు. ఈశబ్దముల 'తృతీయా సప్తమ్యేకవచనములందు' విభక్తులకు మారుగ 'అన్' అనునది నిల్వనేరదు. 'గోయి-నూయి-సేయి' మున్నగు శబ్దముల ద్వితీయా ద్యేకవచనములందు 'తి' అను నౌపవిభక్తికము నిల్చును. వాని తృతీయా సప్తమ్యేకవచనములందు 'అన్' అను నౌపవిభక్తిక ప్రత్యయము వచ్చును. అవి యౌపవిభక్తిక శబ్దములె. వాని ప్రథమాది బహువచనములందు వచ్చు 'తి' అనునది యౌపవిభక్తికము కాదు ఉదా:- గోతులు నూతులు సేతులు మొ. ఔపవిభక్తికాంత సిద్ధరూపములు.

(ప్రౌ. వ్యా. ౨౪ సూ. ౧౭ వివ.) ఆదివిభక్తికముల సిద్ధ రూపములు.

	ఏ	బ	ఏ	బ
ప్ర.	త్రాడు	త్రాడులు=త్రాళ్ళు	ఇల్లు	ఇల్లులు-ఇళ్ళు-ఇండ్లు
ద్వి.	త్రాటిన్	త్రాడులన్=త్రాళ్ళన్	ఇంటిన్	ఇల్లులన్-ఇళ్ళన్-ఇండ్లన్
తృ.	త్రాటిచేన్-త్రాటన్	త్రాడులచేన్-త్రాళ్ళచేన్	ఇంటిచేన్-ఇంటన్	ఇల్లులచేన్-ఇళ్ళచేన్-ఇండ్లచేన్
సప్త.	త్రాటియందున్-త్రాటన్	త్రాడులందున్-త్రాళ్ళయందున్	ఇంటియందున్-ఇంటన్	ఇల్లులందున్-ఇళ్లయందున్-ఇండ్లయందున్
ప్ర.	చేయి	చేతులు	తాయి	తాలు-తాళ్ళు
ద్వి.	చేతిన్	చేతులన్	తాతిన్	తాలన్-తాళ్ళన్
తృ.	చేతిచేన్-చేతన్	చేతులచేన్	తాతిచే-తాతన్	తాలచేన్-తాళ్ళచేన్
సప్త.	చేతియందున్-చేతన్	చేతులందున్-చేతులయందున్	తాతియందున్-తాతన్	తాలయందున్ తాళ్ళయందున్
ప్ర.	అట్టు	అట్టులు	కాలు	కాలులు-కాళ్ళు
ద్వి.	అటితిన్	అట్టులన్	కాలిన్	కాలులన్-కాళ్ళన్
తృ.	అటితిచేన్-అటుతన్	అట్టులచేన్	కాలిచేన్ - కాలన్	కాలులచేన్ - కాళ్ళచేన్
సప్త.	అటితియందున్- అటుతన్ }	అటులందున్ అట్టులయందున్	కాలియందున్-కాలన్	కాలులందున్ - కాళ్ళయందున్
ప్ర.	ఊరు	ఊరులు ఊళ్ళు	తృ. ఊరిచేన్	ఊరులచేన్-ఊళ్ళచేన్
ద్వి.	ఊరిన్	ఊరులన్-ఊళ్ళ	సప్త. ఊరియందున్-ఊరన్	ఊరులందున్-ఊళ్ళయందున్

"ఊరు - చోటు - మే" న్వాదుల 'అన్' ప్రత్యయమునకు దృతీయార్థము లేదు. ఒక్క సప్తమ్యర్థమునె గ్రహింపవలెను.

ప్రథ. క్రింది
ద్వితీ. క్రిందిన్ - క్రిందటిన్

"అప్పుడు-క్రిందు-మీఁదు ముందు" మున్నగుశబ్దములకు బహువచనము కానరాదు. వీనికి 'ఇ' 'అటి' అను నాపవిభక్తికములు యథా సంభవముగ వచ్చును,

సప్త. { క్రిందియందున్ = క్రిందటియందున్ = క్రిందటన్ = క్రిందన్ }

౧౩ వివ: ద్రావిడ సంఖ్యావాచకముల మహ దమహద్ రూపములు :—

ద్రమిళము		కర్ణాటకము		తెలుఁగు	
అమహత్	మహత్	అమహత్	మహత్	అమహత్	మహత్
ఒన్రు	ఒరువర్	ఒందు	ఒర్వర్	ఒకటి-ఒకఁడు ఎక్కటి(అసహాయ	ఒకరు, మహతి విశేషరూపములు ఒకతె ఒకతి-ఒకత-ఒకొతె. మొ.
ఇరణ్డు	ఇరువర్	ఎరడు	ఇరువర్	రెండు	ఇద్దఱు=ఇరుగురు=ఇరువురు
మూను	మూవర్	మూఱు	మూవర్	మూఁడు	మూవురు=మూగురు-ముమ్మురు మొ
నాన్కు	నాల్వర్	నాల్కు	నాల్వర్	నాలుగు	నలువురు=నలుగురు
ఐన్దు	ఐవర్	అయ్దు	అయ్వర్	ఏను-అయిదు-ఐదు	అయిదువురు=ఏవురు మొ.
ఆఱు	అఱువర్	ఆఱు	అఱువర్ అర్వగు	ఆఱు	ఆఱువురు=ఆఱుగురు
ఏఴు	ఎఴువర్	ఏఴు	ఏళ్వర్	ఏడు	ఏడువురు = ఏడుగురు
ఎట్టు	ఎణ్మర్	ఎంటు	ఎంటువర్	ఎనిమిది	ఎనమండ్రు
ఒన్పదు	ఒన్పదిన్మర్	ఒంబత్తు	ఒంబత్తువర్	తొమ్మిది	తొమ్మండ్రు
పత్తు ప.:.తు	పదిన్మర్	పత్తు-పది	పత్తువర్ పదివర్	పది	పదువురు=పదుగురు=పదణ మొ

సంజ్ఞా పరిచ్ఛేదమునఁబదిటి వఱకుఁ దమిళాంధ్ర కర్ణాటముల సంఖ్యావాచకములు చూపఁబడినవి. అది మొదలుగ నిట మూఁడు భాషలందలి సంఖ్యావాచకములు చూపఁబడును.

తమిళము	కర్ణాటము	తెలుగు
పదినొన్రు	పన్నొందు	పదునొకండు
పన్నిరణ్డు	పన్నెరడు	పండ్రెండు
పది మూన్రు	పదిమూరు	పదుమూడు
పదినాన్గు	పదినాల్కు	పదునాలుగు
పదినైన్దు	పదినాయ్దు	పదునైదు / పదునేను
పదినారు	పదినారు	పదునారు
పదినేరు	పదినేళు	పదునేడు
పదినెట్టు	పదినెంటు	పదునెనిమిది
పత్తొన్బదు	పదినొంబత్తు	పందొమ్మిది
ఇరుపత్తు / ఇరుప∴తు	ఇప్పత్తు	ఇరువది
ముప్ప∴తు	ముప్పత్తు	ముప్పది
నాల్ప∴తు	నాల్వత్తు	నలువది

తమిళము	కర్ణాటము	తెలుగు
ఐమ్ప∴తు	ఐవత్తు	ఏబది
అఱుప∴తు	అఱువత్తు	అఱువది
ఎழుప∴తు	ఏళ్పత్తు	డెబ్బది
ఎణ్ప∴తు	ఎంబత్తు	ఎనుబది
తొణ్ణూఱు	తొంబత్తు	తొంబది
నూఱు	నూఱు	నూఱు
ఇరునూఱు	ఇరునూఱు	ఇన్నూఱు / రెండువందలు
మున్నూఱు	మూనూఱు	మున్నూఱు / మూడువందలు
నానూఱు	నాల్నూఱు	నన్నూరు / నాలుగువందలు
ఐన్నూఱు	అయ్నూఱు	ఏన్నూఱు / ఐదువందలు

తమిళము	కర్ణాటకము	తెలుగు
అఱునూఱు	అఱునూఱు	ఆఱువందలు
ఏఴునూఱు	ఏఴునూఱు	ఏడువందలు
ఎణ్ణూఱు	ఎణ్ణూఱు	ఎనిమిదివందలు
తొళ్ళాయిరమ్	ఒంబయ్నూఱు	తొమ్మిదివందలు
ఆయిరమ్	సాసిరం	వేయి
ఈరాయిరమ్	ఇర్ఛాసిరమ్	రెండు వేలు
మూవాయిరమ్	మూసాసిరం	మూడువేలు
ముప్పాయిరమ్	ముచ్ఛాసిరం	

తమిళము	కర్ణాటకము	తెలుగు
నాలాయిరమ్	నాల్సాసిరం	నాల్గువేలు
ఐయాయిరమ్	అయ్సాసిరం	అయిదువేలు
అఱాయిరమ్	అఱుసాసిరం	ఆఱువేలు
ఏఴాయిరమ్	ఏళ్సాసిరం	ఏడువేలు
ఎణ్ణాయిరమ్	ఎణ్ఛాసిరం	ఎనిమిదివేలు
ఒన్పతినాయిరమ్	ఒంబధ్సాసిరం	తొమ్మిదివేలు
పది(ఱ్) ఆయిరమ్	పదర్ఛాసిరం	పదివేలు

ద్రావిడ భాషలందు విశేషణములు తఱుచుగఁ దచ్ఛబ్దాంతములై యుండును. సమాసమున నట్టి తచ్ఛబ్దము లోపించును. చూ. (ద్రా-పరి. ౩౭౪, ౯౭౨, ౯౭౩ పుటలు)

౧ వివ. తమిళము :- నల్ల + అదు = నల్లదు = (మంచిది.) నల్ల + అవై = నల్లవై = (మంచివి.) నల్ల + అవన్ = నల్లవన్ = (మంచివాఁడు). నల్ల + అవళ్ = నల్లవళ్ = (మంచి స్త్రీ). పోనదు = (పోయినది). పోగిఱదు = (పోవుచున్నది). 'అతు' శబ్ద 'తు' (దు) కారమె సంధివశమున 'ఱు టు' ల రూపమునొందును. 'ఒన్ఱటిక్కిళవి...'' (తొల్కా. ౪౯-సూ.) = అమహదేకవచనాంతములు ''తు (దు)-టు-(డు)-ఱు'' అనునవి తుదిని గల వగును. ఉదా:- అతు = (దు) = (అది) ఎట్టు = (ఎనిమిది). ఒన్ఱు = (ఒకటి). ఆఱు = (ఐదునొకటి). ఇక్లై ''మూన్ఱు-ఇరణ్డు'' మున్నగు వానిని ఎఱుంగునది. (ద్రా పరి. ౯౮

(రాం. శా.; ౨౯ సూ. ౧-౨-3 వివ) విశేషణములు.

II వివ. ౫౮౫ పుట. "కటిదు = (నల్లనిది) - వన్దదు — (వచ్చినది - కూయిఱ్ఱు = (ట్టు) = (కూసెను) కటుంతాట్ట — కుటుంతాటు = (పాటి-తాలువుగలది)" అనియు నుదాహరింప నగును.

సమాస లోపము:— "నల్లదు + నూల్ = నన్నూల్ = (మంచి సూత్రములు) బహుత్వమున "ఒరువర్ - ఇరువర్ - మూవర్ -" మొ. కొన్నియెడలఁ దచ్ఛబ్దము నిలువకుండుటయుఁ గలదు. ఉదా: తమి:- పల్ల = పల = (పెక్కు - పలు). చిల్ల = కొన్ని) ఇల్ల = (లేనివి). ఉళ్ళ = (ఉన్నవి). (తొల్కా. ౯౫ సూ.) తమిళ నామ విభక్త్యంత విశేషణములు:- (ప్ర) - నల్లదు - (బ) నల్లవై. (ద్వి - ఏ) నల్లదనై = (మంచిదానిని) (బహు) - నల్లవట్రై = (ట్రై) (మంచివాటిని) మొ.

౨ వివ: కర్ణాటకము:— కరిదు = (నల్లనిది) = (కరి + అదు), (కరి + అవు) = కరియవు = (నల్లనివి). (ద్వి-ఏక) కరిదం = (నల్లనిదానిని). (బహు)-కరివం = (నల్లని వాటిని). (తృ ఏక) - కరిదఱిం = (నల్లనిదానిచే). (తృ-బ)-కరివఱిం = (నల్లనివాటిచే). సమాసలోపము.- కరిదు + మఱు = కర్మదు = (నల్లని హ్రిపము). ఇనిదు + ఊణిసు = ఇన్నుణిసు = (తియ్యని యాహారము) పొసతు + కన్నడం = పొసగన్నడం = (నవీన కర్ణాటకము). పళదు + కన్నడం = పళగన్నడం = (ప్రాచీన కర్ణాటకము). నిడిదు + అడకిల్ = నిట్టడకిల్ = పొడవైన ఖాంతి). కురిత్తు + వాళ్ = కూర్వాళ్ — (వాడియైన కత్తి). పిరిదు + మరం = పెర్మరం = (పెద్దమ్రాను). ఒందు + అవర్ = ఒర్వర్ = (ఒకరు.) ఎరడు + అవర్ = ఇరువర్ = (ఇరువురు). మూఱు + అవర్ = మూవర్ = (మూవురు). ఇందలి 'వర్' అనునది 'అవర్' అనుదాని పరిణామము.

3 వివ: తెలుఁగు:- నల్లది = నల్లనిది = నల్ల + అది) = నల్లని (స్త్రీ) (నల్లనివస్తువు) (నల్ల + వాఁడు) = నల్లవాఁడు = నల్లనివాఁడు. (పోయిన + అది) = పోయినది, (పోయినట్టి = (పోయినట్టి + అది). (ఒన్ =

(ద్రా-పా ౨౫ సూ. 3 ౮-౫ వివ.) ద్రావిడ విశేషణ తత్పురుష ప్రయోగము.

అదు = ఒన్ దు) = ఒండు. (ఇరు + అదు) = రెండు. ఇట్లె-మూఁడు-అయిదు-ఆఱు - ఏడు - ఎనిమిది - తొమ్మిది - పది, సమాసలోపము:- (వాఁడిమి + మయూఖములు)=వాడిమయూఖములు. నల్లనిది + రూపు= నల్లరూపు — నల్లనిరూపు. క్వాచిత్కముగ వ్యస్తతలో సంయుతము లోపము :- అన్ని ఇన్ని - ఎన్ని - కొన్ని - పలు-పెక్కు. (నల్లనిది + అగు + కొండ) = నల్లనగు కొండ. విభక్త్యంత రూపములు :- (ప్రి. ఏక) - నల్లది = నల్లనిది. (బహు) - నల్లవి - నల్లనివి. (ద్వి - ఏక) - నల్లదానిని = నల్లనిదానిని. (బహు)-నల్లవానిని = నల్లనివానిని. నల్ల వారని = నల్లనివారిని - మొ. (మూఁడు) + వారు) — మూవురు. (ఇరు + వారు) = ఇరువురు. 'ని' అనునది విశేషణములకు సామాసికాగమము. (నల్లన గలది = 'నల్లని' అని శబ్దరత్నాకరమున వ్రాయఁబడెను)

౮ వివ :- "ఒన్దు = ఒందు = ఒండు. ఇరణ్డు = ఎరడు = రెండు. మూన్దు = మూఱు మూఁడు" మున్నగు వాని తుదివర్ణము "అతు=అదు" శబ్దపు "తు=దు' వర్ణమెయని గ్రహింపవలయును. ఇవి మిక్కిలి ప్రాచీనములు. 'నాన్కు = నాల్కు = నాలుగు" అనుచోటి "కు = గు" అనునది యజ్ఞేయ చరిత్రకమై యున్నది. వీని సమాసరూపములు ౨౮ సూ. ౧౩ వివృతిలోఁ జూపఁబడినవి. అవి విశేషణ-కర్మధారలు సమాసములు.

౫ వివ :- 'అతు (దు)' శబ్ద సంబంధి యగు 'తు' శబ్దపు సంధివశమునఁ గల్గు తుది ద్విత్వము మూలమున విశేష్యము విశేషణ మగును. ఈస్థితి తమిళమున ప్రధికము. ఉదా :- మాడు = (పశువు)-మాడు + తు = మాట్టు = (పశుసంబంధమైన). కాడు=(అడవి) కాడు +తు= కాట్టు = (అడవిసంబంధమైన) - కాట్టు వటి = (అరణ్యక మార్గము) యాఱు = (ఏఱు) యాఱు + తు యాట్ఱు = (ట్టు) = (ఏటిసంబంధమైన.) యాట్ఱు (టు) మణల్ = (ఏటి యిసుక). ఇరణ్డు=(రెండు).

(ద్రా-సా. ౨౫౯సూ. ౫-౬వివ.) ద్రావిడవిశేషణ తద్భవప్రయోగము అందఱు మొ.

ఇరణ్డు + తు = ఇరట్టు = (రెంటి సంబంధమైన). ఇరట్టు సూల్ = (రెండుపురులు వేసిన త్రాడు).

తెల్గునందు నిట్టిది గలదు. ('అన్' అనునది ద్రావిడశబ్దము. "అన్ + తు = అన్దు. ఇన్ + తు = ఇన్దు" అనునవి యఱవ శబ్దములు తెల్గున "(అన్ + తు) = అందఱు. (ఇన్ + తు) = ఇందఱు. (ఎన్ + తు) = ఎందఱు. (కొన్ + తు)=కొందఱు" అను శబ్దములు జనించి యుండును. ఇవి మిక్కిలి ప్రాచీనములు. ప్రౌఢవ్యాకర్త "(అంత + వారు) = అందఱు. (ఇంత + వారు)=ఇందఱు" అను రీతిని వీని వ్యుత్పత్తి చూపెను. ఇది సరికాదు. ప్రాచీన కాలమున విజాతీయోచ్చారణముగల 'ర అ' లకుఁబరస్వర పరిణామము సంప్రదాయ విరుద్ధము. "అంత + వారు" అనురీతి వ్యుత్పత్తిలో నర్థసామ్యమును లేదు.

౬వివ:- 'పేరు' అను ద్రావిడ శబ్దమునకు 'పెద్ద' అని యర్థము. ఇది యఱవమున 'పెరు' అను రూపముతో నుండును. తెలుఁగులోని పెరియ శబ్దము దీనిని సంబంధించినదె, "పెరియబాబు"= (పెద్దబాబు) అని తెల్గున వాడుక గలదు. ఇందలి 'ఇయ' ప్రత్యయ మొక తద్ధిత ప్రత్యయము కానోపును. "పెరియవన్" = (పెద్దవాఁడు) అని యఱవమున వాడుకగలదు. "పేరిశాస్త్రి - పేరయ్య - పేరన్న - పెత్తనము" అనురీతి వాడుకలు గలవు. కం. పేరనియెడు శబ్దం బే। వారం దెలుగులకు మొదట నధికతఁ దెలుపుఁ। బేరాఁకలి పేరాముని। పేరాముద పాకులనఁగఁ బేరింపనఁగన్॥ (ఆం-దూ. ౧౨౬ ప.) ఇట్టివి పెక్కుగలవు.

విశేష్యమునకు ముందుగ విశేషణము నిల్చును. వాని సంధిలో పెక్కు మార్పులు గలుగును. "పొన్ + అరిదు = పొన్నరిదు" = (బంగారు మరుపు). "పొన్ + ముడి = పొన్ముడి = (బంగారు కిరీటము)" ఇవి యఱవ శబ్దములు. తెల్గున "పొన్ను +

ద్రా-పా. ౨౧౫ ౨౬నూ $\frac{౧౨}{౨౬}$ ద్రావిడ క్రియాజన్య విశేషణములు. వచనములు

తామర = పొందామర" మున్నగురీతి నుండును. ఇచటి శేష షష్ఠియె పూర్వపదమునకు విశేషణత్వమును గల్గించును.

క్రియాజన్య విశేషణములు:- "(తమి.)-ఆన. (తెలుగు)-అయిన - (కన్నడ-)ఆద" మున్నగురీతి నివి విశేషణముల తుది నుండును. ఇవి "అగు" ధాతుజన్య భూతార్థక విశేషణములు. క్రియాజన్య విశేషణముల తుదిని నిల్చు 'అ' ప్రత్యయము 'అ' అను ద్రావిడ సర్వనామ తచ్ఛబ్ద సంబంధి. "చిల = (కొన్ని) పల = (పెక్కు)' మున్నగు తమిళ విశేషణ శబ్దముల తుదిని నిల్చు 'అ' కారము క్రియాజన్య విశేషణ ప్రత్యయము కాదు. అది యమహద్బహు వచన ప్రత్యయము.

సమాసమున విభక్త్యాదులు లోపించును. క్రియా...క
సమాస మఱవ కన్నడ ప్రసిద్ధము. తెల్గున ... ౨౬.

౧ వివ:- తమిళము:- నిల కడన్దాన్ = (నిలత్తైక్కడన్దాన్' అని దీని విగ్రహము) = (నేల నతిక్రమించెను.) ఇది ద్వితీయా తత్పురుష సమాసము. దీనిని దమిళమున "ఇరణ్డామ్ వేట్రు (ట్రు) మైత్తొగై" అని యందురు (ఇరణ్డు = ద్వితీయ. ఆమ్ = అగు. వేట్రు (ట్రు) మై = విభక్తియొక్క. తొగై = సమాసము.) 'నిలత్తై' అను కారకమునకును 'కడన్దాన్' అను క్రియకును సమాసము కలిగినది.

౨ వివ :- తమి :- 'మదిముకమ్' = ('మదిపోన్ఱ ముకమ్' అని దీని విగ్రహము) = (చంద్రుని బోలిన ముఖము) 'పొన్మేని' = (బంగారువంటి మేను కలది) 'పులి ప్పాయ్ త్తూగళ్' = ('పులిపోన్ఱ పాయ్ త్తూగళ్' అని దీని విగ్రహము) = (పులివలె మీదఁబడుట) వీని నఱవమున "విన్నై యువమ త్తొగై" అందురు (ఉపమా సమాసము). 'చెయ్ కన్ఱు' (చేసిన-చేయుచున్న-చేయఁగల-కొండ) కొల్ యానై = (జనులను జంపిన - చంపుచున్న - చంపఁగల - యేనుఁగు). ఇట్టి వాని నఱవమున "విన్నై త్తొగై" = (క్రియాజన్య విశేషణ పూర్వపద సమాసము. విన్నై = క్రియ) అందురు.

తమిళమున బహువ్రీహి మున్నగు సమాసములును గలవు - బహువ్రీహి సమాసము:- వెళ్ళాడై = (వెణ్ మై + ఆడై) = (తెల్లని బట్టల స్త్రీ). కర్మధారయ సమాసము:- కరుమ్ కుదిరై = (కరియదు + కుదిరై) = నల్లని గుఱ్ఱము. ద్విగుసమాసము:- ముప్పత్తు మూవర్ = (ముప్పది ముగ్గురు). ద్వంద్వ సమాసము :- కపిల పరణర్ = ('కపిలన్' అనువాఁడును. 'పరణన్' అనువాఁడును) ఇరా ప్పగల్ = (రేయింబవళ్ళు).

3 వివ:- కర్ణాటకము:- తత్పురుషము I "క్రియాకారక సమాసము:- II తద్భిన్నము" అని రెండు విధములుగాఁ దమిళ మందువలె నుండును.

I క్రియాకారక సమాసము :- 'తెఱదెత్తం' = (తెఱెయం + తెత్తం' అని దీని విగ్రహము) = (శిస్తును దెచ్చెను) = చెల్లించెను). 'ఎత్తు గొండం' = ('ఎత్తుం + కొండం' అని దీని విగ్రహము) = (ఎద్దును గొనెను). ఇవి క్రియాకారక ద్వితీయా తత్పురుషములు. 'ఊరేఱల్ బందం' = ('ఊరం+ఏఱల్ +బందం' అని విగ్రహము)= (ఊరి నారోహించుటకు వెళ్ళెను). 'నాడ్కడెవోదం' = (నాడు + కడెయం + పోదం' అని విగ్రహము) = (దేశముయొక్క తుదిని బొందెను).

II కర్ణాటమున క్రియాకారకేతర కేవల కారక తత్పురుషము:- "అరసుమనె" (రాజగృహము) - కర్ణాటక బహువ్రీహ్యాదులు. బహువ్రీహిసమాసము:- 'కెంగణ్ణం' = (కెచ్చనె + కణ్గళ్ + ఆవంగె+ ఓ + ఆవం' అని విగ్రహము) = (ఎఱ్ఱని కన్ను లెవనికో వాఁడు = ఎఱ్ఱని కన్నులు గలవాఁడు) 'బట్టిదొడెయం'=('బట్టిత్తు+తొడెగళ్ + ఆవంగె +ఓ+ఆవం' అని విగ్రహము) = (వర్తులములగు తొడలెవనికో వాఁడు =వర్తులములగు తొడలు గలవాఁడు). కర్మధారయ సమా

సము :- 'కర్మను' =('కరిదు + మను' అని విగ్రహము) = నల్లని మడుగు = నల్లకొలను). 'ఇన్నుణిసు' = (ఇనిదు + ఉణిసు' అని విగ్రహము=(మధురమైన యాహారము) "కిత్తడి '=('కిఱిను + అడి' అని విగ్రహము) = (చిన్న పాదము) 'కెందావరె' = ('కెచ్చనె + తావరె' అని విగ్రహము) = ఎఱ్ఱని కమలము). 'ఎల్లారత్నంగళ్' = (అన్ని రత్నములు) ద్విగుసమాసము:- 'మూలోకం' = ('మూఱు+ లోకంగళ్' అని విగ్రహము) = (మూడు లోకములు = త్రిలోకి. ద్వంద్వ సమాసము :- 'కెయ్ కాల్ గళ్" = ('కెయ్ + కాల్ గళ్' అని విగ్రహము) = (కాలుసేతులు).

౪ వివ:- తెల్గు సమాసములు :- 'ఱేనియానతి' = ('ఱేని యొక్క + ఆనతి అని విగ్రహము)='రాజునాన'=(రాజుయొక్క + ఆన' అని విగ్రహము) = (రాజుయొక్క యాజ్ఞ). బహువ్రీహి :- 'నలువ' = (నాలుగు + వాయి' అని విగ్రహము) = (నాల్గు ముఖములు గలవాడు). 'వేవెలుఁగు'=('వేయి + వెలుఁగులు' అని విగ్రహము (వేయి కిరణములు గలవాఁడు). 'చలివెలుఁగు' ('చలి + వెలుఁగు' అని విగ్రహము)=(చల్లని కిరణములు గలవాఁడు). కర్మధారయ సమాసము :- 'తెల్ల గుఱ్ఱము - తెల్లని గుఱ్ఱము' ("తెల్ల + గుఱ్ఱము" అని విగ్రహము) "చేసిన పని-చేయుచున్న పని-చేయఁగల పని-చేయని పని - చేసెడిపని - చెసెడుపని - చేయుపని" మున్నగునవి క్రియాజన్య విశేషణ పూర్వపద కర్మధారయములు. 'చిగురుఁగేలు' = ('చిగురువంటి కేలు' అని విగ్రహము) - 'జుంటిమోవి' = ('జున్నువంటి తియ్యని మోవి' అని విగ్రహము) ఇవి యుపమాన పూర్వపద కర్మధారయములు. 'కేలుదమ్మి' = ('కేలనెడి + తమ్మి' అని విగ్రహము. ఇది రూపక కర్మధారయము. ద్విగుసమాసము :- 'ముత్తెఱఁగు' = ('మూఁడు + తెఱఁగుల మొత్తము" అని విగ్రహము). 'ముల్విధములు' = '(మూఁడు + విధములు' అని విగ్రహము). 'కూరగాయలు' 'కాలుసేతులు' 'తల్లిదండ్రులు' మున్నగునవి ద్వంద్వసమాసములు.

(ద్రా: పా ౨౬ సూ ౫౨ వివ.) "కుఱు, చిఱు, కడు, నిడు, నడు" శబ్దము ద్రావిడసంధులు

౫౨ వివ:- ''కుఱు-చిఱు-కడు-''-నిడు-నడు'' శబ్దములలో నేదైనఁ బూర్వపదముగాఁ గల కర్మధారయమునందలి సంధి కార్యములకు ద్రావిడ భాషలందు మిక్కిలిగ సామ్యము గలదు.

తమి :- (కుఱుమై + ఉయిర్) = కుఱ్ఱు (ట్టు) యిర్ = (చిన్న ప్రాణము). కర్ణాటము - (కిఱిదు + అడి) = కిత్తడి = (చిన్న పాదము) 'ఱ్ఱ' కారము కన్నడమున 'త్త' కారముగఁ బరిణమించును. 'ఱ' కారము 'ట-త' మధ్యస్థోచ్చారణము గల్గి ప్రాచీన కాలమున నుండెడిది; కన్నడమున 'కిఱిదు' శబ్దము తమి-'కుఱు-చిఱు' శబ్దముల పర్యాయము, తెలుఁగు-కుఱు + ఉసురు = కుట్టుసురు = (చిన్న ప్రాణము) తమి :- చిఱుమై + ఎలి = చిఱ్ఱె (ట్టె) లి = లి = (చిట్టెలుక). తెల్గు:- చిఱు + ఎలుక = (చిట్టెలుక). తమి :- కడుమై + ఎఱుమ్బు = కట్టెఱుమ్బు = (క్రూరమగు చీమ) కర్ణా-కడిదు + ఆళ్ = కట్టాళ్ = (కఠినుఁడైన సేవకుఁడు = వీరుఁడగు భృత్యుఁడు). తెలుఁగు:- కడు + ఎండ = కట్టెండ. తమి :- నెడిదు + ఎఴుత్తు = నెట్టెఴుత్తు = (దీర్ఘాక్షరము). కర్ణా:- నిడిదు + ఉడికిల్ = నిట్టుడికిల్ = (పొడవగుదొంతి). తెలుఁగు :- నిడు + ఊరుపు = నిట్టూరుపు. తమి :- నడువణదు = నడుమై + ఆఱు = నట్టాఱు = నట్టేఱు). కర్ణా :- నడు + ఇరుళ్ = నట్టిరుళ్ = (నడురేయి). తెల్గు :- నడు + ఇల్లు = నట్టిల్లు.

—: III ఇది నామ ప్రకరణము :—

IV క్రియా ప్రకరణము

౧ వివ:- వ్యాపారమును బోధించు ప్రకృతులు ధాతువు లనఁబడును. తమి: చెయ్ (సెయ్), కన్న: గెయ్, తెలుఁగు: చేయు మొ.

(ద్రా-ప్రా. క్రియా. ౧-౨ వివ.) ద్రావిడ ధాతువులు గ్గు-ద్దు-ఇంచు మొ. తుదివిగలవి.

కొన్ని ద్రావిడ ధాతువుల తుదిని "గు-గ్గు-దు-ద్దు చు-ఇంచు-ఇసు" మున్నగునవి చేరియుండును. తమి: అడఙ్గు = (ఙ్గు) = (అడఁగి యుండు). తిరున్దు = (న్దు) = (నిర్దుష్టమగు). సీన్దు (న్దు) = (నీటి మీఁదఁ దేలు = ఈఁదు) నిరమ్బు = (మ్బు) = (నిండియుండు). కర్ణాటకము :- అడఙ్గు = అడఁగు = ('అడఙ్గు=గోపనే' శబ్దమణిదర్పణ ధాతుపాఠము) = (అడంగి యుండుట). తిర్దు = ('తిర్దు = భూషాకరణే శబ్దమ - ధాతు) = (తిన్నన చేయు). తెల్గు :- అడంగు = అడఁగు= (అడఁగియుండు) తీరు = (చక్కఁబడు). ఇట్లు (గ్గు) మొదలగునవి తుదిని నిల్వవి ధాతువులు ద్రావిడ భాషలందనేకములు గలవు. ఉదా: తమి :- చెయ్ — (చేయు). కన్నడ-గెయ్. తెల్గు : చేయు మొ.

౨ వివ :- ప్రాచీన కాలమునఁ దమిళమున 'కు' ప్రత్యయము కాలత్రయ వాచకమయి యుండెడిది. తమిళమున నేఁటికిని 'కు' ప్రత్యయము భావ్యర్థకమును. 'తు' ప్రత్యయము భూత భావ్యర్థకమునునై యున్నవి. (ద్రా-క్రియా. ౨సూ. ౬ వివ. 3-౪ వివ). కాల క్రమమున వానిపైని మరలఁ గాలబోధక చిహ్నములు చేరసాగెను. అప్పుడు-'కు-తు' అనునవి యాగమములుగా భావింపఁబడును. కాల క్రమమున నవి ధాత్వవయవములుగా నేర్పడినవని తోఁచెడిని. సంస్కృత ధాతువులపైని దమిళమున 'ఇ' అనునదియుఁ దెలుఁగున 'ఇంచు' అనునదియుఁ గన్నడమున 'ఇసు' అనునదియుఁ జేరుటచేత దత్సమ ధాతువులుగా ద్రావిడ భాషలందు వాడఁబడును. ఉదా:- జి = జయ్ తమి : జయి. తెల్గు : జయించు. కర్ణా : జయిసు. కొన్ని తద్భవ ధాతువులును గలవు. తత్స - తెల్గు - అర్పించు - తద్భవ - అప్పించు = ఒప్పించు=ఒప్పగించు మొ 'ఇ-ఇంచు-ఇసు' అనునవి "ఈ = (ఇచ్చు)" అను ద్రావిడ ధాతువునుండి యేర్పడి యుండునని కొందఱ యాశయము. తమి : 'ఇని' తెల్గు : 'ఇన్' అను ద్రావిడ శబ్దమునుండి యేర్పడి యుండునని కొందఱ యభిప్రాయము. దీనికి 'మధురమగు' అను నర్థము మూలమున 'చేయు' అనునర్థము పర్యవసిత మగుచున్నది. సంస్కృత

(ద్రా. సా. క్రియా ౨విధ.) తమిళ ప్రేరణార్థకములు.

ధాత్వర్థమును జేయుటయె యీ తత్సమ ధాతువున కర్థము. కావుననే 'ఇ-ఇంచు-ఇసు' అనునవి ప్రేరణార్థమునందును ద్రావిడ భాషలలోఁ జేర్చఁబడును. తమి :- వరు + వ్ + ఇ = వరువి = (రావించు). తెలుఁగు :- వండు + ఇంచు = వండించు = వండఁజేయు. కన్న :- మాడు+ఇసు=మాడిసు=(చేయించు). మొ. కావున కన్నడమునను సంస్కృతి ల్యుడర్థముపైని 'తత్కరోతి' అను నర్థమున 'ఇసు' ప్రత్యయము వచ్చును. సేవిసు=(సేవనం కరోతి) భజిసు—(భజనం కరోతి)- భోగిసు=(భోగం కరోతి). 'తత్కరోతి' అనునదియు 'ఇసు' ప్రత్యయార్థమె యని తాత్పర్యము.

3 విధ :— తమిళ ప్రేరణార్థకములు :- తమిళ ధాతువుల తుదని '(వ్+ఇ) = వి-(ప్+ఇ) = పి-(ప్ప్+ఇ)=ప్పి)' అనునవియు, 'ఉత్తు(ను)' అనుదానిని చేర్పఁడిన దె యనఁబడు 'తు-చు-సు-టు-దు-పు' అను ప్రత్యయములను చేర్చుటచేతఁ బ్రేరణార్థక ధాతువు లేర్పడును. 'వి-పి-ప్పి' అనునవి చేతన కర్తృకములకును, 'తు' ప్రత్యయముల చేతన కర్తృకములకును నగునని శ్రీ వెంకటరాజులురెడ్డిగారు చెప్పుచున్నారు. ఉదా :- చెయ్వి=(చేయించు) చెయ్విప్పి=(చేయింపఁజేయు). వరువి=(రావించు) నడప్పి=(నడపించు). 'తు' ప్రత్యయములకు:- వరుత్తు=(రావించు) నడత్తు=(నడపించు). తిరుస్తు=(స్టు)=(బాగుగ నుండు) ప్రేరణ (తిరుస్తు+తు)=తిరుత్తు (బాగుగ నుండునట్లుచేయు). ఇట్లే 'పాయ్చ్చు'మున్నగు వానిలో 'తు' అనునదే ప్రేరణ ప్రత్యయ మన్నను సరియే. లేదా 'చు-సు-టు-దు-పు' అనునవి ప్రేరణ ప్రత్యయములని గ్రహించినను సరియే. పాయ్ = (నీరుపాఱు) పాయ్చ్చు = (నీటిని పాఱించు) కాయ్ =(వేఁడిగానుండు) కాయ్చ్చు=(వేడిగానుండునట్లు చేయు=మఱఁగించు) ఉరుకు=(ద్రవించు). ఉరుక్కు=(ద్రవించునట్లు చేయు). అకు(గు)=(అగు) అక్కు=(కావించు). అడఙ్కు(ఙ్గు) = (అడఁగియుండు) అడక్కు = (అడఁచు). కాణ్ = (చూచు)

(ద్రా-సా.క్రియా. 3విభ.) తమిళాంధ్ర ప్రేరణార్థకము.

కాట్టు = (చూపు). ఆటు(డు) (క్రీడించు) ఆట్టు = (క్రీడింపఁజేయు). తుయిల్ = (నిద్రించు) తుయిల్ట్టు = (ట్టు) = (నిద్రింపఁజేయు), నిరప్పు = (న్పు) — (నిండు) నిరప్పు = (నింపు) (చూ—ద్రా—పరి. ౩౧౨ పుట మొ. ౨౬౫ పుట మొ. ౨౭౨ పుట న.) ఈ 'టు' (ప్పు) ప్రత్యయములు చేరునవి లేదా తుదివర్ణ మూర్ధకమో ద్విత్వమగునవి ప్రేరణార్థకములు కానవియు సకర్మక మాత్రములె యగువియు 'పి-పి-ప్పి' అను ప్రత్యయములు చేరునవె ప్రేరణార్థకములనియు, డా॥ కాల్డువెల్లు దొరగారు వ్రాసిరి. (చూ. ద్రా) పరి. ౩౧౨ మొ. ౩౨౦ వ. పుటలు) ప్రేరణార్థము భాసిల్లునపుడది పేరణార్థకము కాదనుట సరికాదుగదా!

'పి-పి-ప్పి' అను వానిలోని 'ఇ' కారమె ప్రేరణార్థకము. తక్కిన యుందలి - వకార - పకారములు భావ్యర్థకములు. ప్రేరణార్థమునందు భావ్యర్థము గర్భితమయి యుండును.గదా.

సంస్కృతమునందలి 'ణిచ్' అను ప్రేరణ. ప్రత్యయములో నిల్చునది 'ఇ' అనునదెయైనను నిది ద్రావిడ ప్రేరణ.ప్రత్యయములకు మూలమని యంగీకరింపను. సంస్కృతమందలి 'ణిచ్' అనుదానిలో శేషించు 'ఇ' అనునది 'అయ్' అని యగునుగదా 'కృ. ధా కరోతి' (చేయుచున్నాఁడు) 'ప్రే. కారయతి' = (చేయించుచున్నాడు).

తెలుఁగు :— తెలుఁగు భాషలోఁ బ్రేరణార్థకములు 'ఇంచు-చు-పు' అనునవి. ఉదా :- తత్సమ ధాతువుల ప్రేరణమున 'ఇంచు' ప్రత్యయము మాత్రమె యగును. ఉదా :- రక్షించు — ప్రే — రక్షించు + ఇంచు = రక్షింపించు. పోషించు + ఇంచు = పోషింపించు వసించు + ఇంచు + వసింపించు. జయించు + ఇంచు = జయింపించు. అచ్చికధాతువులు :- చదువు + ఇంచు - చదివించు. వండు + ఇంచు = వండించు. మాను + ఇంచు = మానించు = మానుచు = మాన్చు = మానుపు = మాన్పు.

(ద్రా.సా. క్రియా 3విభ.) తెలుఁగు ప్రేరణార్థకములు.

'ఇంచు-చు-పు' అనునవి నిల్చునపుడు కొన్ని యాగమాదేశ లోపాదు లగును. ఉదా:- విను - ప్రే - వినిపించు. కను - ప్రే - కనిపించు=కానిపించు. చినుఁగు - ప్రే - చించు=చింపు. త్రెగు- ప్రే- త్రెంచు- త్రెంపు. పోవు-ప్రే- పనుచు = పంచు = పంపు = అనుచు=అంచు=అంపు. చూచు-ప్రే-చూపు. తేలు-ప్రే-తేలుచు = తేల్చు. విను ప్రే వినుచు = వినిపించు. రేఁగు = ప్రే- రేఁచు = రేఁపు= రేగించు. పాయు-ప్రే-పాచు=పాపు. పడు-ప్రే-పఱుచు - పఱచు. ఒప్పు - ప్రే.- ఒప్పరించు-ఒప్పలు. ఆడు - ప్రే - ఆడుచు = ఆడించు.

తెలుఁగున స్వార్థేంచుకు మీఁదఁ బ్రేరణేంచుకు నిల్చును గాని ప్రేరణేంచుకు మీఁదఁ బ్రేరణేంచుకు నిలువదు. ఉదా:— రక్షించు ప్రే-రక్షింపించు. (రక్షించు+ఇంచు). ఇట్లు 'చదివింపించు' అని కానేరదు - చదువు - ప్రే - చదివించు - దీనిపైని పునః ప్రేరణమున 'ఇంచుకు' నిలువనేరదు - ఇాక 'చదివింపఁజేయు' అనవలెను. మాను-ప్రే - మానుచు = మానుపు - పునః ప్రేరణమున 'ఇంచుకు' నిల్చును. ఉదా:- మానిపించు. (తమిళమున 'నడప్పివి' = (నడపింపఁజేయు) అని చేయవచ్చును). (శ్రీ వెంకటరాజులురెడ్డి).

మఱియుఁ దెలుఁగున 'రంజాదు' లకు స్వార్థమున 'ఇల్లు - ఇలు' అనునవి నిల్చుటయుఁ బ్రేరణార్థమున 'ఇంచు' అని నిల్చుటయే కాక యట్టి 'ఇల్లు-ఇలు' అనునవి లోపించుటయు సంభవించును. ఉదా:— రంజిల్లు-రంజిలు = (అనురాగపడు). రంజించు = (అనురాగపడఁజేయు) ('రంజిల్లించు' అనరాదు.) ఇల్లు - ఇలు అనువానికిఁ బర్యాయముగా స్వార్థమున 'ఇంచు' గాగమము కొన్ని ధాతువులపై నిల్చును. ఉదా:- వర్తిల్లు = వర్తిలు = వర్తించు ను.

(ద్రా-సా. క్రియా 3 వివ.) కర్ణాటక ప్రేరణార్థములు.

అంతర్గర్భిత ప్రేరణార్థకములును కలవు. ఉదా :— కరియు= (వర్షము కురియు-వర్షము కురియునట్లుచేయు=కురియించు) కరఁగు= (బంగారము కరఁగినది. బంగారమును గమసాలి కరఁగించెను). మొ.

కన్నడము :— కర్ణాటమున స్వార్థమందును, ప్రేరణార్థమందును 'ఇసు' ప్రత్యయము నిల్చును. కొన్నియెడల రేఫ ఱకారాంత ధాతు వులపైని "చు" వర్ణకము వైకల్పికముగ నిల్చును.

కర్ణాటకమున స్వార్థమునందును నించుమించుగా నట్టి యర్థమే యగు 'తత్కరోతి' అను నర్థమునందును 'ఇసు' ప్రత్యయమే యగును: ప్రేరణార్థమున మఱొక 'ఇసు' ప్రత్యయమగును. సంస్కృత శబ్దముల లోనిల్యుట్ ప్రత్యయాంతముల కనఁగా 'అన' అనెడి కృత్ ప్రత్యయము వచ్చు శబ్దములపైని 'తత్కరోతి' అను నర్థమందు 'ఇసు' ప్రత్యయ మగును. అట్టియెడల నంత్యలోపము కల్గును. భోగాది శబ్దముల ల్యుడంతములు కాకున్నను వానిపైని సమానము 'తత్కరోతి' అను నర్థమున 'ఇసు' ప్రత్యయమగును. ఉదా:- సేవన+ఇసు= సేవ+ఇసు= సేవిసు. భోజన+ఇసు=భోజ+ఇసు=భోజిసు. భోగ+ఇసు=భోగిసు. మొ. భుంజాది ధాతువులకు స్వార్థమున ఇసు' ప్రత్యయము మగును. ఉదా:— (భుంజ+ఇసు =భుంజిసు. బడిసు= (వధించెను) మొ.

ప్రేరణార్థమున వచ్చు 'ఇసు' ప్రత్యయము పరమగునపుడు 'తత్కరోతి' యను నర్థమున వచ్చు 'ఇసు' ప్రత్యయము లోపించును. స్వార్థమున వచ్చు 'ఇసు' ప్రత్యయము లోపింపదు. అపుడు రెండు 'ఇసు' ప్రత్యయము లుండును. ఉదా:—దేవదత్తం నమసిదం= (దేవ దత్తుఁడు నమనమును జేసెను (నమస్కరించెను). జినదత్తం దేవదత్తనం నమసిదం=(జినదత్తుఁడు దేవదత్తుని నమస్కరింపించెను. ఇది 'తత్కరోతి' అను నర్థమున వచ్చిన'ఇసు' ప్రత్యయము. బడిసిదళ్ సాసె= (కోడలు వధించెను) అత్తెసాసెయిందవ బడిసిసిదళ్ -(కోడలిచేత నత్త వధింపఁ

(ద్రా-పా-క్రియా-౪-౫వివ.) పన్నంగాదుల ద్రావిడభాషలలో లేవు. కర్ణాటకములు చేసెను.) ఇది స్వార్థేసు ప్రత్యయము.

౪ వివ:- సంస్కృతమునఁ గల సన్నంతములు (ఇచ్ఛార్థకములు) యఙంతములు (ముహుర్భృశార్థకములు) యఙ్లుగంతములును (ఇవియు ముహుర్భృశార్థకములె) ద్రావిడ భాషలలో లేవు. నామములు ధాతువులగుట తెలుఁగున (నామధాతువులు) మిక్కిలి యరుదు. ఉదా:- పయనము + ఇంచు = పయనించు. స్తుతి + ఇంచు = స్తుతించు. శయనము + ఇంచు = శయనించు. నుతి + ఇంచు = నుతించు. 'శీ' = (శయనే) అను సంస్కృత ధాతువునుండి తత్సమ ధాతువు "శయించు" అని యేర్పడును. ఇట్టి తక్కిన చోట్లను యథాప్రయోగముగ నెన్నునది.

౫ వివ:- కర్మార్థకములు:- ధాతువు తుదిని నిల్చు క్రియా విభక్తిప్రత్యయములచే ననఁగా బురుషబోధక ప్రత్యయములచేత 'కర్త' చెప్పఁబడినచో నది కర్త్రర్థకము. కర్మము చెప్పఁబడినచో నది కర్మార్థకము. ద్రావిడ భాషలందు ధాతువుయొక్క నుఙ్యంత రూపమునకును క్రియా విభక్తిప్రత్యయమునకును నడుమ 'పొందు' అను నర్థముగల "పడు-లేక పట్టు" అను ధాతువు కర్మార్థమునఁ జేరి యుండును. తెలుఁగున 'పడు' ధాతురూపములును దమిళ కర్ణాటకములలో "పట్టు" ధాతురూపములును జేరునని యెన్నునది. తెల్గు:- ధాత్వర్థ వ్యాపారాశ్రయము కర్త. ధాత్వర్థ ఫలాశ్రయము కర్మము. రాముఁడు రావణుని జంపెను. ఇది కర్త్రర్థకము దీని కర్మార్థక వాక్యము- రామునిచే రావణుఁడు చంపఁబడెను. 'చంపుట' అనుపని చేసినవాఁడు = అనఁగా వ్యాపారాశ్రయుఁడు రాముఁడు కర్త. 'చంపెను' అను క్రియయందలి క్రియావిభక్తి ప్రత్యయము కర్తృ పదమును జెప్పుచున్నది. కాన నది కర్త్రర్థక వాక్యము. ధాత్వర్థభూతమగు 'చావుట' అను ఫలమును బొందినవాఁడు రావణుఁడుగాన 'రావణుని' అను పదము

(ద్రా-సా. క్రియా ౫-౬ వివ) తమిళాంధ్ర కర్ణాటక కర్మార్థకములు.

కర్మము. "రామునిచే రావణుఁడు చంపఁబడెను." అను వాక్యమునఁ గ్రియా విభక్తి ప్రత్యయము కర్మమగు 'రావణుఁడు' అను పదమును జెప్పుచున్నది గాన నది కర్మార్థక వాక్యము. ఈ కర్మార్థక క్రియలో నుజ్యంతమగు 'చంపన్' అనుదానికిని 'పడెను' అనుదానిలోని 'ను' అను విభక్తి ప్రత్యయమునకును నడుమ 'పడు' ధాతురూప మున్నది కాన నిది కర్మార్థక క్రియారూపము. కర్త్రర్థక వాక్యమునఁ గర్తృపదము ప్రథమాంతముగను గర్మవాచకము ద్వితీయాంతముగను నుండును. కర్మార్థక వాక్యమునఁ గర్తృపదము తృతీయాంతముగను గర్మపదము ప్రథమాంతముగను నుండును ఆఖ్యాత మనఁగాఁ గ్రియావిభక్తి ప్రత్యయముచేఁ గర్త్రర్థక వాక్యమునఁ గర్తృపదమును గర్మార్థక వాక్యమునఁ గర్మపదమును జెప్పబడును. కాననట్టి యభిహితమునకుఁ బ్రథమ వచ్చును కర్త్రర్థక వాక్యమునకును గర్మార్థక వాక్యమునకును భావ మొక్కటియే.

తమిళము :— "తచ్చన్ తేరై చ్చెయ్‌దాన్" =(వడ్రంగి రథమును జేసెను) ఇది కర్త్రర్థక వాక్యము. తచ్చనాల్ తేర్ చెయ్యప్పట్టదు= (వడ్రంగిచేత రథము చెయ్యబడినది) ఇది కర్మార్థక వాక్యము. ఇందు నుజ్యంతమగు 'చెయ్య' అనుదానికిని 'దు' అను క్రియావిభక్తికిని నడుమ 'పట్టు' ధాతువు నిల్చినది. 'తచ్చనాల్' అను తృతీయాంతము కర్తృపదము. 'తేర్' అను ప్రథమైక వచనము కర్మవాచకము.

కర్ణాటకము :— ఘటం కుంబఱనిం మాడల్పట్టదు. = (కుమ్మరవానిచేతఁ గుండ చేయఁబడెను) ఇది కర్మార్థక వాక్యము. ఇందు "కుంబఱనిం" అను తృతీయాంతము కర్తృపదము. 'ఘటం' అను ప్రథమైక వచనము కర్మవాచకము. ఇందు 'మాడల్' అను నుజ్యంతమునకును 'దు' అను క్రియా విభక్తికిని నడుమ 'పట్టు' ధాతురూపము నిల్చియున్నది.

౬ వివ :- ద్రావిడ భాషలలోఁ గర్మార్థక క్రియా ప్రయోగమే లేదనెడి డా. కాల్డువెల్లుగారి యభిప్రాయము సత్యవిదూరము.

(ద్రా.పా. క్రియా ౬-౭-౮ వివ.) ద్రావిడ భాషలలోఁ గర్మార్థకము లేదనరాదు.

ఆత్మనేపదార్థకములు.

కం. పదపడి దుస్తరమగుసీ। పదుమూఁడవయేఁడు కడవఁబడుట యరిది- (ఉద్యో - ౧ ఆ ౯ ప) - (చూ - ద్రా - పరి ౭౯౩ పుట మొ. ౭౯౫ పుట వ.) పర సంపద చేకొనంగఁ బడునేని - (సభా - ౨ ఆ ౧౪౨) (వ్యా - సం ౧౪౯౫ పుట)

౭ వివ :- సంస్కృతమునఁ గర్మార్థమున ధాతువుపైని 'యక్' ప్రత్యయము నిల్చును. ధాతు వాత్మనేపద యగును. కర్మార్థక 'యక్' ప్రత్యయము 'యా = ప్రాపణే' అను ధాతువును సంబంధించినదని విమర్శకుల యాశయము. అట్టి 'యా' ధాత్వర్థమునే ద్రావిడ భాషల లోని 'పడు-పట్టు' ధాతువులు బోధించును.

౮ వివ :- ద్రావిడ భాషలలో నాత్మనే పదార్థమునఁ దమిళ మలయాళ కర్ణాటములలో 'కొళ్' ధాతువును, తెల్గున "కొను" ధాతువును జేర్పఁబడును. అది పదమగునపుడు ధాతువు తుదిని 'ఇ' కారము బహుళముగ నిలుచును. తమి :— పణ్ణిక్కొ-ణ్డేన్ = (చేసికొంటిని) కర్ణా :— పణ్ణి కొండం = (గ్రహించికొనెను= తీసికొనెను. సజ్జీకరించికొనెను) ("కొళ్" =గ్రహణే-"పణ్ =పణ్ణి =సజ్జీకరణే' శబ్దమణి దర్పణ ధాతుపాఠము) (ద్రా-పరి. ౮౦౪ పుట). సంస్కృత మున నాత్మనేపద పురుషబోధక ప్రత్యయములె వేఱుగనుండును. (ద్రా పరి. ౭౬౨ - ౭౬౩ పుటలు) క్రియాఫలము కర్తృగామియగు నపుడు నాత్మనేపదము వర్తిల్లునని పాణినివచించెను అది కవిసమ్మతము కాదని విమర్శకుల యాశయము. ద్రావిడ భాషలలోని యాత్మనే పదమునఁ గ్రియాఫలము కర్తృగామియయి యే యుండును.

క్త్వాంతముపై నాత్మనేపదార్థమున 'కొను' ధాతువు నిల్చుననియు 'ఇ' కారాంతములె కాక 'ఉ' కారాంతములును 'క్త్వా' ప్రత్యయాంత ములగుట ద్రావిడ భాషా ప్రసిద్ధమనియుఁ జెప్పుట కేవలము చరిత్రా నభిజ్ఞతాకృతము. (నా. వ్య - సం - ౧౫౧౮ - ౧౫౧౯ పుటలు).

(ద్రా-సా. క్రియా ౨౭ సూ. ౧-౨ వివ.)

ద్రావిడ క్రియలకును గాలపురుషాది రూపభేదము లుండును. ధాతువుల తుదిని భూతాది కాలచిహ్నములు నిలుచును వాని తర్వాతఁ బురుష బోధక ప్రత్యయములు నిల్చును. ధాతువుల తుదిని వ్యతిరేకార్థ చిహ్నముగ "అ-ఆ" ప్రత్యయములలో నేదేని ద్రావిడ భాషలలో నిల్చును. ఇవి సంస్కృతమునందలి "న-నా" అనువానిని సంబంధించునవని తోఁచును ౨౭

౧ వివ:— సంస్కృతమున 'అ-న-నా-నో-మా' అను శబ్దములె వ్యతిరేకార్థమునఁ బ్రత్యేకముగాఁ జేరియుండును. ద్రావిడ భాషలలో ధాతువుల తుదిని బురుషబోధక ప్రత్యయములకుఁ బూర్వముగ 'అ-ఆ' అను వానిలో నేదేని నిల్చును. తమిళమున 'ఆ' ప్రత్యయమును నాంధ్ర కన్నడములలో 'అ' ప్రత్యయమును నిల్చును) ("వ్యతిరేకా దా. భావిని 'చాత్' స్యాత్" ఆం. చిం). కన్నడమందుఁ బురుషబోధక ప్రత్యయములు కేవల స్వరాదులగుటచే నీ 'అ' ప్రత్యయము వాని మొదటి స్వరములో సంధించి లేనియట్లె తోఁచును కావుననే కర్ణాట వైయాకరణులు వ్యతిరేక చిహ్నము లేదని చెప్పిరి. "నైవం నఞర్థే" (కర్ణా - భూ - క్రియా. ౧౯౭ సూ.) ఉదా :- మాడం (మాడు + అమ్ = మాడు + అ + అమ్.) = (చేయఁడు). మొ.

పురుషబోధక ప్రత్యయములు :- ద్రావిడ భాషలలో పురుష బోధక సర్వనామముల తుది వర్ణములె పురుషబోధక ప్రత్యయములు. సంఖ్యాదులచే నించుక మార్పు నొందును.

౨ వివ :- ప్రాచీన కర్ణాటకము :- "తస్మాదమరయిరెనెవో విభక్తయః" (కర్ణా - భూ. ౧౯౫ సూ.) ధాతువునకుఁ బరముగా - (ప్ర-ఏ) "అమ్" (బ) 'అర్' (మ-ఏ) 'అయ్' (బ) 'ఇర్' (ఉ) 'ఎన్' (బ) 'ఎవు" అనునవి పురుషబోధక ప్రత్యయములు నిలుచును.

(ద్రా-పా-క్రి. ౨౩ సూ. ౨-౩-౪ విన. వ్యతిరేకార్థక కర్ణాటాంధ్ర రూపములు

"నైవం నఞర్థే" (కర్ణా-భూ-౧౯౭ సూ.) వ్యతిరేకార్థమున ౧౯౬ సూత్రమునఁ జెప్పఁబడిన భూతాదుల ప్రత్యయము లేవియుఁ జేరవు. వ్యతిరేకోదా:— (ప్ర. ఏ) మాడను (బ) మాడరు. (చేయఁడు-చేయరు) (స్త్రీవాచక-ఏ) మాడళ్ (ఆమె చేయదు). (అమహత్-ఏ) మాడదు = (అది చేయదు). (బ) మాడవు=(అవి చేయవు) (మ-ఏ) మాడయ్ =(నీవు చేయవు) (బ) మాడిర్ =(మీరు చేయరు) (ఉత్త-ఏ) మాడెం=(నేను జేయను). (బ) మాడెవు=మేము చేయము). మాడెదిల్లా—(చేయుట లేదు) మాటఁల్ల=(చేయ లేదు).

3 విన:— హాసగన్నడ పురుషబోధక ప్రత్యయములు:— (ప్రథ-ఏ-మహత్) అను-అరు. (మహతీవాచకము). అళు-అరు. (అమహత్) అదు - అవు (మధ్య-) ఎ - అరి. (ఉత్త) ఎను - ఎవు. వ్యతిరేకోదాహృతి:— (ప్రథ. మహత్) మాడను-మాడరు (వాఁడు చేయఁడు-వారుచేయరు). (స్త్రీవాచకము-) మాడళు - మాడరు = (ఆమె చేయదు-ఆస్త్రీలు చేయరు.) (అమహత్). మాడదు-మాడవు= (అది చేయదు - అవి చేయవు). (మధ్య) మాడె. మాడరి = (నీవు చేయవు-మీరు చేయరు) (ఉత్త)-మాడెను-మాడెవు=(నేను జేయను-మేము చేయము).

౪ విన:— తమిళ పురుషబోధక ప్రత్యయములు:— 'ఆ' అనునది తమిళ వ్యతిరేక చిహ్నము. (మహత్ - ప్ర - ఏ) అన్ - (బ) అర్. (మహతి - ప్ర. ఏ) "ళ్. (బ) అర్ (అమహత్ - ప్ర - ఏ) అదు. (బ) 'అ - అన' అనువానిలో నొకటి. (మధ్య. ఏ) అయ్. (బ) ఈర్. (ఉత్త - ఏ) ఏన్ - (బ) - ఏమ్. ఉభయార్థ - బహు 'అమ్'. వ్యతిరేకోదా:— (ప్రథ-మహత్) చెయ్యాన్ = (వాఁడు చేయఁడు) (బ) చెయ్యార్ = (వారు చేయరు.) స్త్రీవాచ - ఏ) - చెయ్యాళ్ =(ఆమె చేయదు) (బ) చెయ్యార్ = (ఆస్త్రీలు చేయరు). (అమహత్ - ఏ) - చెయ్యాదు = (అది చేయదు) (బ) చెయ్యా =

(అవి చేయవు). (మధ్య-ఏ) - చెయ్యాయ్ = (నీవు చేయవు) (బ) చెయ్యార్ = (మీరు చేయరు). (ఉత్త-ఏ) - చెయ్యేన్ = (నేను చేయను (బ) చెయ్యేమ్ = (మేము చేయము) (ఉభయార్థక బహు)-చెయ్యామ్ = (మనము చేయము).

ఉళదు = (ఉన్నది) ఉళ = (ఉన్నవి)-ఇల్లై = (లేదు). ఇల = (లేవు) ఉణ్డైత్తు = (కలదు). ఉణ్డైయ = (కలవు). అల్లై = (కాదు) అల్ల = (కావు). మలయాళమున వ్యతిరేక సమాపక క్రియలు ప్రయోగింపఁబడినపుడు సాధారణముగ మలయాళము తమిళ పుత్త్రియ గుటచేఁ బైనుదాహరించిన తమిళ రూపములె ప్రయుక్తము లగును.

౧ వివ :— తెల్గు పురుషబోధక ప్రత్యయములు :— 'అ' ప్రత్యయము తెల్గున వ్యతిరేక చిహ్నము. (ప్రథమ మహత్ ఏ) డుజ్ - (బ) రు (మహతి - ఏ) దు - (బ) రు. (అమహత్) - (ఏ) దు - (బ) - వు. (మధ్య) (ఏ) వు - (బ) రు. (ఉత్త) (ఏ) ను (బ) ము. (ఉభయార్థక బహు)ము. వ్యతిరేకోదా :— (ప్రథ-మహత్ - ఏ) చేయఁడు-(బ) చేయరు. (మహతి-ఏ) ఆమె చేయదు. (బ) వారు చేయరు (అమహత్) ( ) చేయదు. (బ) చేయవు. (మధ్య-ఏ) (నీవు) చేయవు-(బ) (మీరు) చేయరు (ఉత్త-ఏ) చేయను. (బ) (చేయము). ఉభయార్థక (బహు) మనము చేయము.

కలుగు ధాతు వ్యతిరేక క్రియలు :— (ప్రథమ-మహత్ - ఏ) లేఁడు. (బ) లేరు. (స్త్రీ-మహ-ఏ) లేదు. (బ) లేరు. (అమహత్ - ఏ) లేదు- బ) లేవు. (మధ్య-ఏ) (నీవు)-లేవు - (బ) (మీరు) - లేరు. (ఉత్త-ఏ) (నేను)-లేను-(బ) (మేము)-లేము. ఈ వ్యతిరేకమునకు స్వార్థమున కలుగు ధాతు వర్తమాన క్రియలు వాడఁబడును. ప్ర. మహత్ కలఁడు-కలరు. స్త్రీ కలదు - కలరు (అమహత్) కలదు

(ద్రా-ప్రా. ౬౧, ౨౭-౨వ సూ. ౧/౨వ వివ.) తెల్గు "వలచు" వ్యతిరేక రూపములు అటువ భూత రూపములు.

కలవు. [మధ్య-ఏ] [నీవు]-కలవు [బ] [మీరు]-కలరు. [ఉత్త-ఏ] [నేను]-కలను [బ] [మేము]-కలము.

వలచు ధాతు వ్యతిరేక క్రియలు :— [ప్రథ - మహత్ - ఏ] వలవఁడు=ఒల్లఁడు. [బ]వలవరు=ఒల్లరు. [స్త్రీవాచకము.ఏ.]వలవదు—ఒల్లదు. [బ] వలవరు—ఒల్లరు. [అమహత్ - ఏ] వలవదు=ఒల్లదు. [బ] వలవవు=ఒల్లవు. [మధ్య-ఏ] వలవవు=ఒల్లవు. [బ]వలవరు=ఒల్లరు. [ఉత్త-ఏ] వలవను = ఒల్లను. [బ] వలవము = ఒల్లము. దీని స్వార్థమున 'వలచు' ధాతు తద్ధర్మ రూపములు :- [ప్రథ-మహత్-ఏ] వలచును. [బ] వలతురు. [స్త్రీ ఏ] వలచును. [బ] వలతురు. [అమహత్-ఏ] వలచును [బ] వలచును. [మధ్య-ఏ] నీవు-వలతువు. [బ] వలతురు. [ఉత్త-ఏ] వలతును. [బ] వలతుము. మొ

"త-ద-న-ఇ" అనునవి ద్రావిడ భూత చిహ్నములు. భూతార్థ వాక్యమునకో, భూతార్థ చిహ్న మొకటి కల దని లోకము మఱచుట చేతనో, కొన్నియెడల భూత చిహ్నములు రెండేసి నిలుచుటయుఁ గలదు. ౨వ [ద్రా పరి.౧౩౧ II III. విభ]

౧ వివ:— సంస్కృత భాషయందును 'త' కారము భూత చిహ్నము. ఉదా:- కృతము -[చేయఁబడినది]. ఈ 'త' కారము "న" కారముగఁ బరిణమించుటయు సంస్కృతమునఁ గలదు. ఉదా:- క్లిన్నము=[తడిసినది].

ద్రావిడ భూత చిహ్న మొక్కటితోడి రూపములు :- తెల్గు :- త్వార్థకము-చదివి. కన్న :- నోడి=[చూచి] తమి-పాడి=[పాటపాడి]. మొ. ఇది "ఇ" అను భూతకాలిక ప్రత్యయమున కుదాహృతి.

(ద్రా-వ్యా. క్రి. ౨౮ సూ. ౨-3-౪ ౫ వివ ఆటవ భూత రూపములు.

౨ వివ :- తమిళ భూతచిహ్నములు :— "త్-ఇ-ఇన్-న్ద్-న్" అనునవి తమిళ భూతచిహ్నములు. [ఇందలి 'నకారములు' సంధి జన్యములని శ్రీ వే. వేంకటరాజులు రెడ్డిగారి యాశయము.] ఇవి ధాతువు తుది వర్ణముతో సంధించుటచేత ధాతువు తుది వర్ణము ద్విగుణీకృతమగుటయు నొక భూత చిహ్నమని డా. కాల్డువెల్లుగారి వలె భ్రమింపరాదు [చూ-ద్రా పరి. ౧౩౧ 1. విష.] ఉదా :— పట్ [డ్] + త్ + ఏన్ = పట్టేన్ = [అనుభవించితిని] పుక్ [గ్] త్ + ఏన్ = పుక్కేన్ = [ప్రవేశించితిని] పెఱు + త్ + ఏన్ = పెత్తే [ట్టే]న్ = [పొందితిని]. మొ.

3 వివ :- భూతచిహ్నమగునీ 'త' కారము సంధివశమునఁ గొన్నిమొదల "ట-ఱ" అను రూపములను దమిళమున నందును. ద్రావిడ భాషలన్నిటియందును. విశేషించి - తమిళమున నర్వాచీనముగ సరళాదేశము వచ్చుటచేత నివి సరళములగును. ఉదా : చెయ్ + త్ + ఆన్ = చెయ్దాన్ = [చేసెను]. ఉణ్ + ఌ + ఆన్ = ఉణ్డాన్ = [తినెను.] తిన్ + ఌ + ఆన్ = తిన్టాన్ = [తినెను]. 'ఇన్' మొదలగు భూతార్థక ప్రత్యయములకు - ఉదా :— పోయినాన్ = పోనాన్ = [పోయెను.] ఆగినాన్ = ఆనాన్ = [ఆయెను]. పాడినాన్ = [పాడెను.] ఇరున్దేన్ = [ఉంటిని] వాళ్న్దాన్ = [వృద్ధి నొందెను.] [చూ. ద్రా పరి ౮౭౫ పుట IV విష.]

౪ వివ :- ప్రాచీనకాలమునఁ దమిళమున 'అన' అనునది ధాతువు తుదిని నిల్చి యితర కాల పురుషాది యోగము లేకయే కాలక్రియమును బురుష క్రియమును బోధించెడిది. ఉదా :- చెయ్గ్మ్న — చేసితిని, చేయుదును, చేసితిమి, చేయుదుము, చేయుదురు, చేయున్ను, మొ.

౫ వివ :- పిదప నట్టి 'అన' ప్రత్యయాంతములపైని పురుషాది చిహ్నములు కొన్ని చేరుటయు నారంభించెను 'అన' ప్రత్యయమ్ము నకుఁ బూర్వమునఁ గాలచిహ్నము నిలుచున్నను. ఉదా - చెయ్తనన =

(ద్రా-సా. క్రి. ౨౫ సూ. ౫-౬-౪౪) అటన భూతకాల రూపములు

(చెయ్+త్+ అన + ఎన్) = (చేసితిని) ఎన్మనార్ = (అందురు) (ఇదె సరియగు నుదాహృతి శ్రీ వేంకటరాజులు రెడ్డిగారు) (చెయ్ + కిన్ఱు + అన + ేన్) = చెయ్కిన్ఱనన్ = (చేయుచున్నాను) చెయ్కిన్ఱన = (చెయ్ + కిన్ఱు + అన + అ) = (చేయుచున్నవి). చూ. (చూ-ద్రా-పరి. ౨౮౫ - ౨౫౧ - ౨౮౬ పుటలు. ౧౩౬-౧౧౦ పుటలు). ఇపుడు 'చెయ్తనెన్' మున్నగు వానిలోని 'అన' యనుదాని నాగమ విశేషమందురు (శ్రీ వే. వెంకటరాజులు రెడ్డిగారు). ఇట 'చెయ్' ధాతువునకుఁ బురుషత్రియ రూపములును జూపఁబడుచున్నవి. (ఉత్త-ఏ) చెయ్ తే(దే)న్ = చెయ్త(ద)నెన్ = (చేసితిని.) (బ) చెయ్తే (దే)మ్ = చెయ్త (ద)నెమ్ = (చేసితిమి) ఉభయార్థకము-చెయ్దామ్ = (మనము చేసితిమి) (మధ్య-ఏ) చెయ్దనై-చెయ్దాయ్ = చేసితి). (బ) చెయ్దీర్ = చెయ్దనీర్ = (చేసితిరి) (ప్రథ-మహత్ -) చెయ్దాన్ — చెయ్దనన్ = (వాఁడుచేసెను) (స్త్రీ చక. ఏ) చెయ్దాళ్ — చెయ్దవళ్ = (ఆమె చేసెను) (బ) చెయ్దార్ = చెయ్దనర్ = (వారు చేసిరి) (అమహత్-ఏ) చెయ్దదు = (అది చేసెను) (బ) చెయ్ద = చెయ్దన = (అవి చేసెను).

౬౪౪ - ప్రాచీన తమిళమున 'తు' అనునది 'భూత భవిష్య' దుత్తమైక వచనమునందును, 'తుమ్' అనునది' భూత-భవిష్య' దుత్తమ బహువచనమునందును వాడఁబడెడివి. వీనిపైని బురుషబోధక ప్రత్యయములు ప్రాచీన కాలమున లేవు. ఉదా:- చెయ్తు (దు) = (చేసితిని చేయుదును). చెయ్తు (దు) మ్ = (చేసితిమి - చేయుదుము) (ద్రా-పరి. ౧౩౮ పుట - నన్నూల్-౧౮౫ సూ). ఈ 'తు' వర్ణక 'త' కారము తమిళమున సంధివశమున అకారాది రూపము నందును. చెన్ఱు = (చనితిని) చేఱు = (చనుదును) చెన్ఱుమ్ = (చనితిమి) చేఱుమ్ = (చనుదుము) వన్దు = (వచ్చితిని) వరుదు = (వత్తును) వన్దుమ్ = (వచ్చితిమి) వరుదుమ్ = (వత్తుము). చూ.

(దా-పా. ౬౧. ౪౮ సూ. ౨ ౮ వివ; మలయాళ భూతకాలిక రూపములు.

౨ వివ:- మలయాళమున నిపుడు పురుషబోధక ప్రత్యయములు నిలువవు. (దా-పరి. ౨౪౫-౮౪౬ పుటలు) ధాతువు తుదని గాలిక చిహ్నములు మాత్రము మలయాళమున నిలుచును. "న్ద" అను భూత కాలిక ప్రత్యయము మలయాళమున 'న్న' అనునదిగా మారినదిగాన "నడన్న" అనుదానికి = "వాడు నడచెను. వారు నడచిరి, నీవు నడచితివి, మీరు నడచితిరి. నేను నడచితిని, మేము నడచితిమి" అను పురుషత్రయార్థములును జెప్పనగును (దా-పరి. ౮౮౧ పుట) 'ఇ' అను భూత ప్రత్యయము నిల్చుటచేత (క్త్వార్థమును నగును, భూతకాలిక పురుషత్రయార్థములు 'పాడి' నుదానికిఁ గల్గును. ఉదా:- పాడి - (పాడితిని, పాడితిమి, పాడితివి పాడెను.) మొ.

౮ వివ:- 'చు' అనున దొకటి మలయాళమున భూత చిహ్నమై యున్నది. ఇది తమిళమునందలి భూత తాద్యర్థకము (చూ-౪౭సూ. ౬వివ) 'చు' అనుదాని వికృతి యగుచునగును. ఉదా:- మలయాళ అడిచ్చు = (నేను గొట్టితిని. నీవు కొట్టితివి, వాడు కొట్టెను.) మొ. (దా-పరి ౮౪౬ పు.)

తమిళ ప్రవృత్తియగుటచేత మలయాళమున కాలపురుషాది ప్రత్యయములను వదిలి వదలివి ప్రయోగింప నగునని తోఁచెడిని. 'క్రియాయాః కాలత్రియః ప్రయోగదితః' (లీలాతిలక-౩శిల్ప-౪౮ సూ.) (క్రియలయందు మూఁడు కాలములందును బైని జెప్పిన ప్రత్యయములె వాని వాని లింగములందుఁ సామాన్యముగా వచ్చును). ఉదా:- ఉణ్డాన్ = (భుజించెను) ఉణ్డిన్నాన్ = (భుజించుచున్నాఁడు) ఇత్యాది. ప్రాయోగ్రహణాత్ 'ఉణ్ణుమ్' = (వాఁడు భుజించును) 'వరుమ్' = (వాఁడు వచ్చును) ఇత్యాది. వన్న = (వచ్చు) (వచ్చి) ఇత్యాదిచ (సేత్స్యతి) సిద్ధ్యతి" అని యిట్లు కొన్ని యెడల నసంగాఁ ప్రాచీన మలయాళమునఁ బురుషబోధక ప్రత్యయములు నిల్చుటయుఁ గలదు.

(ద్రా-సా. క్రి. ౨౧ సూ. ౯_౧౦_వివ.) ప్రాచీన కర్ణాటక భూతార్థక రూపములు

౯ వివ:- ప్రాచీన కర్ణాటకము:- 'ఇ-ద-ఇద అనునవి పట గన్నడ భూత చిహ్నములు. ఉకారాంత ధాతువునకు 'ఇద' అనునది తెలుగుగా వచ్చును. ఉదా:- మాడిదం= (చేసెను) నోడిదం=(చూచెను) 'ఇద' అనుచో రెండు భూతప్రత్యయములు గలవు. ఉద:- కొందం= (కొనిచ్చెను) = తగెదం = ఆకర్షించెను) బగెదం = (ఆలోచించెను) ఇత్తం = (ఇచ్చెను) సత్తం (చచ్చెను). ఇట్లే దకారాది ప్రత్యయ పర కత్వమున నాగమాదేశలోపాదులు పెక్కు వికృతములగును. (చూ. ద్రా-పరి. ౮౭3 పుట)

భూతార్థమందు క్త్వా ప్రత్యయార్థమున 'ఇ' కారము కేవలముగ నిల్చును. ఉదా:- నోడిపోదం = (చూచి పోయెను.) భూతార్థక 'ఇ' కారము (ద) తో కూడి 'ఉ' కారమును నీ క్త్వార్థమున వచ్చును. ఉదా:- బందు కణ్డం= (వచ్చి చూచెను) 'మాడు' ధాతు పురుష ప్రయోగాద్యు: ప్రథమ మహత్--) మాడిదం= (వాడు చేసెను) (స్త్రీవాచ--) మాడిదళ్= (ఆమె చేసెను) (మహత్-మహతి బ) = మాడిదర్ = (వారు చేసిరి) (అమహత్--) మాడిదుదు= మాడి త్తు= మాడిత్తు = (అది చేసెను) (బ) మాడిదువు= (అవి చేసెను) (మధ్య ఏ) మాడిదయ్ =(చేసితివి) (బ) మాడిదిర్ = (చేసితిరి) మాడిదెం = (చేసితిని) మాడిదెవు= (చేసితిమి).

౧౦ వివ :— పటగన్నడమునం గాల త్రియమునందును' మహ న్మహత్యమహత్తులు మాటను ప్రథమ పురుషైకవచన బహువచనము లందు "కుమ్-కుమ్" అనునవి నిలుచును. ఉదా:- ఆతం మాడుగుమ్= (అతండలికరించుచున్నాడు. వారలికరించుచున్నారు. వాండలికరించెను, ఆమె యలికరించెను. వారలికరించిరి. వాండలికరించును, వారలికరింతురు. అది యలికరించును, అవి యలికరించును. మొ. ద్రా-పరి ౮3౫ పుట. ౧౭౮ IV వివ.)

(ద్రా-పా. క్రి. ౭౫-౨౯- సూ. ౧౧-౧౨/౭౫ వివ.) నవీన కర్ణాటాంధ్ర భూతార్థక రూపములు

౧౧ వివ.- నవీన కర్ణాటకము:- హళగన్నడమందును 'ద' వర్ణమె భూత ప్రత్యయము. ఉదా:- మాడిదను= (వాఁడు చేసెను) మాడిదళు = (ఆమె చేసెను) మాడిదరు = (వారు చేసిరి) మాడితు =(అది చేసెను.) మాడిదవు = (అవి చేసెను) మాడిదె = (నీవు చేసితివి) మాడిదిరి= (మీరు చేసితిరి) మాడిదెను= (నేను చేసితిని) మాడిదెవు = (మేము చేసితిమి).

హళగన్నడమందును 'ద' కారాది ప్రత్యయ పరకత్వమున వివిధములగు నాగమాదేశ లోపాదులు గల్గును. ఉకారాంత ధాతువులకుఁ బరముగానున్న 'ద' ప్రత్యయ మికార పూర్వక మగును. ఉదా:- మాడిదం= (వాఁడు చేసెను.) 'ఇడు' ధాత్వాదులకు వివిధములగు మార్పులు గల్గును:- ఇట్టను= (వాఁడిచ్చెను. ఒడంబట్టను = (వాఁడొడఁబడెను.) పొక్కను= (పొగు+ద+అను) (వాఁడు ప్రవేశించెను) సత్తను= (చచ్చెను).

౧౨ వివ:- తెలుఁగు భూతరూపములు - (ఉత్త) చదివితిని. చదివితిమి. మనము చదివితిమి. (ఉభయార్థకము.) (మధ్య) చదివితివి- చదివితిరి. (ప్రథ) వాఁడు చదివెన్. ఆమె చదివెన్. (బ) చదివిరి. అమహత్తు:- అది చదివెన్ (బ) అవి చదివెన్. తెల్గున నిట్లు 'ఇ-తి' అను రెండును భూతమందు వచ్చును. కేవలము 'ఇ' నచ్చట క్త్వార్థకాలములందు మాత్రమె. చదివి (క్త్వార్థకము). చదివిన (పాఠము) ఇందలి 'న' అనునది ధాతుజ విశేషణ ప్రత్యయము (భూతార్థక విశేషణము). చదివినన్=(చేదావ్యర్థకము.

ద్రావిడ భాషలందు 'పకార, వకార, బకారములు' భావి చిహ్నములు. ఇందు 'ప' కార మరుదు. 'కు' ప్రత్యయమును భావిని దమిళమున నగును. తెలుఁగున మాత్రము 'నుజీ' పూర్వక 'కల' శబ్దము భావి ప్రత్యయము ౨౯. (ద్రా-పరి. ౧౩౨ I విష. ౮౯౮ పుట)

(వ్యా-ప్ర. ౬౨. ౨వ సూ. ౧-౨-౩ వివ.) తమిళ భవిష్యద్రూపములు.

౧ వివ :— తమిళ భవిష్యద్రూపములు :- చెయ్ వేన్ =(చేయఁగలను) చొల్ వేన్ = (చెప్పఁగలను) పాట్పేన్ = (పఠింపఁగలను). ఉణ్ బేన్ = (తినఁగలను) ఇరుప్పేన్ = (ఉండఁగలను). నడప్పేన్ (నడవఁగలను) 'య్-ర్-ల్-ట్-ళ్' అను వానిమీఁద 'వ' కారమును గొన్ని 'ల్ ళ్' అను వానిమీఁద 'ప' కారమునునిల్చును. కొన్ని లళలు:- కట్పేన్ =(అభ్యసింపఁగలను=కల్పేన్ =(కల్ ధాతువు). కేళ్ ధాతువు:- కేట్పేన్ (ళ్-ట్ అగును)=(వినఁగలను . మూఁడు పురుషములందును 'చెయ్' ధాతువుయొక్క భవిష్యద్రూపములు :- చెయ్ వేన్ = (చేయఁగలను). చెయ్ వేమ్ = (చేయఁగలము). చెయ్ వాయ్ = (చేయఁగలవు). చెయ్ వీర్ = (మీరు చేయఁగలరు) చెయ్ వాన్ = చేయఁగలఁడు). చెయ్ వాళ్ = (ఆమె చేయఁగలదు) చెయ్ వార్ = (వారు చేయఁగలరు) చెయ్యుమ్ = (అది చేయఁగలదు) దీనిని 'ఆ స్త్రీ చేయఁగలదు, ఆ పురుషుఁడు చేయఁగలఁడు, అవి చేయఁగలవు' అను నర్థములందును వాఁడవచ్చును. కేవలామహద్బహువచన రూపములు :- చెయ్వ-చెయ్వన. నీవు నేను కర్తగాఁ గలుగునపుడసఁగా నుభయార్థమందు 'చెయ్ వామ్'=మనము చేయఁగలము) అనియుండును.

౨ వివ :— తమిళమున భావిని 'కు' ప్రత్యయాంతములు పురుష బోధక ప్రత్యయములు లేకయే వాడఁబడును. ప్రాచీన కాలమున నీ 'కు' ప్రత్యయాంతములు కాలత్రయమునందును వాడఁబడెడివి: కాలక్రమమున భావిని మాత్రమె వాడఁబడ సాగెను. ఉదా :- చెయ్కు=(చేయఁగలను) చెయ్కుమ్=(చేయగలము).

3 వివ :— ఈ 'కు' ప్రత్యయాంతముపైని గాలక్రమమునఁ బురుష బోధక ప్రత్యయములు నిల్పసాగిరి. ఉదా :- చెయ్ వేన్ = చెయ్ కేన్ = చెయ్ కెన్ = చెయ్కువేన్ = (చేయఁగలను = చేయుదును) చెయ్ వేమ్ = చెయ్ కెమ్ = చెయ్కువేమ్ = (చేయఁగలము = చేయుదుము).

(ద్రా-సా. ౯ అ-సూ, ౪-౫-౬-వివ.) మలయాళ. పలగన్నడ. హొవగన్నడ భవిష్యద్రూపములు.

౪ వివ :— ప్రాచీన కాలమున మలయాళమున పలువమందలి పురుష బోధక ప్రత్యయములె వాడఁబడెడివి గాన భవిష్యత్కాలము నను నలువ భవిష్యద్రూపములె యుండెడివి. ఇపుడు మలయాళమునఁ బురుష బోధక ప్రత్యయముల వాడుక లేదు. కాని, 'ఉమ్' ప్రత్యయాంతము లిపుడును గలవు. ఉదా :- ఎలుదుమ్=(నేను వ్రాయఁ గలను, వ్రాయుదును. మేము వ్రాయుదుము, నీవు వ్రాయుదువు, మీరు వ్రాయుదురు, వాడు, ఆమె. వారు వ్రాయును. అది వ్రాయును, అవి వ్రాయును.) మొ. వరుమాళ్=(రాఁగల (స్త్రీ.) మొ.

౫ వివ :— పలగన్నడ భవిష్యద్రూపములు. ఇందు వకారమె భావి ప్రత్యయము. ఉదా :- మాడువం = (వాఁడు చేయును) మాడువళ్ = (ఆ స్త్రీ చేయును) మాడువర్ = (వారు చేయుదురు) (అనాహత్తు) మాడువుదు = (అది చేయఁగలదు) మాడువువు = (అవి చేయఁగలవు). మాడువయ్ = (నీవు చేయుదువు) మాడువిర్ = (మీరు చేయుదురు). మాడువెం=(నేను చేయఁగలను). మాడువెవు=(మేము చేయుదుము).

౨౭ సూత్రము ౧౦ వివరణము చొప్పునఁ గన్నడ ప్రథమ పురుషమున భవిష్యదర్థమునందును. 'కుమ్-గుమ్' ప్రత్యయములు సంభవించును. మీఱుగుమ్—(వాఁడతిక్రమించును, వారతిక్రమింతురు, అది యవి యతిక్రమించును) ఇర్కు మాతం=(ఉతేఁదుందును, వారుండుదురు, అది-యవి యుండును.) మొ.

౬ వివ :— నవీన కర్ణాటక భవిష్యద్రూపములు :- ఇందును 'వ' కారమే భవిష్యత్ ప్రత్యయము :- ఉదా :- మాడువను = (వాఁడు చేయఁగలఁడు) మాడువళు = (ఆమె చేయఁగలదు) మాడువదు (అది చేయఁగలదు) మాడువవు = (అవి చేయఁగలవు). మాడువెవె = (నీవు

చేయుదువు) మాడువిరి = (మీరు చేయుదురు) మాడువెను = (నేను చేయుదును) మాడువెవు (మేము చేయుదుము).

౭ వివ :- తెల్గు భవిష్యద్రూపములు :- నుజ్యంత పూర్వక 'కల' శబ్దము తెల్గున భవిష్యత్ ప్రత్యయము. తద్ధర్మార్థకములును భవిష్యత్కాలమును బోధించును గాని భవిష్యచ్చిహ్నము నుజ్యంత మగు 'కల' శబ్దమె. ఉత్త. (ఏ) చేయఁగలవాఁడను=చేయఁగలాఁడను = చేయఁగలను. (బ) చేయఁగలవారము = చేయఁగలారము=చేయఁగలము. ఈ యుత్తమ బహువచనమే యుభయార్థకము. మనముకర్తగాగలది. (మధ్య. ఏ) చేయఁగలవాఁడవు = చేయఁగలాఁడవు = చేయఁగలవు. మొ. చేయనున్న వాఁడను = చేయనున్నాఁడను, చేయనున్నాను. మొదలగు రీతిని నుజ్యంత పూర్వకమగు 'ఉన్న' శబ్దమును భావిప్రత్యయమె యనఁదగును. "కొనఁగల గేదెకుఁ బెట్టఁగల బచ్చలి" "కాఁగల కార్యము గంధర్వులు చేసిరి" మొదలగు నానుడులందును నీ 'కల' శబ్దము భవిష్యద్వాచకముగ వాడఁబడుచున్నది. (చూ - వ్యా-సం ౧౩౯ పుట).

౮ వివ .- తెలుఁగు భవిష్యదర్థక మనఁదగు తద్ధర్మాద్యర్థకములు: "తద్ధర్మ-తచ్ఛీల-సంభావనా-సంప్రశ్న-సాతత్య-వర్తమాన-భావ్యాశీరాదులు తద్ధర్మాదులు. ఇది ద్వివిధ రూపములు గల్గియున్నది. ద్వివిధములనఁగా - "చేయుదును" మున్నగు 'దు' ప్రత్యయాంతములును 'చేసెదను' మున్నగు "ఎద" ప్రత్యయాంతములునునై యున్నవి. ఈ రెండు విధములందును ప్రథమ పురుషైక వచనములు 'ఉన్ - ఎడున్ - ఎడిన్' అను ప్రత్యయములు తుదిని గలవై యుండును. ఇందలి 'ఉన్' ప్రత్యయము తమిళాదులలోని 'ఉమ్' ప్రత్యయమును సంబంధించినది. ఉదా :— చేయున్ - చేసెడున్ - చేసెడిన్. 'చేసెడున్' అనురూపమాశీరర్థమందును, వర్తమానార్థమునందును దెలుపుచుగా వాఁడబడును.

37645

(ద్రా—పా. కి. ౩౯ సూ. ౮ వివ.) తెల్గు తద్ధర్మ రూపములు.

'దు-ఎద' అనునవి తమిళమందలి 'తు' ప్రత్యయమును సంబంధించినవై యుండును.

'దు' ప్రత్యయాంతములు :— ఉత్త. (ఏ) చేయుదును (బ) చేయుదుము. మధ్య. (ఏ) చేయుదువు - (బ) చేయుదురు. ప్రథమ (ఏ) చేయున్ = చేసెదున్, చేసెడిన్ (బ) చేయుదురు. అమహత్బహు వచనమును నేకవచన రూపములోనె యుండును. అది-అవి చేయున్-చేసెదున్-చేసెడిన్. మొ.

ఎద ప్రత్యయాంత రూపములు :— ఉత్త. ఏ. చేసెదను (బ) చేసెదము. మధ్య. (ఏ) చేసెదవు (బ) చేసెదరు. (ప్రథ. మహత్-ఏ.) చేయున్-చేసెదున్-చేసెడిన్. అమహదర్థమున నేకవచన బహు వచనములలో 'చేయున్ - చేసెదున్ - చేసెడిన్' అనియె యుండును. (మహద్బహు) చేసెదరు.

తద్ధర్మార్థకమగు నుభయార్థకము మనము 'చేయుచము' అనునది తెల్గున వేఱుగ నెన్నవలెను.

తెలుఁగు వ్యావహారిక తద్ధర్మరూపములు :- ఉత్త. (ఏ) చదువు తాను (బ) చదువుతాము. మధ్య. (ఏ) చదువుతావు (బ) చదువుతారు. ప్ర. (ఏ) చదువుతాఁడు (బ) చదువుతారు. అమహత్తు (ఏ) చదువు తుంది-(బ) చదువుతాయి. మొ. దీనికి సరిగ హళాసగన్నడ సంభావనార్థ ముండును. (ఉత్త) కరెదేను = (పిలిచెదను-పిలుస్తాను). కరెదేవు = (పిలిచెదము - పిలుస్తాము). కరెదీయె = (పిలిచెదవు - పిలుస్తావు). కరెదీరి = (పిలిచెదరు-పిలుస్తారు). కరెదాను = (పిలుచును-పిలుస్తాఁడు). కరెదారు = (పిలిచెదరు-పిలుస్తారు). మొ.

(ద్రా-పా. కృ. ౩౦ సూ. ౧-౨-3 వివ.) వర్తమానార్థము. కన్నడ, తమిళ, వర్తమాన రూపములు.

ద్రావిడ భాషలందు వర్తమాన చిహ్నము భూత భావి మేళన రూపమునఁ గాని భావి వర్తమాన మేళన రూపమునఁ గాని కేవల వర్తమానార్థక శబ్దరూపమునఁ గాని యుండును. 30 (ద్రా. పరి. ౮-౨౭ మొ. పుటలు)

౧ వివ :— వర్తమాన కాలము :- 'ప్రారబ్ధా ఽ పరిసమాప్తి ర్వర్తమానమ్' అను చెప్పిన నానటి కారంభించి యిప్పటికి ముగియ కుండునది వర్తమాన మనఁబడును. ఆనట కారంభించు టనుటచేత భూతకాలమును నప్పటికి ముగియ లేదనుటచేత వర్తమాన భావమును గలిసి యున్నవనఁగాఁ గాలత్రయ మేళనము నిందుండును.

౨ వివ :— ప్రాచీన కన్నడమున భూతార్థకమగు 'ద' ప్రత్యయమును భావ్యర్థకమగు 'వ' ప్రత్యయమును మేళించిన 'దప' అనునది వర్తమాన ప్రత్యయమైనది [illegible] గారును [illegible] ప్రత్యయమును 'దప' [illegible] మనిరి.) ఉదా. :— [illegible] :- మాడిదపెం = (నేను) చేయుచున్నాను.) మాడిదపెవు = ('మేము' చేయుచున్నాము). మాడిదపయ్ = (చేయుచున్నావు). మాడిదపిర్ = (చేయుచున్నారు 'నీరు') మాడిదపం = (చేయుచున్నాఁడు). మాడిదపళ్ = (ఆమె చేయుచున్నది). మాడిదపర్ = ('వారు' చేయుచున్నారు). మాడిదప్పుదు = (అది చేయుచున్నది). మాడిదప్పువు = ('అవి' చేయుచున్నవి).

3 వివ :— తమిళ వర్తమానార్థక ప్రత్యయములు :- ప్రాచీన తమిళమునఁ దొల్కాప్పియమునాటికి వర్తమాన చిహ్నము లేకుండెను. వర్తమానార్థమున 'ఉమ్' ప్రత్యయము మొదలుగా వాడఁబడెనని తొల్కాప్పియమువలనఁ దెలియుచున్నది. (3 సూ. ౧-౨ వివ. చూ.)

'కిన్ఱు-కిఱు-ఆనిన్ఱు' అనునవి వర్తమాన కాల బోధకములని

యర్వాచీనముగా నేర్పడెను. 'కిన్తు' అనుదానిలోని యను నాసికము లోపింపఁగా 'కిఱు' అనున దేర్పడినది. 'కిన్తు' అనుదానిలోని 'కు' భావ్యర్థకము (చూ 3 సూ. ౨ వివ.) 'ఇన్తు' అనఁగా నేఁడు. లేదా 'ఇన్ +తు' అను సంధి చొప్పున 'ఇప్పుడు' అని యర్థము. కాక 'కిన్తు' ప్రత్యయము భావివర్తమానార్థకము. 'అన్ + ఇన్తు = అనిన్తు' అను చొప్పున 'అనిన్తు' అనఁగా 'నప్పుడు నిప్పుడును' వని యర్థము గాన నిందు భూత వర్తమాన మేళనము కన్పట్టుచున్నది. ఇట్లే రెండును (కిన్తు-అనిన్తు) వర్తమానార్థ బోధకము లగుచున్నవి. ఉదా :- అనిన్తు: చెయ్యానిన్తేన్ = చెయ్యానిన్తనెన్ (చెయ్ + అనిన్తు + అన + ఎన్) = (చేయుచున్నాను.) చెయ్యానిన్తేమ్ = చెయ్యానిన్తనెమ్ = (చేయుచున్నాము) చెయ్యానిన్తాయ్ = చెయ్యానిన్తనై = (చేయుచున్నావు). చెయ్యానిన్తీర్ = చెయ్యానిన్తనిర్ = (చేయుచున్నారు (మీరు). చెయ్యానిన్తాఁ = చెయ్యానిన్తనఁ = (చేయుచున్నాఁడు). చెయ్యానిన్తాళ్ = చెయ్యానిన్తనళ్ = (ఆమె చేయుచున్నది). చెయ్యానిన్తార్ = చెయ్యానిన్తనర్ = (చేయుచున్నారు.) చెయ్యానిన్తదు - (చేయుచున్నది) చెయ్యానిన్తన = (చేయుచున్నవి). ఉభయార్థక - చెయ్యానిన్తామ్ = చెయ్యానిన్తనమ్ = (మనము చేయున్నాము).

'కిన్తు = కిఱు' ఉదా :— చెయ్ కిన్తేన్ = చెయ్ కిన్తనెన్ = (చేయుచున్నాను). చెయ్ కిన్తేమ్ = చెయ్ కిన్తనెమ్ = (చేయుచున్నాము) చెయ్ కిన్తాయ్ = చెయ్ కిన్తనై = (చేయుచున్నావు). చెయ్ కిన్తీర్ = చెయ్ కిన్తనిర్ + (మీరు చేయుచున్నారు) చెయ్ కిన్తాన్ = చెయ్ కిన్తనన్ = (చేయుచున్నాఁడు) చెయ్ కిన్తాళ్ = చెయ్ కిన్తాళ్ = చెయ్ కిన్తనళ్ = (ఆమె చేయుచున్నది). చెయ్ కిన్తార్ = చెయ్ కిన్తనర్ = (చేయుచున్నారు)-వారు). చెయ్ కిన్తదు = (చేయుచున్నది) చెయ్ కిన్తన = (చేయుచున్నవి.) వీనిలోని యనునాసిక 'న' కారము లోపించినచో 'చెయ్ గిఱేన్' మున్నగు రూపములు సిద్ధించును. ఉదా :— చెయ్ గిఱేన్ = (చేయుచున్నాను). చెయ్ కిఱేమ్ = (చేయుచున్నాము) మొ.

(ద్రా-పా ౩, ౩౦ సూ. ౪ వివ.) తమిళ మలయాళ వర్తమాన రూపములు.

౪ వివ :— సాధారణముగా మలయాళమునఁ బురుషబోధక ప్రత్యయము లుండవు. వర్తమానకాల బోధకమగు 'కిన్టు' ప్రత్యయము యొక్క పరిణామమగు 'కున్ను' అనునదియె తఱుచుగ నిల్చును. ఉదా :— నడక్కున్ను = ('నేను నడచుచున్నాను, మేము నడచుచున్నాము, నీవు నడచుచున్నావు, మీరు నడచుచున్నారు, వాఁడు నడచుచున్నాఁడు, ఆ స్త్రీ నడచుచున్నది, వారు నడచుచున్నారు, అది నడచుచున్నద, అవి నడచుచున్నవి') (చూ-ద్రా-పరి. ౫౨౭ పుట)

ఇన్టు శబ్దపు పర్యాయ మనఁదగు 'ఉన్న' శబ్దము నిల్చి (ద్రా-౫౫౬ పుట) డా. కాల్డువెల్లుగారీ క్రింది రీతిని మలయాళపు పురుష బోధక ప్రత్యయ స్థితిని జూపు వర్తమానార్థము నుదాహరించిరి :— (ఞాన్) చెయ్యున్నేన్ = (నేను చేయుచున్నాను). (నామ్) చెయ్యున్నొఙ్ఙళ్ =(మేము చేయుచున్నాము). (నీ). చెయ్యున్నాయ్ = (నీవు చేయుచున్నావు). (నీఙ్ఙళ్) చెయ్యున్నీర్ = (మీరు చేయుచున్నారు) (అవన్) చెయ్యున్నాన్ = (వాఁడు చేయుచున్నాఁడు). (అవళ్) చెయ్యున్నాళ్ + (ఆమె చేయుచున్నది) (అవర్) చెయ్యున్నార్ = (వారు చేయుచున్నారు) (అదు) చెయ్యున్నదు = (అది చేయుచున్నది) అవు చెయ్యున్నవ = (అవి చేయుచున్నవి) (ద్రా-పరి. ౫౫౯ పుట.) (ఉణ్డు శబ్ద మస్త్యర్థక మనియు నది 'ఉళ్' అగుననియుఁ దొల్కాప్పియ ౪౩౧ సూత్రమున నున్నది).

'ఉణ్ణున్నాన్ =(భుజించుచున్నాఁడు) ఇత్యాది. ప్రయోగ్రహణాత్ ఉణుమ్ = (వాఁడు భుజించుచున్నాఁడు) వరుమ్ = (వచ్చుచున్నాఁడు) ఇత్యాది' (లీలా ౨ శిల్ప - ౨౪ సూ.) ఈగ్రంథమును బట్టి మలయాళమునఁ గొన్నియెడల 'ఇన్టు' = (ఇప్పుడు - ఈదినము) అను దానిని జేర్చి వర్తమాన క్రియా ప్రయోగము చేయనగుననియు- 'ఉణ్ణుమ్-వరుమ్' అనువానివలన 'ఉమ్' ప్రత్యయాంతమునే వర్తమాన కాలమునఁ బ్రయోగింప నగుననియు విశదమగుచున్నది.

(వ్యా-పా. ౬౨. 30 సూ. ౫.౬ వివ.) ఆంధ్ర హూణగన్నడ వర్తమాన రూపములు.

౫ వివ :— తెల్గు వర్తమానార్థక ప్రత్యయములు :- ఆంధ్రమున 'చున్న' అనునది వర్తమానార్థకము. ఇందలి 'చు' అనునది తమిళమందలి 'తు' ప్రత్యయమునకు (౨ సూ. ౬ వివ. 3 సూ. 3 వివ) భిన్నము కాదు. దీనిపైని 'ఉన్న' అను 'ఉండు' ధాతువు వర్తమానార్థక విశేషణము నిల్వంగా 'చున్న' అనునది యేర్పడును. తెల్గున 'చున' అనునది వర్తమానార్థకము. అది క్రియా[illegible] సమాపకము కాన 'ఉన్న' శబ్దమునకు మూలమగు 'ఉండు' ధాతువుతో నన్వయించుచున్నది. 'ఉన్న' శబ్దము 'ఉండు' ధాతుజ విశేషణము కాన దానిపైని నిల్చునట్టి ప్రత్యయముల వాఁడు ము[illegible] తచ్ఛబ్ద రూపములు నిల్చి విధేయ విశేషణములయి సమాపక క్రియార్థము నిచ్చుచున్నవి. ఉదా.- (ఉత్త. ఏ) చేయుచున్నవాఁడను = చేయుచున్నాఁడను = చేయుచున్నాను. (బ) చేయుచున్నవారము = చేయుచున్నారము = చేయుచున్నాము. (మధ్య. ఏ.) చేయుచున్నవాఁడవు = చేయుచున్నాఁడవు = చేయుచున్నావు. (బ) చేయుచున్నవారరు = చేయుచున్నవారు = చేయుచున్నారు. (ప్ర. ఏ.) చేయుచున్నవాఁడు = చేయుచున్నాఁడు. (అమహ. ఏ.) చేయుచున్నది. (బ) చేయుచున్నవి. కొన్ని [illegible]ములైనను 'చేస్తున్నాను = చేయుతున్నాను' మొదలగు [illegible] 'తు' ([illegible]) తమిళ [illegible] 'తు' ప్రత్యయమని భ్రమింపరాదు. ప్రాచీనపు తెల్గు గ్రంథములలో 'చేయుతున్నాను - చేస్తున్నాను' వంటివే లేవు.

౬ వివ :— హూణగన్నడ వర్తమాన రూపములు :- ప్రాచీన కన్నడము నందలి '[illegible]-ఉత్తె-[illegible]-ఉన్న' అను వర్తమానార్థక [illegible] ప్రత్యయములను [illegible] కన్నడపు వర్తమాన రూపములు '[illegible]' మున్నగునవి యేర్పడినవి. హూణగన్నడ వర్తమాన [illegible] 'ఉత్త' అనునది. [illegible] మూలమగు ప్రాచీన కన్నడపు [illegible] 'ఉత్తె' ప్రత్యయములను తెల్గులోని 'చున' అను వర్తమానార్థక

(ద్రా-పా. క్రి. ౩౧-౩౭సూ. ౧ వివ హాసగన్నడ వర్తమాన రూపములు.
ద్రావిడ విధ్యాద్యర్థకములు.

లాక్షణిక కావ్యయమును తమిలు ప్రసిద్ధమగు 'తు' ప్రత్యయ మూలక ములె యగుచునును. (చూ-ద్రా-పరి. ౮౩౦ పుట). ఉదా:- మాడు త్తేనె = (చేయుచున్నాను). మాడుత్తేవె = (చేయుచున్నాము). మాడుత్తీయె = (చేయుచున్నావు). మాడుత్తీరి = (మీరు చేయు చున్నారు). మాడుత్తానే (వాఁడు చేయుచున్నాఁడు) మాడుత్తాళె - (ఆమె చేయుచున్నది) మాడుత్తారె = (వారు చేయుచున్నారు). మాడుత్తదె = మాడుత్తిదె = మాడుత్తె = (అది చేయుచున్నది) మాడుత్తేవె - మాడుత్తవె = (అవి చేయుచున్నవి).

ద్రావిడ విధ్యాద్యర్థకైక వచనము సాధారణముగ లోపించును. (విధిప్రార్థనాదులు విధ్యాదులు). కొన్ని యెడల లోపింపకుండుటయుఁ గలదు. (తమి: చెయ్‌ది= తెల్గు-చేయుము.) తెలుఁగులోని విధ్యాద్యర్థకైక వచన ప్రత్యయమగు 'ము' ప్రత్యయము 'నీవు' అను సర్వ నామముయొక్క 'వు' అనుదాని పరిణామము. తమిళు మాండలి 'ద' అను విధ్యాద్యర్థకమునకుఁ (చెయ్‌ది = చేయుము) తమిళ ప్రసిద్ధమగు 'తు' ప్రత్యయము మూలము ౩౧

ద్రావిడ విధ్యాద్యర్థక బహువచన ప్రత్యయములు 'ఇమ్-ఇన్'-మున్నగునవి. ప్రాచీన కర్ణాటసర్వనామమగు "నీమ్' అనునది వీనికి మూలము. తమిళు మండలి "ఉమ్" ప్రత్యయమునకు విధ్యాద్యర్థములును గలవు. ౩౭ (ద్రా-పరి. ౧౩౬ I. II. III. విష. ౯౩౯ పుట. మొ. ౯౪౬ పుట వఱకు.

౧ వివ :- ప్రాచీన కర్ణాటక విధ్యాద్యర్థకములు:- విధ్యాద్యర్థ కైక వచన ము లోపించును. కాన ధాతురూపమె విధ్యాద్య

(వ్యా-సా. ౩౧-౩౨ సూ. ౧ ౨/౩౧ ౩౨ వివ) ప్రాచీన కర్ణాట, హళగన్నడ విధ్యాద్యర్థకములు.

ర్థకమై నిల్చును. ఉదా:- కుడి= (త్రాగుము) కడి = (ఖండింపుము) మాడు=(చేయుము) పాడు=(పాడుము) తెగె= (మళ్లుము) బగె= (తలంపుము) నిల్= (నిలువుము) కొళ్= (కొనుము) పేళ్ = (చెప్పుము) మాణ్= (మానుము), మొ.

ప్రాచీన కర్ణాట విధ్యాద్యర్థక బహువచనము 'ఇమ్=ఇం' అనునది. ఇది 'మీరు' అనునర్థముగల యీ భాష యందలి 'నీమ్' శబ్దపు సంక్షేపరూపము. ఉదా:- నోడిం=(చూడుఁడు) పేళిం= (చెప్పుఁడు) నుడియిం=(పలుకుఁడు) ఇరిసిం=(ఉంచుఁడు)=(ఇరు+ఇసు+ఇం.)

ఇందలి యుభయ కర్తృక ప్రార్థనాద్యర్థక "అమ్=అం" అనునది. ప్రార్థనార్థమున భావ్యర్థము గర్భితమైయుండుట సహజమె కాన నిందు భావిచిహ్నమగు 'ప-వ' అను వానిలో నిది చేరును ఉదా:- మాడువం=మాల్పం=(చేయుదము) నోల్పం=నోడువం= (చూతము) బేల్పం=బేడువం=(వేఁడుదము) బర్పం=(వత్తము) పోపం=(పోదము)

౨వివ:- నవీన కర్ణాటక విధ్యాద్యర్థక ప్రత్యయములు:- ఇందును నేక వచనమున లోపమొక విధ్యాద్యర్థక ప్రత్యయము. 'అడు' అనునదియు వచ్చును. ఉదా:- మాడు=మాడువడు=(చేయుము) కాయి= కాయువడు= (రక్షింపుము) బహువచనమున 'ఇరి - ఇ' అనునవి విధ్యాది ప్రత్యయములు. ఉదా:- మాడిరి—మాడి= (చేయుఁడు) నోడిరి=నోడి= (చూడుఁడు). మాడలి = (చేయవలయును) (చేయవలెను=చేయాలి+చెయ్యాలి అను వ్యావహారికాంధ్ర మందువలెనని యెన్నునది) మాడబేకు = (చేయవలయును) మాడబేడ = (చేయవేడము=చెయవద్దు).

3 వివ:- తమిళ విధ్యాద్యర్థకములు:- ఏకవచనమునఁ దఱచుగా విధ్యాద్యర్థక ప్రత్యయలోపమె. తమిళమున 'ది' (తి=తు+ఇ) అనునది నిల్చుటయుఁ గలదు. ఉదా:- చెయ్ = చెయ్ది = (చేయుము) 'చేయుదువు-చేయుచున్నావు' అనియు 'చెయ్ది' అనుదాని కర్థము చెప్ప వచ్చును. తిన్ = (తినుము) వాళ్ = (బ్రదుకుము) విడ్ = (విడువుము) మొ.

"మో" అనునది మధ్యమపురుష వాక్యములోఁ బ్రయోగింపఁ బడు నిరర్థక పదము" అని తొల్కాప్పియమునఁ జెప్పఁబడెను. 'కేళేన్' = (వినుము) అను రీతివి యద్యతన వ్యావహారిక పదములు. ఇవి యద్యతన వాఙ్మయమున సైతము ప్రయోగింపఁ బడవు.

తమిళ విధ్యాద్యర్థక బహువచన రూపములు:- ఉదా: చెయ్ + మ్ + ఇన్ = చెయ్మిన్ = (చేయుఁడు). ఇందలి మకారము ద్రావిడ బహుత్వ బోధకము. ఈ విధ్యాద్యర్థక బహుత్వార్థమున "చెయ్యుమ్" అనియు 'ఉమ్' ప్రత్యయమును సైతము వాడనగును. ఇరుమ్ = (ఉండుఁడు) వాళుమ్ = జీవింపుఁడు)

౪ వివ:- మలయాళ విధ్యాద్యర్థకములు:- ఏకవచనమునఁ బ్రత్యయ లోపమె. ధాతురూపమె ప్రయోగింపఁబడును. చెయ్ = (చేయుము). మొ. బహుత్వమున "వరునిన్" = (రండు) "కేళ్ప్పిన్" (వినుఁడు) మొదలగు రీతిని 'విన్-పిన్' అను ప్రత్యయములు వాడఁబడును. ఇందలి 'వ-ప'లు భావ్యర్థ బోధకములు. ప్రార్థనార్థములందు భావ్యర్థము గర్భితమయియే యుండును గదా. శేషించిన 'ఇన్' ప్రత్యయ మఱవ విధ్యాద్యర్థక బహువచన ప్రత్యయము.

౫ వివ:- తెలుఁగు విధ్యాద్యర్థకములు:- ఏకత్వమునఁ బ్రత్యయలోపము గాని 'ము' ప్రత్యయము పాక్షికముగా నిల్చుట గాని

(ద్రా-పా. ప్రా. ౩౧ ౩౨ సూ. ౫-౬ వివ.) తెలుగు విధ్యాద్యర్థకములు.
ద్రావిడాశీరాద్యర్థకములు.

సంభవించును. బహుత్వమున 'డుఁజ్' ప్రత్యయము వచ్చును. ఉదా:- (ఏక) వండు, పండుము. (బహు) వండుఁడు. ఈ'డుఁజ్' ప్రత్యయము ప్రథమానామ ప్రత్యయమైక వచనము వలెనె యేర్పడినది - ధాతువు పయిని 'ఇన్' అను విధ్యాద్యర్థక బహువచన ప్రత్యయము నిలువఁగా దానిపయిని మరల బహుత్వబోధక 'రు' ప్రత్యయము చేసెను. కాగా 'పండు + ఇన్ + రు = 'వండినుఱ్' అని యగును. 'పన్ + రెండు = పన్ + డ్ రెండు = పండ్రెండు'' అను స్థలమందువలెనె నకార రేఫ సంయోగమున వాని నడుమ సహజముగ 'డ' కార ముద్భవించెను. కాఁగా 'వండిన్డుఱ్ = వండుండు = వండుఁడు'' అను రీతిని రూపము లుత్పత్తిల్లె ఉభయ కర్తృక ప్రార్థనాద్యర్థకము (మనము) వండుదము. వ్యతిరేక విధ్యాద్యర్థకములు:- వండకు = వండకుము (బహు) వండకుఁడు = (వండవలదని యర్థము)

౬ వివ :- తెలుఁగున వ్యతిరేకార్థక క్రియల మీఁద "అయ్య - ఎ-ఏ" మొదలగు ప్రశ్నార్థకములు నిల్చి ప్రార్థనాద్యర్థకము లగును. ఉదా:- వండవు + అయ్య = వండవయ్య = వండుము. వండరయ్య = వండుఁడు. వండవే-వండవె. (బ) వండరె వండరే = వండుము - వండుఁడు) మొ.

వ్యతిరేక ప్రార్థనాద్యర్థకైక వచనమును నిట్లు ప్రయోగింపనగును ఉదా:- వండకుమయ్య = వండకువె - వండకువే = (వండకుము) వీనిని బట్టి "వండకు రె-వండకురే' అని చిన్నయసూరిగారు సాధించిరి. కాని బహుత్వమున నట్టి ప్రయోగములు లేవు.

ఆశీరాద్యర్థక క్రియలును ద్రావిడ భాషలయందుఁ గలవు. (ఆవ శబ్దముచే శాపాద్యర్థములంగూడను నీ ప్రత్యయము లగును). తమిళమున క' అనునదియును మల యాళమున 'గ' అనునదియుఁ గన్నడమున 'కె - గె''

(ద్రా. పా. శ్రీ. 33 సూ. ౧-౪ వివ. ద్రావిడాశీరాద్యర్థకములు.

అనునవియుఁ దెల్గున "కావుతన్-కాతన్-కాక-ఎడుమ" అనునవియు నాశీరాద్యర్థకములు. తెలుఁగున 'ఎడున్-ఉన్-ఎడిన్' అనునవి తద్ధర్మాద్యర్థకములు గాన నవి యెట్లును నాశీరాద్యర్థకము లగును. ఈ యాశీరాద్యర్థకములు ద్రావిడ భాషలలో మూఁడు పురుషము లందును నొక్క-రూపముతోనె వాడఁబడును. 33.
(ద్రా-పరి. ౯౬౦-౯౬౧ పుటలు).

౧ వివ :— తమిళమందలి యాశీరాద్యర్థకములు :- ఉదా :— చెల్క = (చనుదువుగాక-చనునుగాక-చనుదురుగాక.) మొ.

నన్నూలున "చెలియర్-చెలియ" అనునవియు (౧౪౦ సూ.) నాశీరాద్యర్థకములుగా వ్రాయఁడెబను. "ఇయర్" అనునది తమిళ ప్రాచీన పద్యములందె యాశీరర్థకముగఁ బ్రయోగింపఁ బడెను. కాని యివి తొల్కాప్పియమున (౭౧౨ సూ.) 'చెయఱ్క' = (చేయుట నిమిత్తము) అను తుమర్థమునకుఁ బర్యాయములగు నసమాపక క్రియలు గ వచింపఁబడెను. 'వాఴి' = (వాళ్ + అ) = (జీవించుఁగాక) అనునది యాశీరర్థకముగ నుదాహరింపఁబడెను. (నూ. ద్రా. పరి. ౯౬౦ పుట.)

౨ వివ :— మలయాళాశీరాద్యర్థకము :- ఉదా :- చెయ్‌గ = (చేయుఁగాక).

3 వివ :— పఴగన్నడమున నాశీరాద్యర్థకములు. ఉదా :- మాడుగె = (చేయుఁగాక) అక్కె = (అగుఁగాక).

౪ వివ:- తెల్గులోని యాశీరాద్యర్థకములు:- చేయుఁగావుతన్ = చేయుఁగాతన్ = చేయుఁగాక = చెసెడుమ. "చేసెడున్" మున్నగునవి తద్ధర్మాద్యర్థకములుగా గానఁ దద్ధర్మకాలలో నాశీరర్థమును గలదు గావున

(ద్రా-పా. క్రి. ౩౪-౩౫ సూ. ...)

నిది ...శీరర్థకమె. 'ఎస్తాప' అనునది యాశీరాద్యర్థములందు మహాకవి ప్రయోగములలోఁ గలదు. "దుమ కాతే కావృతాన్యా। ఆశీర్థేతు సమ్మతాః" (అథర్వ. "వ్యా. సం." ౩౦౪ విధ ౧౩౪౬ పుట).

ఇవి సమాపక క్రియలు. అసమాపక క్రియలు వివరింపఁబడును.

ద్రావిడ భాషలందలి యసమాపక క్రియలు మూఁడు విధములు. I నామాకాంక్షాక సమాపకములు = ధాతుజ విశేషణములు. II క్రియాకాంక్షాక సమాపకములు = లాక్షణిక కావ్యయములు. III భావార్థక నామవాచకములు. కృదంతములను సమాపక క్రియలుగ వ్యవహరింపరు. అవి ధాత్వర్థమును గోల్పోయియుండును. ధాతుజ విశేషణములు లెచ్ఛదానుప్రయోగమున విధేయ విశేషణములునగును ధాతుజ విశేషణముల కాయా కాలములను దెల్పు ప్రత్యయములు ధాతుజవిశేషణ ప్రత్యయములకుఁ బూర్వమున నిలుచును. ౩౪. (ద్రా-పరి. ౯౧౬ పుట మొ. ద్రా. పరి. ౯౬౯ పుట వ.)

ద్రావిడ క్రియాజన్య విశేషణములు:— "అత్తు (దు)" అను సర్వనామాది భాగమగు 'అ' ప్రత్యయమె' సాధారణముగాఁ గ్రియాజన్య విశేషణ ప్రత్యయము. తమిళమున 'ఉమ్' ప్రత్యయము వర్తమాన భావ్యర్థక విశేషణ మగును. తెల్గున "ఉ-ఎడు-ఎడి-" అనునవి తద్ధర్మార్థక విశేషణ ప్రత్యయము లగును. మఱియు 'అని' అనునది తెలుఁగున వ్యతిరేకార్థక విశేషణ ప్రత్యయము. ౩౫ (ద్రా-పరి. ౧౩౪ I విధ. ౯౧౬ మొ. ౯౬౯ పుట వ.)

(ద్రా-పా. 38 సూ. ౧-౨-3 వివ.) అటవ కన్నడ ధాతుజ విశేషణములు

౧ వివ :- తమిళ క్రియాజన్య విశేషణములు:- భూత - చెయ్త (ద)=(చెయ్+త్+అ) = (చేసిన). చెయ్దవన్ = (చేసిన వీడవ). చెయ్దెం = (చేసినదానివలన). వర్త్తమాన :- చెయ్కిన్ఱ=(చేయ్కిన్ఱు + అ) = చెయ్గిఱ = (చేయుచున్న) భావి :— చెయ్యుమ్ (చెయ్ +ఉమ్)=(చేయఁగల-చేసెను). ఇది తమిళమున వర్త్తమానార్థకము నగును. చెయ్కిన్ఱదు = (చెయ్ + కిన్ఱు + అదు = (చేయుచున్నది) = చెయ్గిఱదు = (చేయుచున్నది); చెయ్కిన్ఱవన్ = చెయ్గిఱవన్ = (చేయుచున్నవాఁడు) (ద్రా-పరి. ౯౬౭ పుట). మలయాళమున 'ఉమ్' ప్రత్యయమాత్రమె ధాతుజ విశేషణము:- చెయ్యుమ్ = (చేసిన - చేయుచున్న - చేయఁగల.) మొ.

౨ వివ :- పటగన్నడ ధాతుజ విశేషణములు:- భూత-మాడిద =(చేసిన). వర్త్త: మాడివప = (చేయుచున్న) ఈ వర్త్తమానార్థమున:- "మాడుత్తె - మాడుతె - మాడుత్తుం - మాడుతుం" అను వానిని సయితము వాడనగును. భావి:- మాడువ=(చేయఁగల) వ్యతిరేక - మాడిద = (చేయని). వీనినుండి తమిళమందువలెన తచ్ఛబ్దానుప్రయోగమున విధేయ విశేషణముల నెన్నునది.

'మాడుత్తె' మొదలగునవి శతృశాన జర్థకములని కర్ణాటక శబ్దానుశాసనమునఁ జెప్పఁబడెను. "కుర్వన్నిత్యర్థః" అని స్పష్టముగఁ జెప్పఁబడెను.

3 వివ :- హాసగన్నడ ధాతుజ విశేషణములు:- భూతార్థ - మాడిద = (చేసిన) భావి-వర్త్తమాన: మాడువ=(చేయఁగల-చేయుచున్న-చేసెను. మొ.) వ్యతిరేక - మాడద = (చేయని).

(ద్రా-పా. క్రి. 3౫-3౬ సూ. ౧/3౬ వివ.) తెల్గు ధాతుజ విశేషణములు.
ద్రావిడ లాక్షణి కావ్యయములు

౮ వివ - తెలుఁగు ధాతుజ విశేషణములు:- భూతార్థ - చేసిన. వర్త:- చేయుచున్న. భావి:- చేయఁగల. తద్ధర్మ్యాద్యర్థక:- చేయు— చేసెడు - చేసెడి. వ్యతిరేకార్థ:- చేయని. ఈ ధాతుజ విశేషణములు తచ్ఛబ్దాను ప్రయోగమున విధేయ విశేషణములగును. ఉదా — భూతార్థ:- చేసినవాఁడను (నన్నయ) = చేసినాఁడను = (తిక్క.న) చేసినాను (ధూర్జటి). ఇట్లె తిక్కన కాలములందును నెన్నవలెను. ఇందలి వర్తమాన భవిష్యదర్థక విధేయ విశేషణములు సమాపక క్రియలుగ వాఁడఁబడును. అందును ధూర్జటికాలపు 'వకార-డకార'-లోపముగల "చేయుచున్నాను - చేయఁగలను - చేసినాను" మున్నగు వానియందు విధేయ విశేషణత నశించి యవి సమాపక క్రియలుగనె వాడఁబడినవి. సూరి యవియె సమాపక క్రియలుగ బాలవ్యాకరణమున సూత్రించెను. "చేసినాను - చేసినాము-చేసినావు-చేయుచున్నాను - చేయుచున్నాము - చేయుచున్నావు" అను రీతిగలవానిని మహాకవులు ప్రయోగింపలేదు.

> 'ద్రావిడ భాషలందలి క్త్వార్థకాదులు లాక్షణి కావ్యయములనియు, క్రియాకాంక్షా౽సమాపక క్రియ లనియు వాఁడఁబడును. 3౬, (ద్రా-పరి. ౯౨౮ పుట మొ.)

౧ వివ :— తమిళమందలి క్రియా కాంక్షా౽సమాపకములు :- క్త్వార్థక :- చేయ్ దు = చెయ్యూ = చెయ్ పు (తొల్కా-౨౨3 సూ). ('చెయ్యా' = (చేసి) అనియుఁ గలదని శ్రీ వేంకటరాజులు రెడ్డిగారు) పాడి = (పాటపాడి) ఓడి = (పరుగెత్తి). మొ. వ్యతిరేక క్త్వార్థక :- చెయ్యా =(చేయక) ("చెయ్యామల్ = చెయ్యామే"=(చేయక)" అనునవియు వ్యతిరేక క్త్వార్థకములె యని శ్రీ వే. వేంకటరాజులు రెడ్డిగారు.) తుమర్థకములు :- చెయ్యియిల్ = చెయ్యియ-చెయుఙ్కు =(చేయన్ = చేయుట నిమిత్తము). భావలక్షణార్థకములు :- (అన్యక్రియకు లక్షణ

భూతేంగు క్రియ. సతిసప్తమ్యర్థకము) చెయ = (చేయఁగా = (కార్యక్ప్రచేసిన సంస్కృతము) చేవర్థకములు — సెయిన్ = (చేసినయెడల చెయ్దక్కాల్ = (చేసినవాఁడు) చెయ్దక్కడై = చెయ్దవతి = చెయ్దవిడత్తు (కడై-వతి-ఇడత్తు) = (వోఁకు) మలయాళమునందును నసమాపక క్రియలు తమిళమునందు వలెనె యెన్నవలయును.

౨ వివ :- ప్రాచీన కర్ణాట లాక్షణి కాన్వయములు - క్త్వార్థక = 'ఇ' కారమును దకార సహితమగు ఉ కారమును మాడి=(చేసి) నోడి=(చూచి)బందు=(వచ్చి) వ్యతిరేక క్త్వార్థకము= అదె ప్రత్యయము మాడదె = (చేయక) నోడదె = (చూడక) తుమర్థక = -అల్ ప్రత్యయము పాడల్ = (పాడుట నిమిత్తము) భావలక్షణార్థకములు = ఎ 'అల్' మొ ప్రత్యయములు పాడె=(పాడఁగా) పాడల్ =(పాడఁగా). ఇవెయిందు చేదాద్యర్థకములు వనవలెను పాడల్ బేడ=(పాడ వద్దు) నుడియల్ బేడ=(చెప్ప వద్దు)

౩ వివ - నవీన కన్నడ క్రియాకాంక్షాసమాపకములు - క్త్వార్థకము - నోడి = (చూచి) నుడిదు = (పలికి) శతృర్థకము - నుడియుత్తా = (పలుకుచున్) వ్యతిరేక క్త్వార్థకము - నుడియదె = (పలుకక) తుమర్థకము - తరలిక్కె = (తరలింపన్ = తరలించుట నిమిత్తము) చేదర్థకములు - బోధిసలు=(బోధించినచో) భావలక్షణార్థకము :- బరుత్తిరలు=(రాఁగా) ఉదయిసుత్తిరలు=ఉదయింపఁగా. ఆనంతర్యార్థకము కేళువదూ=(వినినతోడనే) బరత్తలూ=(వచ్చినతోడనే) హళగన్నడమున వదు అనునది భావార్థకము-దానిపైని 'ఊ' అను సముచ్చయార్థకము చేరఁగా కేళువదూ అని యేర్పడును. 'అనుటయున్' అను తెలుఁగువలెనె

౪ వివ — తెలుఁగునందలి క్రియాకాంక్షా సమాపకములు - క్త్వార్థకము='ఇ'. చేసి—వండి మొ వ్యతిరేక క్త్వార్థకము= అక'

(ద్రా-ప్రా. ప్రయో. ౩౬-౩౭ సూ. ౧-౨/౩౭ వివ)

ఆంధ్రావయూపకములు. ద్రావిడ భావార్థకములు.

ప్రత్యయము - వండక — చదువక, మొ శత్రర్థకము = 'చుఁ' ప్రత్యయము చూచుచున్ మొ వర్తమానార్థక విశేషణ. చూచు చున్న తుమున్నార్థకము - అన్' ప్రత్యయము ఇంపలి అని' శబ్దము భావలక్షణాదులను దెల్పును చదువన్ =(చదువుటనిమిత్తము. ఇది తుమర్థకము) చదువఁగాన్ ఇది భావలక్షణార్థకము) చేవార్థకములు - ఇందును నాది శబ్దముచేత నప్యర్థము భావలక్షణార్థమును గ్రహింపఁబడును ఉదా - చూచినాఁ = (చూచినచోన్ — ఇది చేవర్థకము 'చూచినప్పటికిని ఇది యప్యర్థకము చూడఁగాన్' ఇది భావలక్షణార్థకము). ఆనంతర్యార్థకము :- చూచుడున్ =చూచుట యున్. ఇందు భావార్థకముపైని సముచ్చయార్థక 'ను'శబ్దము నిల్చును.

సర్వధాతు సామాన్యముగా భావార్థమున లేక ధాత్వర్థమున నఱవమునందు తల్—అల్ అను ప్రత్యయములును గన్నడమున వుదు — పుదు' ప్రత్యయములును దెలుఁగున ట — డు ప్రత్యయములును నగును తెలుఁగున డు అనునది యానంతర్యమున తఱచుగా నిల్చును కేవలము భావార్థమున ట' ప్రత్యయమె తఱుచుగ నిల్చును తెల్గున వ్యతిరేక భావార్థమున అమి ప్రత్యయము నిలుచును ౩౭

౧ వివ — డాక్టరు కాల్డువెల్లుగారు తమిళమున 'అ' ప్రత్యయము భావార్థకమని మిక్కిలిగ వ్రాసిరి. కాని యట్టిది తమిళమున లేనేలేదు

౨ వివ — తమిళ భావార్థకములు :- అగల్ — అగుదల్ =, ఆదల్ = (అగుట). పోగై = పోగుగై = పోగుదల్ = పోదల్ (పోవుట) పోక్కుగై =(పంపుట) ఇరుక్కై = (ఉండుట), చెయ్గై = (చేయుట), నడక్కై = (నడచుట). నడప్పు = (నడచుట).

(ద్రా-పా. ౩ ౨-౫ వివ) అఱవ కన్నడాంధ్ర భావార్థకములు.

ఇరుప్పు=(ఉండుట) కాప్పు=(రక్షించుట). కల్పు=(అభ్యసించుట). నోక్కల్ = (చూచుట) (నోక్కు+అల్). కెడుత్తల్ = (చెఱుచుట) అఱుత్తల్=(కోయుట) కుఱైత్తల్=(నఱకుట) చెయ్దల్=(చేయుట) ఫిఱిత్తల్ = (విడఁదీయుట) నడక్కల్ = నడత్తల్) = (నడచుట) కుఱైదల్=(తగ్గుట) కుఱైత్తల్ (తగ్గించుట). తెల్గులోని 'తజ్-ట' అనునవి తమిళ 'తల్' ప్రత్యయమునకు భిన్నములు కావు. మలయాళమునఁ దమిళమందు వలెనె 'నడత్తల్' = (నడచుట) మున్నగు రీతిని యుండును కుఱైక్కగ (నఱకుట) నడక్కగ=(నడచుట)' అను రీతిని ల కారలోప రూపములు నుండును
(

3 వివ — పఱగన్నడ భావార్థకములు;- మాల్పుదు = (చేయుట) — (మాడు+పుదు) నోల్పుదు=(చూచుట) (నోడు + పుదు). సర్వ సామాన్యమగు నీ 'పుదు ప్రత్యయము లోపించుటయుఁ గలదు. ఉదా - పూ= పుష్పించుట మొ

౪ వివ — నవీన కర్ణాట భావార్థకములు·- నడెయువదు = (నడచుట) = నడెయోణ = (నడచుట) మాడువదు = మాడోణ= మాడుపికె = (చేయుట)

౫ వివ — తెల్గు భావార్థకములు - చేయుట, చేయుడు = (చేయుట)=(చేయుటయున్) క. ...వానిహీనుంగాఁజే యుడు స్వాఘఁ జతుర్వర్గము వడయుట . (ఆది ౭ ౧౬ ప). చేయమి = చేయకుండుట ఇది వ్యతిరేక భావార్థకము.

తమిళమున మై అనునదియు, మలయాళమున 'మ' అనునదియుఁ గన్నడమున 'మె అనునదియుఁ దెల్గున 'ఇమి' అనునదియు ధర్మవాచకములు ఇవి 'తన మున్నగు భావార్థక సందర్భమున వచింపఁబడును. (చూ-౧౮ సూ) కన్నడమున మె అనునది వారార్థ

మునను సంఖ్యావాచకములకు నిల్చును (చూ — ౧౫ సూ) ౩౮.

౧ వివ :— తమిళము - వెమ్మై = (వేఁడిమి) నన్మై =(మంచితనము) చిఱుమై = (చిన్నతనము) పెరుమై = (పెద్దతనము) కటు(డు)మై=(కాఠిన్యము) ముదుమై=(ముదిమి=ముసలితనము).

౨ వివ :— మలయాళము - వెమ్మ = (వేఁడిమి) నన్మ = (మంచితనము) చెఱుమ = (చిన్నతనము) పెరుమ = (పెద్దతనము) కడుమ = (కాఠిన్యము) ముదుమ = (ముసలితనము),

3 వివ — కర్ణాటకము - బల్మె=(బలిమి) నన్మె = (మంచితనము) కూర్మె = (కూర్మి) సంఖ్యావాచక వారార్థ. కర్ణాట- (శబ్దా. ౪౩౩-౪౩౪ సూ) ఒర్మె=(ఒకసారి) ఇర్మె = (రెండుసార్లు) మూర్మె=(మూఁడుసార్లు).

౪ వివ :— తెలుఁగు - పేరిమి — పేర్మి (-పిరియము — పెద్దతనము) కూరిమి=కూర్మి. మేలిమి=మేల్మి. చెలిమి=చెల్మి.

IV. క్రియా ప్రకరణము ముగిసెను.

ద్రావిడ భాషా సామ్యములు

తద్ధితాది ప్రకరణము V.

—తద్ధిత కృత్ ప్రత్యయలక్షణములు—

తద్ధితములు-కృత్తులు నని సుప్-తిఙ్ భిన్న ప్రత్యయములు రెండువిధములుగా నుండును నామముల మీఁద (సుబంతముల మీఁద) నర్థవిశేష బోధక ప్రత్యయములు నిల్చుటచేత మరల నామములేర్పడును అవి తద్ధిత ప్రత్యయము లనఁబడును. వ్యాపారార్థబోధక ధాతువులమీఁద నర్థవిశేష బోధక (తిఙ్ భిన్న) ప్రత్యయములు నిల్చుటచేత నామము లేర్పడును అట్టి నామములు కృదంతము లనఁబడును 38

౧ సూ:- ఆయా యర్థములందు వచ్చు కృత్తద్ధిత ప్రత్యయము లాయాభాషల వ్యాకరణములందుఁ జెప్పఁబడును వానిలోఁ గొంత సామ్యము గలవి మాత్ర మిందుఁ జూపఁబడును

౨ సూ:- కృత్తులు రెండు విధములు I ధాత్వర్థమును గోల్పోవని కృదంతములు ఇవి వెనకఁ గ్రియాప్రకరణమున నసమాపక క్రియలుగఁ జెప్పఁబడినవి. ఇవి సమాపక క్రియలవలెనె ప్రతి ధాతువు మీఁద నేర్పడుచుండును. ఈ కృతంతములందు ధాత్వర్థము నియతముగా స్ఫురించుచుండును II ఇవి నిల్చునపుడు ధాత్వర్థము కొన్నిమొదల స్ఫురింపదు. ఇవి కొన్ని ధాతువులమీఁదనే వచ్చును.

(ద్రా-ప్ర. తద్ధిత ది ౪౦ సూ. ౧ వివ) కొన్ని సంస్కృత తద్ధితములు ద్రావిడ భాషలలో లేవు

కాని ధాతు సామాన్యముగా రానేరవు ఉదా:- 'ఎండు + అ = ఎండ' = (వస్తువుల నెండించునది) 'ఎండ' శబ్దము 'సూర్యాతపము నకు' వాచకమగును ఇది యెల్ల ధాతువులకును వచ్చు ప్రత్యయము కాదు 'చేయు + ఇ = చేయి' చేయి శబ్దము "హస్తమునకు" వాచకము ఇసి ప్రతి ధాతువునకు రానేరదు ఇందు 'చేయుట' అను ధాత్వర్థప్రభావ ముండనేయుండదు. ఇట్లె-(కలుగు+ఇమి) = కలిమి. కూరిమి = కూర్మి-నివివి-మొ

ద్రావిడ భాషలందును వివిధములగు తద్ధిత ప్రత్యయములును కృత్ప్రత్యయములును గలవు కాని యప త్యార్థక తద్ధిత ప్రత్యయాదులు కొన్ని లేవు. సంస్కృత ప్రత్యయములను బోలునవి కర్ణాట భాషయందుఁ గొన్నిగలవు ౪౦

౧ వివ - అపత్యార్థక సంస్కృత తద్ధిత ప్రత్యయాదులు. ఉదా - గాంగేయుఁడు = (గంగ యపత్యము) శైవుడు = (శివుని యపత్యము) గార్గ్యుఁడు = (గర్గుని యపత్యము). పైతృష్వస్రేయుఁడు = (పితృష్వస యపత్యము) వైయాకరణుఁడు = (వ్యాకరణమును తెలిసినవాఁడు) తార్కికుఁడు = (తర్కము దెలిసినవాఁడు) హైమము = (హేమ వికారము) వైష్ణవుఁడు = (విష్ణుని మతమువాఁడు) సౌహార్దము = (సుహృదుని భావము) రాజ్యము = (రాజు భావము) త్వాదీయము = (త్వాత్సంబంధి-యనఁగా నీ సంబంధి) మొదలగు రీతిగల తద్ధితాంతములు ద్రావిడ భాషలందు లేవు మఱియు సంస్కృత తద్ధితాంతాకారము గల ప్రత్యయములును కర్ణాటకం ద్రావిడ భాషలందు లేవు.

(ద్రా-సా తద్ధితాది. ౪౦ సూ. ౨.౩ వివ.) సంస్కృత ప్రకృతులమీఁది కర్ణాట తద్ధిత ప్రత్యయములు.

౨ వివ :- సంస్కృత వాసనాధిక్యముచేతఁ గర్ణాటకమున "క-వంత-కాఱ-ఇక" మున్నగు ప్రత్యయములందు సంస్కృత తద్ధితాకార మగపడుచున్నది. వీనియందు సంస్కృతాకార మననేల? ఇవి కొన్ని సంస్కృత తద్ధిత ప్రత్యయములె యనవచ్చును. ఉదా:- కర్ణా-వంత:- ఆయువంతం = (ఆయుష్మంతుఁడు). ధనవంతం = (ధనవంతుఁడు). ధనవంతె = (ధనవంతురాలు). బుద్ధివంతం = (బుద్ధిమంతుఁడు) ఇట్లివి సంస్కృత ప్రకృతులమీఁద నయితము నిల్చుచున్నవి. సిరివంతం = (శ్రీమంతుఁడు). జసవంతం=(యశోవంతుఁడు). 'క' ప్రత్యయము :- కరికం = (కరి = నలుపు. నలుపుగలవాఁడు) కాఱ :- నగెకాఱం=(నగె = నవ్వు. హాస్యకరుఁడు). మోసకాఱం = (వంచనా కరుఁడు) ఆటకాఱం = (వినోద కారుఁడు-క్రీడా కరుఁడు) మాలెగాఱం=(మాలా కారుఁడు). ఇది కొంత వికృతి నందియు వాఁడబడును. కమ్మటం= (కర్మకారుఁడు). కుంబఱం = (కుంభకారుఁడు = కుమ్మరవాఁడు = కులాలుఁడు). విలుకాఱు = విలుకాండ్రు (కేల్లు).

3 వివ :- కర్ణాటక మందలి 'ఇగ' ప్రత్యయము సంస్కృత మందలి 'ఇక' అను తద్ధిత ప్రత్యయమును బోలుచున్నది. ఇది "తత్ప్రవీణ తదధ్యయన — తద్వేత్తృ — తత్పణ్య — తచ్ఛీల — తదాచరణ — తచ్ఛేత్తృ — తద్విక్రియ — తద్వృత్తి తన్నివాస - తజ్జాతి - తద్దేవతాపూజన - తజ్జీవిత - తన్నియుక్తాద్య" ప్రభృత్యర్థములందు నిల్చును. 'ఇగ' అనునదే కాక మఱికొన్ని ప్రత్యయములును నిట్టివి గలవు. ఉదా:- బీణిగం = (వైణికుఁడు = వీణ వాయించుటయందు నేర్పరి). మద్దలిగం = మార్దంగికుఁడు = మద్దెల వాయించుటయందు నేర్పరి. జోయిసిగం = (జ్యోతి

(ద్రా-పా. తద్ధితాది. ౪౦ సూ. 3 వివ.) సంస్కృతాకారము గల కర్ణాట తద్ధిత ప్రత్యయములు.

పికుఁడు). గణిదిగం = (గణితముం దెలిసినవాఁడు) సిద్ధాంతిగం = (జ్యోతిషమందలి సిద్ధాంతముం దెలిసినవాఁడు.) శాస్త్రిగం = (శాస్త్రజ్ఞుఁడు). వ్రతిగం = (వ్రత మాచరించువాఁడు) నియమిగం = (నియమము గలవాఁడు) సంస్కృత ప్రకృతులమీఁద నయితే మీట్లు కన్నడ ప్రత్యయములు నిల్చును. ఆటమటిగం = (అటమట = మోసము-మోసకాఁడు) పడిసణిగం = (పడిసణ = ప్రతిష్ఠాన. పరిచారకుఁడు). తంబులిగం = (తమ్ములపాకు లమ్మువాఁడు) గంధిగం = (గంధద్రవ్యమమ్మువాఁడు). సుంకిగం = (సుంకము = పన్ను. పన్ను వసూలు చేయువాఁడు). ద్వారిగం = (ద్వార నియుక్తుఁడు = దౌవారికుఁడు). బండారిగం = (కోశనియుక్తుఁడు). పట్టణిగం = (పట్టణ నివాసి). కాలురిగం = (గ్రామ భృత్యుఁడు) పాకిగం = పాకుళిగం = (పాకము చేయువాఁడు = పాచకుఁడు) గబ్బిగం = కబ్బిగం = (కావ్యకర్త). దేవడిగం = (దేవతాపూజకుఁడు = పూజారి) లంచగం = లంచగుళి = (లంచగొండి) (తమిళ కన్నడములలో - కొన్ = కొళ్) లంచగవణిం = (లంచములచే జీవించువాఁడు) మాలెవడిగం = (మాలాకరణవృత్తిగలవాఁడు) కంచువడిగం = (కాంస్య విక్రేత = కంచరి). పావడిగం = పాములవాఁడు. మొ)

ద్రావిడ భాషలలోఁ బోలికలుగల తద్ధిత ప్రత్యయము లిటుఁ జూపఁబడెను. స్త్రీ ప్రత్యయములు తద్ధితములు కావు. కర్ణాట భాషాభూషణ కర్త వానిని తద్ధిత ప్రకరణమున వచించెను. అవి నామప్రకరణమునఁ జెప్పఁబడెను. ౪౧.

౧ వివ :—

తెలుఁగు	ప్రాచీన కర్ణాటకము	నవీన కర్ణాటకము	ఆఱవము	వివరణము
గొప్పతనము	ఆళ్తనం = (పిరిత్వము)	హెడ్డతన (బుద్ధిమాంద్యము,		భావార్థక
తెల్లఁదనము	కలితనం (స్థూరత్వము)	అరసితన — (రాజత్వము)		"తన"
మంచితనము	బల్లితనం = (తెలివి)	జాణతన (ప్రౌఢత్వము)		ప్రత్యయము
కన్నెతనము	గరతితనం (గార్హస్థ్యము)	(ఇది జ్ఞానశబ్దభవము)		
ఒక్కలేనితనము	పురుషతనం (పురుషత్వము)	శూరతన (శూరత్వము		
రామునితన	వీరతనం (వీరత్వము)	(కర్ణాటకదర్శ — [illegible] పుట.)		
సీతితనము	శూరితనం (శూరత్వము)			
	ఇట్లుగ నీ ప్రత్యయము సంస్కృత ప్రకృతుల మీఁదను గన్నడ ప్రకృతుల మీఁదను నిల్చును (కర్ణాటక గ్రా. రం సూ)			

తెలుఁగు	పడగన్నడము	హొసగన్నడము	ఆఱవము	వివరణము
కోమలికము	ఉన్నలికె ([illegible]త్వము)	బ్రాహ్మణికె (బ్రాహ్మణ్యము)		భావార్థకము గు
ఇట్టివి తెల్గున [illegible]	[illegible]కె (మనుష్యత్వము)	గౌడికె గ డ (బ్రాహ్మణత్వము)		ఇకె ప్రత్యయము

(ద్రా-షా. తద్ధితాది ౪౧ సూ ౧ వవ.) ద్రావిడ భావార్థకములు.

తెలుగు	పళగన్నడము	హొసగన్నడము	అఱవము	వివరణము
మిక్కిలియుడుదు తెలుపు నలుపు పసుపు-ఎఱుపు	అయ్తికె=(విస్తృతి) కర్ణాట శబ్దా. ౪౩౧సూ.) కర్పు=(నలుపు) బిళ్పు= (తెలుపు). తెళుపు= (పలుచన). కిణ్పుపు=భార ము) గుణుపు=(లోతు)	శబ్దాదర్శ-౮౨ పుట. కప్పు=(నలుపు) బిళుపు=(తెలుపు) తెళుపు=(పలుచన) శబ్దాదర్శ-౮౨ పుట.		భావార్థకమగు 'పు' ప్రత్యయము
పేరిమి-పేర్మి (పేరు=పెద్ద= అతిశయము) కూరిమి=కూర్మి ప్రేమ-మేలిమి- మేల్మి-(శ్రేష్ఠ్య ము) వేడిమి= (ఔష్ణ్యము) చెలిమి=చెల్మి (స్నేహము)	కూర్మె = (కూర్మి). బల్మె = (బలిమి) నన్మె = (మంచితనము)	కూర్మె=(కూరిమి). బల్మె=(బలిమి). నన్మె=(మంచితనము)	వెమ్మై=(కూరిమి) నన్మై=(మంచితనము) పెరుమై=(పెద్దతనము. కడు(డు)మై=కాఠిన్యము) ముదుమై=(ముదిమి. మలయాళ:- వెమ్మ= (వేడిమి) నన్మ=మంచి తనము) పెరుమ=(పెద్ద తనము) కదుమ=కాఠిన్య ము) ముదుమ=(ముదిమి)	భావార్థకమగు లగు 'ఇమి= మె=మై=మ' ప్రత్యయములు

(ఛ) పా తద్ధితాది ౪౧ సూ ౨ వివ) "ఇ" ప్రత్యయాంత తద్ధితములు

౨ వివ తెలుఁగు	ప్రాచీన కర్ణాటము	అరవము	వివరణము
ఒయారి ఒయ్యారి ఓయారి అక్కసి కిఱలి చాగి(త్యాగి) జోగి (యోగి) తమకి తుటారి బండారి. ఏత్తరి బిఁగారి బేహారి వేహారి.	చాగి (త్యాగి)కడు గెలసి పుసిగాది బిల్లుజ్జగి బేహరి పల్లిలి	నాల్కాలి (నాల్ + కాల్ + ఇ) + (నలుగు కాళ్లుగలది) (కుర్చీ). వెళ్ళి (వెళ్ + ళ్ + ఇ) (తెలుపుగలది వెండి పులి పుల్ + ఇ (పులుపు గలది చింత)	సంస్కృతమునందు (ధనిన్)ధని కరిన్) కరి మున్నగు ఇ' ప్రత్యయాంతములు మత్వర్థకములనఁగానస్వార్థకములు. ద్రావిడభాషలందునునట్టి ఇ' ప్రత్యయాంతములస్వార్థకములు గలవు
(వ్యవహారి)మచ్చరి(మత్సరి) మిటారి విన్నాణి (విజ్ఞాని) వెక్కసి మొ 'సాలీఁడు	ఆట్ (ఆట + ఇ) సముద్రము		
కొండీఁడు ఉక్కీఁడు(ఉక్కు బలము) మన్నీఁడు" మున్నగువానిలోని 'ఈ లనునదియు నస్వార్థకమె మంగడీఁడు. అటమటీఁడు అటమటము మోసము)కమ్మతీఁడు కన్నడీఁడు బాపీఁడు సుంకీఁడు.మొ	బాయ్ (పండ్లులేని నోరు) (ఈ'ఇలి' ప్రత్యయము తెల్గులోని 'ఇఁడి' అనుదానికి భిన్నముకాదు.	(ఇది తెలుఁగులోని'ఇఁడి' ప్రత్యయమునకు భిన్నముకాదు.ముక్కిఁడి (ముక్కు + ఇఁడి)	
			సంస్కృతమునచి ఇచ్ ప్రత్యయము గలదు దానిలో ఇ'అనునదే మిగులును. కేశాకేశి

తెలుగు	ప్రాచీన కర్ణాటము	అఱవము	వివరణము
	కల్లాకలి (బ్రాణితో యుద్ధము చేయు. హెల్లాహెల్లి మొ.		(జుట్టుపట్టుకొని యుద్ధము చేయు మొ.)
'అవ' ప్రత్యయము. ఉదా ఒకటవవారము. ఇట్లె రెండవ మూడవ ములగునవి.	'అనెయ' ప్రత్యయము ఒందనెయ ఒకటవ. ఎరడనెయ. మూఱనెయ. అనితనెయ (అనితు అతి) ఇతనెయ. నవీనకర్ణాటమున 'అనే' అనియుంగిలకు ఒందనెయ ఒందనే మొ	'అవదు ఆమ్' (ఇవి ''ఆగు'' ధాతు రూపములు) ఇరణ్డావదు ఇరణ్డామ్ (రెండవది)	సంఖ్యావాచక పూరణార్థకములు
అంత ఇంత ఎ[illegible]	అనితు ఇనితు ఎ[illegible] అన్నవర అన్నవరగం ఇన్నవ[illegible] ఇన్నవరగం ము	అనైత్తు ఇనైత్తు ఎనైత్తు	'అ ఈ ఏ' అను సర్వ నామముల పరిమాణార్థకములు
అట్లు ఇట్లు [illegible]	అంతు అంతుటు [illegible] ఇంతు ఇంతుటు ఇంతె ఎంతు ఎంతు[illegible] ఎ[illegible]	అట్టు (ట్టు) ఇట్టు (ట్టు) ఎట్టు ట్టు	ప్రకారార్థక సర్వనామములు
అప్పుడు ఇప్పుడు-ఎప్పుడు	అం[illegible] ఇ[illegible] [illegible]	అప్పోఴుదు ఇప్పోఴుదు ఎప్పోఴుదు	కాలపరిమాణ వాచులు

తెలుఁగు	ప్రాచీన కర్ణాటకము	అఱవము	వివరణము
మాఱు-సారి	ఒర్మె=(ఒకసారి) ఇర్మె=(రెండుసార్లు) మూర్మె=(మూఁడుసార్లు)	ఒరుమై=(ఒకసారి) ఇరుమై=(రెండుసార్లు) మున్మై=(మూడుసార్లు)	వారార్థక సంఖ్యా వాచకములు
పోలు-పోని-	'పొల్-బొల్'-ప్రత్యయములు. హరిపోల్-ఇంద్రంబొల్-మొ.		ఉపమాన వాచకములు

'కృత్' ప్రత్యయములు

సంస్కృత క్విబాద్యంతములవలె ద్రావిడ భాషలందును ధాతువువంటి రూపమె కొన్ని యెడలఁ గృదంతమగును. కొన్ని కృత్తులు చేరునపుడు ధాతువు మొదటి యచ్చు దీర్ఘమగును. వివిధ ప్రత్యయములు చేరుటచే వివిధ కృదంతములును నేర్పడును కొంత పోలికలు గలవె యిటఁ గృదంతములు ప్రదర్శింపఁబడును. ౪౨.

౧ వివ :— I ధాతువువంటి రూపమె నామ మగుట. ఉదా :- చదువు, చదువులు - మొ. II. ధాత్వాద్యచ్చు దీర్ఘమగుట:- ఉదా :- తమి - ధాతు మిన్ =(ప్రకాశించు) మీన్ =(నక్షత్రము), నక్కు = (నాకు). నాకు = (నాలుక). కన్న-నాలగె = (నాలుక) (ఇది కన్నడమందలి 'నేల్' ధాతువు నుండి యేర్పడె ననఁదగును. 'నేల్ = ఆలమ్మునే (శబ్దమణిదర్పణ ధాతుపాఠము) (శ్రీ వే. వేంకట రాజులురెడ్డిగారు).

౨ వివ:- వివిధ కృత్తులు చేరి వివిధ నామము లేర్పడును.

తెలుఁగు	ప్రాచీన కర్ణాటకము	తమిళము	వివరణము
చదువునన్ = (చదువుచేత) ఒప్పు = (ఒప్పిదము) అంటు = తాఁకు కట్టు = తేలు మున్నగునవి కట్టు	ఓము=(ఓము = పరనే). ఈర్దు= (ఈర్దు=బుభుక్షా)రణే) మోదు= (మోదు=తాడనే) నోడు= (నోడు=ప్రేక్షణే). కేగు= (కేగు=మయూరస్వనే) (కిడు)= కీడు=(కిడు=వినాశే) (తుడు)= తోడు=(తుడు=శరసంధానే) పుడు = (పుడు = ప్రదానే), భూషణావరణే	కట్టు = (బంధించు)	ధాతురూపమువలె నామముండుట యనఁగా 'క్విప్పు' వలెఁ గృత్ప్రత్యయము సర్వము లోపించుట.
పాటు = (పడు. ధా) ఆట = (ఆడు. ధా) పాట= (పాడు.ధా.) ఓటమి=ఓడు.ధా) తోఁట=(తోఁడు. ధా)= (పెల్లగించు)	తోఁట=(తోఁడు. ధా). తోఁడు=సమున్మార్జనే)	పాట్టు = (పాడు ధా)=(పాడు + తు). ఆట్టు = (ఆడు. ధా) ఆడు +తు). తోఁట్టమ్ (తోండు. ధా = త్రవ్వు)	తమిళమందలి యీ 'తు' ప్రత్యయము 'అతు(దు)' శబ్దసంబంధి కానోపును. 'తోఁటమ్' మున్నగు వానిలోని మకారము విభక్తి ప్రత్యయమనుట లెస్స.

(ద్రా-భా. ౪౨. సూ. ౨ వివ.) కృత్ప్రత్యయములు.

తెలుఁగు	ప్రాచీన కర్ణాటకము	అఱవము	వివరణము
కలిమి=కలుగు+ఇమి) దీని వ్యతిరేకము 'లేమి' అనునది. ఓమి=ఓర్మి=(ఓరుచు + ఇమి) నేమి=నేర్మి= నేరుచు+ఇమి) వేలిమి=వేల్మి = (వేలుచు+ ఇమి) (హోమముచేయు) తాలిమి=తాల్మి=(తాలుచు + ఇమి)	కూర్మె=(కూర్ = స్నేహే= (కూరిమి) బర్కె=(బర్క- ఆగమే). తర్కె= (తర్ = ఆనయే)	పోటుమై = (పోటు+మై)	తెల్గు - "ఇమి" కన్నడము-"మె" తమి-"మై" ఈ మూడును తుల్యరూపములె.
కానుక = కానిక = కాన్క = ('కను'ధా) చూచుటకింపైన దని యర్థము ఆనిక('ఆను'ధా) పోలిక =పోల్కి ('పోలు' ధా). పూనిక =పూన్కి('పూను'ధా) పన్నిక ('పన్ను' ధా)	ఆన్కె = (ఆన్ = ధారణే) పోల్కె =(పోల్ =సామ్యే). పూన్కె = (పూణ్ =ప్రతిజ్ఞాయామ్) పణ్కె = పణ్ = సజ్జీకరణే కాణ్కె = కాణ్ =దర్శనే)		"ఇక =క =కె" ఇవి ద్రావిడ భాషలందుఁ దుల్యములె

(ద్రా-ప్రా. ళ౨ సూ. ౨ వివ) కృత్ప్రత్యయములు

తెలుగు	ప్రాచీన కర్ణాటకము	అఱవము	వివరణము
(చేయు. ధా) చేఁత (వ్రాయు ధా)=వ్రాఁత (నేయు-ధా)= నేఁత. కోయు-ధా) = కోఁత. (పోయు-ధా)=పోఁత. (ఈను. ధా)= ఈఁత. (ఈఁను.ధా) ఈఁత. (పొగడు-ధా) = పొగడ్త = (బిగియు-ధా) బిగితము. ఎండ =(ఎండు+అ)	ఈన్త=(ఈన్ =తిర్యక్ప్రసవే) నేయ్తు=(నేయ్ =వస్త్రక్రియా యామ్) కోయ్తు=(కోయ్ = లవనే) పొగత్తె =(పొగట్ = సంస్తవనే) అగుబ్త=(అగు=ఖ్ ఖననే) బిగితం= (బిగి=బన్ధనే). సాలమ్=(కోటగోడ) (సల్ =(ప్రవేశే.)		తెలుగున 'యు' వర్ణాంతాదులకు 'తజ్' ప్రత్యయ మగును కన్నడమున యవర్ణాంతాదు లకు 'త' ప్రత్య యమగును.
చేయి = (చేయు+ఇ) డాయి = (డాయు+ఇ) (డాయు = సమీపించు) దాయి (దాయు=సమీపించు) వ్రాయి=(వ్రాయు+ఇ) (దస్తూరి.)	ఉణ్ణి=(ఉణ్ +ణ్ +ఇ (తినువాఁడు). కొల్లి = (కొల్ + ల్ +ఇ) (చంపువాఁడు) కంపుణి= (కంపు +ఉణ్ +ఇ) (గంధము పీల్చు) శీలము గలవాఁడు)	ఉణ్ణి-(ఉణ్ +ణ్ =ఇ) = (తినువాఁడు) కొల్లి = (కొల్ +ల్ +ఇ) చంపు వాఁడు) ఏఱి = (ఏఱు+ ఇ) = (పనై యేఱి = (తాటిచెట్టెక్కువాఁడు)	'ఇ' అను నస్త్ర్య ర్థకము తద్ధిత ప్రత్యయము గలదు.

తెలుఁగు	ప్రాచీన కర్ణాటకము	అఱవము	వివరణము
యి = (కూయు+ఇ) కూ (ధ్వని) దప్పి = (దయ్యు+ఇ= అలయు) దప్పి + (దయ్యు + ఇ) (దయ్యు = అలయు) = (దాహము = నీరు త్రాగు నిచ్ఛ) నొప్పి= (నొచ్చు+ఇ) పుప్పి = (పుచ్చు + ఇ) పుప్పి = (పుచ్చు + ఇ)	ఎలకుణి = (ఎలకు + ఉణ్ + ఇ) = గాలిని దిను స్వభావము గలది) = (సర్పము) అలమటి = (అలరు + ఉణ్ + ఇ) = (గాలిని దిను స్వభావము) గలది = సర్పము). ఎరలుణి = (ఎరలు + ఉణ్ + ఇ) = (గాలిని దిను స్వభావముగలది=సర్పము) పావుణి=(పావు+ఉణ్ + ఇ)= (మయూరము = పాముని దిను స్వభావముగలది). మీంగులి= (మీన్ +కోల్ +ఇ) = (చేపల ను జంపుస్వభావము గలవాఁడు = జాలరి). పావుగులి = పావు + కోల్ + ఇ) = పాములను)	మణ్ వెట్టి = (మణ్ + వెట్ట్ + ఇ) = (వెట్ట్ = త్రివ్వు). (గునపము.) వటికాట్టి = (వటి= దారి. కాట్ట్ = చూపు) మార్గ దర్శి) వానమ్పాడి— (వానమ్ + పాడు+ఇ) = (వాన = వానకాలము. పాడు=పాటపాడు= వానకోయిల). తొట్టా ల్వాడి = (తొట్టాల్ = స్పర్శించుటచే. వాడి = వాడిపోవుటగలది= స్పర్శచే ముకుళించు తీఁగ.)	

తెలుఁగు	ప్రాచీన కర్ణాటకము	అఱవము	వివరణము
	జంపుస్వభావముగలది మయూరము నకులము). ఇలిగులి (ఇలి + కొల్ + ఇ) = (ఎలుకలను జంపుస్వభావము గలది — పిల్లి). ఆనెగులి (ఆనె + కొల్ + ఇ) (ఏనుఁగులను జంపు స్వభావము గలది సింహము)		

ఇవి కృత్ ప్రత్యయములు

తద్ధితాది ప్రకరణము ముగిసెను. గ్రంథమును ముగిసెను.

37645